

RNI NO. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY
నిజం మా విజన్

తెలుగు దినపత్రిక

17వ వసంతంలోకి దిగ్విజయంగా..

4 నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల చప్పుడు తెలంగాణ పత్రిక..

కరీంనగర్ | సంపుటి : 16 | సంచిక : 292 | ఎడిటర్ : బి. వెంకటేశం | ఆదివారం, జనవరి, 26, 2025 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-


## నేడు రాష్ట్రంలో కొత్త రేషన్
# కార్డుల జారీ..

### కొత్త రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్ల పథకం.. నేడు నాలుగు పథకాలు ప్రారంభం



**హైదరాబాద్,జనవరి,25, తెలంగాణ పత్రిక :** తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన వెంటనే పేదలకు సం క్షేమ పథకాలను అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతోంది. ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేసేందుకు సన్నాహకాలు చేస్తోంది. ఇప్పటికే మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు,గృహ లక్ష్మీ (ఉచిత విద్యుత్),రూ.500 గ్యాస్ సిలిండర్‌తో పాటు ఆరోగ్యశ్రీ సాయాన్ని రూ.10లక్షలకు పెంచుతూ నిర్ణయం తీసుకుంది. త్వరలోనే మరో నాలుగు పథకాలను తీసుకువచ్చేందుకు రంగం సిద్ధం చేసింది తెలంగాణ సర్కార్. అందులో ప్రధానమైనవి కొత్త రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్ల పథకం. ఈ పథకాల అమలుకు ముహూర్తం కూడా ఫిక్స్ అయ్యింది. ఇక ముఖ్యమైన నాలుగు పథకాల అమలు జరిగే తేదీ రానే వచ్చేసింది. రేపే (జనవరి 26) తెలంగాణ సర్కార్ఆపథకాలను ప్రారంభించేందుకు సర్వం సిద్ధం చేసింది. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ పథకాలను ప్రారంభించనున్నారు. ఇందుకోసం ఇప్పటికే గ్రామసభలు, సర్వేలు నిర్వహించిన సర్కార్.. అర్హులైన ప్రతీఒక్కరికీ పథ కాలు అమలు జరిగేలా చర్యలు తీసుకుంది. అలాగే ఇందిరమ్మఇల్లు,రేషన్ కార్డుల ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతుందని ఇప్పటికే మంత్రులు స్పష్టం చేశారు. తెలంగాణ ప్రజలుఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న కొత్త రేషన్ కార్డులకు మోక్షం లభించింది. జనవరి 26న కొత్త రేషన్ కార్డులను అర్హులకు జారీ చేయనుంది సర్కార్. పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో కొత్త రేషన్ కార్డులను జారీ చేయనున్నారు. ఇందు కోసం ఈనెల 21 నుంచి 24 వరకు గ్రామ సభల్లో కొత్త రేషన్ కార్డులు దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించింది సర్కార్. దీంతో అనేక మంది కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్నారు. వీటితో పాటు పాత రేషన్ కార్డు మార్పులు, చేర్పులు కూడా చేయనున్నారు. దరఖాస్తులను పరిశీలించిన అనంతరం అర్హులైన అందరికీ ఆహార భద్రతా కార్డులను అందించనుంది సర్కార్. ఈనెల 26 నుంచి తెలంగాణ రాష్ట్రంలోని రైతులకు రైతు భరోసా అందించాలని సర్కార్ నిర్ణయించింది. సాగుకు అనుకూలమైన భూములకు మాత్రమే పెట్టబడి సాయం కిందఏడాదికి ఒక్కో ఎకరానికి రూ.12 వేలు అందించనుంది. ఇందుకోసం ఈనెల 20వరకుసర్వేనిర్వహించిన అధికారులు..సాగుకు అనుకూలం కాని భూముల లిస్టును గ్రామ పంచాయతీల్లో ఉంచారు.ఈనెల 26న అంటే రేపు రైతు భరోసాకు అర్హులైన వారి ఖాతాల్లోకి డబ్బులు జమకానున్నాయి. రాష్ట్రంలో భూమి లేని రైతు కూలీలకు ఏడాదికి రెండు విడతల్లో రూ.12వేలు ఇందిరమ్మ ఆత్మీయభరోసా కింద ఆర్థికసాయం అందించాలని ప్రభుత్వం నిర్ణయి ంచింది. ఒక్క గుంట కూడా భూమి లేని నిరుపేదలు ఈ పథకానికి అర్హులుగా ఉండనున్నారు. ఈ పథకం కూడా జనవరి 26 నుంచి మొదలు కానుంది.

## రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి: గవర్నర్




**హైదరాబాద్,జనవరి,25:** రాజ్యాంగం కల్పించిన హక్కు ఓటుని18 ఏళ్లు నిండినప్రతి దేశ పౌరుడు ఆహక్కును వినియోగించుకోవాలని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ అన్నారు. శనివారం 15వ జాతీయ ఓటర్ దినోత్సవాన్ని రవీంద్రభారతిలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ జ్యోతి ప్రజ్వలన చేసి ఎన్నికల నిర్వహణలో ఉత్తమంగా పని చేసిన పలువురు జిల్లా కలెక్టర్లను, బూత్ లెవెల్ ఆఫీసర్లను, ఉత్తమ ఎన్నికలఆచరణాత్మక అవార్డ్స్- 2024తో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్క ఓటరు బాధ్యతగా ఓటు హక్కును వినియోగించుకోవడం జాతీయ ఓటర్ల దినోత్సవం ప్రధాన ఉద్దేశం అని అన్నారు. ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు. 18 ఏళ్ళు నిండిన యువతీ యువకులు ఓటు హక్కును నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు.ఉత్తమ ఆచరణ అవార్డ్స్ -2024 అందుకున్న ఐఏఎస్ లు హనుమంతి కొనిబా, రాజర్షిషా,ఆశీష్ సంగవాన్,వెంకటేష్‌దొత్రే, పీ. ప్రవీణ్యా,అనూప్ దూరిశెట్టి బి.రాహుల్,గరిమాఅగర్వాల్,ఆదర్శ్ సురభి, అసిస్టెంట్ ఐజీ రమణ కుమార్, ఏసీపీ స్పెషల్ బ్రాంచ్ వరంగల్ జితేందర్ రెడ్డి, ఆర్డీవోఎన్ జగదీశ్వర్ రెడ్డి,ఇన్స్పెక్టర్‌బోడకుంటి తిరుపతి,తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి,విజయ కుమార్లు తదితరులు అందుకున్నారు.

## ఓటర్లు వివక్ష, ప్రలోభాలకు అతీతులు కావాలి

### ప్రజాస్వామ్యంపై విశ్వాసం కలిగి ఉండాలి 15వ జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమంలో రాష్ట్రపతి ముర్ము



**న్యూఢిల్లీ,జనవరి,25:** ప్రతి ఒక్కరూ ప్రజాస్వామ్యంపై విశ్వాసం కలిగి ఉండాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సూచించారు. ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగిం చుకునేప్పుడు సంకుచిత మనస్తత్వం, వివక్ష, ప్రలోభాలకు అతీతంగా ఎదగాలనే దృఢ సంకల్పాన్ని కలిగి ఉండాలని తెలిపారు.15వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఢిల్లీలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె ప్రసంగించారు. అవగాహన ఉన్న ఓటర్లే ప్రజాస్వామ్యాన్ని బలపరు స్తారని నొక్కి చెప్పారు. భారత ప్రజాస్వామ్యం ప్రపంచ సమాజానికి ఉదాహరణగా నిలుస్తుందనే పూర్తి నమ్మకం తమకు ఉందన్నారు. పోలింగ్‌లో నూతన సాంకేతికత, సరికొత్త సాఫ్ట్‌వేర్‌లను ఉపయోగించి పని చేస్తున్న ఎలక్షన్ కమిషన్‌ను ప్రశంసించారు. పోల్ ప్రక్రియను మరింత పారదర్శకంగా నిర్వహించాలని తెలిపారు. మన ప్రజాస్వామ్యం అతి పెద్దది మాత్రమే గాక పురాతనమైనది కూడా కావడం మనకు గర్వకార ణమని చెప్పారు. ఎన్నికల్లో మహిళల భాగస్వామ్యం పెరగడం దేశ అభివృద్ధికి ఒక ముఖ్యమైన సంకేతమని కొనియాడారు.

## ఘట్ కేసర్‌లో
# హైడ్రా పంజా...!




**హైదరాబాద్,జనవరి,25,తెలంగాణ పత్రిక:** ఘట్కేసర్‌లో ప్రభుత్వ స్థలాన్ని కబ్జాచేసి నిర్మించిన 4కిలోమీటర్ల కాంపౌండ్ వాల్‌ను హైడ్రా సిబ్బంది నేడు కూల్చివేశారు.. రెడీ అయ్యింది. మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా పోచారం మున్సిపాలిటీ పరిధి నారపల్లి దివ్యనగర్‌లో నల్లమల్లారెడ్డి ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూషన్స్ కబ్జా చేసి కాంపౌండ్ నిర్మించినట్లు అనేకమైన ఫిర్యాదులు అందాయి. సర్వే చేసి హైడ్రా.. అది ప్రభుత్వ స్థలం అని నిర్ధారించి, కూల్చివేతలు నేటి ఉదయం ప్రారం భించింది.. ఇక్కడ లేఔట్స్‌లో రహదారికి అడ్డుగా నిర్మించిన ప్రహరీ గోడలనుహైడ్రా కూల్చివేసింది.ఇదిలా ఉండగా.. భవిష్యత్తు తరాలకు ఓ మంచి నగరాన్ని అందించాలన్న సమున్నత లక్ష్యంతో హైడ్రా ఏర్పాటైందని,ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్తున్నామని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ గతంలో స్పష్టంచేశారు.

## కార్పొరేట్ ఆసుపత్రి తరహాలో ఉస్మానియా
# న్యూ బిల్డింగ్: సీఎం రేవంత్



**హైదరాబాద్,జనవరి,25,తెలంగాణ పత్రిక:** ఈ నెల 31న గోషామహల్ లో కొత్త ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపనకు సంబంధించిన ఏర్పాట్లు చేయాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. కొత్త ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణంపై ఇవాళ అధికారులతో సీఎం సమీక్ష నిర్వహించారు. అధునా తన సౌకర్యాలతో ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణం చేపట్టబోతున్నామని, భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని నిర్మాణా లు ఉండాలన్నారు. ఈ సందర్భంగా రోడ్లు, బిల్డింగ్ డిజైన్లలో సీఎం పలు మార్పులను సూచించారు. లే అవుట్, బిల్డింగ్ డిజైన్, ల్యాండ్ స్కేపింగ్ విషయంలో ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని, రోగులు, వైద్య సిబ్బందికి ఎలాంటి అసౌకర్యం లేకుండా ఉండేలా నిర్మాణాలు ఉండాలని సూచించారు.

## బాలికల పాఠశాలలో
# కండోమ్ ప్యాకెట్స్


### విద్యార్థినులచే శుభ్రం చేయించిన ఉపాధ్యాయులు




**(తెలంగాణ పత్రిక బ్యూరో)**
**జగిత్యాల జనవరి25:** అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిన పాఠశాల ఆవరణలో పలుచోట్ల కండోమ్ ప్యాకెట్లు ప్రత్యక్షమయ్యాయి. గణతంత్ర దినోత్సవం సందర్భంగా జగిత్యాల సీఎస్ఐ బాలికల ఉన్నత పాఠశాలను శుభ్రం చేయించేందుకు ఉపాధ్యాయులు,అటెండర్లతో కాకుండా విద్యార్థినుల చేత శుభ్రం చేయించారు. స్కూల్ ఆవరణలో ఉన్న చెత్తను అమ్మాయిలు చేత ఊడ్చుతుండగా,వారికంట కండోమ్ ప్యాకెట్లు కనిపించాయి. ఆందోళనకు గురైన విద్యార్థినులు ఉపాధ్యాయుల దృష్టికి తీసుకెళ్లారు.కానీ ఉపాధ్యాయులు పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చారు. ఈ విషయం మీడియా ప్రతినిధులకు, విద్యార్థినుల తల్లిదం డ్రులకు తెలిసింది. దీంతో పాఠశాల హెడ్‌మాస్టర్ సీఎస్ఐ చర్చ్ సెక్రటరినీ మీడియా ప్రతినిధులు, విద్యార్థులతల్లిదండ్రులు ప్రశ్నించగా,సమాజ ంలో ఇదంతా సహజమేనని,దానికి మేంఏం చేయాలని నిర్లక్ష్యమైన సమాధానం ఇచ్చారు.అసాంఘిక కార్యకలాపాలకుతాము కాపలా ఉండాలా అంటూ ఉపాధ్యాయులు నిర్లక్ష్యపు సమాధానంఇచ్చారు.దీనిపై డీఈవోరాములును వివరణ కోరగావెంటనే ఎంఈఓను పంపించి వివరాలు సేకరించి వారిపై తగు చర్యలు తీసుకుంటామన్నారు.



## బీజేపీ మూడవ 'సంకల్ప్ పాత్ర' విడుదల



**న్యూఢిల్లీ,,జనవరి,25:** అసెంబ్లీ ఎన్నికల మానిఫెస్టోను రెండు భాగాలుగా ఇంతవరకూ విడుదల చేసిన భారతీయ జనతా పార్టీ మూడవది,చివరిది అయిన 'వికసిత్ ఢిల్లీ సంకల్ప్ పాత్ర'ను శనివారంనాడు విడుదల చేసింది. ఢిల్లీలోని బీజేపీ ప్రధాన కార్యాలయంలో ఈచివరి భాగం'సంకల్ప్ పాత్ర'ను కేంద్ర హోంమంత్రి అమిత్‌షా విడుదల చేశారు. 2025 ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి బీజేపీ విజన్, కీలక వాగ్దానాలను ఈ మేనిఫెస్టోలో పొందుపరిచారు. మేనిఫెస్టో విశ్వసనీయతను అమిత్‌షా ప్రస్తావిస్తూ,బీజేపీ వరకూ మేనిఫె స్టో అంటే విశ్వసనీయతే కానీ ఉత్తుత్తి వాగ్దా నాలు కాదని చెప్పారు. 1.08 లక్షల మంది ప్రజలు,62,000 గ్రూపులసలహాలు, సూచనలు తీసుకుని ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబిం చేలా మేనిఫెస్టోను రూపొందించినట్టు తెలిపారు. ఢిల్లీ నివాసులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారానికి, దేశరాజధాని ప్రగతి,అభివృద్ధికి అవసరమైన రోడ్ మ్యాప్‌కు మేనిఫెస్టో భరోసాఇచ్చింది.

## బండి సంజయ్ తక్షణమే
# పబ్లిక్‌గా సారీ చెప్పాలి

### - మహేష్ కుమార్ గౌడ్ డిమాండ్



**హైదరాబాద్,జనవరి,25,తెలంగాణ పత్రిక:** కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌పై తెలంగాణ కాంగ్రెస్‌అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ సీరియస్ అయ్యారు. శనివారం గాంధీ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. తెలంగాణ సమాజానికి బండి సంజయ్ తక్షణమే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఉక్కు మహిళ మాజీ ప్రధాని ఇందిరా గాంధీపై బండి సంజయ్ వ్యాఖ్యలు దిగజారుడు తనానికి నిదర్శ నమని అన్నారు. కాంగ్రెస్ చేతల ప్రభుత్వం అనడానికి దావోస్ పెట్టుబడులే నిదర్శనమని చెప్పారు. తెలంగాణ స్వరాష్ట్ర ఏర్పాటు తర్వాత రికార్డు స్థాయిలో లక్షా 78 వేల 950 కోట్ల పెట్టుబడులు రావడం ఇదే తొలిసారి అని స్పష్టం చేశారు.

## కోటగిరిలో జాతీయ ఓటర్ల దినోత్సవం కార్యక్రమం



కోటగిరి (తెలంగాణ పత్రిక) జనవరి 25.కోటగిరి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులు చేత పాఠశాల నుండి ర్యాలీగా వచ్చి పలు నినాదాలను చేస్తూ ఓటు హక్కు మనందరి బాధ్యత, ప్రతి ఒక్కరు 18 సంవత్సరాలు నిండిన వారందరూ ఓటు హక్కును దరఖాస్తు చేసుకోవాలని నినాదాలు చేశారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తా వద్ద జాతీయ ఓటర్ల దినోత్సవం పై విద్యార్థుల చేత అధికారులు ప్రతిజ్ఞ చేశారు. జాతీ య ఓటర్ల దినోత్సవ సందర్భంగా మండల తహసిల్దార్ గంగాధర్ మాట్లాడుతూ... యువతి యువకులు 18 సంవత్సరాలు నిండిన వారందరూ ఓటు హక్కుకు అర్హులని అన్నారు. 18 సంవత్సరాలు పైబడిన వారందరూ ఓటర్ నమోదు కొరకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఓటు హక్కు పొందిన వారందరూ ఎన్నికల్లో సమర్థవంతమైన నాయకులను ఎన్నుకొని వికాసిత భారత్ ను అభివృద్ధి పథంలో నడిపించుటకు తోడ్పడాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాభివృద్ధి అధికారి శ్రీనివాసరావు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ కైసర్ పాషా కళాశాల ఉపాధ్యాయ బృందం హైస్కూల్ ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఓటును మించి ఏమి లేదు..నేను ఖచ్చితంగా ఓటు వేస్తాను...



మందమర్రి టౌన్ జనవరి 25 (తెలంగాణ పత్రిక) మందమర్రి మున్సిపాలిటీ 18 వ వార్డు ఒర్రెగడ ప్రాంతంలో జాతీయ ఓటర్ల దినోత్సవ సందర్భంగా ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పట్టణ యువ నాయకులు ఎండీ, జావిద్ ఖాన్ మాట్లాడుతూ ఓటు అనేది ప్రతి ఒక్క పౌరుని హక్కు ఓటు తరతరాల గతిని మార్చే అస్త్రం సామాన్యుడి చేతిలో వజ్రాయుద్ధం ఓటు హక్కును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని భారతదేశ పౌరులం మనం అందరం ఇది ప్రజాస్వామ్యంపై విశ్వాసంతో మనదేశ ప్రజాస్వామ్య సంప్రదాయాలను స్వేచ్ఛయుత నిష్పక్షపాత ప్రశాంత ఎన్నికల ప్రాభవాన్ని నిలబెడతామనీ కులం మతం జాతి వర్గం భాష లేదా ఎటువంటి ఒత్తిడులకు ప్రభావితం కాకుండా ప్రతి ఎన్నికల్లో నిర్భయంగా ఓటు వెయ్యాలి అని ప్రతిజ్ఞ చేయించారు.

## ప్రజాస్వామ్య పరిరక్షణకు ఎన్నికల వ్యవస్థ పునాది..



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 25: నిజామాబాద్ కలెక్టరేట్ కార్యాలయంలో 15వ జాతీయ ఓటర్ దినోత్సవం శనివారం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మా ట్లాడుతూ.. ప్రజాస్వామ్య పరిరక్షణకు ఎన్నికల వ్యవస్థ పునాదిగా నిలుస్తోందని, దీనిని గుర్తుంచుకొని ప్రతి ఒక్కరు విలువైన ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా తమ పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు.

## జాతీయ ఓటర్ల దినోత్సవంలో భాగంగా వ్యాసరచన పోటీలు



పెబ్బేరు జనవరి 25( తెలంగాణ పత్రిక)జాతీయ ఓటర్ల దినోత్సవ సందర్భంగా శనివారం రోజు జిల్లా స్థాయిలో కలెక్టర్ ఆవరణంలో జెరి గిన ప్రజాస్వామ్యం లో ఓటర్ల భాగస్వామ్యం అనే అంశం మీద వ్యాసరచన పోటీలో భాగంగా పెబ్బేరు గవర్నమెంట్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థినిలు ప్రథమ ద్వితీయ బహుమతులను గెలుపోదారు అదనపు కలెక్టర్ చేతుల మీదుగా కళాశాల ప్రధాన ఆచార్యులు. డా. వెంకట ప్రసాద్ రాజనీతి శాస్త్రం అధ్యాపకులు రమేష్. కృష్ణయ్యా. ప్రశంషా పత్రా లను విద్యార్థులకు అందించడం జెరిగింది. కళాశాల ప్రిన్సిపాల్ డా. వెంకట ప్రసాద్, విద్యార్థినిలు, కీర్తి శ్రీ, తేజశ్విని నీ అభినధించారు. అదేవిధంగా పెబ్బేరు పట్టణ, మండల పరిధిలో ప్రభుత్వ పాఠశాల, కళాశాలలో, అంగన్వాడీ కేంద్రాలలో జాతీయ ఓటరు దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవడం జరిగింది.

## హామీలు నెరవేర్చకపోతే ప్రజలు రైతులు పక్షాన పోరాటం చేస్తాం

### - స్టేషన్ ఘన్పూర్ మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య

ధర్మసాగర్ జనవరి 25 (తెలంగాణ పత్రిక): తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలు ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగాబి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కె టి ఆర్ ఆదేశాల మేరకు శనివారం ధర్మసాగర్ మండల కేంద్రంలోని అమరవీరుల స్తూపం వద్ద మైనార్టీ నియోజకవర్గ నాయకులు లాల్ మహమ్మద్ కర్ర సోమిరెడ్డి ఆధ్వర్యంలో ధర్నా నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య విచ్చేసి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో ఏ ఒక్క హామీ పూర్తిగా నెరవేర్చలేదని ముఖ్యంగా రైతులకు రైతు భరోసా ఇవ్వకపోవడం వల్ల తెలంగాణ రాష్ట్రంలో పంటలకు పెట్టుబడి పెట్టలేక 410 మంది రైతులు మరణించారని రుణమాఫీ కాక బ్యాంకు అధికారుల వేధింపుల వల్ల చాలా మంది మరణించారని అన్నారు.ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం అనేది కేవలం స్థానిక సంస్థల ఎన్నికల వ్యూహమని ఇందిరమ్మ ఇండ్లకు దరఖాస్తు చేసుకున్న అందరి పేర్లు చదివి జనాలను అయోమయానికి గురి చేస్తున్నారని జనవరి 26 న రైతు భరోసా ఇందిరమ్మ ఇండ్లు హామీలు నెరవేర్చకపోతే



లబ్ధిదారుల జాబితాలు ప్రకటించకపోతే బిఆర్ఎస్ పార్టీ పక్షాన రాష్ట్రవ్యాప్తంగా నిరసన ధర్నా కార్యక్రమాలతో రైతులు ప్రజా పక్షాన పోరాటం చేస్తామని అన్నారు.బి ఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బొడ్డు ప్రభుదాస్ బొడ్డు ప్రతాప్ మారపాక రవి జుబేదా బేగం తోకల లక్ష్మి బైరపాక జోజి బరిగల ప్రకాష్ మునిగేలా ప్రభాకర్ దంతూరి బాలరాజు కమలేష్ బొడ్డు బాలు శాతబోయిన రమేష్ మాచర్ల సుదర్శన్ తోకల అశోక్ రెడ్డి నాగవెల్లి విజయ్ బేరే మధు బొడ్డు విప్లవ్ మండలంలోని వివిధ గ్రామాల ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం క్లబ్ లో ఘనంగా 15 వ జాతీయ ఓటర్ల దినోత్సవం

### ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్.

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి జనవరి 25 (తెలంగాణ పత్రిక):కొత్తగూడెం : జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కొత్తగూడెం పోస్ట్ ఆఫీస్ సెంటర్ నుంచి కొత్తగూడెం క్లబ్ వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. ముందుగా పోస్ట్ ఆఫీస్ సెంటర్లో మానవహారం ఏర్పరచి జాతీయ ఓటర్ల దినోత్సవం గురించి తెలియజేయడం జరిగింది. కొత్తగూడెం క్లబ్ లో జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ మన జిల్లాలో ఉన్న పౌరులు అందరూ నిష్పక్షపాతంగా ప్రశాంతంగా ఎన్నికలలో ఓటు వేయవలసిందిగా మతం జాతి కులం వర్గం భాష లేదా ఎటువంటి ఒత్తిళ్లకు ప్రభావితం కాకుండా ప్రతి ఎన్నికల్లో ఓటు వేస్తామని ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. 18 సంవత్సరాల నిండిన యువతి యువకులందరూ తప్పనిసరిగా ఓటు నమోదు చేసుకోవాల్సిందిగా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని వకృత్వ ,వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతుల ప్రధానం చేయడం జరిగింది. బెస్ట్ ఎలక్ట్రోరల్ ప్రాక్టీస్ అవార్డు ను కొత్తగూడెం తాసిల్దార్ పుల్లయ్య కి మరియు డిఎంఎల్టి పి. సాయి కృష్ణ కు అందజేయడం జరిగింది .కొత్తగూడెం కింద నూతన ఓటర్లకు ఏ పిక్ కార్డులు అందజేయడం జరిగింది. ట్రాన్స్ జెండర్ ఓటర్లకు సన్మానం చేయడం జరిగింది. సీనియర్ సిటిజన్ ని కూడా సన్మానించడం జరిగింది . దివ్యాంగుల ఓటర్లు ను కూడా సన్మానించడం



జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు సీనియర్ సిటిజన్స్ నూతన ఓటర్లు సుమారు 2000 మంది పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ శ్రీమతి విద్య చందన, జిల్లా పరిషత్ సీఈవో నాగలక్ష్మి, ఆర్డీవో మధు, డి.ఎస్.పి రెహమాన్, కొత్తగూడెం మున్సిపల్ కమిషనర్ స్వామి, ఎలక్షన్ సెల్ తాసిల్దార్ ధారా ప్రసాద్, కొత్తగూడెం తాసిల్దార్ పుల్లయ్య, లక్ష్మీదేవి పల్లి తాసిల్దార్ ప్రసాద్, సుజాతనగర్ తాసిల్దార్ శిరీష, చుంచుపల్లి తాసిల్దార్ కృష్ణ, పాల్వంచ తాసిల్దార్ వివేక్, రంగాప్రసాద్, అంజాద్ భాష , డి ఎల్ ఎంటి సాయి కృష్ణ విద్యార్థులు సెయింట్ మేరీస్, సింగరేణి గర్ల్స్, వివేకవర్ధని మొదలగు విద్యాసంస్థల వారు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తా

### - మాజీ ఎమ్మెల్యే హనుమంతరావు



నార్సింగి జనవరి 25 తెలంగాణ పత్రిక:మెదక్ జిల్లా నార్సింగి మండలంలో మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు మైనంపల్లి హన్మంతరావు శనివారం పర్యటించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జప్తి శివునూరు అధ్యక్షుడు చాంద్ పాషా, మాజీ ఉప సర్పంచ్ రుక్ముద్దిన్, గ్రామస్థుల అభ్యర్థన మేరకు నిర్మాణంలో ఉన్న పెద్దమ్మ ఆలయానికి లక్ష విరాళంగా ప్రకటించారు. అనంతరం గుగులొత్ రవికి 35 వేల సిఎంఆర్ ఎఫ్ చెక్కును అందజేశారు. పర్యటనలో హన్మంతరావు ఇటీవల మరణించిన పి.ఎల్లం,మల్లేశం,నాగయ్య రాజు,సత్తయ్య కుటుంబాలను పరామర్శించారు.ఇటీవల ప్రమాదవశాత్తు చెట్టు పై నుండి పడి తీవ్ర గాయాలతో బాధపడుతున్న మాలోత్ రవి ని కలిసి బాగోగులు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మైనంపల్లి హన్మంతరావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ జప్తి శివునూర్ అధ్యక్షుడు చాంద్ పాషా ఇటీవల మృతి చెందిన వారి గురించి తెలుపగా వారి కుటుంబాలను పరామర్శించానని తెలిపారు. బాధలో ఉన్న వారికి ఆసరా ఇవ్వడం,బాధను పంచుకోవడం తన విధిగా భావిస్తానని అన్నారు. మరణించిన వారి ఆత్మలకు శాంతి చేకూర్చాలని, కాంగ్రెస్ పార్టీ నాయకులకు బాధిత కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు.అనంతరం శేరిపల్లి లో ఇటీవల మరణించిన మాజీ ఎంపీటీసీ రామస్వామి గౌడ్,పూసల సునీత,మహేష్ గౌడ్ కుటుంబాలను పరామర్శించారు.పార్టీ ఉపాధ్యక్షుడు రాందాస్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు చందుయాదవ్,నాగ రాజు,రమేష్, భిక్షపతి,శంకర్ లు పాల్గొనగా శేరిపల్లి లో జిల్లా ఎస్సి సెల్ అధ్యక్షుడు గోవర్ధన్, కృష్ణాగౌడ్, గోపాల్ రెడ్డి,అరుణ ప్రభాకర్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## సమాజంలో ఓటు హక్కు ఒక ఆయుధం లాంటిది

నార్సింగి జనవరి 25 తెలంగాణ పత్రిక:మెదక్ జిల్లా నార్సింగి మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తహశీల్దార్ షేక్ కరీం,ఎంపీడీవో ఆనంద్ ల ఆధ్వర్యంలో జాతీయ ఓటర్ల దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఓటు ప్రజాస్వామ్యంలో ఎంతో విలువైనదని,ఓటు వేయడం ప్రతి పౌరుని బాధ్యతని తెలిపారు.18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ఓటు నమోదు చేసుకోవాలని సూచించారు.ప్రజాస్వామ్యంలో ఓటే వజ్రాయుధమని, ఓటు విలువ తెలుసుకొని సరైన దిశలో ఓటు వినియోగించుకోవాలని ఎలాంటి ఒత్తిళ్లకు లోను కాకుండా,డబ్బులకు ప్రలోభ పడకుండా,కుల మత,భాషాపరమైన ప్రభావాలకు లోను కాకుండా ఎన్ని కల్లో నిర్భయంగా ఓటు వేయాలని ఆయన అన్నారు. అనంతరం విద్యార్థులకు ఓటు విలువ తెలుపుతూ ఓటరు అవగాహన ర్యాలీ మరియు



మానవహారం నిర్వహించారు.అనంతరం కోటకు పై మార్పు పోలింగ్ నిర్వహించి విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు.నాయబ్ తహసీల్దార్ అనూష రెడ్డి, ఆర్ ఐ శ్రీధర్,మేఘన, ఎమ్ఎన్ఓ రామకృష్ణా, పాఠశాల ఉపాధ్యాయులు పూర్ణ చంద్రరావు, స్వామి పాఠశాల బోధన బోధనేతర సిబ్బంది, రెవెన్యూ, పంచాయితీ రాజ్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## జాతీయ ఓటరు దినోత్సవం సందర్బంగా మహిళలకు ముగ్గుల పోటీలు



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) జనవరి 25:జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల సాయి గూడెం నందు మహిళలకు ముగ్గుల పోటీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి న్యాయ నిర్ణయితలుగా విశ్రాంత ఉపాధ్యాయులు గంగిడి కిష్టయ్య,ఎంఐఎస్ కోఆర్డినేటర్ బోడ చైతన్య వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్పర్సన్ బొడ్డు కవిత ప్రధానోపాధ్యాయులు మూల తిరుపతిరెడ్డి గ్రామ పెద్దలు బైరి నరసయ్య ఊదరి రాములు జ్ఞానేందర్ ఉపాధ్యాయులు రాణి గ్రామ ప్రజలు నాగేశ్వరి రేణుక రాగం ఇందు బొడ్డు శిరీష మధు గ్యార పూజ తదితరులు పాల్గొన్నారు.

## ఇనుగుర్తి మండల ముస్లిం మైనారిటీ కమిటి



(తెలంగాణ పత్రిక)ఇనుగుర్తి జనవరి 25: ముస్లిం మండల మైనారిటీ కమిటీని స్థానిక వద్దిరాజు నారాయణ వెంకట నరసమ్మ మెమోరియల్ గార్డెన్ లో శని వారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.మండల అధ్యక్షులుగా నబి సాహెబ్, ఉపాధ్యక్షులు జలీల్,యకూబ్ పాష, కార్యదర్శి అమీర్, కోశాధికారి ఎండి రహీం, గౌరవ సలహాదారులు అమీర్,షాబుద్దీన్, సలీం,సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఎస్కేయాకూబ్ పాషా, ఆడిట్ కమిటీ సయ్యద్ రసూల్ లను ఎంపిక చేసుకున్నారు.అధ్యక్షులు నబి సాహెబ్ మాట్లాడుతూ తన పై నమ్మకం ఉంచి ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు.

## వృద్ధులను అభినందించిన కలెక్టర్..




నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 25: ఎన్నికల్లో క్రమం తప్పకుండా ఓటు హక్కును వినియోగించుకుంటున్న 80 ఏళ్ల పైబడిన వృద్ధులను జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అభినందించారు. జాతీయ ఓటర్ దినోత్సవ సందర్భంగా కలెక్టరేట్ కార్యాలయంలో సీనియర్ సిటీజనుల్ నాగుల సాయమ్మ, కొత్తూరు ఇందిరా, అవధూత భూమయ్య, మెరుగు ఓడేమ్మ, అంకం సుశీల, వై నరసయ్యలను ఘనంగా సన్మానించారు, కొత్తగా నమోదైన యువ ఓటర్లకు ఐడి కార్డులను అందజేశారు.

## జాతీయ ఓటరు దినోత్సవం ఓటు హక్కు ప్రాథమిక హక్కు



కొడిమ్యాల జనవరి 25.తెలంగాణ పత్రిక.కొడిమ్యాల మండల కేంద్రం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం రోజున ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో జాతీయ ఓటరు దినోత్సవం ఘనంగా నిర్వహించారు. అధ్యాప కులు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు,విద్యార్థులతో కలిసి జూనియర్ కళాశాల నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీగా వెళ్లి, ఓటర్ల ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కళాశాల ఇన్చార్జి. ప్రిన్సిపాల్ కె.వేణు మాట్లాడుతూ 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్క రూ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని, జరగబోయే ఎన్నికల్లో విధిగా ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని, ప్రజాస్వామ్య పరిరక్షణ లో యువత, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు ముందు ఉండాలని సూచించారు.ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ పి. తిరుపతి,అధ్యాపకులు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## టై,బెల్టులు బహుకరణ



గుండాల, తెలంగాణ పత్రిక: మండలం లోని బండ కొత్తపల్లి గ్రామంలో ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు శనివారం యూత్ కాంగ్రెస్ ఆలేరు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ఉపేందర్ టై, బెల్టులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను కూడా ప్రభుత్వ పాఠశాలలోనే విద్యాభ్యాసం చేసానని ఎల్లప్పుడూ పాఠశాల అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ తన సహకారం ఉంటుందని గతంలో మౌలిక వసతుల లో భాగంగా పుస్తకాలు, కుర్చీలు అందజేశానని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీరంగం నర్సయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోపాల్ దాస్ రాములు, నాయకులు చీకటి ఉపేందర్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాన రహదారిపై రైతుల నిరసన.. పంటలకు ఎస్సారెస్పీ నీటిని వదలాలి

(తెలంగాణ పత్రిక) నెల్లికుదురు జనవరి 25: పంటలకు ఎస్సారెస్పీ జలాలను విడుదల చేయాలని కోరుతూ మండల కేంద్రం నెల్లికుదురు తో పాటు వివిధ గ్రామాల రైతులు శనివారం తొర్రూరు-మహబూబాబాద్ ప్రధాన రహదారిపై బైఠాయించి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ..వేసంగి వరి తో పాటు మొక్కజొన్న పసుపు మిర్చి పంటలకు నీరు లేక ఇబ్బంది పడుతున్నామని, వెంటనే జలాలను విడుదల చేయాలని ప్రజా ప్రతినిధులను,సంబంధిత అధికారులను, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతులు ధర్నా చేయడంతో వాహనాలు కొంతసేపు నిలిచిపోయాయి. సమాచారం తెలుసుకున్న డి ఇ రాందాస్ త్వరలోనే నీటిని విడుదల చేస్తామని చరవాణిలో హామీ ఇవ్వడంతో రైతులు నిరసన ఉపసంహరించుకున్నారు.కార్యక్రమంలో రైతులు మాజీ సర్పంచ్ బిచ్చ నాయక్, మంగీలాల్,సంతోష్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# సంపాదకీయం

## సామ్రాజ్యవాదం-వాణిజ్య వైరం

అమెరికా నాయకత్వంలోని సామ్రాజ్యవాద దేశాలు ఏకపక్షంగా ఇతర దేశాలపై విధించే ఆంక్షలకు ఐరాస నుండి ఎటువంటి ఆమోద ముద్రా లేదు. తమ చెప్పుచేతల్లో మెలగడానికి నిరాకరించే సాహసానికి ఒడిగట్టినందుకు ప్రపంచంలో మూడో వంతు దేశాల మీద ఇప్పటివరకూ ఏదో ఒక విధమైన ఆంక్షలను విధించినట్టు ఒక అంచనా. పశ్చిమ దేశాలలోని ఆర్థిక సంస్థలలో ఆ యా దేశాలు పెట్టిన పెట్టుబడులను స్తంభింపజేయడం ఆ ఆంక్షలలోని ఒక భాగం. ఇరాన్, క్యూబా, ఉత్తర కొరియా వంటి దేశాల విషయంలో ఇదే జరుగుతోంది. ఇటీవల రష్యా కూడా వాటితో పాటు ఈ తరహా ఆంక్షలకు గురైంది. ఈ విధంగా సంపదను స్తంభింపజేయడం పెట్టుబడిదారీ సూత్రాలకే విరుద్ధం. అది కేవలం అంతర్జాతీయ దారి దోపిడీ మాత్రమే. కాని సామ్రాజ్యవాద దేశాలకు ఇటువంటి చర్యలు చేపట్టడంలో ఎటువంటి ఊగిసలాటలూ ఉండవు. పుండు మీద కారం జల్లినట్టు, ఇటీవల ఉక్రెయిన్ యుద్ధం సందర్భంగా స్తంభింపజేసిన రష్యన్ పెట్టుబడుల మీద వచ్చిన వడ్డీని ఆ రష్యా మీద ఉక్రెయిన్ సాగిస్తున్న యుద్ధానికే ఆర్థిక తోడ్పాటుగా అమెరికా అందించింది. ఇంకోవైపు నయా ఉదారవాద విధానాలను మూడవ ప్రపంచ దేశాల మీద అదే పనిగా రుద్దుతున్నారు. అదంతా ఆ దేశాల మంచికేనని మోసపుచ్చే విధంగా చెప్తున్నారు. అంతర్జాతీయ వ్యాపారం మీద ఎటువంటి షరతులూ, ఆంక్షలూ విధించకూడదన్నది ఆ విధానాలలో ఒక భాగం. కాని, అమెరికా తన వంతుకు వచ్చేసరికి మాత్రం అందుకు భిన్నంగా ఆంక్షలు విధించడానికి పూనుకుంది. తమ దేశంలో ఉపాధి అవకాశాలను పెంచుకోడానికి, వాణిజ్య లోటును తగ్గించుకోడానికి ఈ విధంగా చేస్తోంది. ఇతర దేశాలు మాత్రం ఆ విధంగా చేయడానికి వీలు లేదని కన్నెర్ర చేస్తుంది. అమెరికా అనుసరించే ఈ రక్షణాత్మక విధానం ప్రధానంగా చైనాను లక్ష్యంగా చేసుకుంది. ఇప్పుడు ఆ చర్యలను మరింత కఠినంగా అమలు చేయబోతున్నట్టు ట్రంప్ ప్రకటించాడు. చైనా నుండి వచ్చే దిగుమతులపై ఇప్పుడున్న సుంకాలకు తోడు అదనంగా మరో 10 శాతం సుంకాన్ని విధించనున్నట్టు ప్రతిపాదించాడు. చైనా నుండి అవాంఛనీయమైన ఔషధాలు దిగుమతి అవుతున్నాయని, అటువంటి సరుకులు రాకుండా చర్యలు తీసుకుంటామని చైనా నాయకులు హామీ ఇచ్చినా దానిని నిలుపుకోలేకపోయారని, అందుకే అదనపు సుంకాన్ని విధిస్తున్నామని ట్రంప్ తన చర్యను సమర్ధించుకుంటున్నాడు. తాను ఏమనుకుంటే అది చేయగలనని అమెరికన్ సామ్రాజ్యవాదం భావిస్తోంది. తాను ఏం చేస్తే అదే చట్టం అన్నట్టు ఉంది. పెట్టుబడిదారీ వ్యవస్థ సూత్రాలనే తాను ఉల్లంఘించినా, తక్కిన దేశాలు ఏ సూత్రాలను పాటించాలో నిర్దేశించే తాను అవే సూత్రాలను ఉల్లంఘించినా అమెరికా లెక్క చేయదు. ఐతే, ఈ ఏకపక్ష ధోరణి ఇప్పుడు తీవ్ర సవాలును ఎదుర్కుంటోంది. ఇంకా చెప్పాలంటే కుక్క కాటుకి చెప్పు దెబ్బ అన్న పరిస్థితిని అమెరికా చవిచూస్తోంది. సెమి కండక్టర్ల తయారీకి సంబంధించిన టెక్నాలజీని చైనాకు ఎగుమతి చేయకూడదని అమెరికా నిషేధించింది. దానికి ప్రతిస్పందనగా చైనా యాంటిమొనీ అనే లోహాన్ని అమెరికాకు ఎగుమతి చేయకుండా నిషేధించింది (ఈ యాంటిమొనీని వివిధ "భద్రతా" సంబంధిత కార్యకలాపాలలో వినియోగిస్తారు.). దాని వలన అమెరికాలో యాంటిమొనీ ధర విపరీతంగా పెరిగింది. ఇటీవల తాము అమెరికా నుండి ముడిచమురు కొనుగోలును మొత్తంగా ఆపేస్తున్నామని చైనా ప్రకటించింది. ఇది అమెరికాకు పెద్ద దెబ్బ. ఇప్పటికే అమెరికన్ చమురు దిగుమతులను చైనా తగ్గించుకుంటూ వస్తోంది. 2023లో 15.06 కోట్ల బ్యారెళ్ళ ముడిచమురును దిగుమతి చేసుకుంటే దానిని 2024లో 8.19 కోట్ల బ్యారెళ్ళకు తగ్గించుకుంది. అంటే 46 శాతం తగ్గింది. అమెరికా నుండి ముడిచమురును కొనుగోలు చేసే దేశాలలో రెండవ అతి పెద్ద కొనుగోలుదారుగా ఉండిన చైనా ఇప్పుడు ఆరవ స్థానానికి తగ్గింది. ఇప్పుడు పూర్తిగా ఆ దిగుమతులను అమెరికా నుండి నిలిపివేయబోతోంది. ట్రంప్ హయాంలో అమెరికా ప్రపంచంలోనే అతి పెద్ద ముడి చమురు ఉత్పత్తిదారుగా, ఎగుమతిదారుగా తయారైంది. రష్యా నుండి యూరోపియన్ దేశాలు సహజ వాయువును దిగుమతి చేసుకోడానికి నిర్మించిన 'నార్డ్ స్ట్రీమ్' గ్యాస్ పైప్ లైనను 2022లో పేల్చివేయడం వెనుక సిఐఎ హస్తం ఉందని అమెరికన్ పాత్రికేయుడు సైమోర్ హెర్ష్ బలంగా వాదిస్తున్నాడు. అలా పేల్చివేయడం ద్వారా యూరప్ దేశాలు రష్యా నుండి దిగుమతి చేసుకునే బదులు అమెరికా మీద ఆధారపడవలసి వస్తుందన్నదే అమెరికా వ్యూహం. ఆ తర్వాత వాస్తవంగా అదే జరిగింది. కాని ఇప్పుడు చైనా అమెరికా నుండి చమురు కొనుగోలును నిషేధిస్తే అమెరికా కొత్త కొనుగోలుదారులను వెతుక్కోవలసి వస్తుంది. అమెరికా నుండి ముడి చమురు దిగుమతులను నిలిపి వేయాలని చైనా నిర్ణయించడం కేవలం ఒక తక్షణ వాణిజ్య ప్రతీకార చర్య మాత్రమే కాదు. అమెరికా మీద ఇంధన అవసరాల కోసం ఆధారపడే స్థితి నుండి బైటపడాలన్న ఆలోచన కూడా ఉంది. అలా ఆధారపడే స్థితి కొనసాగితే భవిష్యత్తులో అమెరికా ఎప్పుడైనా చైనాను బ్లాక్‌మెయిల్ చేసే అవకాశం ఉంటుంది. అమెరికా నుండి వచ్చే ముడిచమురు దిగుమతులను నిలిపివేస్తే అప్పుడు చైనా ఇంధన అవసరాలు ఎలా తీరుతాయి? దీనిని పరిష్కరించడానికి రష్యా నుండి, ఇరాన్ నుండి, వెనిజులా నుండి ముడి చమురు దిగుమతులను పెంచుకోవాలని చైనా నిర్ణయించింది. ఈ మూడు దేశాలూ అమెరికా దాడులకు లక్ష్యంగా ఉన్న దేశాలే. అవన్నీ అమెరికా ఆంక్షలను ఎదుర్కొంటున్నాయి. ఆంక్షల కారణంగా ఆ దేశాల నుండి ఎగుమతి అయ్యే ముడిచమురు ప్రస్తుతానికి చౌకగా దొరుకుతోంది. రష్యా నుండి ముడి చమురు కొనుగోలును పెంచితే అటు అమెరికా మీద ఆధారపడడమూ తగ్గుతుంది, ఇటు చౌకగా చమరు కూడా లభిస్తుంది. ఇది రెండు విధాలా చైనాకు ప్రయోజనకరమే. దానికి భిన్నంగా ట్రంప్ యూరప్ మార్కెట్‌ను చేజిక్కించుకుని సాధించిన "విజయానికి" బదులు చైనా మార్కెట్‌ను కోల్పోయాడు. దానితోబాటు చైనాను ఒత్తిడి చేయగల శక్తి కూడా తగ్గిపోయింది. చైనా అనుసరిస్తున్న ఈ వైఖరి పట్ల ట్రంప్ చాలా ఆగ్రహంతో ఉన్నాడు.వాటిని తనకు అనుగుణంగా లొంగదీసుకోడానికి అమెరికా అనుసరిస్తున్న ఆంక్షల వ్యూహానికి భిన్నమైన దిశగా అంతర్జాతీయ వాణిజ్య ఒప్పందాలు ఇప్పుడు మొదలయ్యాయి. ఇవి అమెరికన్ సామ్రాజ్యవాద ఆధిపత్యాన్ని బలహీనపరుస్తాయి. చాలా పరిమితమైన, వేళ్ళ మీద లెక్కించగల సంఖ్యలో ఉండే దేశాల మీద ఆంక్షలు విధించినంతకాలమూ ఆ ఆంక్షలు చాలా బలంగా ప్రభావం చూపగలిగాయి. ఆ దేశాలను లొంగదీసుకోడానికి తోడ్పడ్డాయి. కాని ఎప్పుడైతే అమెరికా ఆంక్షలకు గురయ్యే దేశాల సంఖ్య బాగా పెరిగిపోయిందో, అప్పుడు ఆ విధంగా ఆంక్షలకు గురైన దేశాల నడుమ ప్రత్యామ్నాయ వాణిజ్య ఏర్పాట్లకు ప్రాతిపదిక ఏర్పడింది. ప్రపంచంలోని దేశాలలో మూడవ వంతు దేశాలు గనుక అమెరికన్ ఆంక్షలకు గురైతే ఆ దేశాలు తమ నడుమ కుదుర్చుకునే ప్రత్యామ్నాయ ఒప్పందాలు .

# గణతంత్ర దినోత్సవం నుంచి 4 నూతన పథకాల ప్రారంభం

### - ప్రతి మండలంలో ఒక గ్రామంలో 4 పథకాల ప్రారంభ కార్యక్రమం నిర్వహించాలి- ప్రారంభించు గ్రామాలలో ముందస్తుగా సీఎం సందేశం ప్రదర్శించాలి-రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి




సిరిసిల్ల, జనవరి 25,(తెలంగాణ పత్రిక): జనవరి 26 గణతంత్ర దినోత్సవ నుంచి 4 నూతన పథకాల అమలు ప్రారంభం చేయడం జరుగుతుందని రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి అన్నారు.శనివారం రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి నూతన పథకాల ప్రారంభ ఏర్పాట్ల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా నూతన పథకాల ప్రారంభ ఏర్పాట్ల మాట్లాడుతూ, గ్రామ, వార్డు సభలను సమర్థవంతంగా నిర్వహించినందుకు అధికారులకు ముందుగా అభినందనలు తెలిపారు. గణతంత్ర దినోత్సవం నుంచి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్ల, నూతన రేషన్ కార్డుల జారీ పథకాలను లాంఛనంగా ప్రతి మండలంలో ఒక గ్రామంలో ప్రారంభించేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు. ప్రతి మండలంలో 250 నుంచి 400 వరకు ఇండ్లు ఉన్న గ్రామాలను స్థానిక ప్రజా ప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ ఈ గ్రామాలను ఎంపిక చేయాలని అన్నారు. ప్రజా పాలన ప్రారంభించే గ్రామాల జాబితా, గ్రామాలలో 4 పథకాల లబ్ధిదారుల వివరాలను నిర్ణిత నమునాలలో పంపాలని కలెక్టర్లకు సిఎస్ తెలిపారు. జనవరి 26న ఎంపిక చేసిన గ్రామాలలో మధ్యాహ్నం ఒంటి గంటకు 4 పథకాలను అధికారికంగా ప్రారంభించాలని అన్నారు. మండల ప్రత్యేక అధికారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరగాలని, 4 పథకాలకు సంబంధించి సదురు గ్రామాల్లో అర్హులైన వారందరికీ లబ్ధి చేకూరేలా చూడాలని అన్నారు. 4 నూతన పథకాల లాంచింగ్ లో అర్హులు మాత్రమే జాబితాలో ఉండేలా అప్రమత్తంగా ఉండాలని, గ్రామ సభలలో స్వీకరించిన నూతన దరఖాస్తులను సైతం పరిశీలించి అర్హులు ఉంటే రేపటి జాబితాలో యాడ్ చేయాలని అన్నారు. నూతన రేషన్ కార్డుల జారీ ను తహసిల్దార్ బృందం, ఇందిరమ్మ ఇండ్ల జాబితాను ఎంపీడీవో బృందం, రైతు భరోసా జాబితా ను మండల వ్యవసాయ అధికారి బృందం, ఇందిరమ్మ రైతు భరోసా జాబితా ను ఏపిఓ %ఉ% నరేగా బృందం పరిశీలించి, ఆ జాబితాలో అర్హులు మాత్రమే ఉండేలా పథకాలు పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు.నూతన పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమం పండుగ వాతావరణం లో జరగాలని, 4 పథకాలకు సంబంధించి లబ్దిదారులు ప్రారంభ కార్యక్రమానికి వచ్చేలా చూడాలని, లబ్ధిదారుల వివరాలను గ్రామాలలో ప్రదర్శించాలని తెలిపారు. ప్రారంభ కార్యక్రమానికి ప్రతి గ్రామంలో మంచి ఆడియో వీడియో ఏర్పాట్లు చేయాలని, ముందస్తుగా ముఖ్యమంత్రి గారి సందేశాన్ని ప్రతి గ్రామంలో ప్రదర్శించాలని సీఎస్ అన్నారు.4 పథకాలకు సంబంధించిన మార్గదర్శకాలను ప్రజలకు మరో సారి వివరించాలని, ఎంపిక కాబడిన లబ్ధిదారులకు మంజూరు పత్రాలు జారీ చేయాలని, అనంతరం ప్రజా ప్రతినిధులు తమ సందేశాలు అందించాలని, లాంచ్ కార్యక్రమానికి స్థానిక ప్రజాప్రతినిధులను, ప్రభుత్వ అడ్వైజర్లు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్ లను ఆహ్వానించాలని సీఎస్ పేర్కొన్నారు.4 పథకాల లాంచింగ్ కోసం ఎంపిక చేసిన గ్రామాలలో నిర్వహించిన గ్రామసభలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులకు పంపి, నేడు క్షేత్రస్థాయి విచారణ చేయాలని , ఆ దరఖాస్తులలో అర్హులు ఉంటే పేర్లు నమోదు చేసి రేపటి లాంచింగ్ కార్యక్రమంలో పథకాలను సంబంధిత లబ్ధిదారులకు వర్తింపజేయాలని అన్నారు. ప్రతి మండలంలో 4 పథకాల లాంచింగ్ కోసం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని, ఎక్కడ ఎటువంటి గందరగోళం జరిగేందుకు వీలు లేదని, ప్రభుత్వ పథకాలు అర్హులైన చివరి లబ్ధిదారుడు వరకు చేరుతాయనే విశ్వాసాన్ని ప్రజలలో కల్పించాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, రాజన్న సిరిసిల్ల జిల్లాలో 255 గ్రామసభలు, 67 వార్డు సభ్యులు విజయవంతంగా నిర్వహించామని అన్నారు. నూతనంగా 16 వేల 505 రేషన్ కార్డు దరఖాస్తులు, 14 వేల 542 ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తులు, 141 రైతు భరోసా దరఖాస్తులు, 9 వేల 172 ఇందిరమ్మ ఆత్మీయ భరోసా దరఖాస్తులు మొత్తం40360 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. 4 నూతన పథకాల లాంచింగ్ కు ప్రభుత్వ ఆదేశాల మేరకు పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, మండల ప్రత్యేక అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## వికలాంగుల చేయూత

# పథకం ద్వారా చెక్కులు అందజేత

### ప్రతిపక్షాలు అసమర్ధత ఆరోపణలు చేస్తున్నాయి.చూస్తూ ఊరుకునేది లేదు పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వరు

తెలంగాణ పత్రిక:జనవరి 25: ఆళ్లపల్లి మండలం:మండల పరిధిలోని రాయపాడు గ్రామానికి చెందిన తుమ్మ లక్ష్మి గుండాల మండలం కొమ్మగూడెం గ్రామానికి చెందిన నరసింహారావు,కొడవటంచ గ్రామానికి చెందిన అనంత కుమార్ ముగ్గురికి వికలాంగుల చేత పథకం ద్వారా(150000) ఒక లక్ష యాభై వేల రూపాయల చెక్కులను మణుగూరు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీపాయం వెంకటేశ్వర్లు చేతుల మీదగా అందజేత ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ ప్రభుత్వంలో ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అమలవుతాయని తెలిపారు ప్రతిపక్ష నాయకులు అసమర్ధత ఆరోపణలు మానుకోవాలని గత పది సంవత్సరాల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం వరగ పెట్టింది ఏమీ లేదని ప్రజలను పీడించి లక్షల కోట్లు దోచుకోని కేసీఆర్ కుటుంబం రాజబోగాలు అనుభవిస్తున్నారని పైగా కాంగ్రెస్ ప్రభుత్వం మీద బురద చల్లుతున్నారని గాటైనా అయిన విమర్శలు చేశారు ఆళ్లపల్లి మండలంలో



జరుగుతున్న పరిస్థితులు ఎప్పటికప్పుడు గమనిస్తున్న అని తెలిపారు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు చేరువయ్యే పథకాలు అందిస్తుందని తెలియజేశారు అర్హులైన లబ్ధిదారులందరికీ పథకాలు అందుతాయని ప్రజలు ప్రతిపక్ష మాటలు నమ్మవద్దని ఆందోళన చెందవద్దని సూచించారు.ఈ కార్యక్రమం లో ఆళ్ళపల్లి మండల కో ప్రచార కమిటీ అధ్యక్షులు వాసం శ్రీకాంత్,కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## దక్షిణ భారత వైజ్ఞానిక ప్రదర్శనలో బహుమతి పొందిన కుమ్మరి పల్లి ప్రధానోపాధ్యాయుడు



జగిత్యాల జనవరి 25(తెలంగాణ ప్రతిక జిల్లా ప్రతినిధి):ఈ నెల 21 నుండి 25 వరకు పుదుచ్చేరిలో జరిగిన ఆరు రాష్ట్రాల దక్షిణ భారత వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొన్న జగిత్యాల జిల్లా రాయికల్ మండలం కుమ్మరి పల్లి ప్రధానోపాధ్యాయుడు కడకుంట్ల అభయ్ రాజ్ రూపొందించిన తక్కువ ఖర్చు మరియు ఖర్చు లేని బోధనోపకరణాలతో కూడిన సూపర్ సైన్స్ కిట్ కు ప్రత్యేక బహుమతి లభించగా పుదుచ్చేరి ఎస్ సి ఆర్ టీ డైరెక్టర్ ప్రియదర్శిని, జాయింట్ డైరెక్టర్ శివగామి చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా అభయ్ రాజ్ ను జిల్లా విద్యాశాఖాధికారి రాము , జిల్లా సైన్స్ అధికారి మచ్చ రాజశేఖర్, మండల విద్యాశాఖాధికారి శ్రీపతి రాఘవులు, ఉపాధ్యాయ సంఘ నాయకులు అభినందించారు.

## ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు

# వినియోగించుకోవడం మన అందరి బాధ్యత

### 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కునమోదు చేసుకోవాలి

### వెల్దుర్తి మండల తాసిల్దార్ కృష్ణ

వెల్దుర్తి మండలం జనవరి25 తెలంగాణ పత్రికమెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలో శనివారం జాతీయ ఓటర్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. 15వ ఓటర్ దినోత్సవం సందర్భంగా తహసిల్దార్ కృష్ణ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం గ్రామస్తులకు ఓటు హక్కు పై అవగాహన కల్పించారు. అంబేద్కర్ చౌరస్తా వద్ద మానవహారం నిర్వహించి ఓటు హక్కు ప్రాధాన్యతను వివరించారు. అధికారులు, విద్యార్థులు ర్యాలీలో ఓటు హక్కు పై ప్లే కార్డులు చేతబట్టి మన ఓటు మన హక్కు ఓటు ఈజ్ యువర్ వాయిస్ వంటి నినాదాలతో ఓటు ప్రాముఖ్యతపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా తహశీల్దార్ కృష్ణ మాట్లాడుతూ.ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు వినియోగించుకోవడం మన అందరి బాధ్యత 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు నమోదు చేసుకోవాలని, వచ్చే ఎన్నికల్లో సమర్ధ నాయకున్ని ఎన్నుకునేందుకు ఓటు హక్కు ఎంతగానో ఉపయోగపడుతుందని




తాసిల్దార్ కృష్ణ తెలిపారు ఈ కార్యక్రమంలో ఆర్ ఐ నర్సింగ్ యాదవ్, ఫిజికల్ డైరెక్టర్ శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

## కామారెడ్డి పట్టణ ఆర్యవైశ్య సంఘం ఎన్నికలు



తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి 25.అధ్యక్షుడిగా మగులపల్లి భూమేష్ గుప్తా ఎన్నిక కామారెడ్డి పట్టణ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్ష పదవికి ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు ఎన్నికల అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. కామారెడ్డి పట్టణ ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్షులుగా భూమేష్ గుప్తా కొనసాగుతారనీ అని ఎన్నికల అధికారులు తెలిపారు. పట్టణ అధ్యక్ష పదవికి పోట పోటీగా ముగ్గురు వ్యక్తులు పోటీపడి ఎట్టకేలకు ఎన్నికల అధికారులు కీలక సభ్యుల ఆదేశాల మేరకు ఎన్నిక ఏకగ్రీవంగా అయ్యేందుకు అన్ని సంఘాల నాయకులు కలిసి ఎన్నికను ఏకగ్రీవంగా చేసినట్లు తెలిపారు.అధ్యక్షులు మొగిలిపల్లి భూమేష్ గుప్తా మాట్లాడుతూ నా యొక్క గెలుపుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి కామారెడ్డి పట్టణ ఆర్యవైశ్య సంఘం తరఫున ధన్యవాదాలు తెలిపారు. మాజీ కౌన్సిలర్ జూలూరు సుధాకర్ అధ్యక్షునికి సన్మానం చేశారు.

## ఎలిగేడు ప్రాథమిక వ్యవసాయ సహకార

# సంఘం నూతన గోధములు ప్రారంభోత్సవం



ఎలిగేడు, జనవరి25, (తెలంగాణ పత్రిక)- ఎలిగేడు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ గోపు విజయభాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో 134వ సర్వసభ సమావేశం. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు హాజరై సింగిల్ విండో గోదాములను నర్సాపూర్ గ్రామంలో రూ.14 లక్షల 50 వేల రూపాయలతో, లాలపల్లి గ్రామంలో రూ.19 లక్షలతో నిర్మాణం చేసిన గోదాములను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఎలిగేడు సహకార సంఘాన్ని 1954లో మా తాత రాజేశ్వరరావు ఏర్పాటుచేసి 1957లో ఎకరా 20 గుంటల భూమిని కొనుగోలు చేసి సంఘాన్ని నడిపించారని ఆ సంఘం నేటి వరకు అంచలంచలుగా ఎదిగి సహకార సంఘం అన్ని సౌకర్యాలతో సొంత బిల్డింగ్ తో పాటు రైతులకు అందుబాటులో ఎరువులను అందుబాటులో ఉంచేందుకు ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమని తెలిపారు. అంతేకాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలంలోనే ఎలిగేడు మండల్,లాలపల్లి గ్రామంలో నాలుగున్నర కోట్లకు రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. అలాగే గ్రామంలో జిపి బిల్డింగ, మహిళా బిల్డింగ్ కోసం కృషి చేస్తానని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే విజయరమణారావును సింగిల్ విండో చైర్మన్ పాలకవర్గం శాలువాతో సన్మానించారు,

ఈ కార్యక్రమంలో సహకార సంఘం డిసిఒ శ్రీ మాల, అసిస్టెంట్ రిజిస్టర్ వెంకటేశ్వర్లు, సీఈవో కేశెట్టి విక్రమ్, యూత్ కాంగ్రెస్ నాయకుడు దుగ్యాల సంతోష్ రావు, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు సామా రాజేశ్వర్ రెడ్డి, మాజీ సర్పంచులు సింగిరెడ్డి ఎల్లవ్వరాజేశ్వర్ రెడ్డి, తంగెల స్వప్నకుమార్, బాలసాని పరిశ్ర మలు గౌడ్, హర్షణ పల్లి వెంకటేశ్వరరావు, రైతులు, కార్యకర్తలు, నాయకులు, పాల్గొన్నారు.

## జాతీయ ఓటర్ల దినోత్సవం.

ఎలిగేడు, జనవరి25, (తెలంగాణ పత్రిక)- ఎలిగేడు మండల హెడ్ క్వార్టర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఓటర్ల దినోత్సవం 2025 శనివారం రోజున నిర్వహించడం జరిగింది. భాగంగా తాసిల్దార్ బషీరుద్దీన్ సీనియర్ సిటిజరులకు సన్మానం నిర్వహించి ప్రతి ఓటర్ తో ప్రతిజ్ఞ చేయించడం జరిగినదని, పిల్లలతో ముగ్గుల పోటీ నిర్వహించి పోటీలో గెలిచిన వారికి బహుమతి మరియు, ఆప్రెసిమేషన్ సర్టిఫికెట్ ప్రధానం చేయడం జరిగినది. కార్యక్రమం లో తాసిల్దార్ బషీరుద్దీన్, డిప్యూటీ తాసిల్దార్ కిరణ్, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు దేవేందర్ రావ, ఆర్ ఐ జయలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి అంజలి పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవం నుంచి 4 నూతన పథకాల ప్రారంభం

**-ప్రతి మండలంలో ఒక గ్రామంలో 4 పథకాల ప్రారంభ కార్యక్రమం నిర్వహించాలి**

**-ప్రారంభించు గ్రామాలలో ముందస్తుగా సీఎం సందేశం ప్రదర్శించాలి**

**-నూతన పథకాల ప్రారంభ ఏర్పాట్ల పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సిఎస్**



తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 25. జనవరి 26 గణతంత్ర దినోత్సవ నుంచి 4 నూతన పథకాల అమలు ప్రారంభం చేయడం జరుగుతుందని రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి అన్నారు.శనివారం రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి నూతన పథకాల ప్రారంభ ఏర్పాట్ల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన పథకాల ప్రారంభ ఏర్పాట్ల మాట్లాడుతూ, గ్రామ, వార్డు సభలను సమర్ధవంతంగా నిర్వహించినందుకు అధికారులకు ముందుగా అభినందనలు తెలిపారు. గణతంత్ర దినోత్సవం నుంచి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్ల, నూతన రేషన్ కార్డుల జారీ పథకాలను లాంఛనంగా ప్రతి మండలంలో ఒక గ్రామంలో ప్రారంభించేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు. ప్రతి మండలంలో 250 నుంచి 400 వరకు ఇండ్లు ఉన్న గ్రామాలను స్థానిక ప్రజా ప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ ఈ గ్రామాలను ఎంపిక చేయాలని అన్నారు. ప్రజా పాలన ప్రారంభించే గ్రామాల జాబితా, గ్రామాలలో 4 పథకాల లబ్ధిదారుల వివరాలను నిర్ణిత నమునాలలో పంపాలని కలెక్టర్లకు సిఎస్ తెలిపారు. జనవరి 26న ఎంపిక చేసిన గ్రామాలలో మధ్యాహ్నం ఒంటి గంటకు 4 పథకాలను అధికారికంగా ప్రారంభించాలని అన్నారు. మండల ప్రత్యేక అధికారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరగాలని, 4 పథకాలకు సంబంధించి సదురు గ్రామాల్లో అర్హులైన వారందరికీ లబ్ధి చేకూరేలా చూడాలని అన్నారు. 4 నూతన పథకాల లాంచింగ్ లో అర్హులు మాత్రమే జాబితాలో ఉండేలా అప్రమత్తంగా ఉండాలని, గ్రామ సభలలో స్వీకరించిన నూతన దరఖాస్తులను సైతం పరిశీలించి అర్హులు ఉంటే రేపటి జాబితాలో యాడ్ చేయాలని అన్నారు. నూతన రేషన్ కార్డుల జారీ ను తహసిల్దార్ బృందం, ఇందిరమ్మ ఇండ్ల జాబితాను ఎంపీడీవో బృందం, రైతు భరోసా జాబితా ను మండల వ్యవసాయ అధికారి బృందం, ఇందిరమ్మ రైతు భరోసా జాబితా ను ఏపిఓ %ఉ% నరేగా బృందం పరిశీలించి, ఆ జాబితాలో అర్హులు మాత్రమే ఉండేలా పథకాలు పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు. నూతన పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమం పండుగ వాతావరణం లో జరగాలని, 4 పథకాలకు సంబంధించి లబ్దిదారులు ప్రారంభ కార్యక్రమానికి వచ్చేలా చూడాలని, లబ్ధిదారుల వివరాలను గ్రామాలలో ప్రదర్శించాలని తెలిపారు. ప్రారంభ కార్యక్రమానికి ప్రతి గ్రామంలో మంచి ఆడియో వీడియో ఏర్పాట్లు చేయాలని, ముందస్తుగా ముఖ్యమంత్రి గారి సందేశాన్ని ప్రతి గ్రామంలో ప్రదర్శించాలని సీఎస్ అన్నారు. 4 పథకాలకు సంబంధించిన మార్గదర్శకాలను ప్రజలకు మరో సారి వివరించాలని, ఎంపిక కాబడిన లబ్ధిదారులకు మంజూరు పత్రాలు జారీ చేయాలని, అనంతరం ప్రజా ప్రతినిధులు తమ సందేశాలు అందించాలని, లాంచ్ కార్యక్రమానికి స్థానిక ప్రజాప్రతినిధులను, ప్రభుత్వ అడ్వైజర్లు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్ లను ఆహ్వానించాలని సీఎస్ పేర్కొన్నారు. 4 పథకాల లాంచింగ్ కోసం



ఎంపిక చేసిన గ్రామాలలో నిర్వహించిన గ్రామసభలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులకు పంపి, నేడు క్షేత్రస్థాయి విచారణ చేయాలని , ఆ దరఖాస్తులలో అర్హులు ఉంటే పేర్లు నమోదు చేసి రేపటి లాంచింగ్ కార్యక్రమంలో పథకాలను సంబంధిత లబ్ధిదారులకు వర్తింపజేయాలని అన్నారు.లి ప్రతి మండలంలో 4 పథకాల లాంచింగ్ కోసం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని, ఎక్కడ ఎటువంటి గందరగోళం జరిగేందుకు వీలు లేదని, ప్రభుత్వ పథకాలు అర్హులైన చివరి లబ్ధిదారుడు వరకు చేరుతాయనే విశ్వాసాన్ని ప్రజలలో కల్పించాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ, జిల్లాలో 535 గ్రామ సభలు, 80 వార్డు సభలు నిరచించడం జరిగిందని, రేషన్ కార్డుల.కొరకు 54,534, ఇందిరమ్మ ఇండ్ల కొరకు 28,653 , రైతు భరోసా కోసం 2,653, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కోసం 18,098 దరఖాస్తులు రావడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతీ మండలంలో ఒక గ్రామాన్ని ఎంపిక చేసి బ్లాబ్ధిదారుల జాబితాలు సిద్ధం చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వి.విక్టర్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, జిల్లా వ్యవసాయ అధికారి తిరుమల ప్రసాద్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రావు, జడ్పీ సీఈవో చందర్, జిల్లా పౌర సరఫరాల అధికారి మల్లికార్జున్, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అపోహాలను వీడి రక్తదానం చేయాలి



తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 25.అపోహాలని వీడి రక్తదానం చేయడానికి యువత ముందుకు రావాలని కామారెడ్డి బ్లడ్ డోనర్స్ అధ్యక్షులు పరిహారం కిరణ్ యువకులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కామారెడ్డి బ్లడ్ దోనర్స్ అద్వర్యంలో శనివారం రక్త నిధి కేబీఎస్లో బ్లడ్ నిల్వ లేనందువల్ల శనివారం కామారెడ్డి బ్లడ్ దోనర్స్ అధ్యక్షులు పడిహర్ కిరణ్ పిలుపు మేరకు కామారెడ్డి బ్లడ్ దోనర్స్ ఉపాధ్యక్షులు సాయి కిరణ్ బి పాజిటివ్ బ్లాడ్ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ రోజుతో 50 సార్లు రక్తదానం చేయడం జరిగిందనీ, కామారెడ్డి బ్లడ్ ఆర్గనైజేర్ కమిటీ మెంబెర్ సంగిశెట్టి సంతోష్ %ూ% పాజిటివ్ రక్తం ఇచ్చారు. తను ఈరోజుతో 30 సార్లు రక్ధధానం చేశారనీ, ఇది చాలా మంచి పరిణామన్నారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా టూ వీలర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు, మా కామారెడ్డి బ్లడ్ బ్యాంక్ ఆర్గనైజర్ పడిహార్ కిరణ్, పట్టణ సేకరేటరీ రాజా, గంగయ్య, జిల్లా కార్యదర్శి పుట్ట చంద్రశేఖర్, సీనియర్ సలహాదారు రఫిక్ పాల్గొన్నారు.

# ప్రజా పాలనలో ప్రతీ ఇంటికి సంక్షేమ పథకం.ప్రణవ్..

**- అధైర్యపడకండి అర్హులందరికీ సంక్షేమ ఫలాలు-- రేపటి నుండి నాలుగు పథకాలు ప్రారంభం- సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా చూడాలని కాంగ్రెస్ నాయకులకు ప్రణవ్ సూచన.- కౌశిక్ రెడ్డి ఎమ్మెల్యే వ వీధి రౌడీవా?- గ్రామ సభలో ప్రజలు నిన్ను తిరస్కరించారు.దాన్ని ప్రెస్ మీట్ పెట్టీ మరి చెప్పడం హాస్యాస్పదం-- త్వరలో జమ్మికుంట మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణస్వీకార కార్యక్రమం.**



హుజురాబాద్ జనవరి 25 (తెలంగాణ పత్రిక)గత నాలుగు రోజుల నుండి నిర్వహిస్తున్న గ్రామ సభలలో ప్రజలు నుండి వచ్చిన ప్రతి దరఖాస్తును పరిశీలించి అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వ పథకాలు అందేలా గా చూస్తామని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.శనివారం రోజున జమ్మికుంట పట్టణంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో కౌన్సిలర్లుగా ఐదు సంవత్సరాలు పదవి కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా కాంగ్రెస్ కౌన్సిలర్లను ఘనంగా సన్మా నించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ పదవీ లేకపోయినా ప్రజాక్షేత్రంలో ఉండి ప్రజా సమస్యలపై పోరాడాలని సూచించారు.ప్రజా ప్రభుత్వంలో ప్రజలు తమ సమస్యలు చెప్పుకునేందుకే గ్రామ సభలు నిర్వహించామని,ఇది నిరంతర ప్రక్రియ అని అన్నారు.ఇలాంటి మంచి కార్యక్రమాలు చూసి ఓర్వలేని స్థానిక ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు.పదేళ్లపాటు అధికారం లో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం,నాయకులు ఒక్కరోజు కూడా ఇలాంటి గ్రామసభలు గ్రామాల్లో నిర్వహించలేదని ,నిర్వహించకపోగా తమ ప్రభుత్వం చేస్తున్న మంచిని ఓర్వలేకనే చిల్లర ఆరోపణలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.మూడేళ్ల పాటు ఎమ్మెల్సీగా,ప్రభుత్వ విప్ గా ఉన్న కౌశిక్ రెడ్డి హుజురాబాద్ ప్రాంతంలో ఏ ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లు అర్హులైన పేద ప్రజలకు ఇచ్చాడా అని ప్రశ్నించారు.ప్రజలు ఎవరు అధర్యపడవద్దని అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వ పథకాలు అందేలాగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.స్థానిక ఎమ్మెల్యే వీధి రౌడీ లాగా ప్రవర్తించి హుజురాబాద్ పరువు తీస్తున్నాడని,ఇకపై కాంగ్రెస్ కార్యకర్తల జోలికి వస్తే ఊరుకునేదే లేదని తీవ్రంగా హెచ్చరించారు.మరోవైపు గ్రామ సభల్లో కాంగ్రెస్ ప్రభుత్వం మార్కెట్,దేవాలయాల అభివృద్ధికి కట్టుబడి ఉందని త్వరలోనే జమ్మికుంట మార్కెట్ చైర్మన్ పదవి స్వీకరణ కార్యక్రమం ఉ ంటుందని అన్నారు. తనపై దాడి జరగలేదని కౌశిక్ రెడ్డి ప్రెస్ మీట్ పెట్టీ మరీ చెప్పడం హాస్యాస్పదంగా ఉందని ప్రణవ్ అన్నారు.ప్రజా సమస్యలపై,పథకాలపై ప్రజలకు వివరించాలిమీడియా వేదికగా తనపై ప్రజల ఆగ్రహాన్ని వ్యక్తపరిచిన తీరు పట్ల స్పందించడం కౌశిక్ రెడ్డి అవివేకతనానికి నిదర్శనమని,మరోవైపు ప్రజలు తిరస్కరించిన వీడియోలు సోషల్ మీడియాలో ప్రచారం అయినవని ఒక్కసారి కౌశిక్ రెడ్డి వాటిని చూసుకోవాలని సూచించారు.పబ్లిసిటీ కోసం,రీల్స్ కోసం ఏం చేస్తున్నాడో ఏం మాట్లాడుతున్నాడో తెలియని కౌశిక్ రెడ్డికి రాబోయే రోజుల్లో హుజురాబాద్ ప్రజలే తన ప్రవర్తన పట్ల తగిన బుద్ధి చెప్తారనీ అన్నారు.

## విద్యార్థులకు మార్క్ పోలింగ్ నిర్వహించి ఓటు వేసే అవగాహన కల్పించారు : ప్రధానోపాధ్యాయుడు సాంబయ్య




వెల్దుర్తి మండలం జనవరి25 తెలంగాణ పత్రికమెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం జాతీయ ఓటర్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. 15వ జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు మార్క్ పోలింగ్ నిర్వహించారు. విద్యార్థులు ఓట్లు వేసి తమ నాయకుడిని ఎన్నుకున్నారు. 18 సంవత్సరాల నుండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని, సమర్థ నాయకున్ని ఎన్నుకునేందుకు ఓటు హక్కు ఎంతగానో ఉ పయోగపడుతుందని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సాంబయ్య ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

# ఏకగ్రీవంగా ఎన్నికైన సూర్యపేట జిల్లా పాస్టర్స్ పెలోషిఫ్ కమిటీ




సూర్యాపేట జిల్లా బ్యూరో తెలంగాణ పత్రిక జనవరి 25 :సూర్యాపేట జిల్లా కేంద్రం లోని మన్నా చర్చ్ నందు సూర్యాపేట జిల్లా పాస్టర్స్ పెలోషిఫ్ గౌరవ అధ్యక్షులు బిషప్ సి. హెచ్. సాల్మాన్ రాజు, సలహాదారులు రెవ. డా. పి. జాన్ మార్క్, రెవ. మిట్టగడుపుల హోజర్య, పాస్టర్ ఇంజమూరి గాబ్రియేల్,రెవ. జి. బాబు రావు,రెవ. వి. యెషయా, రెవ. స్వామి దాసు, రెవ.మీసా దేవసహాయం, రెవ. మేడి పాల్, రెవ. తలకప్పల సుధాకర్ ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా పాస్టర్స్ పెలోషిఫ్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. సూర్యాపేట నియోజకవర్గంలోని నాలుగు నియోజకవర్గలనుండి , 23 మండలాల దైవజనులు 250 మంది పాల్గొనీ విజయవంతం చేశారు. కమిటీ అధ్యక్షులు : రెవ.గడ్డం దేవిడ్ రాజు (హుజూర్నగర్ ),వర్కింగ్ ప్రెసిడెంట్ : బిషప్ దుర్గం ప్రభాకర్ (సూర్యాపేట), ఉపాధ్యక్షులు :రెవ జి. ఆర్. అబ్రాహాము (కోదాడ ),ప్రధాన కార్యదర్శి :బ్రదర్ వి. పి. దానియేలు (తుంగతుర్తి ),కోశాధికారి : రెవ. రెమడాల రూబెన్ (సూర్యాపేట ), ఉపాధ్యక్షులు బ్రదర్ జాటోత్ దేవిడ్ రాజు,కమిటీ సభ్యులు ఉపాధ్యాక్షులు రెవ.అన్నేపాక రవికాంత్,కార్య వర్గ సభ్యులు రెవ యం. వి. పీటర్,పాస్టర్ బి.జోసెఫ్, పాస్టర్ పి. సామెల్,సహా కార్యదర్శి పాస్టర్ మాతంగి నెహెమ్యా, పాస్టర్ యన్.రాజ్ కుమార్,బ్రదర్ బాబు రావు, రెవ. టి. సైమన్, రెవ ఏర్పుల క్రిస్టోఫర్, పాస్టర్ వి. పిలిఫ్ లను కమిటీ సభ్యులు గాను ఎన్నుకొన్నారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు రెవ. జి. దేవిడ్ రాజు మాట్లాడుతూ నన్ను ఎన్నుకున్న పాస్టర్స్ అందరికి కృతజ్ఞతలు తెలుపుతూ క్రైస్తవుల అభివృద్ధి కొరకు అందరిని కలుపుకొని ముందుకేలతనని అన్నారు.సూర్యాపేట నియోజకవర్గం అధ్యక్షులు రెవ. జలగం జేమ్స్, రెవ. డా గుంటూరు శాంతాయ్య, రెవ. రాజబాబు,రెవ గుగులోతు బాలాజీ నాయక్,తలకప్పల దయాకర్, రెవ. ఉటుకూరి రాజు, పాస్టర్ పాతకోటి జాషువా, పాస్టర్ పెదపంగా ఆమోస్ పాస్టర్ పి. కోర్నెలి,బొజ్జ ప్రశాంత్ కుమార్, యల్క ప్రభాకర్, రెవ. టి. కిరణ్ బాబు, బానోత్ సుధాకర్, రెవ. పి.వి. బోయాజ్, పాస్టర్ పాతకోటి దేవదానం తదితరులు పాల్గొన్నారు.

## బి.ఆర్.ఎస్ కార్యకర్తలు

# గ్రామ సభను అడ్డుకోవడం ఆస్యాస్పదం

తుంగతుర్తి నియోజకవర్గ:ప్రతినిధి : షేక్ జానీ. తెలంగాణ పత్రిక జనవరి 25.తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో నిన్న జరిగిన గ్రామసభను కొంత మంది బిఆర్ఎస్ కార్యకర్తలు అడ్డుకోవడం అస్యాస్పదం అని యూత్ కాంగ్రెస్ మండల కార్యదర్శి కొండగడుపుల నవీన్ అన్నారు. ప్రజలు ఆందోళన చేందోందు అన్నారు. ఈ లిస్టు ఫైనల్ కాదు అన్నారు.గత దశాబ్ద కాలంలో ఒక్క సారి కూడా గ్రామసభ నిర్వహించని ప్రభుత్వం బిఆర్ఎస్ కాదా అన్నారు. దళిత బంధు పథకం ఇచ్చే సమయంలో ఏ గ్రామ సభ పెట్టి ప్రజల నిర్ణయం తీసుకొని ఇంప్లిమెంటేషన్ చేశారని ప్రశ్నించారు.ప్రభుత్వ పథకాలు ఏవైనా ఆనాటి స్థానిక ఎమ్మెల్యే గాదరి కిషోర్ మరియు లోకల్ నాయకులు చెప్పిన పేర్లను మాత్రమే ప్రభుత్వ పథకాలకు పరిమితం చేశారు అని గుర్తు చేశారు. ఏ ఒక్క నిరుపేద ప్రజలకు కూడా కనీసం రేషన్ కార్డు ఇవ్వలేని ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వం అని గుర్తు చేశారు. రైతుబంధు పేరుతో రాష్ట్ర బడ్జెట్ మొత్తం వెలమ, రెడ్డి దొరలకే కట్టబెట్టారు అని,ఈ నాటి ప్రజా ప్రభుత్వం భూమి లేని ప్రజలకు కూడా భరోసా కల్పించడానికి సంవత్సరానికి 12వెయ్యిల రూపాయలు ఇస్తుంది అన్నారు.డబల్ బెడ్ రూమ్ అంటూ కట్టించి పందులకే



పరిమితం చేశారని దొజమెత్తారు. ఇవాళ లబ్ధిదారుల ఎంపిక , రైతు ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు,ఆరు గ్యారెం టీలు ఏవైనా అర్హులం దరికీ ఇచ్చే బాధ్యత మన రేవంతన్న తీసుకున్న నిర్ణయం. అం దరికీ అందజేయడం అన్న లక్ష్యం. ప్రతి పేద కుటుంబానికి ప్రభు త్వ పథకాలు అందే విధంగా ప్రజా ప్రభుత్వం బాధ్యత తీసుకుంటుందని అన్నారు. అన్ని గ్రామాల ప్రజలు గ్రామ సభ అధికారులు చెప్పిన సూచన పాటిస్తూ నిర్వహించుకోవాలని తెలియజేశారు.ఇందిరమ్మ రాజ్యంలో పేదలందరికీ న్యాయం జరుగుతుందని తెలియజేశారు. కొంతమంది బి ఆర్ ఎస్ నాయకులు రెచ్చగొట్టి ప్రజలను గందరగోళానికి గురి చేస్తున్నారని,అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## అంబారిపేట అటవిశాఖ

# పార్క్‌ను సందర్శించిన ఎమ్మెల్సీ...

జగిత్యాల జనవరి 26(తెలంగాణ ప్రతిక జిల్లా ప్రతినిధి) : జగిత్యాల రూరల్ మండలం అంబారిపేటలో అటవీశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పార్కులో ముఖ్యంగా అంబారిపేట రైతులకు టికెట్ వంటి ఎలాంటి ఆంక్షలు పెట్టొద్దని పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి అటవీశాఖ అధికారులకు సూచించారు. జగిత్యాల అర్బన్ అంబారిపెట పార్క్ ను పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ విజయలక్ష్మి, మున్సిపల్ కౌన్సిలర్స్, కాంగ్రెస్ నాయకులతో కలిసి సందర్శించారు. ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి అటవీ శాఖ జగిత్యాల రేంజ్ ఆఫీసర్ పద్మారావు పూలమొక్క అందించి స్వాగతం పలికారు.నాయకులు, అధికారులతో కలిసి ఎమ్మెల్సీ పార్కులో తిరిగి పలు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ ప్రధానంగా అంబారి పేట్ రైతులకు ఏలాంటి ఆంక్షలు పెట్టొద్దన్నారు. అంబారి పేట్ రైతుల పొలాలకు దారి ఇదేనని చెబుతూ రైతులు పొలం దగ్గరికి వెళ్తే టికెట్ లాంటి అంక్షలు విధించరాదన్నారు. అలాగే పార్కులో ఎంట్రీ, ఎగ్జిట్ రిజిస్టర్ లో ఆధారాలు గల ప్రూఫ్ లాంటి జాగ్రత్తలు, సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తే పార్కులో సెక్యూరిటీ ఉంటుందని జీవన్ రెడ్డి



అన్నారు.పార్కు కు వచ్చిన సందర్శకులకు నీటి సమస్య, తదితర సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆయన ఫారెస్ట్ అధికారులకు సూచించారు. మెడికల్ కిట్‌తో పాటు పలు జాగ్రత్తలు తీసుకోవాలని జీవన్ రెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ శ్రీనివాస్, బీట్ ఆఫీసర్ శ్రీనివాస్, కౌన్సిలర్లు దుర్గయ్య, హనుమండ్ల జయశ్రీ, నక్క జీవన్, ఆసియా సుల్తానా, కాంగ్రెస్ నాయకులు జున్ను రాజేందర్, రజినీకాంత్,బొల్లి శేఖర్, గిరిధర్, అల్లాల సరిత, రమేష్ రావు తదితరులు పాల్గొన్నారు.

# అధైర్యపడకుండి మళ్లీ అందరిని గెలిపించుకునే బాధ్యత నాది..

## హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ కౌన్సిలర్లను మళ్లీ గెలిపించుకునే బాధ్యత తాను తీసుకుంటానని హామీ ఇచ్చారు. శనివారం హుజురాబాద్ మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాలకవర్గ పదవీ విరమణ సన్మాన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత ఐదు సంవత్సరాల్లో కౌన్సిలర్లు తమ తమ వార్డుల్లో ప్రజలకు అభివృద్ధి పనులు అందించారని కొనియాడారు. పదవీ విరమణ తర్వాత కూడా ప్రజల సమస్యలపై పోరాడుతూ, సంబంధాలను కొనసాగించాలంటూ కౌన్సిలర్లకు సూచించారు. "ప్రజా సమస్యలపై ఎప్పుడూ స్పందిస్తాను" ఎమ్మెల్యేగా తనను గెలిపించడానికి కృషి చేసిన కౌన్సిలర్లను మళ్లీ గెలిపించుకోవడం తన బాధ్యత అని పాడి కౌశిక్ రెడ్డి చెప్పారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎల్లప్పుడూ ముందుంటానని హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ కార్యాలయానికి వచ్చే ప్రజా సమస్యలపై వెంటనే చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్‌కు సూచించారు. రాబోయే ఎన్నికల వరకు ప్రజల మధ్యలోనే ఉంటూ, వారి అవసరాలను తీర్చడంలో తాను కీలక పాత్ర పోషిస్తానని తెలిపారు. ప్రభుత్వ సంబంధిత సమస్యలు




వచ్చినప్పుడు ప్రజలకు అండగా నిలుస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ గందె రాధిక శ్రీనివాస్, వైస్ చైర్పర్సన్ కొలిపాక నిర్మల శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ సమ్మయ్యతో పాటు వివిధ వార్డుల కౌన్సిలర్లు పాల్గొన్నారు. "గతంలో చేసిన అభివృద్ధి మా బలం – రాబోయే గెలుపు మా లక్ష్యం!" హుజురాబాద్ ప్రజల ఆకాంక్షలను సాధించడంలో ఎల్లప్పుడూ ముందుండే ఆత్మవిశ్వాసాన్ని వ్యక్తం చేసిన పాడి కౌశిక్ రెడ్డి.

## అగ్ని విపత్తు అవగాహన కార్యక్రమం







తెలంగాణ పత్రిక ప్రతినిధి(జనవరి 25)నేషనల్ హైవే-65 వ నెంబర్ జాతీయ రహదారి కంకోల్ డేక్కన్ టోల్ ప్లాజా వద్ద శనివారం మధ్యాహ్నం 36 వ జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవంలో బాగంగా సదాశివపేట అగ్నిమాపక శాఖ వారు అగ్ని ప్రమాదాల పైన అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. వంట గ్యాస్ సిలిండర్ పేలుడు, విద్యుత్, పెట్రోల్, డీజిల్ మంటలను ఎలా ఎదుర్కోవాలో ప్రదర్శన ద్వారా వివరించారు. రోడ్డు ప్రమాదంలో వ్యక్తిని ఎలా సి.పి.ఆర్ చేయాలో అవగాహన కల్పించారు.సదాశివపేట అగ్నిమాపక స్టేషన్ అధికారి భిక్షపతి వారి సిబ్బంది మరియు డెక్కన్ టోల్ ప్లాజా సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా పదవీ విరమణ మహోత్సవం

## - ప్రజల్లో ఉంటే అధికారంలో ఉన్నట్టే - ప్రజల కష్టసుఖాల్లో పాలు పంచుకోండి- రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ





తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 25 :కామారెడ్డి మున్సిపల్ చైర్పర్సన్ వైస్ చైర్ ర్సన్ మున్సిపల్ కౌన్సిలర్ల పదవి విరమణ మహోత్సవం శనివారంతో ముగిసింది. కామారెడ్డి జిల్లా కేంద్ర సమీపం లోని పర్ణిక ప్యాలెస్ లో ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ కౌన్సిలర్ పదవి విరమణ కార్యక్రమానికి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రజల్లో ఉంటే రాజకీయ నాయకులు అధికారంలో ఉన్నట్టేనని ప్రజల సమస్యలను తీర్చడానికి అధికారంలో ఉ ఒడవలసిన అవసరం లేదన్నారు. గత తొమ్మిది నెలల కాలంలోనే గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి చైర్పర్సన్ గా ఉండి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసి కామారెడ్డిని అభివృద్ధి పథంలో తీసుకువెళ్లారన్నారు. మీ పదవి ముగిసిన తర్వాత కూడా మీరు ప్రజల కోసం ప్రతి విషయాన్ని మున్సిపల్ కమిషనర్ ఇతర అధికారులతో పాలుపంచుకొని ప్రజల సమస్యలను తీర్చడానికి ముందు ఉండాలన్నారు. గత పదివీ కాలంలో కామారెడ్డి చాలా వెనుకబడిపోయిందని దానిని మనమంతా కలిసి ముందుకు తీసుకెళ్లవలసిన అవసరం ఉందన్నారు. ఇప్పటికే 93 కోట్లతో కామారెడ్డి ని అభివృద్ధి చేయడం జరిగిందని కామారెడ్డి లో నీటి ఎద్దడిని నివారించేందుకు 1993 94 సంవత్సరంలోనే బుర్ర మత్తడి నుండి నీరును గోదావరి జలాలను 240 కోట్ల ఖర్చుతో తీసుకురావడం జరిగిందన్నారు. కామారెడ్డికి గోదావరి జలాలు రావడానికి పైపులు తరచూ పగిలిపోతూ ఇబ్బందులకు గరి అవుతుందని వాటి స్థానంలో కొత్త పైపులను వేసి తీసుకువచ్చేందుకు నూతన పైపు లైన్లను వేయడం జరుగుతుందని ఈ లైన్లు పూర్తయితే 20 సంవత్సరాల వరకు నీటి కొరత ఉండదన్నారు. త్వరలోనే మెగా కన్స్ట్రక్షన్ కంపెనీతో సమావేశమై చర్చలు జరపడం జరుగుతుందని అన్నారు. అమృత్ నిధులు 383 కోట్ల నిధుల ఖర్చు కోసం త్వరలోనే రివ్యూ సమావేశాన్ని ఏర్పాటు చేయాలని కామారెడ్డి మున్సిపల్ కమిషనర్ స్పందనకు సూచించారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలో మిగిలిపోయిన ఆరు వార్డుల్లో ఒక్కొక్క సీసీ రోడ్డుకు 10 లక్షల చొప్పున కేటాయించడం జరుగుతుందని వీటి పనులను ప్రారంభించి పూర్తి చేసి ప్రస్తుతం పదవి విరమణ పొందిన కౌన్సిలర్లతోనే ప్రారంభించడం జరుగుతుందన్నారు. అందుకు మీరు ఏం చింతించవలసిన అవసరం లేదన్నారు. కామారెడ్డికి అన్ని విధాల అభివృద్ధి జరుగుతుంటే ఓ వ్యక్తి కాంప్లెక్స్ చేయడం ద్వారా సిసి రోడ్ల బిల్లులు బోర్ల బిల్లులు ఆగిపోయాయని ప్రస్తుతం బోరు వేయాలంటే ఇబ్బందికరంగా ఉందన్నారు. ప్రస్తుత ఈ తరుణంలో రాజకీయాలు మాట్లాడం సరికాదని తర్వాత మాట్లాడుకుందాం అన్నారు.అంతకుముందు మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందు ప్రియ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ తాము కామారెడ్డిని అభివృద్ధి చేస్తామని నమ్మి ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ ఈ అవకాశాన్ని తమకు ఇచ్చారని, ఈ తొమ్మిది నెలల కాలంలోనే కామారెడ్డిని ఐదు సంవత్సరాలలో చేసే అభివృద్ధిని చేశామన్నారు. కామారెడ్డి ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసేందుకు తమకు మరొకసారి అవకాశం ఇవ్వాలని ఈ సందర్భంగా షబ్బీర్ అలీని కోరారు.

## బీసీ రిజర్వేషన్లు పెంచిన తర్వాతే స్థానిక ఎన్నికలు నిర్వహించాలి

# నామినేటెడ్ పదవులలో బీసీలకు ప్రాధాన్యత ఇవ్వండి

### - ఛైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్



పెబ్బేరు జనవరి25 ( తెలంగాణ పత్రిక):
బీసీ రిజర్వేషన్లు పెంచిన త ర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని బీసీ పొలిటికల్ జెఏసి రాష్ట్ర ఛైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శనివారం పెబ్బేరు పట్టణ కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో విలేఖరుల సమావేశం ఏర్పాటు చేశారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం సమగ్ర కులగణన చేపట్టిందని, దాని ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు పెంచాలని కోరారు. రిజర్వేషన్లు పెంచిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని గుర్తు చేశారు.ఇచ్చిన మాట ప్రకారం 42 శాతం రిజర్వేషన్లు కల్పించి బీసీల హృదయాల్లో సుస్థిరమైన స్థానాన్ని సంపాదించు కుంటారని ఆశిస్తున్నామన్నారు.నామినేటెడ్ పదవుల విషయంలో ఉమ్మడి జిల్లా బీసీ నాయకులకు తీవ్ర అన్యాయం జరిగిందని,ఇప్పటివరకు రాష్ట్ర స్థాయి పదవులు దాదాపు 10 మందికి ఇవ్వగా అందులో ఒక్క పదవీ కూడా బీసీలకు ఇవ్వలేదని,ఈ విషయంపై ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు కూడా మాట్లాడకపోవడం బాధాకరమన్నారు.త్వరలో భర్తీ చేయనున్న ప్రభుత్వ పదవులలోనైనా బీసీలకు ప్రాధాన్యం ఇవ్వాలని సిఎం రేవంత్ రెడ్డిని కోరారు.సింగిల్ విండో ఎన్నికల్లో డైరెక్టర్లకు రిజర్వేషన్లు కల్పించిన ప్రభుత్వాలు అధ్యక్షులకు మాత్రం కల్పించలేదని,దీంతో రాష్ట్రమంతటా ఒకే సామాజిక వర్గం వారు ఆధిపత్యం చెలాయిస్తూ ఎస్సీ,ఎస్టి, బీసీలను రాజకీయంగా అణచివేస్తున్నారని అవేదన వ్యక్తం చేశారు.ప్రజా ప్రభుత్వంలో నైనా సింగిల్ విండో ఎన్నికల్లో రిజర్వేషన్లు కల్పించాలని కోరారు.బీసీలు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు పక్కా ప్రణాళి కతో ముందుకు సాగడంతో పాటు రాజ్యాధికారం దిశగా అడుగులు వేయాలని పిలుపునిచ్చారు.బీసీలను ఐక్యం చేసేందుకు త్వరలో ఉమ్మడి పాలమూరు జిల్లా వ్యాప్తంగా బీసీల చైతన్య యాత్ర చేపట్టనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఏసి జిల్లా అధ్యక్షుడు వనం తిరుపతయ్య యాదవ్,రాష్ట్ర కార్యదర్శి వెంకటన్న గౌడ్,జిల్లా కార్యదర్శి బత్తుల జితేందర్,కొత్తకోట మండల అధ్యక్షుడు అంజన్న యాదవ్,మదనాపూర్ మండల అధ్యక్షుడు మహేందర్ నాయుడు,పెద్దమం దడి మండల అధ్యక్షుడు రమేష్ సాగర్,నాయకులు రాఘవేందర్ గౌడ్,దేవర శివ,రామన్ గౌడ్,వసంత చారి,గౌతమ్ శంకర్ తదితరులు పాల్గొన్నారు

## ప్రజలకు ప్రభుత్వాలకు మధ్య వారధిగా మీడియా ఉండాలి కొత్తగూడెం వన్ టౌన్ సి ఐ



కొత్తగూడెం ఆర్ సి జనవరి 25 (తెలంగాణ పత్రిక) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వన్ టౌన్ సిఐ కరుణాకర్ చేతుల మీదుగానూతన సంవత్సర మన వార్తా క్యాలెండర్ ఆవిష్కరించడం జరిగింది సీఐ కరుణాకర్ మాట్లాడుతూ .. అవినీతిని, అక్రమాలను ఎండగట్టడం మీడియా ముందుంటుందని, ప్రజలకు ప్రభుత్వాలకు మధ్య వారధిగా పని చేస్తుందని, మీడియా అంటే చాలా గౌరవం అని అన్నారు. ప్రజాస్వామ్యాన్ని అమలుపరిచే విధంగా మీడియా నాలుగో స్తంభంగా ఉంటుందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్టు మీడియా యూనియన్ జిల్లా అధ్యక్షులు కురిమెళ్ళ శంకర్. రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ కొప్పుల రమేష్ మన వార్త జిల్లా స్టాపర్ జక్కుల ఫాల్గుణ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## వేసవిలో 24 గంటలు విద్యుత్

# అందించడమే లక్ష్యంగా ఫీడర్ ఏర్పాటు

### 3 కోట్ల రూ... వ్యయంతో సబ్ స్టేషన్ ను ప్రారంభంమంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



తెలంగాణ పత్రిక, నల్లగొండ జనవరి 25:రానున్న వేసవిలో నల్గొండ పట్టణానికి నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా ప్రత్యామ్నాయ ఫీడర్ ను ఏర్పాటు చేయాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. నల్గొండ పట్టణానికి విద్యుత్తు డిమాండ్ ను దృష్టిలో ఉంచుకొని పట్టణం నలువైపులా సబ్ స్టేషన్లు ఏర్పాటు చేసి డిమాండ్‌కు తగ్గ సరఫరాను ఇస్తున్నామని తెలిపారు.శనివారం అయన నల్గొండ పట్టణంలోని బీట్ మార్కెట్లో 3 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన 33/11 కేవీ సబ్ స్టేషన్ ను ప్రారంభించారు. వేసవికాలంలో పట్టణంలో విద్యుత్ కు ఎంతో డిమాండ్ ఉంటుందని, ఇక్కడ ప్రజలు ఏసీలు, ఫ్యాన్లు వంటివి లేకుండా ఉండలేని పరిస్థితిని అందువల్ల వీలైనంత ఎక్కువ సబ్ స్టేషన్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. కేవలం 100 రోజుల్లో బిటి మార్కెట్ విద్యుత్ సబ్ స్టేషన్ ను పూర్తి చేయడం పట్ల ఆయన విద్యుత్ శాఖ అధికారులను అభినందించారు. ఈ సబ్ స్టేషన్ తో పాటు, మునుగోడు రోడ్డు, దేవరకొండ రోడ్డు, పానగల్ సావర్కర్ శివాజీ నగర్‌లో విద్యుత్ సబ్స్టేషన్లు ఏర్పాటు చేస్తే ఇక నల్గొండ పట్టణానికి ఎలాంటి అంతరాయం లేకుండా 24 గంటలు విద్యుత్ ను అందించవచ్చని ఆయన తెలిపారు. బ్రాహ్మణ వెల్లేముల రిజర్వాయర్ ను నీళ్లతో నింపి కాలువల ద్వారా నీరు అందిస్తున్నందున ఆ ప్రాంతంలో విద్యుత్‌కు మరింత డిమాండ్ పెరిగే అవకాశం ఉందని ,దీనిని దృష్టిలో ఉంచుకొని విద్యుత్ శాఖ అధికారులు విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా చూడాలన్నారు. వేసవికాలంలో పట్టణానికి ఇ బ్బంది కలగకుండా ప్రత్యామ్నాయ ఫీడర్ను ఏర్పాటు చేయాలని విద్యుత్ శాఖ అధికారులు ఆదేశించారు. దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి హయాంలో రైతులకు ఉచిత విద్యుత్ ఇచ్చింది తమ ప్రభుత్వమేనని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి,అదనపు కలెక్టర్ జే.శ్రీనివాస్,విద్యుత్ శాఖ సి బాలస్వామి, ఎస్ ఈ వెంకటేశ్వర్లు తదితరులు హాజరయ్యారు.

## విమానాశ్రయం అధ్యయన బృందంతో ఎమ్మెల్యే కూనంనేని భేటీ

కొత్తగూడెం ఆర్ సి జనవరి 25 (తెలంగాణ పత్రిక) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండల కేంద్రంలోని. రామవరం మరియు గరీంపేట మధ్య ప్రభుత్వ భూములు ఎయిర్పోర్ట్ అథారిటీ అధ్యయన బృందం భూ సర్వే ను ప్రారంభించింది.ఈ యొక్క సర్వేలో స్థానిక ఎమ్మెల్యే ఎయిర్పోర్ట్ అథారిటీ కి అందరు సహకారం అందించాలని.ఆయన సూచించారు.సమీప రాష్ట్రాలకు అందుబాటులో ఉండే విధంగా కొత్త గూడెం విమానాశ్రయం రూపుదిద్దుకోవాలని , భూ సేకరణకు సంపూర్ణ సహకార అందిస్తామని, ఎమ్మెల్యే గారు హామీ ఇవ్వడం జరిగింది, జిల్లా అధికార యంత్రాంగం సహకారం కూడా అందించాలని వారు సూచించారు, ఈ యొక్క కార్యక్రమంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎంపీ రఘురాం రెడ్డి. స్థానిక శాసనసభ్యులు కోణంనేని సాంబశివరావు. జిల్లా కలెక్టర్ వినీత్ పటేల్. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా



మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతామాలక్ష్మి. టూ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మరియు ఎయిర్పోర్ట్ అథారిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రక్రియ ప్రపంచానికే ఆదర్శం

## 18 సంవత్సరాలు నిండిన యువత ఓటరుగా నమోదు కావాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



తెలంగాణ పత్రిక,నల్లగొండ జనవరి 25:ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు చాలా విలువైనదని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు కావాలని పిలు పునిచ్చారు.జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన "జాతీయ ఓటర్ల దినోత్సవం" కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.
భారతదేశ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అతి విలువైనదని, 18 సంవత్సరములు నిండిన ప్రతి వ్యక్తి ఓటరుగా నమోదు కావాలని, ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ తమ ఓటును సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. భారత ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో నిర్వహిం చబడే ఎన్నికల్లో నామినేషన్ ప్రారంభం నుండి ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు ప్రతి దశలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి పకడ్బందీగా పనిచేస్తుందని, మన దేశంలో పూర్తి పారదర్శకతతో జరిగే ఎన్నికల ప్రక్రియ ప్రపంచానికే ఆదర్శంగా నిలిచిందని అన్నారు. మనదేశం మానవ హక్కుల పరిరక్షణలో, అభివృద్ధిలో చైతన్యమై అభివృద్ధి చెందిన దేశాల సరసన నిలిచిందని అన్నారు. ఓటు అనేది పౌరుడి హక్కు మాత్రమే కాదు, దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే శక్తివంతమైన ఆయుధమని, ప్రతి పౌరుడు ప్రాథమిక బాధ్యతగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, దేశ భవిష్యత్తులో తాను కూడా భాగస్వామ్యం కావాలని అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ చేతుల మీదగా మిర్యాలగూడ ఎమ్మార్వో హరిబాబు అవార్డు అందుకున్నారు.ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన వారిచేత ఓటు హక్కు కలిగి ఉ ంటామని, ఓటు హక్కును వినియోగించుకుంటామని జిల్లా కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు.అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, విశ్రాంత ఐఏఎస్ చోల్లేటి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



## గంజాయి అమ్ముతున్న వ్యక్తి అరెస్ట్

# 110 గ్రాముల గంజాయి పట్టివేత

### గంభీరావుపేట ఎస్సై ఎల్ శ్రీకాంత్



గంభీరావుపేట తెలంగాణ పత్రిక జనవరి 25 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల ఎస్సైఎల్ శ్రీకాంత్ పత్రిక ఎక్కడ ద్వారా తెలియ జేస్తూ గంజాయి అమ్ముతున్నాడని నమ్మదగిన సమాచారం మేరకు సిబ్బందితో నిఘా వేయాగా నాగంపేట కమాన్ వద్ద ఒక వ్యక్తి బస్సులో వచ్చి అనుమానాస్పదంగా కనిపించగా అతనిని అదుపులో తీసుకొని విచారించగా అతని వద్ద 110 గ్రాముల గంజాయి దొరికినవి అతనిని విచారించగా అతని పేరు కల్లపల్లి శ్రీనివా2స్ తండ్రి రాజయ్య వయస్సు 24 సంవత్సరాలు ఇతను కరీంనగర్ జిల్లా గంగాధర మండలం ముప్పిడిపల్లి గ్రామానికి చెందిన వ్యక్తి గత నెల రోజుల క్రితం బల్లార్షా మహారాష్ట్రలోని గుర్తుతెలియని వ్యక్తుల వద్ద గంజాయి కొనుక్కొని వచ్చి అందులో కొంచెం తను తాగి మిగిలిన గంజాయిని అధిక అధిక ధర కు అమ్మడానికై ఇక్కడకు వచ్చినానని తెలిపినాడు పంచుల సమక్షంలో గంజాయిని సీజ్ చేసి అట్టి వ్యక్తిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి రిమాండ్ కు పంపడం జరిగిందని,మండలంలో ఎవరైనా గంజాయి సేవించిన అమ్మినవారిపై కఠినచర్యలు తీసుకోబడునని ఎస్ఐ హెచ్చరించారు

## నల్లగొండ మున్సిపల్ అభివృద్ధికి 500 కోట్లు మంజూరు : మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



తెలంగాణ పత్రిక,నల్లగొండ జనవరి 25:నల్గొండ మున్సిపాలిటీ అభివృద్ధిలో భాగంగా సంవత్సరకాలంలో 500 కోట్ల రూపాయలు మంజూరు చేయించి తాగునీరు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సిసి రోడ్లు పనులు చేపట్టడం జరిగిందన్నారు. 11 లక్షల లీటర్ల సామర్థ్యం కలిగిన 11 నీటి ట్యాంకులను నిర్మించడం జరుగుతున్నదని ,వచ్చే ఏప్రిల్ నుండి ప్రతి ఇంటికి ప్రతిరోజు కృష్ణ తాగునీటిని సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. వీటితోపాటు, అదనంగా 109 కోట్ల రూపాయలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సిసి రోడ్లు పనులు చేపట్టనున్నామని, ఇందుకు వారం రోజుల్లో టెండర్లు పిలవనున్నట్లు తెలిపారు. ఆదివారంతో మున్సిపల్ కౌన్సిల్ పదవి కాలం ముగియనున్నప్పటికీ జిల్లా కలెక్టర్, అధికారులు అలాగే ప్రస్తుత కౌన్సిల్ సభ్యులు అందరూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగాకుండా సేవలందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బాగోని రమేష్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ రమేష్, విద్యుత్ శాఖ సీఈ బాలస్వామి, ఎస్ ఈ వెంకటేశ్వర్లు, తదితరులుౕ హాజరయ్యారు.

## ట్రిబుల్ ఆర్ అలైన్మెంట్ మార్చి రైతులను ఆదుకోవాలి నష్టపోయిన రైతులకు వెంటనే ప్రతిఫలం చెల్లించాలి



తెలంగాణ పత్రిక వలిగొండ మండలం జనవరి 2 5. పాల్గొన్న వలిగొండ మండల టిఆర్ఎస్ నాయకులు. యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణ కేంద్రం లోని కలెక్టర్ కార్యాలయం లో రీజినల్ రింగ్ రోడ్ అలైమెంట్ మార్పులు చేయాలనీ రైతులకు న్యాయం చేయాలనీ రైతులతో కలిసి కాలెక్టర్‌కు వినతి పత్రం అందజేసినరూ. ఈ కార్యక్రమంలో లిభువనగిరి మాజీ ఏమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి లి మరియు లిభువనగిరి పార్లిమెంట్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ శ్రీ క్యామ మల్లేష్. బిజెపి పార్టీ రాష్ట్ర నాయకులు లక్ష్మణ్ జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ మరియు బిజెపి పార్టీ నాయకులు టిఆర్ఎస్ మండల నాయకులు జిల్లా నాయకులు తుమ్మల వెంకటరెడ్డి,డేగల పాండు, అంజిరెడ్డి, కాసుల కృష్ణ, కీసరి రాంరెడ్డి, అప్రోచ్, పాల్గొన్నారు.

## కేంద్ర వైద్య బృందం గంభీరావుపేట కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సందర్శన



గంభీరావుపేట తెలంగాణ పత్రిక జనవరి 25:పాపులేషన్ రీసెర్చ్ సెంటర్ చెందిన కేంద్ర వైద్య బృందం గంభీరావుపేట్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఆస్పత్రిని సందర్శించారు ఆస్పత్రిలో అందుతున్న వైద్యసేవలు రికార్డులు పరిశీలించారు కేంద్ర బృందం లో వైద్యులు ఫ్రాన్సిస్ జేవియర్ డాంగ్ ఆస్ప త్రి సూపరింటెండెంట్ డాక్టర్ సృజన్ ఆర్ ఎం ఓ డాక్టర్ సింధూజ డెంటల్ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ సారానాజ్ , మరియు హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ మినీ శిల్పారామం లో అలరించిన భరత నాట్యం,



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 25 ( తెలంగాణ పత్రిక) :ఉప్పల్ మినీ శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం అభినయ నృత్య జ్యోతి గురువు నల్ల పద్మజ శిష్య బృందం భరతనాట్య ప్రదర్శన ఆద్యంతం అలరించింది. మూషిక వాహన , పుష్పాంజలి, ఏకదంతాయ, శ్రీమన్నారాయణ , జయ జనార్ధన, మహాలక్ష్మి స్తోత్రం, నటేశ కౌతం, గోవర్ధన గిరిధారి, భోశంభో, శివ తాండవం మొదలైన హాసిని, సిరి చందన, వైష్ణవి, హరిణి, ధృవీక, అద్రిక, ఆధ్య, ధృవీక, మధురాక్షి, సాహితి,నైనా, స్వేచ్ఛ, నందిని, శ్రీవాణి, మోక్షిత మొదలైనవారు ప్రదర్శించి మెప్పించారు.



# కలెక్టరేట్లో 15వ జాతీయ ఓటర్ల దినోత్సవ వేడుకలు

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, జనవరి 25 (తెలంగాణ పత్రిక): 15వ జాతీయ ఓటర్ల దినోత్సవ వేడుకలు జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి అధ్యక్షతన శనివారం సమీకృత జిల్లా కార్యలయ సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించారు. ముందుగా జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ఎన్నికల ప్రధాన అదికారి రాజీవ్ కుమార్ విడుదల చేసిన విడియోని ప్రోజెక్టర్ ద్వారా విక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో అసెంబ్లీ, పార్లమెంటు మరియు ఎమ్మెల్సీ ఎలక్షన్ ప్రక్రియ అందరం కలిసి విజయవంతంగా నిర్వహించారు. ఎలక్షన్ లో ఏ ఒక్క ప్రక్రియ అయిన డాక్యుమెంట్ రూపంలోనే చేస్తామని చెప్పారు. ఇందులో ముఖ్యంగా చెప్పుకోవాల్సింది పోస్టల్ బాలెట్ ఓటు నమోదు ప్రక్రియ వృద్దులకు ఇంటింటికి వెళ్లి పోస్టల్ బాలెట్ వేయుంచాం అదికారులు సైతం ఇంటినుంచి కాకుండా ఒక ప్రత్యేక కార్యలయం లో ఓటు వేసే ప్రక్రియ సైతం ఈ ఎలక్షన్ లో చూశామని చెప్పారు. ఎలక్షన్స్ కోసం సిబ్బంది ఎంతో చేస్తుంది కాని ఆ ప్రక్రియ గూర్చి మీ ఇంట్లో ప్రతి ఒక్కరు పిల్లలకు సైతం అర్థం అయ్యే విధంగా తెలపాలని



సూచించారు. అప్పుడే వారికి ఓటు యొక్క విలువ అర్థం అవుతుందని ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా ఎలాంటి పరిస్థితుల్లో అయిన ఓటు హక్కు నమోదు చేసుకోవాలనే ఆలోచన మదిలోకి వస్తుందన్నారు. అనంతరం అందరితొ ఓటర్ల ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమిద్, జిల్లా అదికారులు కలెక్టరేట్ సిబ్బంది తరగతులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు 10,000 రూ... అందజేత -సల్కునూరు సహకార సంఘం సొసైటీ చైర్మన్ గడ్డం స్పూరదర్ రెడ్డి



తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ జనవరి 25:వేములపల్లి మండలం సల్కునూరు గ్రామంలో రాజ్యాంగ నిర్మాత, అట్టడుగు ప్రజల ఆశాజ్యోతి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు సల్కునూరు సహకార సంఘం సొసైటీ చైర్మన్ గడ్డం స్ఫూధర్ రెడ్డి 10 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా గ్రామంలోని దళితులు, ప్రజలు ఆయనకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పారు. అనంతరం ఆయన మాట్లాడారు. స్వేచ్ఛ సమానత్వము హక్కులను కల్పించిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. కార్మికులు, మహిళల కోసం ఎనలేని కృషి చేశారని కొనియాడారు. గ్రామంలో రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు. ఆయన జీవితం ఎందరికో స్ఫూర్తిదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో సల్కునూరు మాజీ సర్పంచ్ అంకెపాక రాజు, సహకార సంఘం సొసైటీ సీఈవో వాకిటి నరేష్, డైరెక్టర్ పళ్ళ బిక్షం, రాచమల్ల నరసయ్య, రాచమల్ల లింగయ్య, దాసరి చంద్రయ్య, అంకె పాక గిరి,అంకెపాక గిరి , నరేష్,బచ్చలకూరి శోభన్ బాబు,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ రెండోవార్డు క్యాసారంలో సీసీ రోడ్డుపనులకు శంకుస్థాపన



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 25, (తెలంగాణ పత్రిక):గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని రెండోవార్డు క్యాసారంలో శనివారం సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సీసీ రోడ్డు పనుల శంకు స్థాపన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ మోహన్ అన్న గారి రాజిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ఎన్సీ రాజమౌళి ఉప్తా, స్థానిక కౌన్సిలర్ బాలమణి, కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ పట్టణ అధ్యక్షులు సయ్యద్ బాబా, ఇందిరమ్మ కమిటీ సభ్యులు కప్ప భాస్కర్, అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ కొత్తపేట కరుణాకర్ రెడ్డి, సర్వన్ యాదగిరిలు గ్రామ ప్రజలు, గ్రామ పెద్దలతో కలిసి కొబ్బరికాయ కొట్టి సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మోహన్ అన్నగారి రాజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ పట్టణ అధ్యక్షులు సయ్యద్ బాబా, ఇందిరమ్మ కమిటీ సభ్యులు కప్ప భాస్కర్ లు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన ప్రభుత్వంలో అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాల విషయంలో ఎలాంటి రాజీ పడకుండా చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్యాసారం గ్రామ ప్రజలు పలువురు పాల్గొన్నారు.

# దశబ్దాల కల నెరవేరిన వేళ

### - ఆర్టీసీ బస్సు సేవలను సద్వినియోగం చేసుకోవాలి...మంత్రి పొన్నం ప్రభాకర్ కు ధన్యవాదాలు తెలియజేసిన ఉల్లంపల్లి గ్రామస్తులు..

చిగురుమామిడి, జనవరి25(తెలంగాణ పత్రిక):దశాబ్దల కాలంగా ఆర్టీసీ బస్సు సౌకర్యం లేని ఉల్లంపల్లి, మడద,బంటుపల్లె గ్రామాలకు రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్న ప్రభాకర్ ఆదేశాల మేరకు ఆర్టీసీ బస్సు సేవలను పునరుద్ధరించడం పట్ల ఆయా గ్రామాల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తూ మంత్రికి ధన్యవాదాలు తెలియజేస్తున్నారు. కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ఉల్లంపల్లి గ్రామంలో శనివారం ఆర్టీసీ బస్సు సేవలను హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కంది తిరుపతిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం పనిచేస్తుందని,హుస్నాబాద్ నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా మంత్రి పొన్న ప్రభాకర్ పనిచేస్తున్నారని చెప్పారు. చాలా సంవత్సరాలుగా తమ గ్రామానికి బస్సు రాలేదని,ప్రస్తుతం రావడం పట్ల గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఉల్లంపల్లి గ్రామానికి రోడ్డు నిర్మాణం పనులను త్వరలోనే చేసే విధంగా చూస్తామని తిరుపతి రెడ్డి హామీ ఇచ్చారు. తమ గ్రామాలకు బస్సు సేవలను కల్పించిన కరీంనగర్, హుస్నాబాద్ డిపో మేనేజర్లకు ఆయా గ్రామాల ప్రజలు ధన్యవాదాలు




తెలియజేశారు. హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ బంక చందు,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కానవేని శివకుమార్, స్పోర్ట్స్ అథారిటీ మెంబర్స్ వెన్నె రాజు,కోడముంజ మహేందర్, మడద గ్రామ శాఖ అధ్యక్షుడు రణధీర్ గౌడ్, రాములపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు కమలహాసన్,సుందరగిరి గ్రామ శాఖ అధ్యక్షుడు ఎనగందుల లక్ష్మణ్,సీనియర్ నాయకులు కొత్తపల్లి సత్యనారాయణ,రాజు గౌడ్, కానవేణి మల్లయ్య, కానవేణి ఒదయ్య,కొండ కాశీ విశ్వనాథం, కొండ జగన్,కోలా చంద్రమోహన్, జేరిపోతుల రాజు,కార్యకర్తలు, గ్రామస్తులు,యువకులు పాల్గొన్నారు.

## పనులలో నాణ్యత పాటించకుంటే కఠిన చర్యలు,కార్పొరేటర్ బన్నాల

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 25 ( తెలంగాణ పత్రిక):చిల్కానగర్ డివిజన్లోని శ్రీనగర్ కాలనీలో 63 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న సిసి రోడ్ పనులను జిహెచ్ఎంసి అధికారులతో కలిసి పర్యవేక్షించిన కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్, అనంతరం వారు మాట్లాడుతూ జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులు అభివృద్ధి పనులు జరుగుతున్న సమయాన రెగ్యులర్ గా పర్యవేక్షించాలని ఆదేశించారు అదేవిధంగా సీసీ రోడ్డుల పనుల విషయంలో కాంట్రాక్టర్లు నాణ్యత ప్రమాణాలు పాటించే విధంగా అన్ని చర్యలు చేపట్టాలని, రోడ్డు నిర్మాణ సమయంలో ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తొడతగతిన పనులు పూర్తయ్యే విధంగా అధికారులు చూడాలని ఆదేశించారు. కార్యక్రమంలో డి ఈ వెన్నెల గౌడ్ ,ఏఈ వినీత్ రావు , టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్,



ఎదుల కొండలరెడ్డి కోకొండ జగన్, రామాంజనేయులు, నోబెల్ రెడ్డి, మొదలగు వారు పాల్గొన్నారు.

## హెల్త్ సెంటర్ భవన నిర్మాణానికి భూమి పూజ



ఎలిగేడు, జనవరి25, (తెలంగాణ పత్రిక)– ఎలిగేడు మండల నర్సాపూర్ గ్రామంలో 20 లక్షల రూపాయలతో హెల్త్ వెల్నెస్ సెంటర్ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే విజయరమణారావు భూమిపూజ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో పేదలకు మెరుగైన వైద్యం అందించేందుకు సౌకర్యాలను ప్రభుత్వం కల్పిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి అన్న ప్రసన్న, మెడికల్ ఆఫీసర్ నిస్సి క్రిస్టియాన, సింగిల్ విండో చైర్మన్ గోపు విజయ భాస్కర్ రెడ్డి, హెల్త్ సూపర్వైజర్లు నాగమణి, లక్ష్మణ్, మాజీ సర్పంచులు కాంగ్రెస్ నాయకులు ఏఎన్ఎంలు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## రామంతపూర్ డివిజన్లో ఐమాస్ లైట్లు వేయించిన కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 25 ( తెలంగాణ పత్రిక) రామంతపూర్ డివిజన్లో కొత్తగా ఎనిమిది ఐమాస్ లైట్లు సాంక్షన్ చేయించిన కార్పొరేటర్ ఇందులో భాగంగా శనివారం డీమార్ట్ పక్కన వేయించడం జరిగింది అలాగే ఇందిరానగర్ రోడ్డులో కూడా వేయించడం జరిగింది, కార్పొరేట్ మాట్లాడుతూ డివిజన్లో ఇంకా ఎక్కడైనా సరే అవసరం ఉన్న చోట ఐమాస్ లైట్లు వేయించడం జరుగుతుందని తెలిపారు, కార్యక్రమంలో రామంతపూర్ డివిజన్ బిజెపి అధ్యక్షుడు బండారు వెంకట్రావు, ఉలుగొండ నారాయణదాసు, కల్మకల్ల లింగం,పడిగెం నగేష్,దానయ్య,సతీష్, శీలం సుధారాణి,పాల్గొనడం జరిగింది,

## ఫుడ్ ఫెస్టివల్ లో పాల్గొన్న ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 25 ( తెలంగాణ పత్రిక):ఫుడ్ ఫెస్టివల్లో చిన్నారులు తెచ్చిన వంటలే కాదు వారి ఆప్యాయత మరిచిపోలేనిదని ఉప్పల్ కార్పోరేటర్ మందుముల రజితా పరమేశ్వర్ రెడ్డి అన్నారు. కేవలం మార్కులు– ర్యాంకుల వెనుక పరిగెత్తే ప్రైవేటు విద్యా సంస్థలు ఉన్న ఈ రోజుల్లో చైతన్య భారతి స్కూల్ లో ఏర్పాటు చేసిన ఫుడ్ ఫెస్టివల్ ఎంతగానో ఆకట్టుకుందని కార్పోరేటర్ రజితా పరమేశ్వర్ రెడ్డి తెలిపారు. స్కూల్ యాజమాన్యానికి, విద్యార్థులకు, తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో స్కూల్ ప్రిన్సిపల్ వెంకన్న గౌడ్ సత్తార్ ప్రణయ్ యాదవ్. రాఘవేంద్ర గుప్త హనుమంత్. బజార్ నవీన్ గౌడ్ అమర్ సత్యం పాల్గొనడం జరిగింది

## జోషి విద్యానికేతన్ లో ఆర్టీవో రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో రోడ్డు భద్రత మాస ఉత్సవాలు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 25 ( తెలంగాణ పత్రిక) ఉప్పల్ ఆర్టీవో కార్యాలయంలో రోడ్డు భద్రత మాస ఉత్సవాల సందర్భంగా లోని జోషి విద్య నికేతన్నందు విద్యార్థులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు, వాహనం నడుపు నడుపునప్పుడు ఇండికేటర్స్ వాడే విధంగా హెల్మెట్ ధరించాలని చౌరస్తాలలో సిగ్నల్స్ ను అనుసరించి ముందుకెళ్లాలని సూచించారు, కార్యక్రమంలో మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ రవీందర్ రెడ్డి , మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఉమా అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ కిరణ్ కుమార్, ఆర్టీవో ఉప్పల్ కార్యాలయ సిబ్బంది, జోషి విద్యానికేతన్ విద్యార్థులు అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు ఈ కార్యక్రమాన్ని ఉప్పల్ ఆర్టీవో రవీందర్ రెడ్డి ఉమా ఆధ్వర్యంలో జరిగింది



## ఎవరూ ఆందోళన చెందవద్దు

# అర్హులందరికీ అన్ని పథకాలు అందుతాయి

### - గ్రామ సభలలో వార్డు సభలలో దరఖాస్తు చేసుకున్న వారికి కూడా అందజేస్తారు-

### కాంగ్రెస్ పార్టీ గజ్వేల్ మండల అధ్యక్షులు బయ్యారం మల్లారెడ్డి

గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 25, (తెలంగాణ పత్రిక): సంక్షేమ పథకాలకోసం ఎవరూ ఆందోళన చెందవద్దని, అర్హులందరికి అన్ని పథకాలు ప్రభుత్వం అందిస్తుందని కాంగ్రెస్ పార్టీ గజ్వేల్ మండల అధ్యక్షులు బయ్యారం మల్లారెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆయన గజ్వేల్ లో విలేఖరులతో మాట్లాడుతూ గతంలో దరఖాస్తు చేసుకున్న వారితో పాటు గ్రామసభలలో, వార్డుసభలలో దరఖాస్తు చేసుకున్న వారికి కూడా అధికారులు పథకాలను అందిస్తారని మల్లారెడ్డి తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లలో పారదర్శకత పాటించి అర్హులను ఎంపిక చేస్తారని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. గ్రామసభలలో కాంగ్రెస్ ప్రభుత్వంపై బిఆర్ఎస్ నాయకులు బురద జల్లాలని చూశారని, కానీ వారి ఆశలు ఫలించలేదని పేర్కొన్నారు. గ్రామ సభలను వార్డు సభలను అడ్డుకునేందుకు బిఆర్ఎస్ నాయకులు తీవ్రంగా ప్రయత్నించారని, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు వారి ప్రయత్నాలను తిప్పికొడితే తోకలుముడిచి పారిపోయారని తెలిపారు. ప్రజలు వారి మాటలను నమ్మక పథకాలకు దరఖాస్తు చేసుకోవడం ఆనందంగా ఉందని చెప్పారు. గ్రామ సభలకు వార్డు సభలకు సహకరించిన అధికారులు పోలీసులు సిబ్బందికి మల్లారెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు. గ్రామ సభలలో వార్డు సభలలో రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, ఆహార భద్రత కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న వారికి కూడా అందజేస్తామని అన్నారు. ఎన్నికలలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలు అన్ని నెరవేరుస్తామని ఎవరు కూడా ఆందోళన పడవద్దని అన్నారు. పది సంవత్సరాలలో కేసీఆర్ పాలనలో ప్రజలకు ఉపయోగపడే పథకాలు ఒకటి కూడా తీసుకు రాలేదని అన్నారు.



రైతుబంధు పేరిట వ్యవసాయం చేయకుండా ఉన్నవారికి డబ్బులు ఇచ్చి రాష్ట్ర ఖాజనాను కొల్లగొట్టారని అన్నారు. పెద్దపెద్ద భూస్వాములకు, బడా వ్యాపారస్తులకు, బడా నాయకులకు రాష్ట్ర ప్రజల సొమ్మును దోచిపెట్టి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని అన్నారు. ఇంత మంచి పథకాలు ప్రవేశపెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామసభలు వార్డు సభలు నిర్వహిస్తే వాటిని అడ్డుకునేందుకు బిఆర్ఎస్ నాయకులు గొడవలకు, ఘర్షణలకు, దాడులకు తెరలేపారని ఆరోపించారు. వారు ఎన్ని కుట్రలు చేసినా ప్రజలు వారిని నమ్మలేదని స్వచ్ఛందంగా వచ్చి అర్హులుగా గుర్తించి తమకు పథకాలు అందజేయాలని దరఖాస్తు చేయడం ఆనందంగా ఉందని అన్నారు. వారందరికీ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి అధికారులు ఇలాగే సహకరించి ప్రభుత్వాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేయాలని అన్నారు. గ్రామ వార్డు సభలను విజయవంతం చేసిన అధికారులకు, పోలీసు సిబ్బందికి ప్రజలకు మల్లారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

## మచ్చలేని మార్క్సిస్ట్ కాసాని ఐలయ్య హఠాన్మరణం

కొత్తగూడెం ఆర్ సి జనవరి 25 (తెలంగాణ ప్రత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాత నగర్ ప్రాంత నివాసి అయిన కాసాని ఐలయ్య తన జీవిత మొత్తం పేద ప్రజలకే అంకితం చేసిన వ్యక్తి తన నమ్మిన సిద్ధాంతం కోసం తన చివరి వరకు జీవితాన్ని త్యాగం చేశారు. పుచ్చలపల్లి సుందరయ్య నేర్పినటువంటి ఆశయాలకు అనుగుణంగా పేదల పక్షాన నిత్యం పాలక ప్రభుత్వాల తో పోరాటాలు సాగించారు అంచలంచెలుగా భారత కమ్యూనిస్టు పార్టీలో రాష్ట్రస్థాయి నాయకుడిగా గుర్తింపు తెచ్చుకున్నారు. పేదల నివాస స్థలాల కోసం ఎన్నో భూ పోరాటాలు చేసి అనేక కేసులలో జైలుకు వెళ్లినటువంటి చరిత్ర కాసాని ఐలయ్య ది. అని నిస్సంకోచంగా చెప్పవచ్చు తను ఈమధ్య సైతం లెక్కచేయకుండా సుజాత నగర్ మండల పల్లె ప్రాంతాలను కార్పొరేషన్ లో కల్పవద్దని ప్రభుత్వంపై పోరాటాలు చేస్తున్న దశలో గుండెపోటుతో హఠాత్ మరణం చెందడం. ఈ ప్రాంత ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారు. ఏనాడు తన కుటుంబం కోసం ఎలాంటి స్వార్థ పూరిత ఆలోచనలు చేసి ఆస్తులు కూడా పెట్టుకోలేదు నికార్సైన మార్క్సిస్ట్ గా పేరుగాంచిన వ్యక్తి సమ సమాజం కోసం అహర్నిశలు పనిచేసిన వ్యక్తి, జోహార్ కాసాని ఐలయ్య, జోహార్ కాసాని ఐలయ్య కొత్తగూడెం ప్రభుత్వ హాస్పిటల్ నుండి తన భౌతిక గాయాన్ని భద్రాద్రి జిల్లా భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్ట్ కార్యాలయంలో రెండు గంటలపాటు ఉంచిన సందర్భంలో పార్టీ కార్యకర్తలు ఇతర పార్టీల నాయకులు సైతం మరియు తన అభిమానులు నివాళులర్పించి అనంతరం భౌతిక కాయాన్ని కొత్తగూడెం నుంచి తన స్వగ్రామమైన సుజాతనగర్ ప్రాంతానికి వేలాది మంది కార్యకర్తలతో ర్యాలీగా బయలుదేరి వెళ్లడం జరిగింది రేపు జరిగే అతని అంతిమ దహన సంస్కార కార్యక్రమంలో పాల్గొంటారని తెలియజేస్తున్నాం

## గూడూరులో జాతీయ ఓటర్ల దినోత్సవం

### స్థానిక రెవెన్యూ తహసీల్దార్ సంగు శ్వేతా ఆధ్వర్యంలో

పెద్ద గూడూరు/కొత్తగూడ/ గంగారం:- జనవరి 25. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రంలో స్థానిక రెవిన్యూ తహసిల్దార్ సంగు శ్వేతా ఆధ్వర్యంలో, జనవరి 25 జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గూడూరు నుండి, విద్యార్థిని విద్యార్థులతో, జాతీయ రహదారి అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీగా వచ్చిన, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, స్థానిక రెవిన్యూ కార్యాలయం అధికారులు, ప్రతి పౌరుడు ఓటు హక్కును సద్వినియోగ పరచుకోవాలని, ఓటు వజ్రాయుధం లాంటిదని అన్నారు. విద్యార్థిని, విద్యార్థులతో, ప్రభుత్వ అధికారులతో, ఉపాధ్యాయుల చేత, స్థానిక రెవిన్యూ తహసిల్దార్ సంఘు శ్వేతా జాతీయ ఓటర్ల దినోత్సవం ప్రతిజ్ఞను చేయించారు. అదేవిధంగా సీతానగరం పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు పులి దేవేందర్ ముదిరాజ్, జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా, పి టి యం. పేరెంట్ సమావేశం నిర్వహించారు. అనంతరం జాతీయ ఓటర్ల



దినోత్సవంను జరిపి, పిల్లలు వారి తల్లిదండ్రులచే జాతీయ ఓటర్ల దినోత్సవం ప్రతిజ్ఞ చేయించారు. విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లలపై ప్రత్యేక శ్రద్ధను కనపరచాలని, విద్య అన్నిటికి ఆధారం అని, పిల్లలను ఇంటి వద్ద బాగా చదివించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులతోపాటు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## లోకేశ్వరంలో ఘనంగా

# జాతీయ ఓటరు దినోత్సవం...

### - పాల్గొన్న తాసిల్దార్ మోతీరామ్, వివిధ శాఖల అధికారులు



నిర్మల్ జిల్లా లోకేశ్వరం జనవరి 25 (తెలంగాణ పత్రిక): దేశంలోని ఓటర్లను ఎన్నికల ప్రక్రియలో పాల్గొనేలా ప్రోత్సహించేందుకు ప్రతి సంవత్సరం జనవరి 25న భారతదేశంలో జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని జరుపుకుంటారు. ఈ సందర్భంగా శనివారం లోకేశ్వరంలో 15వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని స్థానిక తహసీల్దార్ మోతీరామ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

మండల కేంద్రం లోని ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలల విద్యార్థునీ, విద్యార్థులు,ఉపాధ్యాయులు, అధ్యాపకులు, అధికారులు నినాదాలతో ప్రధాన వీధిలో ప్రదర్శన నిర్వహించారు. అనంతరం బస్టాండ్ కూడలిలో మానవహారంగా నిల్చొని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ దేశంలోని 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని మనం ముందుకు వచ్చి సరైన నాయకుడిని ఎన్నుకోకపోతే దేశ పురోగతి, అభివృద్ధి దెబ్బతింటుంది, దేశ ప్రజలను కూడా ప్రభావితం చేస్తుంది. వివిధ ప్రాథమిక పెద్ద ప్రాజెక్టులు, అనేక విషయాలను నిర్ణయించేది దేశ నాయకుడే.

ప్రాథమిక వ్యవస్థను సరిగ్గా అభివృద్ధి చేయాలి. అప్పుడే రోడ్ల నిర్మాణం, విద్యుత్ కనెక్షన్ వంటి ఇతరత్రా అభివృద్ధి పనులు సులభంగా పూర్తవుతాయి. కాబట్టి ముఖ్యంగా యువత ఓటు హక్కును వినియోగించుకుని సరైన నాయకులను ఎన్నుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలోఎంపీడీవో వెంకట రమేష్, ఎంపీఓ సోలేమాన్ రాజ్,నాయబ్ తహసీల్దార్ రవీంద్ర నాయక్,రెవిన్యూ ఇన్స్పెక్టర్ బాలకిషన్, అంగన్వాడీ టీచర్లు మరియు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## సీతానగరం పాఠశాలలో జాతీయ ఓటర్ల దినోత్సవం

### - ప్రతి పౌరుడు ఓటును సద్వినియోగ పరుచుకోవాలి

### - ఓటు వజ్రాయుధం లాంటిది.- ప్రధానోపాధ్యాయులు పులి దేవేందర్ ముదిరాజ్

జనవరి 25 జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని గూడూరు మండలం సీతానగరం పాఠశాలలో - పేరెంట్ టీచర్ సమావేశం జరిగింది. అనంతరం జాతీయ ఓటర్ల దినోత్సవం ను జరిపి పిల్లలు వారి తల్లిదండ్రులు చే జాతీయ ఓటర్ల దినోత్సవ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ ప్రతి పౌరుడు ఓటు వినియోగంపై అవగాహన కలిగి ఉండాలని, ప్రతిజ్ఞ చేపించి ఓటు వజ్రాయుధం లాంటిదని ఓటు విలువను గుర్తు చేశారు.

విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లలపై శ్రద్ధ కనబరచాలని, విద్యే అన్నిటికీ ఆధారం అని పిల్లలను ఇంటి దగ్గర బాగా చదివించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ శ్రీలత,తల్లిదండ్రులు తాటి సురేష్, సదయ్య, స్రవంతి,లక్ష్మి లు పాల్గొన్నారు

## మైనర్ డ్రైవింగ్ అత్యంత ప్రమాదకరం

### గజ్వేల్ ట్రాఫిక్ ఏఎస్ఐ జగదీశ్వర్

గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 25, (తెలంగాణ పత్రిక): మైన ర్ డ్రైవింగ్ అత్యంత ప్రమాదకరమని, ప్రతి ఒక్కరికి ట్రాఫిక్ రోడ్డు నిబంధనలపై అవగాహన అవసరమని, మైనర్లు వాహనాలను నడపడం అత్యంత ప్రమాదకరమని గజ్వేల్ ట్రాఫిక్ ఏఎస్ఐ జగదీశ్వర్ పేర్కొన్నారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా సోమవారం గజ్వేల్ ట్రాఫిక్ ఏఎస్ఐ జగదీశ్వర్, సిబ్బందితో కలిసి గజ్వేల్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి వద్ద యువకులకు, వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు నిబంధనల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏ ఎస్ఐ జగదీశ్వర్ మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు ట్రాఫిక్, రోడ్డు నిబంధనలను పాటించాలని సూచించారు. త్రిబుల్ రైడింగ్ చేయవద్దని, మైనర్ డ్రైవింగ్ ప్రమాదకరమని, వాహనం నడిపేటప్పుడు వాహనకు



సంబంధించిన డాక్యుమెంట్స్ డ్రైవింగ్ లైసెన్ ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ట్రాఫిక్ పోలీసులు, ప్రయాణికులు తదితరులు పాల్గొన్నారు.

## పినపాక ప్రెస్ క్లబ్ టోర్నీ

### కరపత్రాలను ఆవిష్కరించిన మండల అదికారులు..

పినపాక నియోజకవర్గప్రతినిధి జనవరి 25, తెలంగాణ పత్రిక న్యూస్ :ఎప్పుడా ఎప్పుడా అని ఎదురు చూస్తున్న పినపాక జర్నలిస్టు కప్ క్రికెట్ టోర్నీ త్వరలో ప్రారంభం కానుంది. ప్రతి ఏటా అధికారులను ఒక్కటి చేస్తూ ఎంతో ఉత్సాహభరితంగా ఉల్లాసంగా ప్రతి ఒక్క అధికారి వారి అమూల్యమైన సమయాన్ని కేటాయించి వినోదంలో పూర్తిక నిమగ్నం అయ్యే క్రీడలు ఏమైన ఉన్నాయి అంటే అవి పినపాక ప్రెస్ క్లబ్ అండ్ పోలీస్ ఆద్వర్యంలో గత పది సంవత్సరాలుగా నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలు అనడంలో సందేహం లేదు. ఈ ఏడాది 2024-25 గానూ సంబంధించిన కరపత్రాలను మండల అధికారులైన తాసిల్దార్ అద్దంకి నరేష్, సిఐ వెంకటేశ్వరరావు, ఎంపీఓ వెంకటేశ్వరరావు చేతుల మీదుగా క్రికెట్ టోర్నీకి సంబంధిత కరపత్రాలను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యం ప్రజా సమస్యలపై ఉద్యోగరీత్యా బిజీగా ఉండే మండలాధికారులకు ఇలాంటి క్రీడలు నిర్వహించడం చాలా గొప్ప విషయం అని పినపాక ప్రెస్ క్లబ్ వారికి అభినందనలు తెలిపారు.అంతేకాకుండా ఈ సంవత్సరం సీల్డ్ తో పాటు ఆకర్షనీయమైన



బహుమతులను అందించడం పోటీ తత్వాన్ని పెంచుతుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో క్రికెట్ టోర్నీ గత పది సంవత్సరాలుగా నిర్వహిస్తున్నటువంటి యంగ్ డైనమిక్ పాత్రికేయులు బిల్లా నాగేంద్రబాబు , సీనియర్ పాత్రికేయులు బూర శంకర్, సాక్షి మహేష్, అక్షరం సంతోష్, సాయి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఉప్పల్ లో

# 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 25 ( తెలంగాణ పత్రిక) ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉప్పల్ రాజనీతిశాస్త్ర విభాగం, ఎన్ ఎస్ ఎస్ మరియు ఓటర్ల అక్షరాస్యతా విభాగం ఆధ్వర్యంలో విద్యార్థినీ విద్యార్థులకు ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లకు అవగాహనా సదస్సు జరిగింది. కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.విజయ్ కుమార్ సభాధ్యక్షత వహించగా, ఉప్పల్ డిప్యూటీ ఎంఆర్ఓ ఎండి రఫియుద్దీన్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. విద్యార్థులచేత వాలంటీర్ మనీష్ , విజయలక్ష్మి ఓటర్ ప్రత్షి చేయించారు. రాజనీతి శాస్త్ర విభాగం పి.విజయ్ కుమార్, కళాశాల ఎన్ ఎస్ ఎస్ పిఓ జె.విశ్వనాథ్ కుమార్ కార్యక్రమాన్ని సమన్వయ పరిచారు. ముఖ్య అతిథి ఉప్పల్ డిప్యూటీ ఎంఆర్ఓ రఫి మాట్లాడుతూ విద్యార్థులంతా ఓటర్ నమోదు కార్యక్రమంలో పాల్గొనాలని, దేనికీ ఆశపడకుండా ఆలోచించి ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన వ్యాసరచన పోటీలో కళ్యాణి, ఎండి సనా, గ్రీష్మ మరియు వక్తృత్వ పోటీలలో కావ్య, ఉదయ్ లు విజేతలుగా నిలువగా వారికి బహుమతులు, సర్టిఫికేట్ లు అందజేశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా.ఎ.రవిప్రసాద్,డా. సిహెచ్ సత్యనారాయణ, ఎన్ ఎస్ ఎస్ కమిటీ సభ్యులు డా.ఎన్ రాజశ్రీ, డా. జి.తిరుపతయ్య, డా. ఎస్ యమున, డా.వి.శ్రీనివాసరావు, డా. ఆర్ చంద్రసాగర్, పి.వెంకటేశ్వర్లు, పి.ధనలక్ష్మి , డా.వి.చంద్రకళ, మమత, భాగ్యలత తదితరులు పాల్గొన్నారు.

## శంషాబాద్ పురపాలక సంఘం

# పాలకవర్గం పదవీకాలం ముగింపు కార్యక్రమం

### కౌన్సిలర్లకు శాలువాలతో ఘన సన్మానం చేసిన మున్సిపల్ కమిషనర్

తెలంగాణ పత్రిక / శంషాబాద్:శంషాబాద్ మున్సిపాలిటీ కమిషనర్ ఆధ్వర్యంలో పాలకవర్గం పదవీకాలం ముగింపు సందర్భంగా ప్రత్యేక సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సుష్మా మహేందర్ రెడ్డి, కమిషనర్, యాదవ్ కలిసి కౌన్సిలర్లను పూలమాలలు, శాలువాలు, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ సుష్మా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ:"పార్టీలకతీతంగా పని చేయడం ద్వారా మున్సిపాలిటీలో సుస్థిరమైన అభివృద్ధి సాధించగలిగాం. ప్రజల అవసరాలు, అభివృద్ధి లక్ష్యాలను ఎల్లప్పుడూ ప్రాముఖ్యంగా తీసుకోవాలి. పదవులు తాత్కాలికం కావొచ్చు, కానీ ప్రజాసేవ మాత్రం ఎప్పటికీ కొనసాగాలి."మున్సిపల్ కమిషనర్,మాట్లాడుతూ."పట్టణంలోని అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయడం మా ప్రధాన లక్ష్యం. అందుబాటులో ఉన్న నిధులను సమర్థవంతంగా వినియోగించి, ప్రతి వార్డుకు సమానంగా న్యాయం చేయడానికి కృషి చేస్తాం."ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్యాలయ



సిబ్బంది, కౌన్సిలర్లు, స్థానిక ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని మరింత విశిష్టంగా మార్చారు.

## సెల్ఫోన్ మాట్లాడుతూ

# డ్రైవింగ్ చేయడం అత్యంత ప్రమాదకరం

### - గౌరారం ఎస్సై కరుణాకర్ రెడ్డి

గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 25, (తెలంగాణ పత్రిక):సెల్ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం అత్యంత ప్రమాదకరమని, ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని, రోడ్డు భద్రతా నిబంధనలు పాటించి వాహనాలను నడిపి క్షేమంగా గమ్యస్థానాలను చేరుకోవాలని గౌరారం ఎస్సై కరుణాకర్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఎస్సై కరుణాకర్ రెడ్డి సిబ్బందితో కలిసి గౌరారం చౌరస్తా వద్ద గ్రామ ప్రజలకు, గ్రామ యువకులకు, వాహనదారులకు ట్రాఫిక్, రోడ్డు నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గౌరారం ఎస్సై కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ సిద్దిపేట పోలీస్ కమీషనర్ డాక్టర్ అనురాధ ఆదేశాల మేరకు జాతీయ రోడ్డు భద్రతా మహోత్సవాల సందర్భంగా వాహనదారులకు, ప్రయాణికులకు అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా ట్రాఫిక్, రోడ్డు నిబంధనలను పాటించాలని సూచించారు. డ్రంక్ అండ్ డ్రైవ్, సీట్ బెల్ట్ వాడకం, హెల్మెట్ వాడకం, సెల్ ఫోన్



మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం, అతివేగం, రాంగ్ సైడ్ డ్రైవింగ్, త్రిబుల్ రైడింగ్ చేయవద్దని, మైనర్ డ్రైవింగ్ ప్రమాదకరమని, వాహణం నడిపేటప్పుడు వాహణంకు సంబంధించిన డాక్యుమెంట్స్, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యంలో ఓటు ప్రధానమైనది.: తహసిల్దార్ రాజు..



(తెలంగాణ పత్రిక) నెల్లికుదురు జనవరి 25: ప్రజాస్వామ్యంలో ఓటు పాత్ర ఎంతో కీలకమైనదని, ప్రధానమైనదని తహసిల్దార్ కోని చింతల రాజు అన్నారు. జాతీయ ఓటర్ దినోత్సవం పురస్కరించుకొని శనివారం తహసిల్దార్ కార్యాలయం నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు విద్యార్థులు ఉద్యోగులు వివిధ పార్టీల నాయకులు ప్రజాసంఘాలు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్లకార్డులు ప్రదర్శిస్తూ, ఓటు విలువ పై స్లొగన్స్ చేశారు. అంబేద్కర్ సెంటర్లో మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ మంచి ప్రభుత్వ ఎంపికలో ఓటు ప్రధానమైందన్నారు. 18 సంవత్సరాలు నిండిన వారందరూ ఓటరుగా నమోదు చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఓటు వజ్రాయుధం వంటిది నంగునూరు తహసిల్దార్ సరిత



నంగునూరు, జనవరి 25 (తెలంగాణ పత్రిక):ఓటు ప్రజాస్వామ్యంలో వజ్రాయుధం వంటిదని సిద్దిపేట జిల్లా నంగునూరు మండల తహశీల్దార్ జి. సరిత అన్నారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలో 15 వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఎన్నికల కమిషన్, జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు శనివారం జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని నిర్వహించారు. స్థానిక ఎంపిడిఓ లక్ష్మప్ప, ఎంఈఓ దేశిరెడ్డి, ఎస్సై అసీఫ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుండి వివేకానంద సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. వివేకానంద సర్కిల్ వద్ద మానవహారం నిర్వహించి, ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ సరిత మాట్లాడుతూ 2025 జనవరి 1 నాటికి 18 సం.లు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు కొరకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఓటు అనేది ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా మీకు నచ్చిన నాయకున్ని ఎన్నుకునేందుకు ఉపయోగపడుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇనస్పెక్టర్ లు పయ్యావుల లింగం, జయసూర్య, సీనియర్ అసిస్టెంట్ ప్రవీన్ కుమార్, రెవెన్యూ సిబ్బంది, ఉపాధ్యాయులు, అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాజగోపాలపేట పాలిటెక్నిక్ లో ఓటరు దినోత్సవం



నంగునూరు, జనవరి 25 (తెలంగాణ పత్రిక):రాజగోపాలపేటలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ లో శనివారం 15 వ జాతీయ ఓటరు దినోత్సవం నిర్వహించారు. ఎన్నికల సంఘం, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆదేశానుసారం నిర్వహించిన కార్యక్రమంలో ప్రభుత్వ పాలిటెక్నిక్ కు చెందిన విద్యార్థిని, విద్యార్థులు అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందితో కళాశాల ప్రధాన ఆచార్యుడు ఏ.గోవర్ధన్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా గోవర్ధన్ మాట్లాడుతూ భారత దేశంలో ప్రజాస్వామ్యం, ఎన్నికలు- ఓటరు ఓటు ఆవశ్యకతను, ఎన్నికలలో ఓటు వేయక పోతే జరిగే పరిణామాలను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కంప్యూటర్ సైన్స్ విభాగ అధిపతి బి.అభినవ్ మాట్లాడుతూ భారతదేశంలో ఎన్నికల ప్రక్రియ ఓటరు యొక్క ఓటు విలువను తెలియజేశారు. దేశంలో జరిగిన పలు రాజకీయ సంఘటనలను ఉదహరించారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల అధిపతులు వై.రాజు, సయ్యద్ షెహబాజ్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో సాధారణ సమావేశం

**- ఏడు అంశాలను ఆమోదించిన కౌన్సిల్ సభ్యులు**

గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 25, (తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్సి రాజమౌళి గుప్త అధ్యక్షతన, కమీషనర్ గోల్కొండ నర్సయ్య ఆధ్వర్యంలో శనివారం జరిగిన సాధారణ సమావేశంలో 7 అంశాలకు గాను 7 అంశాలను కౌన్సిల్ సభ్యులు ఆమోదించారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ జకీయోద్దీన్, కౌన్సిల్ సభ్యులు, కో అప్షన్ సభ్యులు, సెక్షన్ హెడ్స్ పాల్గొన్నారు. అనంతరం పాలకవర్గ సభ్యులందరికి వీడ్కోలు సభలో చైర్మన్, వైస్-చైర్మన్, కౌన్సిల్ సభ్యులకు, కో-అప్షన్ సభ్యులను సన్మానించి వీడ్కోలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. సమావేశం ముగిసిన అనంతరం అందరూ కలిసి సామూహిక భోజనాలు చేసి కార్యాలయ ఆవరణ నుండి బయలుదేరారు.



### అంతర జిల్లా క్రీడోత్సవాలలో....

# రాజగోపాలపేట పాలిటెక్నిక్ విద్యార్థుల ప్రభంజనం

**రాష్ట్రస్థాయి పోటీలకు 29 మంది విద్యార్థుల ఎంపిక**



నంగునూరు, జనవరి 25 (తెలంగాణ పత్రిక):గజ్వెల్ లోని ఆదర్శ ఆశ్రమ పాలిటెక్నిక్ కళాశాలలో ఈ నెల 23, 24 తేదీలలో నిర్వహించిన ఉమ్మడి మెదక్ జిల్లా స్థాయి అంతర్ పాలిటెక్నిక్ క్రీడోత్సవాలలో రాజగోపాలపేట ప్రభుత్వ పాలిటెక్నిక్ కు చెందిన 66 మంది విద్యార్థులు పలు క్రీడాంశాలలో పాల్గొని విజయం సాధించారు. వ్యక్తిగత ఛాంపియన్ గా బి.అక్షిత నిలిచింది. బాలికల విభాగంలో ఖో ఖో, టేబుల్ టెన్నిస్, లాంగ్ జంప్, ట్రిపుల్ జంప్, 4ఐ400 మీటర్లు రిలే పరుగు పందెంలో మొదటి స్థానాన్ని, బ్యాడ్మింటన్, హై జంప్, 100 మీటర్ల పరుగు పందెం, 200 మీటర్ల పరుగు పందెంలో రెండవ స్థానాన్ని, 4ఐ100 మీటర్ల రిలే పరుగు పందెంలో మూడవ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. బాలుర విభాగంలో కబడ్డీ, జావెలిన్ త్రో, డిస్కస్ త్రో, షాట్ ఫుట్, లాంగ్ జంప్, ట్రిపుల్ జంప్ లో ప్రథమ స్థానాన్ని, బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నిస్, హై జంప్, 4ఐ100 మీటర్ల రిలే పరుగు పందెంలో రెండవ స్థానాన్ని, చెస్, 100 మీటర్ల పరుగు, డిస్కస్



త్రో లో మూడవ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. ఈ కళాశాల చరిత్రలో అత్యధిక పతకాలు సాధించడమే కాకుండా హైద్రాబాద్ లోని రామంతాపూర్ లో ఫిబ్రవరి నెలలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన 16 మంది విద్యార్థినులు,13 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. కళాశాల ప్రధాన ఆచార్యులు ఏ. గోవర్ధన్ వారిని అభినందించారు. ఇదే స్ఫూర్తిని రాబోయే రాష్ట్రస్థాయి క్రీడోత్సవాలలో ప్రదర్శించాలని ఆకాంక్షిచారు. కళాశాల ఇంచార్జి వ్యాయమ అధ్యాపకుడు పాతూరి శ్రీనివాస రెడ్డి, సహాయకుడు శ్రవణ్ కుమార్ లను ప్రత్యేకంగా ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల అధిపతులు బి.అభినవ్, వై. రాజు, సయ్యద్ షెహబాజ్ అధ్యాపక, అధ్యపకేతర బృందం పాల్గొని విజేతలకు అభినందనలు తెలియజేశారు. రాష్ట్రస్థాయి పోటీలలో కూడా విజయం సాధించాలని శుభాకంక్షాలు తెలియజేశారు.



### సుమారుగా 20 లక్షల రూపాయల

# అంచనా వ్యయంతో సిసి రోడ్ల నిర్మాణం

**సిసి రోడ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం**



పినపాక ఆర్ సి, జనవరి 25,(తెలంగాణ పత్రిక ): అర్హులైన ప్రతి ఒక్కరికి తెలంగాణ ప్రభుత్వం అమలు పరుస్తున్న పథకాలు అందుతాయని పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండల పర్యటనలో భాగంగా జనంపేట గ్రామ పంచాయితీలో జానంపేట ఎస్సీ కాలనీ ముకుందాపురంలో 20 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించిన, పలు సిసి రోడ్ల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు విచ్చేసి సీసీ రోడ్లను రిబ్బన్ కట్ చేసి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా అవసరాల కోసం ఎన్నో ఉత్తమమైన పథకాలను ప్రవేశపెట్టిందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి డబల్ బెడ్ రూమ్ ఇల్లు, కొత్త రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు ప్రతి ఒక్కరికి అద్భుతాయని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని అన్నారు. ఈ యొక్క కార్యక్రమానికి పినపాక ఎమ్మార్వో అద్దంకి నరేష్, ఎంపీడీవో రామకృష్ణ, ఎంపీఓ వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ పినపాక మండల అధ్యక్షులు గోడిశాల రామనాథం, గంగిరెడ్డి వెంకటరెడ్డి, గంగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఉడుముల లక్ష్మారెడ్డి, పొట్లపల్లి మాజీ సర్పంచి కళ్యాణి, భూపాలపట్నం సర్పంచ్ కృష్ణంరాజు, బండారు సాంబయ్య, నవాతి శ్రీను, పార్టీ మండల నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## సిపిఎం తెలంగాణ రాష్ట్ర నాలుగో మహాసభల బహిరంగ సభకు బయలుదేరిన ఉమ్మడి కొండపాక సిపిఎం నాయకులు

కొండపాక, జనవరి 25, (తెలంగాణ పత్రిక)::ఉమ్మడి కొండపాక మండలం నుండి సంగారెడ్డిలో జరిగే సిపిఎం రాష్ట్ర నాలుగో మహాసభల జయప్రదం కోసం శనివారం జరిగే బహిరంగ సభకు సంగారెడ్డి వెళ్లారు. ఈ సందర్భంగా జిల్లా కమిటీ సభ్యులు అమ్ముల బాలనర్సయ్య మాట్లాడుతూ ప్రజా సమస్యలు పరిష్కారం కావాలని, పేదలందరికీ విద్య, వైద్యం, ఉపాధి, ఇండ్లు, రేషన్ కార్డులు, పెన్షన్లు, రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ, రైతులు పండించే ధాన్యానికి మద్దతు ధర, పెట్టుబడి సహాయం, కార్మికులకు కనీస వేతనాలు, ఉద్యోగులకు భద్రత, యువతకు ఉద్యోగాలు వెంటనే అందించాలని ప్రతి ఒక్కరూ ఇబ్బందులు లేకుండా జీవించాలని మంచి సంకల్పంతో ఈ సభలు నిర్వహించబోతున్నారని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వీటిని సమకూర్చే విధంగా చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో ఎర్ర జెండా నిర్వహించే పోరాటాల్లో పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై పోరాటాల ద్వారా సాధించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొండపాక మండల కమిటీ సభ్యులు జగపతి నాగరాజు, మూడోజు కనకాచారి, బర్మ కొమురయ్య,



తాటోజు రవీంద్ర చారి, జాలిగామా ప్రభాకర్, నాయకులు కొమరవెల్లి కనకయ్య నర్ర ప్రతాపరెడ్డి కొమ్ము అంజనేయులు, మిద్దెస్వామి, కొమ్ము నర్సింలు, నర్సవ్వ, ఉపేంద్ర, లచ్చవ్వ, కిష్టవ్వ, జంగిటి కనకయ్య, రొడ్డ శ్రీనివాస్, చెంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# యువత క్రీడా స్ఫూర్తితో రాణించాలి

**ఎంపీఆర్ క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన పరమేశ్వర్ రెడ్డి,**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 25 ( తెలంగాణ పత్రిక): యువత క్రీడా స్ఫూర్తితో జీవితంలో అన్ని రంగాల్లోనూ రాణించాలని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. ఏ క్రీడా పోటీలలో నైనా గెలుపు ఓటములు ఉంటాయన్నారు. ఎంత క్రీడాకారులు పోటీ పడిన విజయం సాధించేది ఒకరేనన్నారు. ఈ స్ఫూర్తితోనే క్రీడా పోటీల్లో పాల్గొంటూనే ఉంటారన్నారు. రామంతాపూర్ డివిజన్ అధ్యక్షులు రఫిక్ ఆధ్వర్యంలో ఎంపీఆర్ క్రికెట్ టోర్నమెంట్ ను నిర్వహించారు. రామంతాపూర్ చిన్న చెరువు ఏరియాలో శనివారం నిర్వహించిన టోర్నమెంట్ ను పరమేశ్వర్ రెడ్డి ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో టీపీసీసీ ప్రతినిది తౌఫిక్ మాజీ కార్పొరేటర్ సింగి రెడ్డి ధనపాల్ రెడ్డి,సుర్వి మురళి గౌడ్ జిమ్ సందీప్ ,ఆకారపు అరుణ్ , నామ్ రాజి రెడ్డి,వల్లపు శ్రీకాంత్ యాదవ్,బుక్కా సురేష్, గరిక సుధాకర్ ,జలీల్ పశ,లుకాస్,పుస సత్తి అన్న ,ఉదయ్ భాస్కర్ గంగా పుత్ర ,సత్తన్న,సందీప్, భాస్కర్, ఆదినారాయణ గౌడ షకీల్ నజీర్ బాబా బుల్లెట్ అశోక్, సంధ్యా రాణి, గాయత్రి, , సతీష్, శగా శ్రీధర్ నాని సూరి మధు సాయి అరుణ్ సాయి,నాగమల్లయ్య, పెంటయ్య,జంగా రెడ్డి,తదితరులు పలుగొన్నారు.

## రాష్ట్ర మహాసభలకు వెళ్లిన సిపిఎం పార్టీ నాయకులు



కోటగిరి (తెలంగాణ పత్రిక) జనవరి 25.బోధన్ ఏరియా సిపిఎం పార్టీ కమిటీ ఆధ్వర్యంలో బోధన్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా నుండి వాహనంలో సంగారెడ్డిలోని సిపిఎం పార్టీ రాష్ట్ర నాలుగో మహాసభలకు బయలుదేరి నాయకులు కార్యకర్తలు వెళ్లడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐఎం పార్టీ జిల్లా సీనియర్ నాయకులు మటపతి గంగాధరప్ప జెండా ఊపి వాహన ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు గంగాధరప్ప బోధన్ ఏరియా కార్యదర్శులు జమ్మిశెట్టి శంకర్ గౌడ్ మాట్లాడుతూ.... సిపిఎం పార్టీ తెలంగాణ రాష్ట్ర నాలుగో మహాసభలు సంగారెడ్డి జిల్లా పట్టణంలో మహాసభలు జనవరి 25 నుంచి 28 వరకు జరుగుతున్నాయన్నారు. నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి సిపిఎం పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున తరలి వెళ్లడం జరిగింది. మహాసభలు జయప్రదం కావాలని రాబోయే మూడు సంవత్సరాలకు కొత్త కార్యదర్శులు మరియు గుట్ట రాష్ట్ర కమిటీని ఎన్నుకోవడం జరుగుతుంది రాబోయే మూడు సంవత్సరాల కాలంలో తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి తెలంగాణ ప్రజలు కార్మికులు రైతులు కూలీలు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ పనిచేస్తుందని వారి సమస్యలను ప్రధాన ఏజెంట్ గా తీసుకొని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి ప్రజలకు అందవలసిన రాజ్యాంగ హక్కుల పైన రాజీలేని పోరాటం చేసి తమ హక్కుల్ని సాధించుకుంటామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ బోధన్ ఏరియా కార్యదర్శి వర్గ సభ్యులు యే.శాల గంగాధర్. జంగం గంగాధర్ ఏరియా కమిటీ సభ్యులు సాయిలు మీనా పార్టీ కార్యకర్తలు నాయకులు సుంకరి పోశెట్టి తోకల దత్తు సాయిలు ఎస్ గంగాధర్ ప్రభాస్ అనిత గిరిజ నాగనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## హెల్మెట్ ధరించే వాహనాలను నడపాలి: ఎస్సై రవికాంతరావు



తొగుట, జనవరి 25, (తెలంగాణ పత్రిక)::వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించే వాహనాలను నడపాలని తొగుట ఎస్సై రవికాంత రావు సూచించారు. జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా శనివారం తొగుట మండల కేంద్రంలో ఎస్సై రవికాంత్ రావు సిబ్బందితో కలిసి వాహనదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ జాతీయ రోడ్డు వారోత్సవాల సందర్భంగా ఆటో డ్రైవర్లకు వాహనదారులకు ట్రాఫిక్ రోడ్డు నియమ నిబంధనల గురించి అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. బైక్ పై వెళ్లేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడుపుద్దని, కారు నడిపే టప్పుడు సీటు బెల్టు తప్పనిసరిగా ధరించాలని, సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయవద్దన్నారు. మైనర్ లకు వాహనాలు ఇస్తే చట్టరిత్య చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆటోలో పరిమితికి మించి ప్రయాణికులను తీసుకెళ్ల వద్దన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

## గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలో మున్సిపల్ పాలకవర్గం వీడ్కోలు సన్మాన సభ

గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 25, (తెలంగాణ పత్రిక)::సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కార్యాలయంలో శనివారం మున్సిపల్ పాలకవర్గం వీడ్కోలు సన్మాన సభ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ పాలకవర్గాన్ని మున్సిపల్ కమిషనర్ నర్సయ్య ఆధ్వర్యంలో ఘన సన్మానం చేసి జ్ఞాపికను అందజేశారు. అనంతరం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ ప్రగతి నివేదిక బుక్స్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ రాజమౌళి మాట్లాడుతూ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ ప్రజలకు రుణపడి ఉంటామని, మాకు అవకాశం ఇచ్చిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ఐదు సంవత్సరాల కాలంలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ అభివృద్ధికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్, జఖియోద్దిన్ ,మున్సిపల్ కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## దండం పెడతాం పేదలకు పథకాలు అందేలా చూడాలని ఎమ్మెల్యే కు వేడుకోలు



మునగాల - ప్రతినిధి, జనవరి 25, (తెలంగాణ పత్రిక)మునగాల మండల కేంద్రంలో శనివారం ఒక కార్యక్రమానికి వచ్చిన కోదాడ ఎమ్మెల్యే పద్మావతి కి మునగాకు చెందిన సామాజిక కార్యకర్త గంధం సైదులు దండం పెడుతూ అర్హత కలిగిన ప్రతి పేదలకు పథకాలు అందేలా చూడాలి దండం పెట్టి మరి వేడుకున్నాడు. మునగాల మండల కేంద్రంలో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద అర్హత ఉన్నప్పటికీ కొద్దిమంది నే ఎంపిక చేశారని, గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ తప్పితం వల్ల పేదలు నష్టపోయే అవకాశం ఉన్నందున పేదలకు న్యాయం చేయాలని ఎమ్మెల్యే కు విన్నవించాడు. చాలా గ్రామాలలో అర్హత ఉన్న వారి పేర్ల కంటే లేని వారివే ముందు ప్రకటించినట్లు తెలిపారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## స్కూల్ చిన్నారులకు కుర్చీలు బహూకరణ...



( తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి జనవరి 25: లయన్స్ క్లబ్ కేసముద్రం అధ్యక్షులు మామిడి అశోక్ మండలంలోని తన స్వగ్రామం అయ్యగారి పల్లి ప్రాథమిక పాఠశాల బాల బాలికలకు శనివారం కుర్చీలు, వాటర్ బాటిళ్లు ఆట వస్తువులు బహుకరించారు.అశోక్ మాట్లాడుతూ..ఎంపి వద్దిరాజు పుట్టినరోజు పురస్కరించుకొని పాఠశాల చిల్డ్రన్స్ కు సంబంధిత ఉపకరణలు వితరణ చేయడం తృప్తిగా ఉందన్నారు. సమాజ సేవకులు, వివేకవర్ధిని పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ మాట్లాడుతూ..చిన్నారుల అవసరాలను గుర్తించి లయన్ అశోక్ వారికి చేయూతనివ్వడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం భాస్కర్ రెడ్డి,పంచాయతీ కార్యదర్శి బొమ్మెర వాణి,ఎపిసి శ్రీరామ్ కవిత,గంజి వీరేందర్ రెడ్డి,సోమయ్య,క్లబ్ సభ్యులు చంద్రశేఖర్,శ్రీరాములు,ప్రేమ్,కరుణాకర్,సంపత్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలో క్రీడా పోటీలు...



కోటగిరి తెలంగాణ పత్రిక జనవరి 25.కోటగిరి మండల కేంద్రంలోని తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ (టీజీఎంఆర్ఎస్) పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని పాఠశాల ప్రధానోపాధ్యాయులు విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించారు. విద్యార్థులకు చెస్ క్యారమ్స్ ఖోఖో కబడ్డీ వాలీబాల్ క్రీడలు నిర్వహించడం జరిగిందన్నారు. పాఠశాలలోని గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించిన అనంతరం గెలుపొందిన విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు చేతుల మీదుగా గణతంత్ర దినోత్సవం నాడు పాఠశాల ప్రాంగణంలో బహుమతులను ప్రధానం చేయడం జరుగుతుందని పిఈటి పత్తి సాయికుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ మహమ్మద్ ఖాలీక్ వైస్ ప్రిన్సిపాల్ రాము డిప్యూటీ వార్డెన్ ఆయాజ్ పాఠశాల ఉపాధ్యాయ బృందం నాన్ టీచింగ్ సిబ్బంది పిఈటి పత్తి సాయికుమార్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## టీజీ విపి కామారెడ్డి జిల్లా కార్యదర్శి గా నవీన్ నియామకం



తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 25.కామారెడ్డి జిల్లా గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ ఆవరణలో తెలంగాణ విద్యార్థి పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షులు భానుచందర్ ఆచార్య ఆదేశాల మేరకు కామారెడ్డి నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శిగా నవీన్, నియమించడం జరిగింది కార్యక్రమానికి విచ్చేసినటువంటి కామారెడ్డి జిల్లా ఇంచార్జ్ అనిరుద్ రాజు మాట్లాడుతూ.తెలంగాణ మలిదశ ఉద్యమాల్లో తెలంగాణ విద్యార్థి పరిషత్ కీలకపాత్ర పోషించడం జరిగింది తెలంగాణ విద్యార్థి పరిషత్ పూర్తిగా విద్యార్థుల పట్ల పోరాడే సంస్థగా పనిచేస్తుందని చెప్పడం జరిగింది.తెలంగాణ విద్యార్థి పరిషత్ స్థాపించిన నాటి నుంచి నేటి వరకు ఏ యొక్క రాజకీయ పార్టీకి అనుబంధంగా లేని ఒకే ఒక్క విద్యార్థి సంఘం గా తెలంగాణ విద్యార్థి పరిషత్ అని ఈ సందర్భంగా చెప్పడం జరిగింది.సంస్థను బలోపేతం చేయాలి అని అలాగ ప్రతి కళాశాలలో కమిటీలు మండల కమిటీలి వేయాలి అని చెప్పి నియామక నియామక పత్రం అందజేయడం జరిగింది.

# సరదా కోసం కాదు చావు కోసమే టూవీలర్లు ?

- సరదాగా పోయి కష్టాలను కొని తెచ్చుకుంటున్న యువత
- పేదల పాలిట శాపంగా మారిన టు వీలర్ లోనులు
- రకరకాల స్కీములతో ఆకట్టుకుంటున్న వ్యాపారస్తులు
- మాయగాళ్ళ మాయలో పడుతున్న గరీబోళ్ళు
- రోడ్డు పాలు అవుతున్న ఫైనల్స్ బాధితులు
- టూ వీలర్ పోయి చివరికి కట్టిన డబ్బులు పోయి
- బరితెగిస్తున్న పట్టించుకోని నియంత్రణ శాఖ

అశ్వారావుపేట జనవరి 25 (తెలంగాణ పత్రిక)తెలంగాణ రాష్ట్రంలో ఏ ప్రైవేట్ కంపెనీల కైనా జిల్లాలో గాని నియోజకవర్గంలో గాని తమ సొంత కార్యక్రమాలు కొనసాగించుకొనుటకు కొరవై ఉండదు. ప్రభుత్వం అనుమతులు తోనే పకడబంది నిబంధనలతో గరీబోళ్ల పెట్టుబడే సాకుతో రకరకాల ఫైనల్స్ కంపెనీలు యువతలకు టూవీలర్ స్కీం లను అంటగట్టు వారి బతుకులను రోడ్డుకిర్చే సందర్భాలు లేకపోలేదు. కొందరైతే సరదాగా టూవీలర్లను కొనుగోలు చేసి చావు కొని తెచ్చుకుంటున్నారు. టూ విల్లర్ ఫైనాన్స్ కంపెనీలు రకరకాల స్కీములు పెట్టి యువతను ఆకట్టుకొని ఎంతోకొంత సొమ్ము చేసుకుని టూ వీలర్ బైక్లను అండగట్టి రెండు మూడు నెలలు( కిస్తీలు) నెలసరి వాయిదాలపేరుతో కట్టని యెడల వాటిని స్వాధీనం చేసుకునేందుకు ఫైనల్స్ కంపెనీ వాళ్ళతో దాడులు పది దాడులు నిర్వహించి అత్యవసర సమయంలో టు వీలర్ స్వాధీనం చేసుకునే ప్రక్రియలు ప్రారంభిస్తున్నారు. దీంతో అనేక గరీబోళ్ల కుటుంబాలు రోడ్డున పడటమే కాకుండా( కన్న పేగును) కుమారులను సైతం దూరం చేసుకుంటున్న ఘటన లేకపోలేదు. ఇటువంటి సందర్భాల్లో నియంత్రించాల్సిన అధికార యంత్రం మౌనం పాటించడమే కాకుండా కటిక పేదరికంలో ఉన్న గరీబోళ్ల తోనే చలగాటమాడుతుంటారు.

### టూ వీలర్ షోరూం మరియు ఫైనాన్స్ కంపెనీ ముందే ఒప్పందాలు...

అమాయక యువత టు విల్లర్ మోజు పడి ఎంతో కొంత ధనాన్ని ముందుగా షోరూం యాజమాన్యానికి చెల్లించుటకు సిద్ధపడతారు దానితో షోరూం యాజమాన్యం మోజుపడ్డ యువతకు బండి మోడల్ చూపించి కొంత సమయం కేటాయిస్తారు ఇటువంటి సమయంలోనే




బజాజ్ కంపెనీ కానీ శ్రీరామ్ కంపెనీ గాని వంటి ఫైనాన్స్ కంపెనీ తో ఒప్పందనుకొంచుకుంటంతో టూ వీలర్ రేటు మరియు దాని పైన వడ్డీ ముందుగానే గణిత లెక్కలు కట్టించి షో రూమ్ యాజమాన్యానికి చెల్లిస్తుంది ఫైనల్స్ కంపెనీ తదుపరి ఆ టు వీలర్ బండిని యువతకి కట్టబెడుతుంది షోరూమ్ యాజమాన్యం అప్పటినుండి యువతకు మొదలవుతున్నాయి కష్టాలు

### ఫైనాన్షి కంపెనీలు చేస్తున్న బడా మోసాలు..

అమాయక యువత టు వీలర్ మోజుతో ముందుగా చెల్లించిన నగదుతో పాటు ఫైనాన్స్ కంపెనీ నిర్ణయించిన రేటుకే షో రూమ్ యాజమాన్యం టూవీలర్ వాహనాలను యువకులకు కట్టబెడుతుంది. దాంతో కొత్త బండి మోజులో పడి షో రూమ్ యాజమాన్యం కానీ ఫైనాన్స్ కంపెనీ కానీ నిర్ణయించిన రేట్లపై ఎలాంటి నిర్ణయాలు గాని రేట్లు తగ్గింపు గాని చేయకుండానే వ్యాపారస్తుల నిర్ణయించిన రేటుకే మగ్గుచూపటం ఫైనాన్స్ కంపెనీకి కలిసి వచ్చిన వరంగా మారుతుంది దీంతో వారు నిబంధనలను ప్రతిష్టాత్మకంగా ధ్రువీకరణ పత్రాలను ఏర్పాటు చేసి వాటిపై అమాయక యువకుల ద్వారా సంతకాలను సేకరించి ఫైనాన్స్ కంపెనీ పేరుతో బండిని విడుదల చేయడం జరుగుతుంది ఇటువంటి ఫైనాన్స్ కంపెనీకి టు విల్ విక్రయదారుడు ప్రతినెల ఐదవ తారీఖున కట్టే విధంగా ఒప్పందాలు చేసుకోవడం ఒక్కొక్క నెలసరి (కిస్తీ) వాయిదా కి వడ్డీ 420 నుండి 500 రూపాయల వరకు వసూలు చేయటం సర్వసాధారణం అయింది.

### నెలసరి వాయిదాలు కిస్తీలు కట్టలేక 2 వీలర్లు వదులుకుంటున్న యువత....

కొత్త బండి మోజులో పడి కొందరు యువకులు రెండు మూడు నెలలు నెల వరకు వాయిదాలు ప్రకారంగా ధనాన్ని చెల్లిస్తూ కాలాన్ని




గడిపేస్తుంటారు కానీ అన్వేని కారణాలతో టూ వీలర్ కంపెనీలకు మూడు నెలలు వరకు వాయిదాలు చెల్లించిన యెడల ఫైనాన్స్ కంపెనీ రాబందులు అమాయక యువకులను వెంటపడి మరి టూ వీలర్ వాహనాలను తీసుకోవడం సర్వసాధారణం అవుతుంది. ముందుగల చెల్లించిన ధనాన్ని సైతం వదులుకోవటం తదుపరి టూ వీలర్ ను కూడా వదులుకోవడం తో ఇటు షో రూమ్ యాజమాన్యం అటు ఫైనాన్స్ కంపెనీలు దండిగా దొండుకుంటున్నట్లు తేటతెలమవుతుంది

### కొత్త బళ్ళు మోజుతో ప్రాణాలు పోగొట్టుకున్న యువకులు...

సుధీర ప్రాంతాల్లో నివసిస్తున్న అమాయక యువకులు అత్యవసర సమయానికి వాహనాల దొరక్క టు వీలర్ల వంటి వాహనాలనే కొనుగోలు చేయుటకు ఇష్టపడుతూ ఉంటారు అటువంటి సందర్భంలో మద్యానికి బానిస అయ్యి టూవీలర్ వాహనం వేగాన్ని పెంచుతూ రహదారులపై కేరింతలు కొడుతూ తిరగడంతో ప్రాణ నష్టం కలుగుతున్న అరికట్టాల్సిన అధికార యంత్రాంగం మాత్రం మాకెందుకులే ! మా పని కాదులే ! అన్న సామెత వల్లే ధీమా వ్యక్తం చేయటం కొసమెరుపు. ఏది ఏమైనా అత్యవసరాలు కోసం వినియోగించే వాహనాల వల్ల ప్రాణ నష్టాలు సైతం సంభవిస్తున్నాయని కొందరు అనుభవజ్ఞులు చెబుతున్న అవసరాలు నిమిత్తం వాహనాల వినియోగం తగ్గే పరిస్థితి లేదని దీనినే ఆసరాగా చేసుకున్న ఫైనాన్స్ కంపెనీలు మరియు షోరూం యాజమాన్యం దండుగా దండుకొని తింటున్నాయని వీటిని నివారించే శాఖలు లేకపోవడంతో వీరు చేష్టలకు అడ్డు అదుపు లేకుండా పోతున్నాయని ఇప్పటికైనా జిల్లా స్థాయి అధికారులు స్పందించి షో రూములు పై నిగా పెట్టి నియంత్రణను చేపట్టే విధంగా చర్యలు కొనసాగించాలని అశ్వరావుపేట పట్టణవాసులు కోరుకుంటున్నారు

# కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న యూజీసీ ప్రతిపాదనను వెనక్కు తీసుకోవాలి

**- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ ఎల్ మూర్తి**

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) జనవరి 25కేంద్ర ప్రభుత్వం యూనివర్సిటీలను తొక్కడడానికి యూ జీ సీ ప్రతిపాదనను తీరలేపిందని, యూజీసీ ప్రతిపాదన వెనక్కి తీసుకోవాలని,అదేవిధంగా ఎస్ఎఫ్ఐ యాదాద్రి భువనగిరి జిల్లా 5వ మహాసభలను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్ మూర్తి కోరారు.శనివారం రోజున భువనగిరి జిల్లా కేంద్రంలోని సుందరయ్య భవనంలో జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం జిల్లా అధ్యక్షులు చింతల శివ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ ఎల్ మూర్తి మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం యూనివర్సిటీలను తుంగలో తొక్కడడానికి యూనివర్సిటీలో యూ జీ సీ ప్రతిపాదనను తీరలేపిందని,ఈ ప్రతిపాదన వల్ల రాష్ట్ర యూనివర్సిటీల పూర్తి అధికారం కేంద్ర ప్రభుత్వం చేతిలో వెళుతుందని రాష్ట్ర ప్రభుత్వాల యొక్క హక్కులను కాలయాపన చెందుతుందని,ఈ ప్రతిపాదనను వెనక్కి తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని,యూనివర్సిటీ యొక్క పూర్తి అధికారం కేంద్రం చేతుల వెళుతుంది, దేశంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం విద్యారంగంలో మతోన్మాద భావాలు చూపిస్తూ దేశ విశ్వవిద్యాలయంలో అభ్యుదయ బావాజలంపై దాడులు పెంచుతుంది,శాస్త్రీయ విధానాన్ని వక్రీకరిస్తూ విద్యార్థులకు పూకటి పురాణాలు వల్లించి వారి మెదడులను ముద్దుపరిచే విధంగా అవలంబిస్తుందని అన్నారు.అదేవిధంగా రాష్ట్రంలో ప్రజాపాలన పేరు చెప్పి సంవత్సరం గడుస్తున్నా గానీ విద్యారంగంలో ఉన్నటువంటి సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైన విఫ్లమైందని,పెండింగ్లో ఉన్నటువంటి 8300 కోట్ల స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్లను విడుదల చేయకుండా కాలయాపన చేస్తుందని రాష్ట్రంలో విద్యా మంది విద్యాశాఖ మంత్రి లేక విద్యారంగం గాడి తప్పిందని,స్వాతంత్రం ప్రజాస్వామ్యం సోషలిజం లక్ష్యాలు కలిగినటువంటి ఎస్ఎఫ్ఐ విద్యార్థుల పక్షాన రాజిలేని పోరాటాలు నిర్వహిస్తుందని,1970లో ఏర్పడిన ఎస్ఎఫ్ఐ ఇప్పటికీ 55 సంవత్సరాలు పూర్తి చేసుకొని,విద్యార్థుల సమస్యలపై పోరాడుతున్న ఎస్ఎఫ్ఐ అగ్రగామి సంఘంగా ఉందని,ఈ తరుణంలో ఎస్ఎఫ్ఐ యాదాద్రి భువనగిరి జిల్లా 5వ మహాసభలు ఈనెల జనవరి 31,ఫిబ్రవరి 1 తేదీలలో పోచంపల్లి పట్టణంలో జరిగే ఐదవ జిల్లా




మహాసభలను నిర్వహిస్తున్నామని,మహాసభలను జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర అధ్యక్షులు కల్లూరి మల్లేశం ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు, రాష్ట్ర కమిటీ సభ్యురాలు కుక్కుట్ల శివాని జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు జిల్లా సహాయ కార్యదర్శి ఈర్ల రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

# సదాశివపేట పురపాలక సంఘం సర్వ సభ సమావేశం...

(తెలంగాణ పత్రిక ప్రతినిధి సదాశివపేట జనవరి 25) ముగింపు సమావేశంలో పురపాలక సంఘం ఆధ్వర్యంలో కౌన్సిల్ సభ్యులకు సన్మానం సత్కారం.. సహకరించిన కౌన్సిల్ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలియజేసిన చైర్పర్సన్ అపర్ణశివరాజ్ పాటిల్...సదాశివపేట పురపాలక సంఘం కౌన్సిల్ సర్వసభ సమావేశం వాడి వేడిగా సాగింది.శనివారం మున్సిపల్ కార్యాలయం ఆవరణలో చైర్ పర్సన్ అపర్ణ శివరాజ్ పాటిల్ అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ సమావేశంలో ఎజెండాలో పొందుపరిచిన అంశాలపై చర్చ సాగింది. సమావేశం ప్రారంభం కాగానే ఎంకేపల్లి రోడ్ లో ఉన్న డంపింగ్ యార్డ్ పూర్తిగా నిండిపోవడంతో, సిద్దాపూర్ సర్వేనెంబర్ 260 లో డంపింగ్ యార్డ్ మార్చుటకు ప్రతిపాదించిన అంశాన్ని పలువురు కౌన్సిలర్ లు అభ్యంతరం తెలపడంతో, పొందుపరిచిన అంశాన్ని ఎజెండా నుంచి తొలగించారు. అనంతరం 3వ వార్డ్ కౌన్సిలర్ చౌదరి ప్రకాష్ మాట్లాడుతూ తమ వార్డు పేరును అంబేద్కర్ కాలనీ గా మార్చాలని కౌన్సిల్ సభ్యులు ఆమోదం తెలిపిన



వినతి పత్రాన్ని చైర్మన్ కు అందజేశారు. అనంతరం పలువురు కౌన్సిలర్లు మాట్లాడుతూ పట్టణంలో కుక్కల బెడద ఎక్కువగా ఉందని, వెంటనే కుక్కల తొలగించుటకు,తగు చర్యలు తీసుకోవాలని కమిషనర్ కు తెలిపారు. రేపటితో కౌన్సిల్ పదవి కాలం ముగిస్తుండడంతో మున్సిపల్ ఆధ్వర్యంలో కౌన్సిల్ సభ్యులను




ఘనంగా శాలువలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ చింతా గోపాల్, మున్సిపల్ కమిషనర్ ఉమా, మున్సిపల్ కౌన్సిలర్ లు, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ దుబ్బరాజేశ్వరస్వామి జాతర గోడ ప్రతి (వాల్ పోస్టర్) ఆవిష్కరణ

వేములవాడ, జనవరి 25,(తెలంగాణ పత్రిక) రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ రూరల్ మండలంలోని నాగయ్యపల్లిలో శ్రీ దుబ్బరాజేశ్వరస్వామి వారి జాతర గోడ ప్రతి (వాల్ పోస్టర్ )ను శనివారం వేములవాడ పట్టణంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అభివృద్ధి కమిటీ సభ్యులతో కలసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు మాట్లాడుతూ స్వామివారి జాతరలో భాగంగా ఈనెల 28 న మాఘ అమావాస్య రోజున శ్రీ పోచమ్మ అమ్మవారి బోనాలు,ఈనెల 29 బుధవారం రోజున ఉదయం 4 గంటలకు శ్రీ శివ కళ్యాణం, రథోత్సవం కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని, ఈ నేపథ్యంలో



వేములవాడ, పరిసర ప్రాంతాల ప్రజలు,భక్తులు అధికసంఖ్యలో విచ్చేసి, స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

## టీపీసీసీ మహేష్ కుమార్ గౌడ్,నీ కలిసిన చందానగర్ డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఉప్పుటూరి మధు కుమార్..

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, జనవరి 25, (తెలంగాణ పత్రిక)తెలంగాణరాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్,ని మర్యాదపూర్వకంగా కలిసిన శేరిలింగంపల్లి నియోజకవర్గం చందానగర్ డివిజన్ యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మధు కుమార్ ఉప్పుటూరి,అలాగే రాబోయే రోజుల్లో యువజన కాంగ్రెస్ ఇంకా ఎన్నో కార్యక్రమాలు చేపడతామని మధు కుమార్



అన్నారు,రాబోయే లోకల్ బాడీ ఎన్నికల్లో యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు బాగా క్రృషి చేసి పార్టీని మరియు అభ్యర్థుల విజయం కోసం పనిచేయాలన్నారు,అలాగే రాబోయే రోజుల్లో యువజన కాంగ్రెస్ నాయకులకు పార్టీ అండగా ఉంటూ ఇంకా ఎన్నో అవకాశాలు కల్పిస్తామని టీపీసీసీ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు..

## శాంతి భద్రతలకు విఘాతం కలిగించిన ఇద్దరిపై కేసు నమోదు

**- ఎల్లారెడ్డిపేట సిఐ శ్రీనివాస్**



గంభీరావుపేట తెలంగాణ పత్రిక జనవరి 25రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలో ఎల్లారెడ్డిపేట సిఐ శ్రీనివాస్ పత్రిక పట్టణం ద్వారా తెలియజేస్తూ మండలంలోని ముస్తఫానగర్ గ్రామానికి చెందిన రసామల్ల మహేష్,మాల్యాల సురేందర్ అనే ఇద్దరు వ్యక్తులు గంభిరావుపేట మండలం నుండి ముస్తఫానగర్ వెళుతుండగా కామారెడ్డి నుండి గంభిరావుపేట వస్తున్న మహమ్మద్ హమీద్ హుస్సేన్ మహమ్మద్ అమాన్ ఖాన్ తేదీ 21.1. 2025 రోజున రాత్రి 9 గంటల 30 నిమిషాలకు రెండు మోటార్ సైకిల్ పై ఎదురెదురుగా వచ్చి ఢీ కొన్నారు అట్టి విషయంపై మాట మాట పెరిగి ఈ వర్గాల మధ్య ఘర్షణకు దారి తీసి మండల కేంద్రంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించగా ఇట్టి ఘర్షణ దారి తీసిన రెండు వర్గాలపై కేసు నమోదు చేసి అందులోని నాలుగురు వ్యక్తులైన మహమ్మద్ హమీద్ హుస్సేన్ మహమ్మద్ అమాన్ ఖాన్ రసామల్ల మహేష్ మాల్యాల సురేందర్ లను ఈ రోజు రిమాండ్ కి తరలించడం జరిగిందని ఎల్లారెడ్డిపేట్ సి.ఐ శ్రీనివాస్ తెలిపారు మతంకు సంబంధించి కానీ వర్గాలకు సంబంధించిన విషయాలపై ఇతర వర్గాల మనోభావాలను కించపరిచే విధంగా ప్రవర్తించినా మతపర అంశాల కోణంలో హింసకు పాల్పడుతూ శాంతి భద్రతలకి విఘాతం కలిగించేలా అనుచితంగా ప్రవర్తించిన ఏదైనా వదంతులను సోషల్ మీడియాలో వ్యాపింప చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని ఎలాంటి ఉద్వేగాలకు లోనూ కాకుండా సంయమనం పాటిస్తూ శాంతి భద్రతల సంరక్షణకు పోలీస్ శాఖకు సహకరించాలని సి.ఐ శ్రీనివాస్ తెలియజేశారు

## క్రీడలు స్నేహాభావానికి సంకేతం



జగిత్యాల జిల్లా :తెలంగాణ దినపత్రిక ప్రతినిధి జిల్లా యూత్ అధికారి రాంబాబుక్రీడలు స్నేహ భావానికి సంకేతమని జగిత్యాల జిల్లా యూత్ అధికారి రాంబాబు అన్నారు.జగిత్యాల పట్టణంలోని స్వామి వివేకానంద మినీ స్టేడియంలో నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రీడా పోటీలు శనివారం ముగిశాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా యూత్ ఆఫీసర్ రాంబాబు పాల్గొని ఫైనల్స్ మ్యాచ్ ప్రారంభించారు.పోటీల అనంతరం గెలుపొందిన విజేతలకు జిల్లా యూత్ ఆఫీసర్ రాంబాబు బహుమతులు ప్రధానం చేశారు. జిల్లాస్థాయి మొదటి స్థానంలో వెల్కటూర్ రెండవ స్థానంలో మల్లన్నపేట్ నిలిచాయి, జిల్లాస్థాయి కబడ్డీ విభాగంలో బీర్పూర్ మొదటి స్థానంలో పెగడపల్లి రెండో స్థానంలో నిలువగా మహిళల విభాగంలో కబడ్డీ మొదటి స్థానం తాటిపల్లి , రెండో స్థానం జగిత్యాల నిలిచాయి. ఈ కార్యక్రమానికి చైల్డ్ మ్యారేజ్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ భూమేష్ , యువజన వాలంటరీ మారం గణేష్ ప్రాతినిధ్యం వహించారు. ఈ కార్యక్రమంలో టీం మెంబెర్స్ లత, లహరి, శ్యామల శ్రీకాంత్ వికాస్ సాయి పవన్ హరీష్ అరవింద్ శ్రీనాథ్, అభి, రాహుల్, క్రీడాకారులు పాల్గొన్నారు.

## మాజీ సీఎం కేసీఆర్ సోదరి సకలమ్మ కన్నుమూత



సిరిసిల్ల, జనవరి 25,(తెలంగాణ పత్రిక) తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఇంట్లో ఈరోజు విషాదం చోటు చేసుకుంది. ఆయన సోదరి సకలమ్మ మృతి చెందారు. గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధప డుతూ హైదరాబాద్‌లోని ఓ వైద్యశాలలో చికిత్స పొందుతున్న ఆమె.. శుక్రవారం రాత్రి తుదిశ్వాస విడిచారు. కేసీఆర్‌కు సకలమ్మ 5వ సోదరి. ఆమె స్వగ్రామం రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డి పేట మండలం లోని పెదిర గ్రామం. ఆమె భర్త హనుమంతరావు కొన్నే ళ్ల క్రితమే మృతి చెందారు. సకలమ్మ మరణవార్త తెలుసుకున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్సీ కవిత, మాజీ మంత్రి హరీశ్‌రావు హుటాహుటిన ఆస్పత్రికి వెళ్లారు. ఆమె అంత్యక్రియలు ఈరోజు నిర్వహించను న్నారు సకలమ్మ మరణంపై కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీ నేతలు, కార్యకర్తలు సంతాపాన్ని తెలిపారు. హైదరాబాద్‌కు చెందిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేటర్ల తోపాటు.ఇతర ముఖ్య నాయకుల తో శనివారం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిర్వహించ తలపెట్టిన సమావేశం వాయిదా పడింది. కేసీఆర్ సోదరి సకలమ్మ మృతి నేపథ్యం లో ఈ సమావేశం వాయి దా పడినట్టు బీఆర్ఎస్ వర్గాలు వర్గాలు వెల్లడించాయి.

# ఆపరేషన్ స్మైలా..!? కరప్షన్ స్మైలా..!?

- కంచె చేను మెస్తోందా..!?
- రక్షకులే భక్షకులా..!?
- పాలబుగ్గల జీతగాడా.. పసుల కాసే మొనగాడా.. కొలువు కుదిరి ఎన్నాళ్లయిందో..
- ఆపరేషన్ స్మైల్ ఎందుకు విఫలమవుతుంది..!?
- దాడులలో దొరికిన వారిపై ఎఫ్ఐఆర్ లు ఏవి..!?
- నిబంధనలు మరిచిన ఆ అధికారిపై చర్యలు తప్పవా..!?
- పోలీసులు ఆ అధికారితో చీవాట్లు తిన్నారా..!?
- గజ్వేల్ నియోజకవర్గం పరిధిలో విధులు నిర్వర్తించే పోలీస్ కానిస్టేబుల్ పాత్ర కీలకం కానుందా.!?
- కలెక్టర్, సీపీ రంగంలోకి దిగాల్సిందేనా..!!??



కుకునూరుపల్లి, జనవరి 25, (తెలంగాణ పత్రిక): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆపరేషన్ స్మైల్.. ముస్కాన్ స్మైల్.. సిద్దిపేట జిల్లాలో మాత్రం విఫలం అవుతునట్టుగా కనిపిస్తుంది. సంవత్సరంలో రెండు సార్లు జరిగే ఆపరేషన్ స్మైల్ దాడులు మాత్రం పెద్దగా ఫలితాలు సాధించినట్లు కనిపించడం లేదు. కుకునూరుపల్లి మండల పరిధి మేదినీపూర్ గ్రామంలో గతంలో జరిగిన దాడులు ఇప్పుడు జిల్లా వ్యాప్తంగా చర్చనియాంశంగా మారాయి.

### ఆపరేషన్ స్మైల్ ఎందుకు విఫలమవుతుంది..!? దాడులలో దొరికిన వారిపై ఎఫ్ఐఆర్ లేవి..!?

ఆపరేషన్ స్మైల్ లో భాగంగా పోలీసు, విద్యా, లేబర్, చైల్డ్ వెల్ఫేర్ అధికారులు ఉమ్మడి కార్యాచరణలో భాగంగా మేదినీపూర్ గ్రామంలో గల ఇటుక బట్టీలలో బాలకార్మికులు పనిచేసే విషయంపై దాడులు చేసారు. చట్టరీత్యా 18సంవత్సరాలు నిండని వారు పనిచేయడం చెల్లదు. అలాంటిది పొరుగు రాష్ట్రాల నుండి వచ్చి ఇక్కడ ఇటుక బట్టీలలో పనిచేస్తున్నారు. ఈ విషయం పట్ల గజ్వేల్ నియోజకవర్గం పరిధిలో ఒక పోలీస్ టీం ఇటుక బట్టీలపై దాడులు చేసి కొంతమంది బాలకార్మికులను పట్టుకున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. అయితే అందులో పట్టుకున్న మైనర్ల విషయంలో ఎఫ్ఐఆర్ నమోదు చేయకపోవడం విమర్శలకు దారితిస్తోంది. మైనర్లను రక్షించే వారే భక్షకులయ్యారా అనే ప్రశ్న ఉత్పన్నం అవుతుంది.

### నిబంధనలు మరిచిన ఆ అధికారిపై చర్యలు తప్పవా..!?

గ్రామాలలో ఎవరైనా చట్టాల మీద అవగాహన లేక బాల్య వివాహాలు చేస్తే నిమిషాల్లో వాలిపోయి ఆ వివాహాలను అడ్డుకునే అధికారులు. ఇటుక బట్టిలలో పనిచేసే బాల కార్మికుల విషయంలో మాత్రం నిబంధనలు మరిచిపోయారేమో అన్న అనుమానలను ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. ఇటుక బట్టీలలో దొరికిన బాలకార్మికులను కౌన్సిలింగ్ లో భాగంగా బాల సదనం కు తరిలించారు. అక్కడ కౌన్సిలింగ్ చేసిన అధికారులు మైనర్ల విషయంలో ఎఫ్ఐఆర్ చేయవలిసిందిగా సంబంధిత పోలీస్, లేబర్ ఆఫీసర్కు ఆదేశాలు ఇచ్చారు. అయితే



పోలీసులు ఎఫ్ఐఆర్ చేయాలంటే లేబర్ ఆఫీసర్ ఈ విషయంలో ఇన్ఫర్మేషన్ రిపోర్ట్ ఇవ్వవలసి ఉంటుందనీ ప్రభుత్వ నిబంధనలు చెప్తున్నాయ్. అయితే ఇన్ఫర్మేషన్ రిపోర్ట్ ఇవ్వవల్సిన గజ్వేల్ డివిజన్ లేబర్ ఆఫీసర్ పోలీసు అధికారులకు ఆ రిపోర్ట్ ఇవ్వకపోవడం పట్ల ఇటుక బట్టీల యజమానుల పట్ల ఆ అధికారి కుమ్మక్కయ్యారా..!? అనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దొరికిన మైనర్ల పట్ల సంబంధిత అధికారులు ఎఫ్ఐఆర్ చేసి ఉన్నతాధికారులకు నివేదిక ఇవ్వవలిసిన అధికారులు నివేదిక ఇవ్వకపోవడం పట్ల పలు అనుమానలకు తావిస్తోంది. ఇటుక బట్టీల యజమానుల నుండి అధికారులకు లక్షల్లో డబ్బులు చేతులు మారాయనీ ప్రజలు చర్చించుకుంటున్నారు. లేబర్ ఆఫీసర్ నిబంధనలను తుంగలో తొక్కేసారా..!? ఆ అధికారిపై చర్యలు తప్పవనే గుసగుసలు ప్రజల్లో మొదలయ్యాయి.

### పోలీసులు ఆ అధికారిచేత చివాట్లు తిన్నారా..!?

బాల కార్మిక నిర్మూలనా అన్ని శాఖల అధికారులు చేపట్టే "ఆపరేషన్ స్మైల్ " జాయింట్ ఆపరేషన్ మేదినీపూర్ ఇటుక బట్టీల విషయంలో మాత్రం విఫలమైనట్టు కనిపిస్తుంది. గజ్వేల్ నియోజకవర్గం పరిధిలో గల ఒక పోలీస్ స్టేషన్ పరిధిలో గల ఒక ఎస్సై, ఒక ఏఎస్సై, ముగ్గురు కానిస్టేబుళ్లతో కూడిన బృందం మేదినీపూర్ ఇటుక బట్టీలలో బాల కార్మికులు పనిచేస్తున్నారనే అనుమానంతో అక్కడ దాడులు చేసి ఐదుగురు కార్మికులను పట్టుకున్నట్లు ప్రజలు చర్చించుకుంటున్నారు. అందులో ఇద్దరు మైనర్ లుగా గుర్తించినట్టు సమాచారం. అయితే అన్ని శాఖల అధికారులు కలిసి నిర్వహించే ఆపరేషన్ స్మైల్ లో మాత్రం సమర్ధవంతంగా విధులు నిరహించవల్సినా లేబర్ ఆఫీసర్ మాత్రం అక్కడ ఆపరేషన్ లో పాల్గొన్న పోలీస్, ఇతర శాఖల అధికారులను చివాట్లు పెట్టినట్లు అధికార వర్గాల్లో తీవ్ర చర్చ సాగుతుంది. ప్రజల పన్నులతో జీతాలు తీసుకునే ఆ అధికారికి నిజాయితీగా, నిబద్ధతతో ఉద్యోగం చేయవలిసిన బాధ్యత లేదా..!? అనే సవాలు వినిపిస్తుంది.

### ఆ పోలీస్ కానిస్టేబుల్ పాత్ర ఉందా..!?

గజ్వేల్ నియోజకవర్గం పరిధిలో ఒక పోలీస్ స్టేషన్ లో పనిచేసే ఒక కానిస్టేబుల్ ఈ ఆపరేషన్ స్మైల్ టీంలో ఉన్నాడు. అయితే ఆ కానిస్టేబుల్ ఫోన్ ద్వారా పలుమార్లు ఇటుక బట్టీల నిర్వాహకులకు దాడుల సమాచారం అందడంతో అక్కడ నుండి ఆ యజమానులు అధికారులు రాకముందే తప్పించుకున్నట్టు, వారు పారిపోయేటట్టు ఆ కానిస్టేబుల్ వారికి ఉప్పందించినట్లు తీవ్ర చర్చ జరుగుతుంది. ఇంట్లోనే దొంగలు ఉన్నారా..!? అనే అనుమానం కొంతమంది పోలీసులే వ్యక్తం చేయడం, ఆపరేషన్ స్మైల్ నిరుగారుతుందా..!? అనే సందేహాలు రేకెత్తడం పోలీసు వర్గాల్లోనే హాట్ టాపిక్ గా మారింది. ఈ విషయంపట్ల పోలీసు శాఖ ఉన్నత్తాధికారులు ద్రుష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ఈ విషయంపై శాఖ పరమైన విచారణ జరిపితేగాని ఇంటి దొంగలు బయట పడరని మేధావి వర్గాలు విశ్లేషణ చేస్తున్నాయి. విచారణ జరిగితే మాత్రం ఆ కానిస్టేబుల్ సస్పెండ్ అవ్వడం ఖాయమేనా..!? అంటే అవుననే సమాధానం ప్రజలనుండి వినిపించడం గమనార్హం.

### కలెక్టర్, సీపీ రంగంలోకి దిగాల్సిందేనా..!?

బాల కార్మిక చట్టాలను కీలకంగా అమలు చేయాల్సిన అధికారులే ఇటుక బట్టీల యజమానులకు వత్తాసు పలికే రకంగా వ్యవహారిస్తుండడంతో జిల్లా కలెక్టర్, సిద్దిపేట సీపీలు రంగంలోకి దిగి ఆపరేషన్ స్మైల్ లో పాల్గొన్న అన్ని శాఖల అధికారులను విచారణ జరిపి, నిజా నిజాలను నిగ్గు తెల్చాల్సిందేనని అన్ని వర్గాల ప్రజల నుండి ఒక బలమైన డిమాండ్ వినిపిస్తుంది. ఆ ఆపరేషన్ లో పాల్గొన్న సంబంధిత లేబర్ అధికారి, ఆ కానిస్టేబుల్ పాత్రపై విచారణ జరిపితే అన్ని వాస్తవాలు బయటకు వచ్చే అవకాశము లేకపోలేదని పలువురు పేర్కొంటున్నారు. చూడాలి మరి ఈ విషయం పట్ల జిల్లా కలెక్టర్, సీపీల స్పందన ఎలా ఉండనుందో.

# ఓటు హక్కు ప్రాథమిక హక్కు...

**- వ్యక్తి ఓటు దేశ భవిష్యత్తుపై గణనీయమైన ప్రభావాన్ని చూపుతుంది**

**- హుజూర్ నగర్ రాజస్వ మండల అధికారి శ్రీనివాసులు**

సూర్యాపేట జిల్లా బ్యూరో తెలంగాణ పత్రిక జనవరి 25 సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ పట్టణ కేంద్రంలో భారత ఎన్నికల సంఘం వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకొని హుజూర్ నగర్ రాజస్వ మండల అధికారి ఆధ్వర్యంలో శనివారం ఉదయం 9.30 గంటలకు కొత్త బస్టాండ్ నుండి తహశీల్దార్ కార్యాలయం వరకు జాతీయ ఓటర్ల దినోత్సవ ర్యాలీ నిర్వహించారు. ప్రజాస్వామ్య దేశంలో ప్రతి పౌరునికి ప్రాథమిక ఓటు హక్కు ఉంటుందని వ్యక్తి ఓటు దేశ భవిష్యత్తుపై గణనీయమైన ప్రభావాన్ని చూపుతుందని ప్రజాస్వామ్యంలో ఓటు విలువపై అవగాహన పెంచడానికి ప్రతి ఏటా జనవరి 25న భారతదేశంలో జాతీయ ఓటర్ల దినోత్సవం జరుపుకుంటారని



హుజూర్ నగర్ రాజస్వ మండల అధికారి శ్రీనివాసులు తెలిపారు. అనంతరం తహసీల్దార్ మండడి నాగార్జున రెడ్డి మాట్లాడుతూ జాతీయ ఓటర్ల దినోత్సవం దేశంలోని యువ ఓటర్లను రాజకీయ ప్రక్రియలో పాల్గొనేలా ప్రోత్సహించడమే కాకుండా ఓటు హక్కు ప్రాథమిక హక్కు అనే అంశంపై దృష్టి సారిస్తుందన్నారు.చివరగా



ర్యాలీలో పాల్గొన్న అందరిచేత తహసీల్దార్ నాగార్జున రెడ్డి ఓటర్ల ప్రతిజ్ఞ చేయించారు .ఈ కార్యక్రమంలో స్థానిక డిప్యూటీ తహసీల్దార్ నాగేందర్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, సీడీపీఓ వెంకట లక్ష్మి, బిఎల్వో సూపర్వైజర్లు, బిఎల్వోలు, రెవిన్యూ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# నిష్పక్షపాతంగా ఓటు హక్కును వినియోగించుకోవాలి...

**- జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్.**

ఏటూరునాగారం(ములుగు) జనవరి25 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:నిష్పక్షపాతంగా ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్ అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఓటును మించి ఏమీ లేదు-నేను కచ్చితంగా ఓటు వేస్తాను అనే థీమ్ తో జరిగిన 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ , రెవెన్యూ అదనపు కలెక్టర్ సిహెచ్ మహేందర్ జి, స్థానిక సంస్థలు అదరపు కలెక్టర్ సంపత్ రావు లతో కలిసి పాల్గొని ఓటర్ ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య ఎన్నికల్లో ఓటర్లను భాగస్వామ్యం చేసేందుకు ఓటింగ్ ప్రాముఖ్యత ప్రతి ఒక్కరికి తెలియజేయడం కోసం జనవరి 25వ తేదీని జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకోవడం జరుగుతుందని తెలిపారు. ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు కుల మతాలకు రాగద్వేషాలకు



అతీతంగా నిష్పక్షపాతంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని 18 సంవత్సరాల నిండిన యువతి యువకులు తప్పనిసరిగా ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్క ఓటరు బాధ్యతగా ఓటు హక్కును వినియోగించుకోవడం జాతీయ ఓటర్ల దినోత్సవ ప్రధాన ఉద్దేశం అని ఓటు హక్కు ప్రాముఖ్యతపై అందరికీ అవగాహన కల్పించి 18 సంవత్సరాలు నిండిన యువతకు ఓటు హక్కు కల్పించాలని



పేర్కొన్నారు.జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్ ఆవరణలో రెవెన్యూ ఉద్యోగుల ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలో గెలుపొందిన వారికి జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ బహుమతులు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై అధికారి రంపతి, డి సి ఓ సర్దార్ సింగ్, ఎస్సీ కార్పొరేషన్ అధికారి తులా రవి,జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన పథకాల ప్రారంభ ఏర్పాట్లపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సిఎస్....

ఏటూరునాగారం(ములుగు) జనవరి25 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:నాలుగు నూతన పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్నారు.శనివారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, నూతన పథకాల ప్రారంభ ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఐ టి డి ఏ పి ఓ చిత్ర మిశ్రా, అదనపు కలెక్టర్లుసి హెచ్ మహేందర్ జి, సంపత్ రావు లతో కలిసి కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ, గ్రామ, వార్డు సభలను సమర్థవంతంగా నిర్వహించినందుకు అధికారులకు ముందుగా అభినందనలు తెలిపారు. గణతంత్ర దినోత్సవం నుంచి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్ల, నూతన రేషన్ కార్డుల జారీ పథకాలను లాంఛనంగా ప్రతి మండలంలో ఒక గ్రామంలో ప్రారంభించేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు. జనవరి 26న ఎంపిక చేసిన గ్రామాలలో మధ్యాహ్నం ఒంటి గంటకు నాలుగు పథకాలను అధికారికంగా ప్రారంభించాలని అన్నారు. మండల ప్రత్యేక అధికారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరగాలని, 4 పథకాలకు సంబంధించి సదరు గ్రామాల్లో అర్హులైన వారందరికీ లబ్ధి చేకూరేలా చూడాలని అన్నారు. నాలుగు నూతన పథకాల ప్రారంభోత్సవం లో అర్హులు మాత్రమే జాబితాలో ఉండేలా అప్రమత్తంగా ఉండాలని, గ్రామ సభలలో స్వీకరించిన నూతన దరఖాస్తులను సైతం పరిశీలించి అర్హులు ఉంటే రేపటి జాబితాలో చేర్చాలని అన్నారు. నూతన రేషన్ కార్డులజారీని తహసిల్దార్ బృందం, ఇందిరమ్మ ఇండ్ల జాబితాను ఎంపీడీవో బృందం, రైతు భరోసా జాబితా ను మండల వ్యవసాయ అధికారి





బృందం, ఇందిరమ్మ రైతు భరోసా జాబితాను ఏపిఓ, నరేగా బృందం పరిశీలించి, ఆ జాబితాలో అర్హులు మాత్రమే ఉండేలా పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు.నూతన పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమం పండుగ వాతావరణంలో జరగాలని, నాలుగు పథకాలకు సంబంధించి లబ్దిదారులు ప్రారంభోత్సవ కార్యక్రమానికి వచ్చేలా చూడాలని, లబ్ధిదారుల వివరాలను గ్రామాలలో ప్రదర్శించాలని తెలిపారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రతి గ్రామంలో మంచి ఏర్పాట్లు చేయాలని, ముందస్తుగా ముఖ్యమంత్రి గారి సందేశాన్ని ప్రతి గ్రామంలో ప్రదర్శించాలని సీఎస్ అన్నారు.నాలుగు పథకాలకు సంబంధించిన మార్గదర్శకాలను ప్రజలకు మరోసారి వివరించాలని, ఎంపిక కాబడిన లబ్ధిదారులకు మంజూరు పత్రాలు జారీ చేయాలని, అనంతరం ప్రజా ప్రతినిధులు తమ సందేశాలు అందించాలని, ప్రారంభోత్సవ కార్యక్రమానికి స్థానిక ప్రజా ప్రతినిధులను, ప్రభుత్వ అడ్వైజర్లు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్ లను ఆహ్వానించాలని సీఎస్





పేర్కొన్నారు.నాలుగు పథకాల ప్రారంభోత్సవం కోసం ఎంపిక చేసిన గ్రామాలలో నిర్వహించిన గ్రామసభలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులకు పంపి, క్షేత్రస్థాయి విచారణ చేయాలని, ఆ దరఖాస్తులలో అర్హులు ఉంటే పేర్లు నమోదు చేసి ఆదివారం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పథకాలను సంబంధిత లబ్ధిదారులకు వర్తింపజేయాలని అన్నారు.ప్రతి మండలంలో నాలుగు పథకాల ప్రారంభోత్సవం కోసం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని, ఎక్కడ ఎటువంటి గందరగోళం జరిగేందుకు వీలు లేదని, ప్రభుత్వ పథకాలు అర్హులైన చివరి లబ్ధిదారుడు వరకు చేరతాయనే విశ్వాసాన్ని ప్రజలలో కల్పించాలని అన్నారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో మాట్లాడుతూ, ప్రతి మండలంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు పథకాలు అమలు తప్పనిసరిగా ప్రారంభం కావాలని అన్నారు. ఈ వీడియో సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బిఎల్ వో లకు ప్రశంసా పత్రాలు అందజేత...





పాలకుర్తి జనవరి 25(తెలంగాణ పత్రిక): జాతీయ ఓటర్ల దినోత్సవంను పురస్కరించుకొని గ్రామాల్లో ఓటర్ నమోదులో ప్రత్యేక చొరవ చూపిన బిఎల్ వో లు ఉబ్బని తార (బొమ్మర), అనుముల జయసుధ (గూడూరు)లకు తహసిల్దార్ పొట్టబత్తుల శ్రీనివాస్ ప్రశంస పత్రాలను అందజేశారు. ఆయన వెంట ఆర్ఐ రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ పత్రిక క్యాలెండర్ ను ఆవిష్కరించిన మార్కెట్ కమిటీ చైర్మన్ కొమ్మరిశెట్టి విజయ తిరుపతి



గంభీరావుపేట తెలంగాణ పత్రిక జనవరి 25 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల మార్కెట్ కమిటీ చైర్మన్ కొమిరిశెట్టి విజయ తిరుపతి తెలంగాణ పత్రిక క్యాలెండర్ ను ఆవిష్కరించారు అనంతరం చైర్మన్ విజయ మాట్లాడుతూ పత్రికా రంగంలో దూసుకుపోతు నిజాన్ని నిర్భయంగా రాస్తు నిజం మా విజన్ అనే నినాదంతో దూసుకుపోతున్న తెలంగాణ పత్రిక పేపర్ రానున్న రోజులలో ప్రజల దీనాలతో మరింత ముందుకు సాగి రాష్ట్రంలోని అగ్రస్థానంలో నిలవాలని కోరుకుంటున్నాను అన్నారు ఈ క్యాలెండర్ ఆవిష్కరణలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కొమ్మిరి శెట్టి తిరుపతి మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు అంజిరెడ్డి తోపాటు డైరెక్టర్లు మరియు గంభీరావుపేట మండల రిపోర్టర్ సిరిపురం అంజయ్య తదితరులు ఉన్నారు

## నూతనకల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా నాగం సుధీర్ రెడ్డి...





నూతనకల్,జనవరి 25 (తెలంగాణ పత్రిక)నూతనకల్ మండలంలోని వివిధ పత్రికలలో పనిచేస్తున్న జర్నలిస్టులు శనివారం మండల కేంద్రంలో మండల ప్రెస్ క్లబ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా మండల కేంద్రానికి చెందిన నాగం సుధీర్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా చిప్పలపల్లి రవి, ప్రధాన కార్యదర్శిగా ఏర్పుల నరేష్, కోశాధికారిగా గుగులోతు శ్రీను నాయక్,కార్యవర్గ సభ్యులుగా మారగాని రమేష్,గుర్రం యాదగిరి,గొడిశాల యాదగిరి,బత్తుల ఉపేందర్,దేశపంగు నాగరాజు,మొగుళ్ళ గోపాల్,గోడిశాల బిక్షపతి, మున్న వెంకటేష్ గౌరవ సలహాదారులుగా మారగాని వెంకన్న, కళ్ళెం శంభారెడ్డి ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నాగం సుధీర్ రెడ్డి మాట్లాడుతూ జర్నలిస్ట్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. తన నియమాకానికి సహకరించిన జర్నలిస్టులందరికి ధన్యవాదాలు తెలిపారు.

# అంబేద్కర్‌ని అడుగడుగునా అవమానించింది కాంగ్రెస్..

నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 25నిజామాబాద్ కంటేశ్వర్ మండల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సంవిధాన్ గౌరవ అభియాన్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నిజామాబాద్అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు..భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు కావొస్తున్న సందర్భంగా బిజెపి గల్లీ నుండి ఢిల్లీ వరకు "హమారా సంవిధాన్" "హమారా స్వాభిమాన్ " అనే నినాదంతో సంవిధాన్ గౌరవ అభియాన్ నిర్వహించుకోవడం జరుగుతుందని అన్నారు.ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగాన్ని రచించి, ప్రతి పౌరునికి స్వేచ్ఛ, సమానత్వం, అందించే లక్ష్యంతో మనకు హక్కులను , విధులను కల్పించి రాజ్యాంగం అనే పవిత్ర గ్రంథం అందించిన డా. బాబా సాహెబ్ అంబేద్కర్ ని గుర్తు చేస్తూ ఘనమైన నివాళులు అర్పిస్తున్నాం అన్నారు.నేటి తరం, రాబోయే తరాలు రాజ్యాంగాన్ని మరియు రాజ్యాంగాన్ని రచించిన అంబేద్కర్ ఆశయాలు, లక్ష్యాలు తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు,అంబేద్కర్ కలలు కన్న సమసమాజం ఏర్పడలన్నా ప్రతి పౌరునికి స్వేచ్ఛ, సమానత్వం అందాలన్న రాజ్యాంగం గురించి, అంబేద్కర్ జీవిత చరిత్ర గురించి తెలుసుకోవాలన్నారు.కాంగ్రెస్ పార్టీ బాబా సాహెబ్ అంబేద్కర్ కి చేసిన అవమానాలు గత 75 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్ ని పలు మార్లు అగౌరపరుస్తూ వస్తుందని అన్నారు.తమకు తాము భారత రత్న ప్రకటించుకున్నారు తప్పితే,బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం ఈ దేశం ఐక్యమత్యం కోసం స్వేచ్ఛ, సమానత్వం కోసం అహర్నిశలు కష్టపడి ప్రపంచంలో అతిపెద్ద లిఖిత రాజ్యాంగాన్ని రచించి తన జీవితాన్నే త్యాగం చేసిన మహనీయులు అంబేద్కర్ భారతరత్న ఇవ్వడం కాంగ్రెస్ విస్మరించిందన్నారు.పాత పార్లమెంట్ సెంట్రల్ భవనంలో అంబేద్కర్ చిత్ర పటాన్ని కూడా ప్రదర్శించకుండా అవమానించింది కాంగ్రెస్ పార్టీ అన్నారు 1952 ఎన్నికల్లో అంబేద్కర్ ని ఓడించాటానికి కాంగ్రెస్ సహకరించడమే కాకుండా ఓడించిన వ్యక్తికి 1970లో పద్మభూషణ్ ప్రధానం చేసిన ఘనత కాంగ్రెస్ కి దక్కుతుందన్నారు.మహిళా సాధికారత దిశగా అంబేద్కర్ ప్రతిపాదించిన కీలకమైన సంస్కరణ అయినా హిందూ కోడ్ బిల్లును అమోదించే విషయంలో కూడా ఆనాడు నెహ్రూ ఆసక్తి కనబరచలేదని కాంగ్రెస్ చూపించే లింగ వివక్షకు అది నిదర్శనం అన్నారు.2012లో కాంగ్రెస్ నెత్రుత్వంలో యూపీఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఎన్ సి ఈ ఆర్ టి పాఠ్యపుస్తకలలో నెహ్రూ అంబేద్కర్ కోరాడతో కొడుతున్న కార్టూన్ ను ముద్రించి అంబేద్కర్ ఈ దేశానికి చేసిన సేవను అపహాస్యం చేసిందన్నారు.అంతే కాదు భారత రాజ్యాంగం





ఇప్పటివరకు 106 సార్లు సవరిస్తే అందులో 75 సవరణలు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే జరిగాయన్నారు ,అంతే కాదు ఇందిరాగాంధీ ఎన్నిక చెల్లదని హైకోర్ట్ తీర్పు ఇచ్చిన తరువాత కాంగ్రెస్ ఎమర్జెన్సీని విధించి ప్రాథమిక హక్కులను కాలరాసింది, రాజకీయ ప్రత్యార్థులను జైల్లో వేసి రాజకీయ స్వేచ్ఛను హరించింది, పత్రిక స్వేచ్ఛను నిర్బంధించింది,లక్షల కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు బలవంతంగా నిర్వహించింది.అణచివేతలకు రాష్ట్ర యంత్రంగాన్ని దుర్వినియోగం చేసి ఒక చీకటి అధ్యాయంగా మార్చింది కాంగ్రెస్ పార్టీ అని ద్వాజం ఎత్తారు.బిజెపి అంబేద్కర్ఇచ్చిన గౌరవం బిజెపి అటల్ జీ కాలం దగ్గర నుండి నేటి మోదీ కాలం వరకు అంబేద్కర్ ఆశయాలకు, ఆకాంక్షాలకు అనుగుణంగా వారు చూపించిన మార్గంలో ప్రభుత్వాన్ని నడుపుతు వారిని ఆయన వారసత్వాన్ని గౌరవిస్తుందన్నారు.బిజెపి మద్దతుతో 1990లో బాబా సాహెబ్ అంబేద్కర్ మరణంతరం భారతరత్న పురస్కారం లభించిందన్నారు.అంబేద్కర్ జీవిత చరిత్రను ప్రపంచ నలుమూలలకు తెలియజేసే విదంగా అంబేద్కర్ పుట్టుక నుండి మరణం వరకు ఐదు ప్రదేశాలు గుర్తించి పంచాతీర్థాల పేరుతో వాటిని అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు.అంబేద్కర్ పేరు చరిత్రలో నిచ్చిపోయే విదంగా 2015 మోదీ ప్రభుత్వంలో అంబేద్కర్ గౌరవర్థం ప్రత్యేక పోస్టల్ స్టాంపును విడుదల చేసిందన్నారు.బాబా సాహెబ్ అంబేద్కర్ సమాజ సమానత్వం కోసం చేసిన అమూల్యమైన కృషిని ప్రతిబింభించేల ముంబైలో సమానత్వం ప్రతిమ (స్టాటు ఆఫ్ ఈక్వాలిటీ) ను నిర్మిస్తుంది బిజెపి. 137.3 మీటర్లు (450 అడుగులు ) ఉన్న ఈ ప్రతిమ ప్రపంచంలో మూడో ఎత్తయిన విగ్రహంగా నిలవనుంది ఈ విగ్రహం పనులు సుమారు 47% పూర్తి కాగా,ఈ విగ్రహం పూర్తయిన తరువాత అంబేద్కర్ దృష్టికోణం, అణగారిన వర్గాల కోసం ఆయన చేసిన జీవితాంత పోరాటానికి ప్రతిష్టాత్మక స్మారకంగా నిలుస్తుందని హర్షం వ్యక్తం చేసారు.అంబేద్కర్



సూచించినట్లుగా ఉచిత విద్య ఆలోచనకు ఆర్టికల్ 45 ద్వారా బిజెపి వాజ్ పేయి ప్రభుత్వంలో సర్వ శిక్ష అభియాన్ ద్వారా నిజమైంది, అంబేద్కర్ ఆలోచనను ఆచరణలో పెట్టి చూపించిందన్నారు.అంబేద్కర్ వారసత్వానికి నిజమైన నివాళిగా ఈ రోజు బిజెపి కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోదీ సబ్ కా సాత్ సబ్ కా వికాస్ అనే నినాదంతో అనేక సంస్కరణలు తీసుకురావడం జరుగుతుందన్నారు అందులోనే భాగంగా 370 ఆర్టికల్ రద్దు , కామన్ సివిల్ కోడ్, ఎన్ ఆర్ సి బిల్ ,త్రిబుల్ తలాక్ రద్దు, మహిళా రిజర్వేషన్. విప్లవత్మక విజయాలు అన్నారు.బిజెపి కేంద్రంలో అధికారంలో వచ్చిన ప్రతిసారి దేశ అత్యున్నత స్థానంలో రాష్ట్రపతిగా మైనారిటీ వర్గం నుండి అబ్దుల్ కాలామ్ ని,దళిత సామజిక వర్గం నుండి రామ్ నాథ్ కోవిద్ ని ,అదివాసీ గిరిజన సామాజిక వర్గం నుండి ద్రౌపతి మూర్మ్ ని నియమించిన ఘనత బిజెపికి దక్కుతుందన్నారు.రామాయణం, మహాభారతం పవిత్ర గ్రంథాలతో సమానంగా భారత రాజ్యాంగాన్ని గౌరవిస్తుంది, ఆచరిస్తుంది బిజెపి.కాని కాంగ్రెస్ మరియు కొన్ని పార్టీలు రాజ్యాంగాన్ని ఖుని చేస్తూ, అడుగు అడుగున అంబేద్కర్ ని అవమానించి, ఓటు బ్యాంకు కోసం అంబేద్కర్ పేరు చెప్పి విద్వేషాలు రెచ్చగొట్టి ఓట్లు కోళ్లగొట్టే ప్రయత్నం జరుగుతుందన్నారు.దీన్ని బిజెపి కార్యకర్తలు తిప్పి కొట్టాలన్నారు బూత్ స్థాయిలో రాజ్యాంగం విలువలు, అంబేద్కర్ జీవిత చరిత్రను నేటి యువతరంలోకి తీసుకెళ్లాలని దానికి భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు సంసిద్దులు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో బీజేపీ మండల అధ్యక్షులు ఆనంద్ రావు, బీజేపీ %బాజ% మోర్చా జిల్లా అధ్యక్షులు శివ , బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పోతంకర్ లక్ష్మి నారాయణ, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు నాగోళ్ళ లక్ష్మి నారాయణ ,బీజేపీ నాయకులు కొండా ఆశన్న ,మాయావర్ సాయిరాం , బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన వారందరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు

### - జిల్లా కలెక్టర్ హనుమంత రావు



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) జనవరి 25అర్హులైన వారందరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించడం జరుగుతుందని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు.శనివారం రోజు యాదగిరిగుట్ట మండలం లోని మండలం పరిషత్ అభివృద్ధి కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,రేషన్ కార్డు,ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక కు సంబంధించిన రికార్డులను పరిశీలించారు.అర్హులందరికీ ఈ సంక్షేమ పథకాలు అంది ఎలా చూడాలన్నారు. ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా, మార్గదర్శకాలు అనుకూలంగా చుడాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నవీన్ కుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ ఓటర్ దినోత్సవం కార్యక్రమం....

### - గంభీరావుపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో

గంభీరావుపేట తెలంగాణ పత్రిక జనవరి 25రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం రోజున "జాతీయ ఓటర్ దినోత్సవం" ను పురస్కరించుకొని ఎన్ ఎస్ ఎస్ పి ఓ పాక ధర్మపురి ఆధ్వర్యంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ డాక్టర్ శ్రీమతి వి విజయలక్ష్మి అధ్యక్షతన జాతీయ ఓటర్ దినోత్సవ కార్యక్రమము నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపాల్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని సమర్థవంతమైన నాయకులను ఎన్నుకున్నట్లయితే వికసిత భారతను అభివృద్ధి పథంలో నడిపించుటకు యువత ముందుకు రావాలని అప్పుడే ప్రపంచ దేశాలతో మన దేశం ఆర్థికంగా పారిశ్రామికంగా సమగ్ర అభివృద్ధిలో ముందు ఉంటుందని తెలియజేశారు అందుకు ప్రతి ఒక్క విద్యార్థిని విద్యార్థులు ఓటు హక్కు పై సమగ్రమైన అవగాహన కలిగి ఉండి సమర్థవంతమైన నాయకత్వాన్ని ఎన్నుకోవాలని సూచించారు రాజనీతి శాస్త్ర అధ్యాపకులు పాక ధర్మపురి మాట్లాడుతూ వయోజన ఓటు హక్కు ఓటర్ల ప్రవర్తన మరియు భారత ఎన్నికల సంఘం అధికారాల గురించి తెలియజేశారు ఇట్టి కార్యక్రమానికి వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. ప్రభాకర్ ఐక్యూ ఏసి కోఆర్డినేటర్ డాక్టర్.వై. ఆంజనేయులు డబ్ల్యూఈసి కోఆర్డినేటర్ వి.వాణిడాక్టర్



ఆది విష్ణు, డాక్టర్ కె.వి బిక్షమయ్య, మనోహర్ శ్రీనివాస్, కృష్ణ ప్రసాద్, మహేష్, జగన్నాథం, శైలజ, భార్గవి, దీపిక తదితర అధ్యాపక అధ్యాపకేతర బృందం మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## బిఆర్ఎస్ కార్యకర్తలను
# కంటికి రెప్పలా కాపాడుకుంటాం
### - గజ్వేల్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఇన్చార్జ్
### వంటేరు ప్రతాపరెడ్డి - రెండు లక్షల ప్రమాద బీమా చెక్కు అందజేత

గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 25, (తెలంగాణ పత్రిక):% బిఆర్ఎస్ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని మాజీ ఎఫ్డీసీ చైర్మన్ ప్రతాపరెడ్డి అన్నారు. గత కొన్ని రోజుల క్రితం బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త నీల యాదగిరి కరెంట్ షాక్ తగిలి మృతి చెందారు. శనివారం వర్గల్ మండలంలోని మీనాజీపేట గ్రామంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు సహకారంతో బిఆర్ఎస్ నుండి మంజూరైన ప్రమాద బీమా రెండు లక్షల చెక్కును బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా వంటేరు ప్రతాపరెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రజల పార్టీ అని, బిఆర్ఎస్ కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా పార్టీ అండగా ఉంటుందని, నీల యాదగిరి ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తో మరణించగా వారి కుటుంబానికి రెండు లక్షల ప్రమాద బీమా చెక్కును అందజేయడం జరిగిందని అన్నారు. ఒక్క గజ్వేల్ నియోజకవర్గంలోనే దాదాపు 97,500 సభ్యత్వాలు కలిగి ఉన్న పార్టీ అన్నారు. దాదాపు ఇప్పటివరకు 381 మృతుల కుటుంబ సభ్యులకు7 కోట్ల 62 లక్షల రూపాయలు బిఆర్ఎస్ ప్రమాద బీమా నుండి అందించడం జరిగిందన్నారు. కేసీఆర్ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల కోసం ప్రమాద బీమా లాంటి సౌకర్యాన్ని కల్పించారన్నారు. భారతదేశంలోని ఏ పార్టీ కూడా కార్యకర్తల కోసం ఇలాంటి సౌకర్యాన్ని కల్పించలేదన్నారు. కార్యకర్తల కోసం ఏ ఆపద వచ్చిన తాము అందుబాటులో ఉంటామని వంటేరు ప్రతాపరెడ్డి తెలిపారు. రాబోయే ఎన్నికలలో అధికారం మనదే



అని కేసీఆర్ సిఎం అవుతారని ప్రతాపరెడ్డి తెలిపారు. కార్యకర్తలు ధైర్యంగా ఉండాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ కుట్రలను ఎప్పటికప్పుడు తిప్పి కొట్టాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పథకాల అమలుకు నిరంతరం ప్రశ్నిస్తూ ఉండాలని కాంగ్రెస్ విధానాలను ఎప్పటికప్పుడు ఎండగట్టాలని బిఆర్ఎస్ పార్టీ నాయకులకు కార్యకర్తలను పిలుపునిచ్చారు.

స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు గుణపాఠం చెప్పాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు వేలూరు వెంకట్ రెడ్డి, ఎంపీపీ లతా రమేష్ గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ రామకృష్ణారెడ్డి, జిల్లా యూత్ అధ్యక్షులు దేవగనిక నాగరాజు నాయకులు కుమార్ యాదవ్, నగేష్, రవిరెడ్డి, నాగరాజు నర్సింలు గ్రామస్తులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులున్నారు.

## దేశ ప్రజలకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓటును వజ్రాయుధంగా అందించారు
### బహుజన సేన రాజన్న సిరిసిల్ల ఆర్గనైజేషన్ అధ్యక్షుడు జింక శ్రీధర్

వేములవాడ. తెలంగాణ పత్రిక.జనవరి 25.వేములవాడ పట్టణంలోని బహుజనసేన రాజన్న సిరిసిల్ల ఆర్గనైజేషన్ తరపున దేశ ప్రజలకు జాతీయ ఓటర్ల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బహుజన సేన రాజన్న సిరిసిల్ల ఆర్గనైజేషన్ అధ్యక్షులు జింక శ్రీధర్ మాట్లాడుతూ కుల, మత, వర్గ విభేదాలు లేకుండా వయోజనులైన దేశ ప్రజలందరికీ ఓటు అనే ఆయుధాన్ని అందించడం కోసం1931 రౌండ్ టేబుల్ సమావేశంలో అంబేద్కర్ ప్రసంగిస్తూ ప్రజాస్వామ్యంలో జీవిస్తున్న దేశ ప్రజలకు ఓటు అనే ఆయుధాన్ని అందించి దేశ భవిష్యత్తును మార్చుకునే అవకాశాన్ని కల్పించాలన్నారు, 18 సంవత్సరాలు నిండిన దేశ పౌరులందరూ ఓటరుగా నమోదు చేసుకొని ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నేదురి రాజు, లక్కే సాగర్, అల్వాల రాము, పొత్తూరు మనోహర్, తదితరులు పాల్గొన్నారు



## కలెక్టరేట్ లో ఘనంగా జాతీయ ఓటరు దినోత్సవం
### ఎక్కువసార్లు ఓటు హక్కు వినియోగించుకున్న వృద్ధులకు సన్మానం
### వ్యాసరచన, సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న విద్యార్థులకి ప్రసంసాపత్రాల అందజేత



నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-జనవరి 25:- శనివారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జాతీయ ఓటరు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అదనపు కలెక్టర్ లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్ లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థులందరూ సమాజంలో ప్రజలకు ఓటు హక్కు పై అవగాహన కల్పించాలన్నారు. ఓటు హక్కు అనేది ప్రజాస్వామ్యానికి సూచిక అని తెలిపారు. భారతదేశంలో ఓటు హక్కు అమలైన తీరును కలెక్టర్ విద్యార్థులకు వివరించారు. విద్యాసంస్థల్లో ఉపాధ్యాయులు పిల్లలందరికీ ఓటు హక్కు ప్రాముఖ్యతను తెలపాలన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పలు పాఠశాలల విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. విద్యార్థులు ఓటు హక్కు ప్రాముఖ్యతను నాటికల రూపంలో ప్రదర్శించారు. విద్యార్థుల ప్రదర్శనలను కలెక్టర్, అధికారులు అభినందించారు. సమావేశానికి హాజరైన వారితో కలిసి ఓటరు ప్రతిజ్ఞ చేశారు.అనంతరం ఎక్కువసార్లు ఓటు హక్కు వినియోగించుకున్న వృద్ధ ఓటర్లను, ట్రాన్స్ జెండర్, మహిళ, నూతన యువ ఓటర్లను శాలువాతో సన్మానించి పూల మొక్కలను అందజేసి అభినందించారు. వీరందరూ ఓటర్లందరికి ఆదర్శమని తెలిపారు. సంస్కృతిక కార్యక్రమాలలో పాలుపంచుకున్న విద్యార్థులందరికీ అదనపు కలెక్టర్లతో కలిసి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ విజయలక్ష్మి, డిఈఓ పి. రామారావు, డిఎంహెచ్ఓ రాజేందర్, సిపిఓ జీవరత్నం, వెనుకబడిన తరగతుల అధికారి శ్రీనివాస్, డివైఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, ట్రాన్స్ జెండర్లు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, మహిళలు, యువకులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సూపర్ మార్కెట్లో గుర్తులేని వ్యక్తుల చోరీ

తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 25.కామారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న, అశోక్ నగర్ చౌరస్తా సమీపంలోని, సిఎస్ఐ చర్చి కాంపౌండ్ పరిధిలో ఉన్న విజయ సూపర్ మార్కెట్ లోని వెనకవైపు గోడకు రంధ్రం చేసి, షాపు లో ఉన్న ఇన్వర్టర్ ను మరియు కొంత నగదును, ఐదు గ్రాముల సిల్వర్ కాయిన్ ఒకటి గుర్తులేని వ్యక్తులు దొంగతనం చేసినట్లు, షాపు యజమాని ప్రవీణ్ కుమార్ ఫిర్యాదు చేయడం జరిగిందని కేసు నమోదు చేసుకుని,

విచారణలో భాగంగా సూపర్ మార్కెట్లో ఉన్న సిసిటివి కెమెరాలు మరియు చుట్టుప్రక్కల ఉన్న కెమెరాలను పరిశీలించడం జరుగుతుందని అంతేగాక దగ్గరలో ఉన్న అనుమానస్పద వ్యక్తులను విచారిస్తున్నామనిత్వరలోనే నేరానికి పాల్పడిన వ్యక్తులను గుర్తించి పట్టుకోవడం కొరకు, రెండు బృందాలను ఏర్పాటు చేయడం పట్టణ సీఐ తెలిపారు.



## లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో జిల్లా సీనియర్ సివిల్ చర్జి దంపతుల కుంకుమార్చన

తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 25.ఏకాదశి సందర్భంగా కామారెడ్డి జిల్లా సీనియర్ సివిల్ జడ్జి సుమలత దంపతులు శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం చుక్కాపూర్ లో ప్రత్యేక కుంకుమార్చన, వివిధ రకాల పూజలు నిర్వహించుకున్నారు. దర్శనానంతరం వీరికి ఆలయం తరపున ఘనంగా సన్మానించి తీర్థప్రసాదాలు అందజేశారు. వీరి వెంట మాచారెడ్డి పోలీస్ సిబ్బంది ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో శ్రీధర్ రావు, ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.



# డప్పు ఉద్యమంగా మారబోతోంది..!
### - లక్ష డప్పులు, వేల గొంతుల సన్నాహక సమావేశంలో ఎంఆర్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ

సిద్దిపేట, జనవరి 25 (తెలంగాణ పత్రిక): మాదిగల ఆకాంక్షలు నెరవేరేందుకు డప్పు ఉద్యమం కాబోతోందని, మాదిగ గొంతులను వినిపించడానికి లక్ష డప్పులు, వేల గొంతుల కార్యక్రమం చేపడుతున్నామని ఎంఆర్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ స్పష్టం చేశారు. త్వరలో హైదరాబాద్ లో జరగనున్న లక్ష డప్పులు, వెయ్యి గొంతుకల సన్నాహక సమావేశం శనివారం సిద్దిపేటలో జరిగింది. ఈ సమావేశానికి మందకృష్ణ మాదిగ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సిద్దిపేటలో మంద కృష్ణ మాదిగ భారీ ర్యాలీ నిర్వహించి డా. అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సన్నాహక సమావేశంలో మంద కృష్ణ మాదిగ మాట్లాడుతూ మాదిగ సోదరులు డప్పు సంకన వేసుకొని హైదరాబాద్ తరలి రావాలన్నారు. లక్ష డప్పులతో మాదిగల గోడును ప్రభుత్వానికి వినిపించాలని పిలుపు ఇచ్చారు. లక్ష డప్పులతో కదిలితే ప్రపంచం తమ వైపు చూడాలని అన్నారు."వెయ్యి రూపాయల ఖర్చుతో డప్పు తీసుకొని హైదరాబాద్ రండి. వేయ్యేళ్ల మన పిల్లల భవిష్యత్ బాగుపడుతుందని" పిలుపునిచ్చారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ, తెలంగాణ ఉద్యమం రెండు న్యాయమైన ఉద్యమాలని చెప్పారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ జరగొద్దు, దళితులు అంతా ఒక్కటే అని మాలలు నేడు అడ్డుపడుతున్నారని, తెలంగాణ వద్దు, సమాఖ్య ఆంధ్ర ముద్దు అంటూ నాడు ఆంధ్రులు అడ్డు పడ్డారని చెప్పారు. తెలంగాణ రాకుండా నాడు లగడపాటి రాజ గోపాల్ అడ్డుపడితే నేడు ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ కాకుండా వెంకట్ స్వామి కుటుంబం అడ్డు పడుతోందని తెలిపారు. ఇరవై సంవత్సరాల తర్వాత సుప్రీంకోర్టులో విజయం సాధిస్తే ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ కాకుండా స్వార్థంతో పలుకుబడితో అడ్డు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముప్పై సంవత్సరాలుగా మాదిగ జాతికి ఎవరు మేలు చేస్తానంటే వారికి అండగా ఉన్నామని తెలిపారు. ఆర్.కృష్ణయ్య గొప్ప బిసి ఉద్యమ నాయకుడని, పదేళ్లుగా నాలుగు పార్టీల కండువాలు, పదవులు వచ్చాయని చివరికి బిజెపి లో చేరి రాజ్యసభ సభ్యుడిగా కొనసాగుతున్నాడని చెప్పారు. తాను 30 ఏళ్ల నుంచి ఏపార్టీ మారలేదని అందుకే తనపై నల్ల కండువా మాత్రమే ఉందని చెప్పారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ కోసం 30 ఏళ్ల కిందట చంద్రబాబును



ఒప్పించానని అన్నారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ కోసమే ఆయా సందర్భాలలో టిడిపి, కాంగ్రెస్ పార్టీలకు మద్దతు ఇచ్చానని చెప్పారు. తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ కు అండగా ఉన్నానని, దళిత సీ ఎం విషయంలో మాట తప్పారని, మూడు ఎకరాల సాగు భూమి పంపిణీ చేయలేదని కేసీఆర్ తో విబేధించానని పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు సపోర్ట్ చేశారనే బిజెపికి మద్దతు తెలిపాను ఏ పదవి తీసుకోలేదని గుర్తు చేశారు. ఏది చేసిన తన జాతి కోసమే చేశానని చెప్పారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణను ఇప్పుడు అమలు చేసుకోకపోతే జీవితంలో వర్గీకరణ చూడలేమని వివరించారు. వర్గీకరణకు స్వార్థపరులు తప్ప అన్ని కులాలు అనుకూలంగా ఉన్నాయని అన్నారు. వర్గీకరణను మాలలు తప్ప,58 వర్గాలు వర్గీకరణ కోరుకుంటున్నారని పేర్కొన్నారు. తెలంగాణ కోసం కేసీఆర్ లేఖ రాస్తే, వర్గీకరణ కోసం తాను లేఖ రాశానని చెప్పారు. వ్యక్తిగతంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వర్గీకరణకు అనుకూలంగా ఉన్నప్పటికీ కాంగ్రెస్ లో ఉన్న మాలల ఒత్తిడి వల్ల చొరవ చూపడం లేదని పేర్కొన్నారు. అసెంబ్లీలో వర్గీకరణకు అమలు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారని సుప్రీంకోర్టులో వర్గీకరణ అమలు కోసం తీర్పు వచ్చి నాలుగు నెలలు అవుతున్నా వర్గీకరణ అమలు చేయడం లేదని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే వల్లనే రేవంత్ రెడ్డి మౌనంగా ఉంటున్నారని పేర్కొన్నారు. తన రాజకీయ ఎదుగుదలకు మాదిగలు అండగా ఉన్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నా, మొదటి నుంచి కాంగ్రెస్ లో మాలలు బలంగా ఉండడంతో వారి ఒత్తిడికి తలొగ్గుతున్నారని వివరించారు.

## పాఠశాల అభివృద్ధికి గ్రామస్తుల సహకారం



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:జనవరి 25. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- మహబూబాద్ జిల్లా, గూడూరు మండలం, చిన్న ఎల్లాపూర్ గ్రామంలోని, జిపిఎస్ టీ డబ్ల్యూ పాఠశాలకు ట్రాన్స్ఫర్ లో వచ్చిన ప్రధానోపాధ్యాయులు గుగులోతు నరసింహ, ఉపాధ్యాయులు పులసం పాపారావు, తోలెం సంపత్ రావు మూతపడిన పాఠశాలను పునః ప్రారంభించి, దినదిన అభివృద్ధి చేస్తూ, అటు ప్రభుత్వ అమ్మ ఆదర్శ పాఠశాల పథకం కింద, ఇటు దాతల సహకారంతో పాఠశాలను అభివృద్ధి చేయడంలో కీలక పాత్రను చూసి ముగ్ధులైన గ్రామస్తులు. మేము కూడా అభివృద్ధిలో భాగస్వాములుగా ఉంటామని ముందుకు వచ్చినా వారిలో, చిన్న ఎల్లాపురం మాజీ సర్పంచ్ ధర్మసోత్ బాలునాయక్ పాఠశాలకు సౌండ్ బాక్స్ ను బహుకరించారు. కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు గుగులోతు వెంకటరామ్ వాల్ రైటింగ్ చేయించారు. ఆవుల కుమార్ స్వామి పాఠశాల సైన్ బోర్డు వ్రాయించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు గుగులోత్ దేశి రామ్ నాయక్ డిడి, మహబూబాబాద్ ఏ సీఎంఓ. ధరావత్ రాములు, డిప్యూటీఈవో ధరవత్ సారయ్య, మండల విద్యాధికారి జింజిరాల రవి కుమార్, ఏటి డిఓకొత్తగూడ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ సదాశివ పాల్గొని, ప్రధానోపాధ్యాయులు గూగులోత్ నరసింహను ఉపాధ్యాయులను పాఠశాల దాతలను సన్మానించి ప్రశంసించారు. ఈకార్యక్రమంలో జిల్లా, మండల విద్యాధికారులు, ఉపాధ్యాయులు గ్రామస్తులు పాల్గొన్నారు.

జన్మదిన
శుభాకాంక్షలు



జన్మదిన
శుభాకాంక్షలు...
నందిత...
అమ్మ - నాన్న
రాజ్ కుమార్ - కావ్య శ్రీ

76వ గణతంత్ర దినోత్సవ
శుభాకాంక్షలు



మండల అధికారులకు ప్రజలకు
76వ గణతంత్ర దినోత్సవ
శుభాకాంక్షలు
ఉమ్మడి మండలాల సామాజిక
సేవా కార్యకర్త మాజీ మండల
కోఆప్షన్ మెంబర్ ఎంఏ హకీమ్

Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8941110143

# 15వ జాతీయ ఓటర్ దినోత్సవ వేడుకలు






**-ఓటు హక్కు వినియోగించుకోవడం అందరి బాధ్యత**
**-కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ**

సిరిసిల్ల, జనవరి25,(తెలంగాణ పత్రిక)రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల పట్టణంలోని ఓటు హక్కు వినియోగించుకోవడం అందరి బాధ్యత కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ పేర్కొన్నారు.నథింగ్ లైక్ ఓటింగ్, ఐ ఓట్ ఫర్ ష్యూర్ అనే థీమ్ తో 15వ జాతీయ ఓటర్ దినోత్సవ వేడుకలను జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ ఉద్యోగులు భారతదేశ పౌరులమయిన మేము, ప్రజాస్వామ్యంపై విశ్వాసంతో, మనదేశ ప్రజాస్వామ్య సాంప్రదాయాలను, స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత, ప్రశాంత ఎన్నికల ప్రాభవాన్ని నిలబెడతామనీ, మతం, జాతి, కులం, వర్గం, భాష లేదా ఎటువంటి ఒత్తిడులకు ప్రభావితం కాకుండా ప్రతీ ఎన్నికల్లో నిర్భయంగా ఓటు వేస్తామని ఇందుమూలంగా ప్రతిజ్ఞ చేస్తున్నాము. అని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడారు. భారత ఎన్నికల కమిషన్ జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం ఓటర్ నమోదు పెంపు, ఎథికల్ ఓటింగ్ పై అవగాహన కల్పించేందుకు ప్రతి సంవత్సరం జనవరి 25న జాతీయ ఓటర్ దినోత్సవంగా వేడుకలు నిర్వహిస్తామని, ఈ సంవత్సరం నథింగ్ లైక్ ఓటింగ్, ఐ ఓట్ ఫర్ ష్యూర్ అనే థీమ్ తో వేడుకలు జరుగుతున్నాయని వివరించారు.విద్యార్థులకు బహుమతులుజాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా పలు విద్యా సంస్థల్లో నిర్వహించిన పోటీల్లో విజేతలకు బహుమతులు కలెక్టర్, అదనపు కలెక్టర్ పంపిణీ చేశారు. వ్యాస రచన పోటీల్లో ఈ చైతన్య, కే నికిత, జీ హరిక, సీహెచ్ రోహిత్, సాయి కృష్ణ, కే రాం చరణ్, ఈ ప్రేమ్ కుమార్ విజేతలుగా నిలువగా, బహుమతులు అందజేసి, అభినందించారు. సీనియర్ ఓటర్లకు సన్మానంఎక్కువ సార్లు ఓటు హక్కు వినియోగించుకున్న ఎలగందుల బుచ్చయ్య, రదేంశ భారతి,అలాగే ట్రాన్స్ జెండర్ కౌసల్యనుకలెక్టర్ సందీప్ కుమార్ ఝూ, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ శాలువాతో సన్మానించారు.నూతన ఓటర్లకు కార్డుల అందజేత నూతనంగా ఓటరు గా నమోదు అయిన సుద్దాల హర్షవర్ధన్, సుంకనపల్లి స్వాతి, జక్కని ధనుష్, దూడం అఖిల, తోట ప్రసన్నాంభిక కు నూతన ఎపిక్ కార్డులు కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ అందజేసి, అభినందించారు.కార్యక్రమాల్లో జడ్పీ సీఈవో వినోద్, ఎస్డీసీ, సిరిసిల్ల ఇన్చార్జి ఆర్డీవో రాధా భాయ్ ఆయా శాఖల ఉన్నతాధికారులు, ఉద్యోగులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.సిరిసిల్లలో ర్యాలీజాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఓటు హక్కు వినియోగం పై అవగాహన కల్పించారు. ముందుగా ప్రతిజ్ఞ చేశారు. ర్యాలీలో ఎస్డీసీ, సిరిసిల్ల ఇన్చార్జి ఆర్డీవో రాధా భాయ్, తహసిల్దార్ ఉమారాణి, అధికారులు, సిబ్బంది, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు వజ్రాయుధం

**-జిల్లాఎస్పీ అఖిల్ మహాజన్**

సిరిసిల్ల,జనవరి25,(తెలంగాణ పత్రిక)రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల పట్టణంలోని ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు వజ్రాయుధమని,ఓటు హక్కును వినియోగించుకోవడం మన అందరి బాధ్యత అని జిల్లా ఎస్పీ అన్నారు.జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా శనివారం రోజున జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీఅధికారులు,సిబ్బందితో కలసి ప్రతిజ్ఞ చేశారు.ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ...దేశంలో18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటర్లుగా నమోదు చేసుకోవాలని,ప్రతి ఎన్నికలలో తమ ఓటు హక్కును విధిగా వినియోగించుకోవాలని సూచించారు.ఓటు హక్కును వినియోగించుకోవడం ద్వారా రాజ్యాంగ స్ఫూర్తిని భావితరాలకు తెలియజేయవచ్చన్నారు. ప్రపంచ దేశాలలోనే అతి పెద్ద లిఖిత రాజ్యాంగం కలిగిన భారతదేశంలో ఓటు హక్కు ప్రాధాన్యతను ప్రతి ఒక్కరికి తెలియజేయాల్సిన బాధ్యత పౌరులుగా మనందరి పైనా ఉన్నదన్నారు. ప్రజలను చైతన్యం చేయడం, వారికి



ఓటు విలువ గురించి అవగాహన కల్పించడం ద్వారా ప్రజలంతా ఓటర్లుగా నమోదు చేసుకునేలా కృషి చేయాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, డిఎస్పీ మురళి కృష్ణ, ఆర్.ఐ లు మధుకర్, రమేష్,సి.ఐ మధుకర్,ఎస్.ఐ లు,పోలీస్ కార్యాలయ అడ్మినిస్ట్రేషన్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# జగిత్యాల అర్బన్ అంబారి పెట్ పార్క్ సందర్శించిన పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

జనవరి 25 (తెలంగాణ పత్రిక) జగిత్యాల పట్టణంపార్క్ లో జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు
ప్రధానంగా అంబారిపేట్ రైతులకు ఏలాంటి ఆంక్షలు పెట్టొద్దు అన్నారుఅంబారిపేట్ రైతుల పొలాలకు దారి ఇదేనని ఉన్నారు రైతులు పొలం దగ్గరికి వెళ్తా అంటే టికెట్ లాంటి ఆంక్షలు విధించరాదు అన్నారు అలాగే పార్కులో ఎంట్రీ ఎగ్జిట్ రిజిస్టర్ లో ఐ డి ప్రూఫ్ తో ఉండాలి అన్నారుఅలాంటి జాగ్రత్తలు పాటిస్తేనే సెక్యూరిటీ ఉంటుంది అన్నారుపార్క్ లో సిసి కెమెరాలు పెట్టాలి అన్నారు పార్క్ వచ్చిన సందర్శకులకు నీటి సమస్య ఇతర సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు మెడికల్ కిట్ తో పాటు పలు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డితో పాటు సీనియర్ కాంగ్రెస్



నాయకులు వివిధ హోదాలో ఉన్న నాయకులు పాల్గొన్నారు.

# దిగబడిన భారీ వాహనం...





సహాయక చర్యలు చేపట్టి ట్రాఫిక్ క్లియర్ చేసిన ఎస్సై తాజుద్దీన్.

ఏటూరు నాగారం జనవరి25 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా బ్యూరో:ప్రజా రక్షణ ధ్యేయంగా ప్రజా రక్షణ పోలీస్ ల బాధ్యత అంటూ నిత్యం పోలీస్ శాఖ పనిచేస్తుందని ఏటూరు నాగారం ఎస్ఐ తాజుద్దీన్ అన్నారు.ఏటూరు నాగారం ఐటీడీఏ మూలమలుపుల వద్ద శనివారం తెల్లవారుజామున భారీ వాహనం దిగబడింది. దీంతో ప్రధాన అర్ధదారిపై వాహనాలు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. వెంటనే సమాచారం అందుకున్న ఏటూరు నాగారం ఎస్ఐ తాజాదిన్ స్పందించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జెసిబి సహాయంతో ట్రాఫిక్ క్లియర్ చేయించడం జరిగింది.163 వ జాతీయ ప్రధాన రహదారి భారీ వాహనాలు ఇసుక లారీలు నిత్యం ప్రయాణించడం ద్వారా ప్రధాన రహదారి పై పెద్దపెద్ద గుంతలుఏర్పడిప్రమాదకరంగా మారుతున్నాయి. ఏటూర్ నాగారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఇప్పటికీ నాలుగు సార్లు ప్రధాన రహదారిపై ఏర్పడ్డ గుంతలను స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ప్రజలకు ఇబ్బంది తలెత్తకుండా ఎస్సై తాజుద్దీన్ ఆధ్వర్యంలో గుంతలను పూడ్చడం జరిగింది. ప్రజా రక్షణే బాధ్యతగా పనిచేస్తున్న పోలీసుల సేవలను ప్రజలు కొనియాడుతూ అభినందిస్తున్నారు. పూర్తిస్థాయిలో పటిష్టంగా జాతీయ ప్రధాన రహదారి ఉండే విధంగా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి ఇట్టి ఐటిడిఏ మూల మలుపుల వద్ద రోడ్డు మరమ్మత్తు పనులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.
ఈ కార్యక్రమంలో పోలీసులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు ఓటు హక్కును సరిగ్గా వినియోగించుకోవాలి






**-మీ సొంత ప్రజాస్వామ్యంలో ప్రేక్షకుడిగా ఉండకండి**
**- మీ ఓటే మీ ఆయుధం**
**- ఎంపీడీవో మధుసూదన్**

భీమారం జనవరి 25(తెలంగాణ పత్రిక ): భీమారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు, జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్లో భీమారం ఎమ్మార్వో, ఎంపీడీవో ఆధ్వర్యంలో జాతీయ ఓటర్ల దినోత్సవం - 2025 ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రతి ఏటా జనవరి 25న భారతదేశ జాతీయ ఓటర్ల దినోత్సవం జరుపుకుంటుంది. 1950లో భారత ఎన్నికల సంఘం స్థాపించిన రోజును గుర్తు చేసుకుంటూ, ఎన్నికల్లో ఓటర్ల భాగస్వామ్యం చేసేందుకు, ఓటింగ్ ప్రాముఖ్యతను తెలియజేసేందుకు 2011 నుంచి ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. దేశ భవిష్యత్తు యువతపై ఆధారపడి ఉన్న నేపథ్యంలో వారిని ఓటింగ్ వైపు ప్రోత్సహించేలా చేయాలి అన్నారు. దేశంలో యువతి,యువకులు ఓటర్లుగా నమోదు చేసుకునేలా ప్రోత్సహించేందుకు 2011లో జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ప్రవేశపెట్టారు. చాలామంది అర్హత గల యువత ఓటర్లుగా అమలు చేసుకోవడం లేదని, ఈ సమస్యను అధిగమించేందుకు యువతకు ఓటర్లుగా అమలు చేయించడం వారికి ఓటర్ గుర్తింపు కార్డులు మంజూరు చేయడం జరుగుతుంది. ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్క ఓటరు బాధ్యతగా ఓటు హక్కును వినియోగించుకోవడం జాతీయ ఓటర్ల దినోత్సవం ప్రధాన ఉద్దేశం అని చెప్పారు. ఈ కార్యక్రమంలో భీమారం ఎమ్మార్వో సదానందం, ఎంపీడీవో మధుసూదన్, ఆర్ ఐ, ఏపీఓ ఈసి, స్కూల్ పిల్లలు, తదితరులు పాల్గొన్నారు.

# అక్రిడిటేషన్ కమిటీ సభ్యుడిగా యూసుఫ్ ఏయూసుబ్ తొలగింపు

**-ఉత్తర్వులు జారీ చేసిన ఐ%డ% పీ.ఆర్ కమిషనర్**

సిరిసిల్ల, జనవరి25,(తెలంగాణ పత్రిక)తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ నుండి సిఫార్సు చేయబడిన, రాజన్న సిరిసిల్ల జిల్లా అక్రిడిటేషన్ కమిటీ (2022-2024) సభ్యుడిగా ఉన్న యూసఫ్ అలియాస్ యూసూబ్ ను అక్రిడిటేషన్ కమిటీ సభ్యునిగా తొలగిస్తూ ఐ %డ% పీ.ఆర్ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యుడిగా ఉన్న యూసఫ్ అలియాస్ యూసూబ్ పై పలు ఆరోపణలు, ఫిర్యాదులు, కేసులు నమోదుకాగా, పోలీసులు విచారణ చేపట్టి పూర్తి వివరాలు ఐ %డ% పీ.ఆర్ కమిషనర్ కు పంపించారు. దీంతో జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యుడిగా ఉన్న యూసఫ్ అలియాస్ యూసూబ్ ను తొలగిస్తూ ఐ %డ% పీ ఆర్ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు.

# ప్రజాస్వామ్యంలో ఓటే వజ్రాయుధం...







**-తాహసిల్దార్ అంజిరెడ్డి**

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) జనవరి 25ప్రజాస్వామ్యంలో ఓటే వజ్రాయుధమని, ఓటు విలువ తెలుసుకొని సరైన దిశలో ఓటు వినియోగించుకోవాలని ఆలేరు తహసీల్దారు అంజిరెడ్డి అన్నారు.గురువారం ఆలేరు ఎన్సిసి విభాగం మరియు తహసీల్దారు కార్యాలయం సంయుక్తంగా నిర్వహించిన జాతీయ ఓటరు దినోత్సవంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలాంటి ఒత్తిళ్లకు లోనుకాకుండా,డబ్బులకు ప్రలోభ పడకుండా,కుల మత,భాషాపరమైన ప్రభావాలకు లోను కాకుండా ఎన్నికల్లో నిర్భయంగా ఓటు వేయాలని ఆయన అన్నారు.ప్రతి ఓటు ప్రజాస్వామ్యంలో ఎంతో విలువైనదని,ఓటు వేయడం ప్రతి పౌరుని బాధ్యతని తెలిపారు.18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ఓటు నమోదు చేసుకోవాలని సూచించారు. ఓటు అనే రెండక్షరాల పదం దేశ చరిత్రనే మార్చేస్తుందని,కేంద్ర ప్రభుత్వం జనవరి 25ను జాతీయ ఓటర్ల దినోత్సవంగా ప్రకటించిందని, ఓటు హక్కు వినియోగాన్ని ప్రతి ఓటరు బాధ్యతగా స్వీకరించాలని తెలిపారు.ఈ సందర్భంగా జాతీయ రహదారిపై ఎన్సీసీ క్యాడేట్లు ఓటు విలువ తెలుపుతూ ఓటరు అవగాహన ర్యాలీ మరియు మానవహారం నిర్వహించారు. అనంతరం విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు దాసరి మంజుల,ఎన్సిసి అధికారి దూడల వెంకటేష్, నాయబ్ తహసీల్దార్ అశోక్, ప్రదీప్, ఆర్ ఐ పూర్ణ చందర్ , సైదా, ఏలక్షన్ సిబ్బంది రాజేష్, కార్తీక్, తేజ, మల్లేష్,శ్రీకాంత్, హరి, బాలయ్య ఉపాధ్యాయులు సత్యనారాయణ రెడ్డి,పోరెడ్డి రంగయ్య,పసుపులేటి నరేంద్రస్వామి,పరమేశ్, సైదులు,సత్యనారాయణ, శంకర్ రెడ్డి,స్వర్ణలత,రోహిణి, రాధిక,శ్రీధర్,తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ఓటు హక్కు విలువను కాపాడాలి...

**-అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్**

తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 25.శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జాతీయ ఓటరు దినోత్సవం 2025 ను భారత ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అర్హత కలిగిన ప్రతీ ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకొని ఓటుహక్కు విలువను కాపాడాలని అన్నారు. నిజాయితీ పరులకు ఓటు వేయడం ద్వారా సుస్థిర ప్రభుత్వాన్ని ఎన్నుకోవడం జరుగుతుందని తెలిపారు. పట్టణాల్లో పోలింగ్ శాతం తక్కువ గాను, పల్లెల్లో పోలింగ్ శాతం ఎక్కువగా జరుగుతుందని అన్నారు. చదువుకున్న అర్హత కలిగిన వారు బాధ్యతగా ఓటు వేయడం బాధ్యతగా గుర్తించాలని అన్నారు. భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కు అందరికీ సమానులే అని వివరించారు. దేశంలో 2024 లో జరిగిన ఎన్నికల్లో 99 కోట్ల మంది ఓటరుగా తమ పేర్లను నమోదు చేసుకోగా 66 కోట్ల మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారని తెలిపారు. 1950 సంవత్సరంలో భారత సంఘం ఏర్పాటు అయ్యిందని, 2020 నుండి జాతీయ ఓటరు దినోత్సవాలను జరుపుకుంటున్నామని తెలిపారు.అనంతరం సమావేశానికి హాజరైన వారందరిచే ప్రతిజ్ఞ చేయించారు.కార్యక్రమానికి ముందు భారత ఎన్నికల కమీషనర్ సందేశాన్ని వినిపించారు. అనంతరం వ్యాసరచన, వక్తృత్వ పోటీల్లో ప్రతిభ కనబరచిన వారికి సర్టిఫికెట్, మెమెంటో లు అందజేశారు. వయో వృద్ధురాలు, యంగ్ ఓటర్లను, థర్డ్ జెండర్ లను శాలువాలతో



సత్కరించారు.విద్యార్థులచే మానవహారం , ప్రతిజ్ఞ చేయించిన అదనపు కలెక్టర్ వి.విక్టర్జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా కామారెడ్డి పట్టణంలోని నిజాంసాగర్ చౌరస్తా లో మానవ హారం ఏర్పడి, ప్రతిజ్ఞ లను అదనపు కలెక్టర్ ( రెవిన్యూ) వి.విక్టర్ చేయించారు.ఈ కార్యక్రమాల్లో ఆర్డీఓ రంగనాథ్ రావు, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, జిల్లా పౌర సంబంధాల అధికారి ఎన్.భీమ్ కుమార్, తహసీల్దార్ జనార్ధన్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రావు, జిల్లా వ్యవసాయ అధికారి తిరుమల ప్రసాద్, కలెక్టరేట్ పరిపాలన అధికారి మసూద్ అహ్మద్, టీఎన్జిఓ అధ్యక్షులు వెంకట్ రెడ్డి, కార్యదర్శి నాగరాజు, టీజిఓ అధ్యక్షులు దేవేందర్, కార్యదర్శి సాయిరెడ్డి, రెవిన్యూ సిబ్బంది, విద్యార్థులు, పాఠశాలల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# జ్యోతిబాపూలే సావిత్రిబాయి పూలే విగ్రహ ఆవిష్కరణలో పాల్గొన్న ఎమ్మెల్యే సంజయ్

జనవరి 25 (తెలంగాణ పత్రిక) జగిత్యాల పట్టణంజగిత్యాల పట్టణ 9వ వార్డులో సావిత్రి భాయ్ జ్యోతిబాపూలె విగ్రహ ఆవిష్కరణ చేసి అంగడి బజార్ లో చేనేత విగ్రహం ఏర్పాటుకు భూమి పూజ చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్, వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్ కమిషనర్ చిరంజీవి,కుల సంఘాల నాయకులు కౌన్సిలర్ లు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అమీన్ పూర్ లో సైబర్ సెక్యూరిటీ అవగాహన ,ట్రాఫిక్ క్రమబద్ధీకరణ దొంగతనాల నివారణలపై అవగాహన సదస్సు చేపట్టారు.

(తెలంగాణ పత్రిక సంగారెడ్డి స్టాపర్ జనవరి25)సంగారెడ్డి జిల్లా ఎస్పీ రూపేష్, సైబర్ సెక్యూరిటీ డిఎస్పీ వేణుగోపాల్ రెడ్డి, డీఎస్పీ రవీందర్ రెడ్డి పాల్గొని ప్రజలకు, విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఎస్పీ రూపేష్ మాట్లాడుతూ యువతరం డ్రగ్స్ వైపు వెళ్లకుండా తల్లిదండ్రులే బాధ్యత వహించాలన్నారు. మైనర్ లకు మోటార్ వాహనాలు ఇవ్వొద్దు, ప్రమాదాలు కొని తెచ్చుకోవద్దని సూచించారు. సైబర్ నేరాలు అధికమవుతున్నాయి, అందరూ జాగ్రత్తగా వ్యవహరించాలని, బాగా చదువుకున్న వాళ్లే అధికంగా మోసపోతున్నారన్నారు. కోవిడ్ తరువాత ఆర్థిక వ్యవస్థలో ఎన్నో మార్పులు వచ్చాయని, పాసీవ్ ఇన్ కం వంటి కాన్సెప్ట్ వచ్చాయని, ట్రెడింగ్ యాప్ లతో చాలామంది మోసపోతున్నారని చెప్పారు. డబ్బులు ఊరికే రావు, పైసలపై ఉన్న ఆశను ఎరగా వేసి సైబర్




నేరగాళ్లు సాఫ్ట్వేర్ ఉద్యోగులను లక్ష్యంగా వలవేస్తున్నారన్నారుడిజిటల్ అరెస్టు అనేది ఉండదు.అజ్ఞాతవ్యక్తులు ఫోన్లు చేసి భయపెడితే పోలీసులను సంప్రదించాలన్నారు.

# జాతీయ ఓటరు దినోత్సవం...

## -8 సం"నిండిన యువతి యువకులు ఓటు హక్కును సద్వినియోగపరుచుకోవాలి

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, జనవరి, 25)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల పరిషత్ కార్యాలయము నందు జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భముగా గౌరవ మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీమతి భీమా జయశీల, ఆధ్వర్యంలో తాసీల్దార్ కే నారాయణ రెడ్డి,,జిల్లా పరిషత్ పాఠశాల బోయినిపల్లి ఉపాధ్యాయుల బృందం,మండల కార్యాలయ సిబ్బంది,ఈ జి ఎస్ సిబ్బంది,ఈ-పంచాయతీ కంప్యుటర్ ఆపరేటర్స్ మరియు వివిధ గ్రామాల నుండి వచ్చిన ప్రజలతో ప్రతిజ్ఞ చేయించి 18 సం.రాల నిండిన యువతీ యువకులకు ఓటు హక్కు కలిగి యున్నవారు ఎవరి ప్రలోభాలకు గురి కాకుండా వ్యక్తిగతంగా నిర్ణయం తీసుకొని బంగారు భవిష్యత్తు కొరకు రాబోయే తరానికి ఆదర్శంగా నిలువాలని మంచి నాయకులను ఎన్నుకోవడంలో ముఖ్య పాత్ర వహించాలని తెలిపినారు. ఈ కార్యక్రమాన్ని అందరి సమక్షములో





విజయవంతముగా నిర్వహించడం జరిగిందని ఎంపీడీఓ తెలిపారు.

# బోయినిపల్లి మోడల్ స్కూల్ విద్యార్థులచే ఓటర్లకు ఓటింగ్ పై అవగాహన

## - ప్రిన్సిపాల్ రఘునాథ్

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, జనవరి,25)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల కేంద్రం లో జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా మోడల్ స్కూల్ విద్యార్థులచే ఓటింగ్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని ప్రిన్సిపాల్ అరువ రఘునాథ్ తెలియజేశారు. బోయినిపల్లి గ్రామంలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్, వివి ప్యాట్, బ్యాలెట్ బాక్సులతో పాటు ఓటు వేసే విధానం పైన అవగాహన కల్పించేందుకు బోయినిపల్లి మోడల్ స్కూల్ విద్యార్థులు ప్లకార్డు, ఎలెక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్, వి.వి ప్యాట్ మరియు బ్యాలెట్ బాక్సుల నమూనాలతో నిరక్ష్యరాస్యులకు, వృద్దులకు, 18 సం " నిండిన యూవ ఓటర్లకు, ఓటు వేసే విధానం మరియు ఓటు ప్రాధాన్యత గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రఘునాథ్ తో పాటు వైస్ ప్రిన్సిపాల్ ప్రదీప్, సాంఘీక శాస్త్ర ఉపాధ్యాయులు సత్యనారాయణ, శ్రీలత, రాజేశ్వరి, కాసు శ్రీనివాస్ మరియు రాజు, శ్రీనివాస్, విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.





# ఓటర్ల చేతిలోనే దేశ భవిత...

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) జనవరి 25దేశ భవిష్యత్తు ఓటర్ల చేతుల్లో ఉన్నందని, ప్రతి ఒక్కరు తప్పనిసరిగా తమ ఓటు హక్కును నమోదు చేసుకొని సక్రమంగా వినియోగించుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు.శనివారం రోజు 15వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కలెక్టరేట్ నుండి భువనగిరి బస్ స్టాండ్ వరకు నిర్వహించిన ఓటర్ల అవగాహన ర్యాలీని జిల్లా కలెక్టర్జెండాఊపిప్రారంభించారు.ర్యాలీలోఅధికారులు,విద్యార్థులు పాల్గొని ప్లే కార్డులు చేతబట్టి మన ఓటు %-% మన హక్కు, ఓటు ఈజ్ యువర్ వాయిస్ వంటి నినాదాలతో ఓటు ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 18 ఏళ్లు నిండిన ప్రతీ ఒక్కరికి ఓటర్ నమోదు చేయించి,ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు.ఓటు అనేది పౌరుడి హక్కు మాత్రమే కాదు, దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే శక్తివంతమైన ఆయుధమని అన్నారు.ప్రతి ఒక్కరూ తప్పకుండా ఓటు వేయాలని పేర్కొన్నారు. నేటి విద్యార్థులే రేపటి పౌరులు, అందుకే వారిలో ఓటు ప్రాముఖ్యతపై అవగాహన కల్పించేందుకు ర్యాలీ నిర్వహించాడం జరిగింది. ప్రతి పౌరుడి బాధ్యతలో ప్రధానమైనది ఓటరుగా నమోదు కావడం,ఓటు హక్కును వినియోగించుకోవడమని తెలిపారు.ఓటు వేయడం ద్వారానే మీ వాయిస్ ను ప్రభుత్వానికి చేరవచ్చు,అని అన్నారు.ప్రస్తుతం ప్రభుత్వం 17 ఏళ్లు నిండినవారికి ఓటరుగా నమోదు అయ్యే అవకాశం కల్పించిందని అన్నారు.అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుకోవాలని,ఆన్లైన్లో కూడా తమ పేర్లు నమోదు చేసుకోవచ్చని,బూత్ లెవెల్ ఆఫీసర్లు ఇంటింటికీ వచ్చి ఈ ప్రక్రియను సులభతరం చేస్తున్నారని పేర్కొన్నారు.ప్రతి ప్రదేశంలో ఓటింగ్ అందుబాటులో ఓటు హక్కును అందరికీ చేరువ ఉందన్నారు.పట్టణ ప్రాంతాల్లో చాలా మంది ఓటు వేయడానికి ముందుకు రావడం లేదు,పల్లెల్లో ఓటింగ్ శాతం మంచి స్థాయిలో ఉన్నప్పటికీ,పట్టణ ప్రాంతాల్లో కూడా ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకుని తమ హక్కును వినియోగించుకోవాలని అన్నారు.మీరు ఎక్కడ ఉన్నా ఎన్నికల సమయంలో కచ్చితంగా ఓటు వేయాలని సూచించారు.ఓటు హక్కు ప్రతి పౌరుడి ప్రాథమిక బాధ్యతగా పేర్కొంటూ,అందరూ ఓటర్లుగా నమోదు చేసుకుని అవగాహన పెంపొందించి,తమ ఓటు హక్కును వినియోగించడం ద్వారా దేశ భవిష్యత్తును తీర్చిదిద్దడంలో భాగస్వామ్యం కావాలని అన్నారు.ఆ తర్వాత, ర్యాలీలో పాల్గొన్న అందరూ ఓటర్ ప్రమాణం తీసుకున్నారు.ఓటరు నమోదు మరియు ఎన్నికల ప్రక్రియలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారికి జిల్లా కలెక్టరు గారి చేతుల మీదుగా అవార్డులు ఇవ్వడం జరిగినది.ఈ కార్యక్రమంలో జిల్లా, రెవిన్యూ అదనపు కలెక్టరు వీరా రెడ్డి,స్థానిక సంస్థల అదనపు కలెక్టరు గంగాధర్ ,మున్సిపల్ కమిషనర్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు,రెవెన్యూ డివిజన్ అధికారి కృష్ణా రెడ్డి,ఎంపీడీవో నవీన్ కుమార్ ఇతర అధికారులు,పట్టణ ప్రజలు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# వ్యభిచార గృహాలపై దాడి.. ఇద్దరి అరెస్ట్

నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 25:నందిపేట శివారులో వ్యభిచార గృహాలు నిర్వహిస్తున్నారన్న సమాచారం మేరకు ఆర్మూర్ రూరల్ సీఐ శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యభిచారం నిర్వహిస్తున్న ఇద్దరు మహిళలను అదుపులోకి తీసుకున్నారు. వీరి వద్ద నుంచి 8 మంది బాధిత మహిళలను విడిపించి నిజామాబాద్ సదరన్ హెూంకు తరలించారు. దాడుల్లో నందిపేట ఎస్సై చిరంజీవి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




# మరోసారి మానవత్వం చాటుకున్న జగిత్యాల ఆటో డ్రైవర్ సలీమ్

జగిత్యాల ట్రాఫిక్ ఎస్ఐ చేతుల మీదుగా బాధితులకు పోగొట్టుకున్న ఫోన్ అందజేత జగిత్యాల కొత్త బస్టాండ్ లో రోజు ఆటో నడుపుతూ తమ వృత్తిని కొనసాగిస్తున్న సలీమ్ అనే డ్రైవర్ కిరాయి దొరకగా మెట్పల్లి కి వెళ్లి తిరుగి జగిత్యాల వస్తుండగా,మెట్పల్లి చెందిన పాటిగంటి దివ్య అనే యువతి మెట్పల్లి నుడి తమ అమ్మ నివాసనికి కోరుట్ల వెళ్లేందుకు జగిత్యాల ఆటో ఎక్కినరు కోరుట్ల లో దిగే సమయంలో తమ ఫోన్ ఆటో లో మర్చిపోయినారు సదరు ఆటో డ్రైవర్ జగిత్యాల చేరుకొని ఆటో క్లిన్ చేస్తుండగా ఫోన్ కనిపించడంతో వెంటనే జగిత్యాల ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో అప్పాజెప్పారు ట్రాఫిక్ వారు తమ దగ్గర ఉన్న మొబాయిల్ లో నంబర్ లకి కాల్ చేసి బాధితుల ను పిలిపించి తమ ఫోన్ ని తమకు అప్పాజెప్పారు,అనంతరం ట్రాఫిక్ ఎస్ఐ మాట్లాడుతూ ఆటో డ్రైవర్ అంటే నిజాయితీ మరు పేరుగా నిలవాలని మీ మనసులో చెడు కి స్థానం ఇవ్వకుండా మంచి మనసుతో ముందుకు సాగాలని అందరు ఇలాగే తమ తమ వృత్తి కి న్యాయం చేయాలనీ సగౌరవంగా సలీమ్



ఆటో డ్రైవర్ ని అభినదించారు,ఈ కార్యక్రమం లో జగిత్యాల ట్రాఫిక్ ఎస్ ఐ ఏ ఎస్ ఐ కానిస్టేబుల్ మరియు చింత సుదీర్, షకీల్ బాయ్, భాశెట్టి రమేష్,కిరణ్ సింగ్, మోసిన్ తదితరులు పాల్గొన్నారు

# 28న ఖమ్మంలో విలీన సభను

## -పీడీఎస్యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్వి.శ్రీకాంత్.

సిద్దిపేట జిల్లా, జనవరి 25 (తెలంగాణ పత్రిక):ఈనెల 28న ఖమ్మంలో రెండు పీ.డీ.ఎస్.యూ రాష్ట్ర కార్యవర్గాల విలీన సభ నిర్వహిస్తున్నట్టు పీ.డీ.ఎస్.యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్వి.శ్రీకాంత్ తెలిపారు. ఈమేరకు విలీనసభను జయప్రదం చేయాలని కోరుతూ శనివారం సిద్దిపేట అంబేద్కర్ సర్కిల్లో విలీనం సభ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్యూ ఉస్మానియా యూనివర్సిటీలో పురుడోసుకొని నేడు దేశవ్యాప్తంగా పీడిత విద్యార్థుల పక్షాన పోరాడుతుందని చెప్పారు. 50 సంవత్సరాల సుదీర్ఘ పోరాట వారసత్వం పిడిఎస్యూ సొంతమని.. రాజ్యం, పాలక ప్రభుత్వాలు ఎంతటి నిర్బంధం ప్రయోగించినా ఎప్పటికప్పుడు వాటికి సవాలు విసురుతు తన ప్రత్యేకతను చాటుకుంటూనే ఉందని చెప్పారు. దేశ విప్లవ విద్యార్థి ఉద్యమానికి దిక్సూచిగా నిలిచిందన్నారు. జార్జిరెడ్డి త్యాగం, జంపాల చంద్రశేఖర ప్రసాద్ అమరత్వం అమరవీరుల అంకితభావం అశేషమైన పీడిత విద్యార్థి లోకాన్ని నేటికీ కదిలిస్తూనే ఉంది. వీరి ఆశయ సాధనలో నిన్నటి వరకు విడివిడిగా కొనసాగిన రెండు పిడిఎస్యూ సంస్థలు నేడు ఐక్యమవ్వడాన్ని అనేకమంది ప్రగతిశీల విద్యార్థి అభిమానులు, విద్యావేత్తలు, మేధావులు,విద్యార్థులు హర్షిస్తున్నారు. ఈ కలయిక పటిష్టమైన విప్లవ విద్యార్థి ఉద్యమానికి తోడ్పాటునందిస్తుందని ప్రకటిస్తున్నాము. పిడిఎస్యూ తెలుగు నేల పైన అనేక ప్రతికూలమైన పరిస్థితులను ఎదుర్కొంటూ ధైర్యంగా నిలబడుతూ ఢిల్లీ, పశ్చిమబెంగాల్, ఒడిస్సా, బీహార్, ఉత్తరప్రదేశ్, పంజాబ్, తమిళనాడు, అస్సాం తదితర రాష్ట్రాలకు విస్తరించి తన కార్యచరణను మొదలుపెట్టిందని అన్నారు. దేశ విప్లవ విద్యార్థి ఉద్యమంలో ఇదొక చారిత్రాత్మకమైన పరిణామం అన్నారు. ప్రగతిశీల విద్యార్థుల ఐక్యత నేడు అనివార్యంగా ముందుకోస్తుంది. ఈ చారిత్రక సందర్భంలో రెండు విప్లవ విద్యార్థి స్రవంతులు ఐక్యమవుతున్నాయి. పిడిఎస్యూ దీని వరకే పరిమితం కాకుండా దేశంలో ఉన్న మరిన్ని విప్లవ విద్యార్థి సంఘాలతో భవిష్యత్తులో ఐక్యమవ్వడానికి ప్రయత్నిస్తుందని తెలిపారు. దీని ద్వారా మరింత బలమైన విద్యార్థి ఉద్యమాన్ని నిర్మిస్తుందని.. సమరశీల పోరాటాలను చేస్తుంది. ఈ ఐక్యతను విద్యార్థులు, మేధావులు, విద్యావేత్తలు అన్ని వర్గాల ప్రజలు సాదరంగా ఆహ్వానించి జనవరి 28 ఖమ్మంలో జరిగే విలీన సభను జయప్రదం చేయాల్సిందిగా విద్యార్థులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పిడిఎస్యూ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు దేవులపల్లి రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి గ్యార గణేష్ మరియు శివ కుమార్, బాబు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ పేరు చరిత్ర పుటల్లో సుస్థిరంగా ఉంటుంది

## - బీజేపీ మనోహరాబాద్ మండల అధ్యక్షులు బక్క వెంకటేష్ గౌడ్

గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 25, (తెలంగాణ పత్రిక): భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ పేరు చరిత్రపుటల్లో స్థిరస్థాయిగా ఉంటుందని బీజేపీ మనోహరాబాద్ మండల అధ్యక్షులు బక్క వెంకటేష్ గౌడ్ పేర్కొన్నారు. మనోహరబాద్ మండలం కూచారం గ్రామంలో భారతీయ జనతా పార్టీ సంవిదాన్ గౌరవ అభియాన్ కార్యక్రమంలో భాగంగా కస్తూర్బ గురుకుల పాఠశాల విద్యార్థులతో శనివారం మండల అధ్యక్షులు బక్క వెంకటేష్ గౌడ్ భారత రాజ్యాంగం అంబేద్కర్ చరిత్రను గౌరవిస్తూ విద్యార్థులకు వివరించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ న్యాయవాదిగా, ఆర్థికవేత్తగా, రాజకీయవేత్తగా, సామాజిక సంస్కర్తగా అంతకంటే మిన్నగా రాజ్యాంగ నిర్మాతగా ఆయన పేరు చరిత్ర ఉన్నంతకాలం పదిలంగా ఉంటుందన్నారు. దళితులు, మహిళలు, కార్మికుల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన యోధుడు అంబేద్కర్ అని కొనియాడారు. కుల, మత రహిత ఆధునిక భారత దేశం కోసం అంబేద్కర్ తన జీవితకాలం పోరాటం చేశారని అన్నారు. దళితుల పట్ల నాడు ఉన్న వివక్షను రూపుమాపేందుకు అంబేద్కర్ చేసిన పోరాటం మరువలేనిదని,



అంటరానితనం గురించి ఆయన చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందని, చిన్ననాటి నుంచే తాను ఎదుర్కొన్న అంటరానితనాన్ని ఎవరూ ఎదుర్కోకూడదని అణగారిన వర్గాలకు అండగా నిలబడ్డారని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు నరేంద్రచారి, మాజీ సర్పంచ్ ఐలయ్య, నాయకులు నర్సింలు ముదిరాజ్, కొత్తూరి మల్లేష్, సత్తిరెడ్డి, సత్యనారాయణ, రమేష్, మొద్దు యాదగిరి, మంచి గిరీష్, నరేందర్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బాలికల ఉన్నత పాఠశాలలో ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం



జగిత్యాల జనవరి25(తెలంగాణ ప్రతికజిల్లాప్రతినిధి): రాయికల్ పట్టణంలోని బాలిక ఉన్నత పాఠశాల జాతీయ ఓటర్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఎన్నికల విధానము అవగాహన కోసము పాఠశాలలో నమూనా ఎన్నికలను జరిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తహీసిల్దార్ ఎం ఏ ఖయ్యూం విద్యార్థుల చేత ఓటర్ ప్రతిజ్ఞ చేయించారు 18 సంవత్సరా లు నిండిన ముగ్గురు యువకులకు ఓటర్ గుర్తింపు కార్డులను అందజేశారు. ముఖ్య అతిథి మున్సిపల్ చైర్మన్ మోర హనుమాన్లు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఎన్నికల ప్రాధాన్యతను వివరిస్తూ ప్రతి ఒక్కరు ఓటును సద్వినియోగం చేసుకోవాలని మరియు ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా ఓటు హక్కునువినియోగించుకోవాలని సూచించారు . మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీమతి గండ్ర రమాదేవి మాట్లాడుతూ 18 సంవత్సరా లు



నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా తమ పేర్లు నమోదు చేయించుకోవాలని సూచించారు. కౌన్సిలర్ మేకల అనురాధ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి ఓటర్లు కాబట్టి పాఠశాల స్థాయిలో ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం వలన విద్యార్థులకు ఎన్నికల విధానం గురించి పూర్తిస్థాయి అవగాహన కలుగుతుందని అన్నారు. మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులు మాట్లాడుతూ విద్యావంతులను మరియు సమాజం పట్ల అవగాహన ఉన్న వారిని మాత్రమే ఎన్నికలలో ఎన్నుకోవాలని సూచించారు .ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పొన్నం రమేష్ ,రవీందర్ ,మల్లేశం, సత్యనారాయణ ,గంగ జమున, నాగరాజు, తిరుమల ,గంగాధర్, వనిత, గంగాధర్, పద్మజ ,యాస్మిన్ ఫాతిమా, శ్రీకాంత్ ,అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## బీటిరోడ్డు నిధుల మంజూరు కొరకు ఎమ్మెల్సీకీ వినతి పత్రం

జగిత్యాల జనవరి 25(తెలంగాణ ప్రతిక జిల్లా ప్రతినిధి):రాయికల్ మండలం ఇటిక్యాల శివారులోని నివేదిత అనాథ ఆశ్రమం నుండి గుట్ట వెంకటేశ్వర స్వామి ద్వారా సాతారం ,గుండంపల్లి పొలిమేరు దాకా నాలుగు కిలోమీటర్ల మేర మట్టి రోడ్డు ఉన్నందున వర్షాకాలంలో చాలా ఇబ్బందులు గురి అవుతున్నామని, బీటీ రోడ్డుకు నిధులు మంజూరు చేయాలని గ్రామ నాయకులు ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ సానుకూలంగా స్పందించిన నిధుల మంజూరుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు కొమ్ముల ఆదిరెడ్డి, నల్ల గంగారెడ్డి, సామల్ల వేణు, మిట్టపల్లి రామిరెడ్డి, కోడిపెల్లి స్వామి రెడ్డి, కొక్కు రాజారెడ్డి, మరిపెల్లి శ్రీనివాస్ గౌడ్, పుటుకం రాజారెడ్డి, గుజ్జుల నర్సారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## స్పందన కళాశాలలో ఘనంగా జాతీయ ఓటర్ దినోత్సవం

నేరేడుచర్ల :-తెలంగాణ పత్రిక ప్రతినిధి-జనవరి 25స్పందన జూనియర్ కళాశాలలో లైన్స్ క్లబ్ మరియు ఎన్ఎస్ఎస్ యూనిట్ల ఆధ్వర్యంలో జాతీయ ఓటర్ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. సందర్భంగా లైన్స్ క్లబ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో ప్రభుత్వ కళాశాల, స్పందన కళాశాల విద్యార్థులకు, ఓటర్ దినోత్సవం పై వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఓటు పై ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ సందర్భంగా లైన్స్ క్లబ్ అధ్యక్షుడు జిలకర రామస్వామి మాట్లాడుతూ18 సంవత్సరాలు నిండిన యువతి యువకులకు ప్రభుత్వం కల్పించిన ఓటు హక్కు వరం లాంటిదని అన్నారు. యువతి ,యువకులు, ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. అనంతరం వ్యాసరచన పోటీలలో గెలుపొందిన స్పందన మరియు ప్రభుత్వ కళాశాల విద్యార్థులకు లయన్స్ క్లబ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ వెంకటరమణ అధ్యాపకుడు సైదులు,



స్పందన కళాశాల కరస్పాండెంట్ కట్ట ప్రవీణ్ రెడ్డి, లైన్స్ క్లబ్ జోన్ చైర్మన్ చెల్లా ప్రభాకర్ రెడ్డి జనరల్ సెక్రెటరీ సైదిరెడ్డి, పూర్ణచంద్రారెడ్డి రాపోలు నవీన్ అధ్యాపకులు నగేష్ శ్రీనివాస చారి ,సైదిరెడ్డి , ఆంజనేయులు, కావ్య పాల్గొన్నారు.

## 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటర్ నమోదు చేసుకోవాలి

తెలంగాణ పత్రిక జనవరి 25 దండేపల్లి దండేపల్లి మండల కేంద్రంలోని 15 వ జాతీయ ఓటర్ దినోత్సవం పురస్కరించుకొని ఉన్నత పాఠశాల విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు. దండేపల్లి ఉన్నత పాఠశాల నుండి బస్టాండ్ వరకు మాజీ ఎంపిటిసి ముత్యాల శ్రీనివాస్ జండా ఉప్పి ర్యాలీని ప్రారంభించారు ముత్యాల శ్రీనివాస్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరు నమోదు చేసుకోవాలని ఓటు వేయడం దేశ పౌరుల ప్రాథమిక హక్కు అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు డిప్యూటీ తాసిల్దార్ విజయ రెవెన్యూ ఇన్స్పెక్టర్ బొద్దుల భూమన్న పాఠశాల హెడ్ మాస్టర్ శ్రీనివాస్ ఏఎస్ఐ రాజేందర్ పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు



## హక్కులను హరించితే సహించేది లేదు..





సూర్యాపేట జిల్లా బ్యూరో తెలంగాణ పత్రిక జనవరి 25 సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ లో రైస్ మిల్ డ్రైవర్లు గతంలో సాధించుకున్న హక్కుల్ని హరించాలని ఏయాజమాన్యం చూసినా సహించేది లేదని అవసరమైతే మరో పోరాటానికి కార్మికులు సిద్ధంగా ఉండాలని కోరారు.రైసు మిల్లులో పని చేసి డ్రైవర్స్ వేతన అలవెన్సులు పెంచే విషయంలో గత సంవత్సరం 2024 అక్టోబర్లో రెండు సంవత్సరాలకు ఒకసారి జరిగే అగ్రిమెంట్ పూర్తి అయినప్పటికీ, నేటికీ మూడు నెలలు అవుతున్న యాజమాన్యం పెంపుకు ముందుకు రాకపోవడం సరైనది కాదని తక్షణమే కార్మికుల వేతన అలవేన్సులు ఈనాడు పెరుగుతున్న నిత్యవసర ధరలు కనుగుణంగా పెంచాలని అలాగే గతంలో కార్మికులు సాధించుకున్న హక్కులను హరించితే సహించబోమని అవసరమైతే మరో పోరాటానికి కార్మికులు సిద్ధంగా ఉంటారని టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి యాజమాన్యాన్ని హెచ్చరించారు.హుజూర్నగర్ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భవన్లో జాయింట్ చర్చలు కి పిలవడం జరిగింది ఈ జాయింట్ చర్చల్లో ఒక్క టి ఎన్ టి యు సి కార్మికుల తరఫునపాల్గొనడంతో మిగతా కార్మిక సంఘాలకు ఈ సమాచారం ఇవ్వడం లోపంతో మిగతా కార్మిక సంఘాలు రాకపోవడంతో ఈ నెల 28 తేదీన మంగళవారానికి వాయిదా పడ్డాయని మిల్లర్స్ యాజమాన్యం చెప్పటం జరిగిందని రోషపతి విలేకరులకు తెలిపినారు.వచ్చే మంగళవారం 28-01-2025 జాయింట్ చర్చల్లో అన్ని కార్మిక సంఘాలు పాల్గొని కార్మికులు న్యాయమైన కోరికలు పరిష్కారానికి ముందుకు రావాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకుడు సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు మండవ వెంకటేశ్వర్లు కోరినారు. ఈ కార్యక్రమంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పోలిశెట్టి లక్ష్మీ నరసింహారావు గెల్లి అప్పారావు కుక్కడపు అనిల్ ఓరుగంటి శ్రీను నవీన్ రైస్ మిల్ డ్రైవర్ యూనియన్ అధ్యక్షులు గుండెబోయిన వెంకన్న యాదవ్ కంకణాల రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల పథకం లో దివ్యంగులకు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుచున్నాము

తెలంగాణ పత్రిక సంగారెడ్డి జిల్లా స్టాపర్ జనవరి25)జి ఓ ఎం ఎస్ నెంబర్ 1 2018 ప్రకారం 5% ఐదు శాతం రిజర్వేషన్లు కేటాయించాలని దివ్యంగుల జె ఏ సి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం లో ఏ ఓ కి వినతి.తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం లో దివ్యంగులకు ఐదు శాతం రిజర్వేషన్ కేటయించి లబ్ధిదారుల ఎంపిక చేయాలని కోరుతూ జిల్లా దివ్యంగుల జె ఏ సి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం లో ఏవో పరమేష్ కి వినతిపత్రం ఇచ్చిన దివ్యంగు ల జె ఏ సి కన్వీనర్ అమిదిపురం మహేష్ కుమార్,ఫోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డి అధ్యక్షులు శ్రీధర్ మహేంద్ర లు ఈ సందర్భంగా మాట్లాడుతూ, 2018 లో ప్రభుత్వం జారీ చేసిన జి ఓ ఎం ఎస్ నెంబర్ 1 ప్రకారం దివ్యంగుల కు ప్రభుత్వము అమలు చేసే అభివృద్ధి, మరియు సంక్షేమ పథకల్లో ఐదు శాతం రిజర్వేషన్ లు కల్పించాలని స్పష్టంగా ఉందని,ఇట్టి జి ఓ ప్రకారం జిల్లాలో ని దివ్యంగులకు ఇందిరమ్మ ఇండ్లలో ఐదుశాతం ఇండ్లు కేటాయించి లబ్ధిదారుల ఎంపిక చేయాలని దానికి జిల్లాలోని



ఎం పి డి ఓ లు, మున్సిపల్ కమిషనర్ ల కు జిల్లా కలెక్టర్ తగిన ఆదేశాలు ఇవ్వాలని కోరారు. అదే విదంగా అంత్యోదయ రేషన్ కార్డు లలో కూడా దివ్యంగులకు ప్రాధాన్యం ఇచ్చి, దివ్యంగులకు రాజ్యాంగం కల్పించిన చట్ట బద్ధ హక్కులు కాపాడాలని కోరారు. ఇట్టి కార్యక్రమం లో దివ్యంగుల జె ఏ సి నాయకులు శేగ్గరి వెంకటేష్, రమేష్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## మీకు మేము గ్యారంటీ ఉంటాం : "వెలిచాల"

### -కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి రోహిత్ చౌదరిని గెలిపించండి

### -ఢిల్లీలో గడప గడపకు వెలిచాల రాజేందర్ రావు ఎన్నికల ప్రచారం

కరీంనగర్ జనవరి 25 (తెలంగాణ పత్రిక) :ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు రెండో రోజు శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నాంగ్లోయ్ జాట్ నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి రోహిత్ చౌదరికి మద్దతుగా లక్ష్మీ పార్క్, ఎఫ్ హెచ్ బ్లాక్ లో ఇంటింటికీ, గడపగడపకు వెళ్లి ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా వెలిచాల రాజేందర్ రావు మాట్లాడుతూ నిత్యం ప్రజల్లో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేసే రోహిత్ చౌదరిని భారీ మెజార్టీతో గెలిపించాలని స్థానికులకు వెలిచాల విజ్ఞప్తి చేశారు. బీజేపీ, ఆమ్ ఆద్మీ పార్టీ విధానాల వల్ల విధ్వంసమైన ఢిల్లీ పునరుజ్జీవం కోసం కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాలని కోరారు. ఆ రెండు పార్టీలు కలిసి ఢిల్లీ ప్రజలను మోసం చేస్తున్నాయని పేర్కొన్నారు. ఒకరికొకరు పరస్పర సహకారంతోనే ఆ రెండు పార్టీలు పనిచేస్తున్నాయని ఓటర్లకు వివరించారు. కాంగ్రెస్ పార్టీతోనే దేశ భవిష్యత్తు మెరుగ్గా ఉంటుందని ఈసారి కాంగ్రెస్ కు అవకాశం ఇవ్వాలని



అభ్యర్థించారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలను విజయవంతంగా అమలు చేస్తున్నదని, ఢిల్లీ గడ్డపై కూడా కాంగ్రెస్ జెండా ఎగరవేస్తే ఇక్కడ కూడా గ్యారంటీలు అమలు అవుతాయని భరోసా కల్పించారు. ప్రధానంగా స్ట్రీట్ వెండర్స్, బస్తీలు, వివిధ మార్కెట్లలో వెలిచాల రాజేందర్ రావ్ ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే ఢిల్లీ మరింత అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. దేశంలో అభివృద్ధికి బాటలు వేసిందే కాంగ్రెస్ పార్టీ అని చెప్పారు. ఇందుకు రోహిత్ చౌదరిని ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. వెలిచాల రాజేందర్ రావు వెంట పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యువకులు ఉన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాలు ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఎస్, రజిత

సిరిసిల్ల ,జనవరి25,(తెలంగాణ పత్రిక)రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఎస్ రజిత రాజన్న సిరిసిల్ల చీర్లవంచ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గల బద్దెనపల్లి ఉప ఆరోగ్య కేంద్రం , లక్ష్మీపురం ఉప ఆరోగ్య కేంద్రం లోని గోపాల్ రావు పెల్లిని గ్రామంలో ఆరోగ్య కార్యక్రమము లను ఆకస్మికంగా తనిఖీ చేసినారు. ఉప ఆరోగ్య కేంద్ర పరిధిలో అందుతున్న సేవలు మరియు మాతా శిశు సంరక్షణ, రక్తపోటు, మధుమేహ వ్యాధులపై అందుతున్న సేవలు తనిఖీ చేయడం జరిగింది. ఈ తనిఖీలో ఆరోగ్య కార్యకర్తలకు ఆశలకు కేంద్ర ఆరోగ్య కార్యక్రమాలపై లక్ష్యాలు సాధించాలని, ఆరోగ్య సేవలో నిర్లక్ష్యం వహించిన చర్యలు గైకొంటామని, ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించి సూచనలు సలహాలు ఇచ్చినారు. ఈ కార్యక్రమంలో చీర్లవంచ సూపర్వైజర్ రాజు, సి హెచ్ ఓ లు బాలచంద్రం, సత్యనారాయణ సంబంధిత ఏఎన్ఎంలు, ఆశలు పాల్గొన్నారు.





## బడా రామ్ మందిర్ సంఘటన స్థలాన్ని పరిశీలించిన





### -అర్బన్ ఎమ్మెల్యే

నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 25 నిజామాబాద్ గాజుల్ పేట్ బడా రామ్ మందిర్ లో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాద ఘటన స్థలాన్ని నేడు అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ పరిశీలించడం జరిగింది.నిజామాబాద్ నగరంలో అతిపురాతనమైన దేవాలయం బడా రామ్ మందిర్ లో గోశాల పక్కన ఉన్న గడ్డివాముకు అగ్ని ప్రమాదం జరగటం దురదృష్టకరం అన్నారు. అదృష్టవశాత్తు పక్కనే ఉన్న గోవులకు ఎటువంటి నష్టం జరగలేదన్నారు.సంఘటన విషయమై దేవాదాయ శాఖ అధికారులతో ఎమ్మెల్యే ఫోన్లో మాట్లాడి సంఘటనకు గల కారణాలు అడిగితెలుసుకున్నారు, ఇప్పటివరకు బాధ్యులైన వారిని గుర్తించకపోవడం కనీసం పోలీస్ శాఖకు పిర్యాదు చేయకపోవడం పై మండిపడ్డారు,మందిరానికి చుట్టూ ప్రహరీ గోడ లేకపోవడం, సెక్యూరిటీ లేకపోవడం వల్ల అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయని ఆలయ కమిటీ, స్థానికులు ఎమ్మెల్యే విన్నవించుకోగ ఎమ్మెల్యే స్పందిస్తూ దేవాదాయ శాఖతో మాట్లాడి త్వరలో ప్రహరీ నిర్మాణంతో పాటు సెక్యూరిటీ సిబ్బందిని ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు నాగోళ్ళ లక్ష్మినారాయణ, స్థానిక కార్పొరేటర్ బట్టు రాఘవేందర్, గోకుల్ గోసేవ సమితి అల్లాడి రాజు , కృపల్ సింగ్, డివిజన్ బీజేపీ నాయకులు, బాల కృష్ణ,సుధాకర్,రమేష్, దీపక్,వెంకటరాములు,తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సువర్చలా - హనుమల కళ్యాణం..

తెలంగాణ పత్రిక వైరా :ఖమ్మం (జనవరి 25)వైరా మున్సిపాలిటీ పరిధిలోని దిద్దిపూడి రోడ్ లో శ్రీ సత్య సాయి వేద పాఠశాల ఆవరణలో సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో భగవాన్ సత్యసాయిబాబా వారి శత జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు రెండవ రోజు శతజయంతి ఉత్సవాల సందర్భంగా దేవత మూర్తుల కళ్యాణ మహోత్సవాలు సువర్చల శ్రీ హనుమత్క కళ్యాణం మహోత్సవ కార్యక్రమాన్ని వేద పండితులు సత్యసాయి సేవా భక్తులు ఘనంగా జరిపించారు ఈ సందర్భంగా సత్యసాయి సేవా సమితి ట్రస్టు నిర్వాహకులు మాట్లాడుతూ సత్యసాయి శతదేయంతి ఉత్సవాల సందర్భంగా దేవత మూర్తులకు కళ్యాణాలు జరిపించడం మంచి శుభప్రదమని దీని ఫలితంగా భక్తులకు మంచి శుభ ఫలితాలు అందుతాయని అన్నారు సత్యసాయి సేవకులు సేవా దృక్పథాన్ని అలవర్చుకొని పేదవారికి ఆర్థిక




చేయూతనందించాలని కోరారు అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు కళ్యాణ మహోత్సవం కార్యక్రమంలో సత్యసాయి సేవాసమితి సభ్యులు భక్తులు పాల్గొన్నారు

## ఉమ్మడి కరీంనగర్ జిల్లా వాలిబాల్ టోర్నమెంట్...

### కోదురుపాక స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో వాలిబాల్ టోర్నమెంట్

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, జనవరి, 25)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం కొదురుపాక గ్రామంలో స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఉమ్మడి కరీంనగర్ జిల్లా వాలిబాల్ టోర్నమెంట్ ఈ రోజు ప్రారంభం కావడం జరిగింది కొదురుపాక హై స్కూల్ గ్రౌండ్ లో వాలిబాల్ కోర్టు నిర్వహించి 40 టీం ల వరకు ఆడడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమానికి మండల అధికారులు, ప్రజా ప్రతినిధులు,స్పోర్ట్స్ క్లబ్ మెంబర్స్, క్రీడాకారులు,యువకులు, గ్రామ ప్రజలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఎంపీడీఓ మాట్లాడుతూ క్రీడలు మానసిక ఒత్తిడిలను దూరం చేస్తాయి అలాగే శరీరం దృడంగా తయారవుతుందన్నారు



## పలు శుభకార్యాలలో పాల్గొన్న ఎమ్మెల్యే జారె



దమ్మపేట తెలంగాణ పత్రిక జనవరి 25 దమ్మపేట మండలంలో ఎమ్మెల్యేజారె ఆదినారాయణ మందలపల్లి గ్రామంలో చింతలచెరువు కుటుంబరావు కుమార్తె నిశ్చయ తాంబూలాలకు హాజరై కాబోయే వధూవరులను ఆశీర్వదించారు. అదే గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్.కె అబ్బాస్ అలీ (సైదా) గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. వడ్లగూడెం గ్రామంలో మాజీ ఉప సర్పంచ్ కుంజా వీరస్వామి కుమార్తె వివాహం ఇటీవలే జరగగా నూతన దంపతులు నికిత నాగరాజు లను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు...

## పాత్రికేయ మిత్రులకు సామాజిక ఉద్యమా నమాస్కారలతో



(తెలంగాణ పత్రిక సంగారెడ్డి స్టాపర్ జనవరి25)రేపు 26 నా సంగారెడ్డి కి గౌ శ్రీ మందకృష్ణ మాదిగ గారు రాకవెల దప్పులతో బారీ ర్యాలీని,.సన్నాహక సభ ను విజయవంతం చేయండి ,మైసగళ్ళ బుచ్చేంద్ర మాదిగ జిల్లా అధ్యక్షులు సంగారెడ్డి.అంబేద్కర్ విగ్రహం నుండీ బైపాస్ లో గల అంబేద్కర్ భవన్ వరకు దప్పుల మహా ప్రదర్శన ను విజయవంతం చేయండి ,అబ్రహం మాదిగ జిల్లా అధ్యక్షులు సంగారెడ్డి.రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రేపు 26 నా సంగారెడ్డి కి మందకృష్ణ మాదిగ సంగారెడ్డి జిల్లా సన్నాహక సభ మరియు,వెల దప్పులతో బారీ ర్యాలీ వస్తున్న సందర్భంగా మాదిగ విద్యార్థులు, యువకులు, మహిళలు, మేదావులు, దప్పు కళాకారులు, కవులు రచయితలు మాదిగ సమాజం, మాదిగ ఉప కులాలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు..ఈ కార్యక్రమంలో:పెద్ద గీత మాదిగ రాష్ట్ర నాయకురాలు సడాకుల కృష్ణ మాదిగ సినియర్ నాయకులు గంగేరి శ్రీనివాస్ మాదిగ సినియర్ నాయకులు ముక్కగల్ల కవిత మాదిగ జిల్లా అధ్యక్షురాలు దేవులపల్లి మహేష్ మాదిగ జిల్లా అధ్యక్షులు కశిపూరం ఆంజనేయులు మాదిగ జిల్లా ఉపాధ్యక్షులు పెద్దపూరం కృష్ణ మాదిగ కంది మండల అధ్యక్షులు డప్పు సత్యం మాదిగ సినియర్నాయకులుపాల్గొన్నారు.సామాజికఉద్యమానమాస్కారలతో. మైసగళ్ళ బుచ్చేంద్ర మాదిగ జిల్లా అధ్యక్షులు సంగారెడ్డి.

## మంత్రి ఉత్తమ్ సహకారంతో సీసీ రోడ్డు నిర్మాణం



**- ఉత్తమ్ తోనే గ్రామాల అభివృద్ధి**
**- కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు షేక్ కరీం**

తెలంగాణ పత్రిక హుజూర్ నగర్ నియోజక ఇన్చార్జి జనవరి 25 తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల మరియు పౌరసరఫరాల శాఖ మాత్యులు నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో పెదవీడు గ్రామంలో శనివారం 10 లక్షల రూపాయల ఎంజిఎన్ఆర్ఇజిఎస్ ఫండ్స్ లో భాగంగా సి సి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగిందని మంత్రి ఉత్తమ్ తోనే గ్రామాల అభివృద్ధి జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు షేక్ కరీమ్ అన్నారు. మాట్లాడుతూ మంత్రి సహకారంతో పెదవీడు గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయని రానున్న రోజుల్లో మరిన్ని నిధులను తీసుకొచ్చి పెదవీడు గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. గ్రామ ప్రజలు ఈ విషయంలో హర్షాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మొగిలి మట్టపల్లి యాదవ్, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బూర సోమురలు గౌడ్, మాజీ సింగిల్ విండో డైరెక్టర్ గాయం ఆదిరెడ్డి, మాజీ మండల యూత్ అధ్యక్షులు తెల్లభాటి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మల్ రెడ్డి ఆదినారాయణ రెడ్డి, కాసీం రజ్వీ, సామల వెంకటేశ్వర రెడ్డి, మల్ రెడ్డి కోటిరెడ్డి, గ్రామ మైనార్టీ అధ్యక్షులు సయ్యద్, అమరవరపు వెంకటి, మండల యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి చిలక లోకేష్ మాజీ వార్డు సభ్యులు రెడపంగు నాగరాజు, సయ్యద్ ఉస్మాన్ సయ్యద్ నబీ, మాజీ వార్డు సభ్యులు కట్టేటి నరసింహ, ఘని,హమీద్, సయ్యద్ రషీద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన గ్రామ సభలలో గతంలో లబ్ధి పొందిన వారినే, లబ్ధికి అర్హులుగా గుర్తించిన అధికారులు

**-లోప బహిష్ఠంగా సమగ్ర ఇంటి కుటుంబ సర్వే**

మహబూబాబాద్ జిల్లా ఎం సి పి ఐ యు. సహాయ కార్యదర్శి నూకల ఉపేందర్ యాదవ్పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- జనవరి 25. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో, ఈనెల 21 నుంచి 24 తేదీ వరకు జరిగిన, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు. నాలుగు ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఎంపిక జాబితాల గురించి, మహబూబాబాద్ జిల్లా ఎంసిపిఐ యు. సహాయ కార్యదర్శి నూకల ఉపేందర్ యాదవ్ మాట్లాడుతూ.. అధికారులు రూపొందించిన సంక్షేమ పథకాల అర్హుల జాబితాను తప్పులతడకగా ప్రజలు అభివర్ణించినారని, అధికారులు సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పారదర్శకంగా చేయలేదని, ప్రతి గ్రామ పంచాయతీలలోని ప్రజాపాలన గ్రామసభలలో, అనేక ఆందోళన కార్యక్రమాలు చేపట్టారని అన్నారు. అనర్హులను, ప్రభుత్వ ఉద్యోగుల ను, ప్రభుత్వ రిటైర్ ఉద్యోగులను, రెండు మూడు స్లాబులు, అంతస్తులు సైతం కలిగిన వారిని, ఇందిరమ్మ ఇండ్ల అర్హుల ఎంపిక జాబితాలో నమోదు చేయడం హాస్యాస్పదం అని అన్నారు. ఇలాంటి వారి పేర్లను అర్హుల జాబితా నుండి తక్షణమే తొలగించాలని హెచ్చరించారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి, ఉపాధి హామీ పనికి హాజరైన నిరుపేదలను కాదని, పదుల ఎకరాలలో భూములు ఉన్న, గూడూరు మండలం ఏజెన్సీ కావడం వల్ల, రెవెన్యూ ధరణిలో, దస్తావేజులలో నమోదు కాకపోవడంతో, కొంతమంది ఉపాధి హామీ పనికి హాజరుకాకున్నా, ఇరు పార్టీలకు సంబంధించిన రాజకీయ నాయకుల ఒత్తిడి మేరకు, వారికి అధికారులకు ఉన్న సన్నిహిత సత్సంబంధాలతో, ఎక్కువ శాతం ఆర్థికంగా స్థిరపడ్డ వారినే ఎంపిక చేసినట్లుగా సుస్పష్టంగా కనపడుతుందని విమర్శించారు. దీని వలన నిజమైన లబ్ధిదారులకు అన్యాయం జరిగిందనే ఆవేదనను వ్యక్తం చేశారు. గ్రామ సభలు పెట్టి, లబ్ధిదారుల అర్హుల జాబితాను చదివి, ఎంపిక చేసే కార్యక్రమంలో అనేక గ్రామాలలో అధికారులకు, ప్రజలకు వాదోపవాదాలు జరిగిన సంఘటనలు చాలా ఉన్నాయని, ప్రభుత్వ అధికారులు తక్షణమే స్పందించి, నిజమైన లబ్ధిదారులను గుర్తించి, పారదర్శకంగా మళ్లీ రీ సర్వే చేసి, పేద ప్రజలకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. గూడూరు గ్రామ పంచాయతీ



పరిధిలో, సుమారు 7000 మంది జనాభా కలిగి ఉన్న కేవలం 560 మందికే ఇండ్లు మంజూరు అర్హుల జాబితాలో చోటు కల్పించడంతో ప్రజలు విస్మహానికి గురైనారని అన్నారు. అవి ఏ మూలకు సరిపోవని, ప్రభుత్వ అధికారులు, అధికార పార్టీ నాయకులు గూడూరు మేజర్ గ్రామపంచాయతీ కి, అదనంగా మరో 500 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయించి, ఇక్కడి ప్రజలకు న్యాయం చేయాలని, ఎం సి పి ఐ యు మహబూబాద్ జిల్లా సహాయ కార్యదర్శి నూకల ఉపేందర్ యాదవ్ డిమాండ్ చేశారు.

# జిల్లాలో టాస్క్ శిక్షణ కేంద్రం...

**-ఏర్పాటు చేయడం గొప్ప వరం.**
**-మంత్రి సీతక్క**

ఏటూరునాగారం(ములుగు) జనవరి25 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు పొందేందుకు ప్రతిభ పరిజ్ఞానం అభివృద్ధి చేసుకోవడానికి జిల్లాలో టాస్క్ సెంటర్ ఏర్పాటు చేయడం గొప్ప వరంగా ఉందని, కష్టంలో వచ్చిన విజయం జీవితాంతం సంతోషాన్నిస్తుందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలో జిల్లాలోని నిరుద్యోగ యువతి యువకులకు ప్రతిభ, పరిజ్ఞానం పెంపొందించుకోవడం కోసం ఏర్పాటు చేసిన టాస్క్ సెంటర్ ను కలెక్టర్ దివాకర్ టి.ఎస్., గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతో కలిసి మంత్రి సీతక్క ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ టాస్క్ సెంటర్ ఏర్పాటు చేయడం వలన మారుమూల ప్రాంతాలలోని యువతి, యువకులకు ఎంతగానో దోహదపడుతుందని, ప్రతిభా పరిజ్ఞానం లేకపోతే ఉన్నత చదువులు చదివిన లాభం ఉండదని అన్నారు. శిక్షణ పొందే క్రమంలో కొంత కష్టంగా ఉన్నప్పటికీ శిక్షణ పొందిన వారు ఉద్యోగ అవకాశాలు పొందుతారని, కష్టపడి చదివిన వారికే విజయం దరి చేరుతుందని అన్నారు. నేటి కాలంలో కంప్యూటర్ పరిజ్ఞానం అనేది మామూలుగామారిపోయిందని, ఐటీ రంగం పోయి ఆర్టిఫిషియల్ ఇంటిలెన్స్ యుగం వచ్చిందని అన్నారు. ప్రతి ఒక్కరికి కమ్యూనికేషన్ స్కిల్ కచ్చితంగా ఉండాలని, ఎలాంటి అవకాశాలు వచ్చిన నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మానవుడు సంఘజీవి అని కొందరు ఒంటరిగా ఉండడానికి ఇష్టపడతారని అన్నారు. దేశంలో ఇతర దేశాలలో ఇక్కడ పని చేసిన పరిజ్ఞానం అనేది ముఖ్యమని, మారుతున్న పరిస్థితులను తట్టుకునే విధంగా ఎదగాలని అన్నారు. యువతి యువకులు తల్లిదండ్రులకు భారం కాకుండా ఒక లక్ష్యంతో ముందుకు సాగాలని, శిక్షణలో పొందిన ప్రతిభ, పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

విద్యార్థులు ప్రస్తుత సమయంలో ప్రజలకు అవసరము కానున్న విద్యను అభ్యసించాలని, ప్రతిభ పరిజ్ఞానంతో ఏదైనా సాధించవచ్చు అని ఆమె అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తాను చిన్నప్పటినుండి కష్టపడి చదివిన పరిస్థితులను యువతకు వివరించారు. ఒక కుటుంబం బాగుపడాలంటే ఒకరికి ఉద్యోగం



ఉండాలని, ప్రైవేట్, ప్రభుత్వ ఉద్యోగమైన వచ్చిన అవకాశాన్ని వదల వద్దని సూచించారు. ఇటీవల జిల్లాలో నిర్వహించిన మెగా జాబ్ మేళాలో 1200 మంది నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీకాంత్ సిన్హా, సీఈవో టాస్క్, సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి, సీవోఓ టాస్క్ ఇ.సవీన్‌రెడ్డి, సెంటర్ హెడ్ ఎం.సుధీర్, క్లస్టర్ మేనేజర్,ఎం. రామకృష్ణ, రిలేషన్ షిప్ మేనేజర్, కె.మురళీకృష్ణ, సెంటర్ మేనేజర్, సంబంధిత అధికారులు, యువత, తదితరులుపాల్గొన్నారు.

# రోడ్డు భద్రత నియమావాలిని ప్రతి ఒక్కరు పాటించాలి

**-మంత్రి సీతక్క**

ఏటూరునాగారం(ములుగు) జనవరి25 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:రోడ్డు భద్రత నియమావళిని ప్రతి ఒక్కరూ పాటిస్తూ ప్రమాదాలకు చోటు ఇవ్వద్దని, మన జీవితానికి మనమే భద్రత అని గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు.శనివారం ఉదయం జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల కార్యక్రమంలో భాగంగా 3 కిమి రన్నింగ్ పోటీలు సాధన స్కూల్ నుండి ములుగు బస్టాండ్ యూటర్న్ నుండి సాధన స్కూల్ వరకు నిర్వహించారు. జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పో రిక బలరాం నాయక్, జిల్లా కలెక్టర్ దివాకర టీ.ఎస్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోతు రవిచందర్, జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రెసిడెంట్ పైడాకుల అశోక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ నాణ్యమైన ఆహారాన్ని తీసుకుంటూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యకరంగా ఉండాలని, సహజ సిద్ధమైన కూరగాయలను తీసుకోవాలని అన్నారు. తప్పులు చేస్తూ ఎదుటి వారి ప్రాణాలను తీసి హక్కు ఎవరికీ లేదని, ప్రతి ఒక్కరూ క్రమశిక్షణ నియంత్రణ అలవర్చుకోవాలని సూచించారు. నేడు అధిక సంఖ్యలో రోడ్డు ప్రమాదాలు తప్పు దారులలో వాహనాలను నడపటం, అధిక వేగం, హెల్మెంట్ ధరించకపోవడం, మద్యం సేవించి వాహనాలను నడపడం వలన



ప్రమాదాలు చోటుచేసుకుని ఎంతో విలువైన ప్రాణాలను కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో గత సంవత్సరం నాలుగు లక్షల 70 వేల రోడ్డు ప్రమాదాలు జరగగా లక్ష 73 వేల మంది ప్రాణాలు కోల్పోయారని, మన జిల్లాలో 45 మంది మృత్యువాత పడ్డారని అన్నారు. రోడ్డు భద్రత నియమావళి పై మండలాల వారీగా అవగాహన సదస్సులు నిర్వహించాలని సూచించారు. 20 సంవత్సరాలు నిండిన యువతి, యువకులకు మాత్రమే తల్లిదండ్రులు వాహనాలు ఇప్పించాలని, తినే తిండి పీల్చే గాలి స్వచ్ఛంగా ఉంటేనే ఆరోగ్యకరంగా ఉంటారని అన్నారు. ఆరోగ్యాన్ని కాపాడే కషాయాన్నిసైతంతీసుకోవచ్చని, ఆరోగ్యకరంగా ఉండేందుకు ప్రతి ఒక్కరూ వ్యాయామం చేయాలని అన్నారు. నేటి రోజులలో రోడ్డుపై లభించే తినుబండారాలను విచ్చల విడిగా తినడం వలన చిన్నపిల్లలకు సైతం గుండె జబ్బులు క్యాన్సర్ లాంటి వ్యాధులు వస్తున్నాయని, ప్రతి ఒక్కరు తమ ఇంటి పరిసరాలలో సహజసిద్ధమైన కూరగాయలను సాగు చేయాలని అన్నారు. రానున్న రోజులలో



జిల్లాలో ఎలాంటి రోడ్డు ప్రమాదాలు జరగకుండా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా ఎంపీ బలరాం నాయక్ మాట్లాడుతూ ములుగు జిల్లా గిరిజన ప్రాంతంతో కూడి ఉందని, రోడ్డు భద్రత నియమావళిని పూర్తిగా అవగాహన చేసుకున్న అనంతరమే వాహనాలు నడపాలని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లో మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, రోడ్డు భద్రతా నియమావళిని పాటించాలని అన్నారు. జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. మాట్లాడుతూ తాను కళాశాల లో విద్యను అభ్యసిస్తున్న సమయంలో రోడ్డు నియమావళిని పూర్తిస్థాయిలో అవగాహన చేసుకున్నానని, ప్రతి ఒక్కరి జీవితం ఎంతో విలువైనదని అన్నారు. జీవితం పోతే తిరిగి రాదని, రోడ్డు ప్రమాదాలలో విలువైన ప్రాణాన్ని తీసుకోవద్దని వికలాంగులుగా మారవద్దని అన్నారు.ఈ కార్యక్రమంలో పోలీసు శాఖ అధికారులు, సిబ్బంది, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు, యువతి యువకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో రౌడీ షీటర్స్, హిస్టరీ షీటర్స్, సస్పెక్ట్స్ లపై నిరంతర పర్యవేక్షణ...

**- ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు.**
**- పాత నేరస్తులు సత్ప్రవర్తనతో జీవితాలను సరిదిద్దుకోవాలి: ఎస్పీ అఖిల్ మహాజన్.**

సిరిసిల్ల, జనవరి 25,(తెలంగాణ పత్రిక)రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్లో సిరిసిల్ల సబ్ డివిజన్ పరిధిలోని వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలోని వివిధ రకాల నేరాల్లో నిందితులుగా ఉండి రౌడీ షీట్లు,హిస్టరీ షీట్లు , సస్పెక్ట్స్ గా ఉన్న వారికి కౌన్సిలింగ్ కార్యక్రమం నిర్వహించి సత్ప్రవర్తనతో జీవితాలను సరిదిద్దుకోవాలే తప్ప తరచు ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ హెచ్చటించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ వివిధ పోలీస్ స్టేషన్లలో నేరాల్లో నిందితులుగా ఉండి షీట్లు తెరువబడిన నేరచరితులు విధిగా పోలీసు వారు తెలిపిన సమయాల్లో పోలీస్ స్టేషన్ హాజరు కావాలని లేని పక్షంలో వారిని బైండోవర్ చేయడం జరుగుతుందని అన్నారు. రౌడీ,హిస్టరీ షీట్స్ ఉన్నవారిపై నిరంతరం పర్యవేక్షణ ఉంటుందని, ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ చట్టవ్యతిరేక కార్యకలాపాలకు




పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.నేరాలకు దూరంగా ఉండటంతో పాటు సత్ప్రవర్తనతో మెదులుతున్న వారిని గుర్తించి వారిపై ఉన్న షీట్స్ ను తొలగించడం జరుగుతుందని వివరించారు. రౌడీ, హిస్టరీ అనుమానాస్పద,అల్లర్లు లో ప్రమేయం ఉన్నవారిని ప్రతి నెల పోలీస్ స్టేషన్ కు పిలిపించి వివరాలు సేకరిస్తున్నామని తెలిపారు.అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై ఉక్కుపాదం మోపడం జరుగుతుందని శాంతియుత వాతావరణానికి భంగం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సి.ఐ లు కృష్ణ, మొగిలి, శ్రీనివాస్, రామ్మోహన్, శ్రీకాంత్,రమాకాంత్, గణేష్, శ్రీకాంత్, సిబ్బంది పాల్గొన్నారు...

## ఉర్దూ పాఠశాల నిర్మాణానికి భూమిపూజ..



నిజామాబాద్ ( తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 25:నగరంలోని నిజాంకాలనీలో ఉర్దూమీడియం స్కూల్ భవన నిర్మాణానికి శనివారం నుడా ఛైర్మన్? కేశ వేణు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాఠశాల నిర్మాణానికి ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ సహకారంతో రూ.25 లక్షల నిధులు మంజూరయ్యాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో 15వ డివిజన్ కార్పొరేటర్ లావణ్య, సీనియర్? నాయకులు నరాల రత్నాకర్, వెంకటేష్, ప్రీతం తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ముదిరాజ్ సంఘ సభ్యులు





చందుర్తి మండలం. తెలంగాణ పత్రిక. జనవరి 25.చందుర్తి మండలం రామన్న పేట గ్రామంలో సిరిసిల్ల దేవయ్య మరియు, మరిగడ్డ గ్రామం లో బోండ్ల నర్సయ్య అనారోగ్యం తో మరణించారు.విషయం తెలుసుకున్న చందుర్తి ముదిరాజ్ సంఘం అధ్యక్షులు, తుపాకుల రవి ఉపాధ్యక్షులు జంగిలి సురేష్ సిరిసిల్ల దేవయ్య, బోండ్ల నర్సయ్య, కుటుంబాలను శనివారం పరామర్శించారు.ఈ సందర్భంగా చందుర్తి ముదిరాజ్ మండల అధ్యక్షులు తుపాకుల రవి మాట్లాడుతూ, దేవయ్య, నర్సయ్య కుటుంబాలకు చందుర్తి మండలం ముదిరాజ్ సంఘం తరుపున ప్రగాఢ సానుభూతి తెలుపుతూ, వారి కుటుంబ సభ్యులుకి 50 కిలోల రైస్ బ్యాగ్ మరియు,ఐదు లీటర్ల నూనె అందజేశామని తెలిపారు. ఈ కార్యక్రమం లో చందుర్తి ముదిరాజ్ సంఘ అధ్యక్షులు తుపాకుల రవి, ఉపాధ్యక్షులు జంగిలి సురేష్, ప్రధాన కార్యదర్శి జీడీ వెంకటేష్, సభ్యులు మట్కాం దేవయ్య, కొలకాని తిరుపతి, రేగుల బాబు, పిట్టల శంకరాయ్య, కోరుట్ల లక్ష్మి రాజం, చక్రాల మల్లయ్య, కొలకాని నగేష్,కర్ర రాములు,ఏరిని రాజు, మామిండ్ల రాములు, తుపాకుల వెంకటి, బొడ్డు శ్రీనివాస్, వంకాయల దేవయ్య పాల్గొన్నారు.

## కవి కళాకారుడు మాన్యపు బుజేందర్ కు ఘన సన్మానం

పాలకుర్తి జనవరి 25((తెలంగాణ పత్రిక): హైదరాబాదులోని రవీంద్ర భారతిలో అఖిల భారతీయ పద్మశాలి సంక్షేమ సంఘం వారు నిర్వహించిన కవి సమ్మేళనంలో వారు ఇచ్చిన చేనేత కళా వెలుగులుఅనే అంశంపై భుజేందర్ చేనేత కలను కాపాడుకుందాం! అనే శీర్షికతో కవితా చదవగా పలువురు అఖిల భారతీయ పద్మశాలి సంక్షేమ సంఘం ప్రతినిధులు భుజే%శీ%దర్ ను ఘనంగా సన్మానించి సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అఖిల భారతీయ పద్మశాలి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు తుమ్మ సత్యనారాయణ, అమృత్ కుమార్ జైన్, జేబీ రాజు, బి. మధుసూదన్, సరోజినీ దేవి, విభా భారతి,సి సంజయ్, సురేపల్లి రవికుమార్, వడ్డేపల్లి విజయలక్ష్మి, తదితరులు భుజందర్ ను సన్మానించిన వారిలో ఉన్నారు.

## వసంత పంచమి ఉత్సవాలకి నిర్మల్ జిల్లా పోలీసుల కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు

నిర్మల్ జిల్లా ప్రతినిధి–తెలంగాణ పత్రిక–జనవరి 25:– బాసర జ్ఞాన సరస్వతీ దేవస్థానంలో జరగబోయే వసంత పంచమి ఉత్సవాల భద్రత మీద సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల మాట్లాడుతూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భైంసా ఎస్పి అవినాష్, ముధోల్ సీఐ మల్లేష్ ఎస్సై గణేష్ లతో కలిసి బాసర ఆలయాన్ని సందర్శించి స్థానిక పోలీసులకు తగు సూచనలు చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్మల్ జిల్లా పోలీస్ తరపున ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని భక్తులు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా అమ్మవారి జన్మదినం "వసంత పంచమి" సందర్భంగా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని రెవెన్యూ పోలీస్ పంచాయతీ సిబ్బంది అధికారుల సమన్వయంతో భక్తులు పోలీస్ శాఖకు సహకరించాలని ఎస్పీ జానకి షర్మిల తెలిపారు.



# ప్రతి వ్యక్తికి లైఫ్ ఇన్సూరెన్స్ తప్పనిసరి

### కొత్తగూడెం డిఎస్పి అబ్దుల్ రెహమాన్.

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి జనవరి 25 (తెలంగాణ పత్రిక):కొత్తగూడెం : భారతదేశంలో 2047 సంవత్సరం వరకు ప్రతి వ్యక్తికి లైఫ్ ఇన్సూరెన్స్ ఉండాలన్నదే లక్ష్యంగా పెట్టుకున్న ఐ ఆర్ డి ఏ (సెంట్రల్ గవర్నమెంట్ సంస్థ) కి సపోర్ట్ గా టాటా ఏ ఐ ఏ లైఫ్ ఇన్సూరెన్స్ మేము సైతం అన్నట్టు సంకల్ప యాత్రను శనివారం నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా హెడ్ క్వార్టర్లో వంద మందితో బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిఎస్పి అబ్దుల్ రహమాన్ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. లైఫ్ ఇన్సూరెన్స్ యొక్క అవశ్యకతను స్లొగన్స్ ఇస్తూ బైకు ర్యాలీ నిర్వహించడం జరిగింది.154 సంవత్సరాల అపార అనుభవం కలిగిన 150 రకాల వ్యాపారాలను నిర్వహిస్తున్న టాటా ఏ ఐ ఏ లైఫ్ ఇన్సూరెన్స్ నమ్మకమైన బ్రాండ్ అని అన్నారు. ప్రతి వ్యక్తి తాను సంపాదించిన సొమ్ములో లైఫ్ ఇన్సూరెన్స్ లో కొంత దాచుకోవాలని దాని ద్వారా కుటుంబానికి భద్రతతో



పాటు భవిష్యత్తు అవసరాలకు ఉపయోగపడుతుందన్నారు. జీవిత బీమా ఉన్నవారు ధీమాతో ఉండవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో టాటా ఏ ఐ ఏ డిప్యూటీ డైరెక్టర్ వేముల వినోద్ కుమార్, కొత్తగూడెం బ్రాంచ్ రాహుల్, లీడర్లు కొచ్చర్ల కమల రాణి, నాగేంద్రారెడ్డి, మహబూబ్ పాషా, శివప్రసాద్, లోకేష్ ,వెంకన్న, వీరన్న, వీరభద్రం, నరెడ్ల సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా ప్రజలు స్వచ్ఛందంగా ఓటు హక్కు వినియోగించుకోవాలి: యస్.బి డిఎస్పీ రమేష్



తెలంగాణ పత్రిక,నల్లగొండ జనవరి 25: జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ సూచనలతో యస్.బి డీఎస్పీ రమేష్ అధ్వర్యంలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరుడు ఓటు నమోదు చేసుకొని ప్రతి ఒక్కరు స్వేచ్ఛాయుత వాతావరణంలో నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని మన దేశ ప్రజాస్వామ్యంపై విశ్వాసంతో ,ప్రజాస్వామ్య సాంప్రదాయాలను,స్వేచ్ఛాయుత,నిష్పక్షపాత, ప్రశాంత ఎన్నికల ప్రాభవాన్ని నిలబెడతామని, మతం, జాతి, కులం, వర్గం,భాష లేదాఎటువంటి ఒత్తిడులకు ప్రభావితం కాకుండా ప్రతి ఎన్నికలో నిర్భయంగా ఓటు వేస్తామని సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏ.ఆర్ డిఎస్పీ శ్రీనివాసులు, ఏ.ఓ శ్రీనివాస్, ఆర్.ఐలు సూరప్ప నాయుడు,సంతోష్, శ్రీనివాస్,సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా 15వ "జాతీయ ఓటర్ల దినోత్సవం".

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి జనవరి 25(తెలంగాణ పత్రిక)కొత్తగూడెం: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం సింగరేణి కార్మిక ప్రాంతం రామవరం పట్టణంలోని మాదిగ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సంఘం జిల్లా అధ్యక్షుడు కొయ్యడ వెంకన్న అధ్యక్షత 15వ "జాతీయ ఓటర్ల దినోత్సవం" నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ జాతీయ ఫెలోషిప్ అవార్డు గ్రహీత బరిగెల భూపేష్ మాట్లాడుతూ జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహించడం యావత్ దేశ పౌరుల బాధ్యతని ఆనాడు భారత రాజ్యాంగంలో అంబేద్కర్ ఆర్టికల్ 326 పొందుపరిచి 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరుడు కి ఓటు హక్కు ఉండాలని ఎంతో తపించి రచించారని,ప్రజాస్వామ్యంలో ప్రతి పౌరుడు మంచి నాయకున్ని ఎన్నుకొని తద్వారా అభివృద్ధికి బాటలు వేయాలని అన్నారు. 1950 జనవరి 25న భారత ఎన్నికల కమిషన్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా 2011, జనవరి 25 నుండి ప్రతి సంవత్సరం జాతీయ ఓటర్ల దినోత్సవం



నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాదిగ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి సామర్ల సమ్మయ్య, జిల్లా నాయకులు డప్పు కుమార్, కొత్తూరు మదనయ్య, మాటేటి అంజయ్య, ఆవునూరి సంజీవరావు, ఇండిగపల్లి శంకర్, మద్దికుంట గణేష్, కే. వాసు, అన్నవరం, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష

గణతంత్ర దినోత్సవ శుభదినం జనవరి 26న ప్రజా ప్రభుత్వ ప్రతిష్టాత్మక పథకాలైన రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లకు శ్రీకారం చుట్టనున్న నేపథ్యంలో అర్హులైన ప్రతి లబ్దిదారుడికి పథకం అందేలా కార్యాచరణ ఉండాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి గారు అధికారులను ఆదేశించారు. నాలుగు ప్రతిష్టాత్మక సంక్షేమ పథకాలను లాంఛనంగా ప్రారంభిస్తున్న అంశంపై అందుబాటులో ఉన్న మంత్రులు, ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క గారు, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు, తుమ్మల నాగేశ్వరరావు గారు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి గారు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. సీఎం గారితో సమీక్షా సమావేశం తర్వాత మంత్రులు మీడియాకు ముఖ్యాంశాలు వెల్లడించారు. జనవరి 26న రాష్ట్రంలోని ప్రతి మండలంలో ఒక గ్రామంలో నూటికి నూరు శాతం



అమలు చేయడం ద్వారా రైతు భరోసా, ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు, కొత్త రేషన్ కార్డుల పంపిణీని లాంఛనంగా ప్రారంభిస్తారు. కొత్తగా లక్షల్లో దరఖాస్తులు వచ్చినందున జనవరి 26 నుంచి మార్చి వరకు లబ్ధిదారుల గుర్తింపు ప్రక్రియ నిరంతరం కొనసాగుతుంది..

## ఐలయ్య మృతి పట్ల ఎమ్మెల్యే కూనంనేని సంతాపం. నివాళులర్పించిన సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా.



భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి జనవరి 25(తెలంగాణ పత్రిక)కొత్తగూడెం : సిపిఎం సీనియర్ నాయకులు, మాజీ రాష్ట్ర నాయకులు, సుజాతనగర్ మండలానికి చెందిన కాసాని ఐలయ్య మృతిపట్ల సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు సంతాపాన్ని ప్రకటించారు, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. కార్యకర్తల సందర్శనార్థం సిపిఎం జిల్లా కార్యాలయంలో ఉంచిన ఐలయ్య మృతదేహాన్ని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాసాని ఐలయ్య నిబద్ధతగల కమ్యూనిస్టు నేత అని, కొత్తగూడెం ప్రాంతంలో అనేక ప్రజా ఉద్యమాలు నిర్మించారని, ప్రజలను పోరాటాలవైపు నడిపించారన్నారు. అయన మృతి ప్రజా ఉద్యమాలకు తీరని లోటని, అయన ఆశయాల సాధనకోసం నేటితరం కమ్యూనిస్టులు కృషి చేయాలన్నారు. నేడు ఉదయం సుజాతనగర్ లో 10 గంటలకు సంతాప సభ 11 గంటలకు అంత్యక్రియలు జరుగుతాయని తెలిపారు. ఐలయ్యకు సంతాపం తెలిపిన వారిలో సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు, సిపిఐ జిల్లా నాయకులు వాసిరెడ్డి మురళి, బరిగెల సంపూర్ణ, భూక్య దస్రు, కె.హనుమంతు,భాగం ఉమామహేశ్వరరావు, రామనాథం, సిపిఎం జిల్లా నాయకులు లిక్కి బాలరాజు, భూక్య రమేష్, రమేష్ కుమార్ మక్కాడ్, జనుముల నగేష్ తదితరులు ఉన్నారు.

## గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ 13వ వార్డులో సిసి రోడ్డుకు శంకుస్థాపన

గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 25, (తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డులో సిసి రోడ్డు శంకుస్థాపన చేసిన డిసిసి అధ్యక్షుడు నర్సారెడ్డి, మార్కెట్ చైర్మన్ నరేందర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ గాడి పల్లి భాస్కర్, మార్కెట్ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్. ఈ సందర్భంగా నర్సారెడ్డి, గాడిపల్లి భాస్కర్ మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలలో గజ్వేల్ పట్టణంలో చేసింది ఏం లేదని అని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత రెండు కోట్ల రూపాయలు గజ్వేల్ మున్సిపాలిటీలోని 20 వార్డులకు సాంక్షన్ చేయడం జరిగిందని సిసి రోడ్ల నిమిత్తం ప్రతి వార్డుకు 10 లక్షల రూపాయలతో సి సి రోడ్డు నిర్మించేందుకు టెండర్లు అయ్యాయని కాబట్టి వచ్చే మున్సిపల్ ఎలక్షన్ లలో కాంగ్రెస్ పార్టీని గెలిపించి గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ అభివృద్ధికి తోడ్పడాలని ప్రజలందరూ కూడా కాంగ్రెస్ పార్టీని గెలిపించి పట్టణంలో ఉన్న వివిధ వార్డులలో సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రజలందరూ ఆశీర్వదించాలని పట్టణంలోని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇస్తామని అన్నారు. బిఆర్ఎస్ ముఖ్యమంత్రిగా మన ఎమ్మెల్యేగా మూడుసార్లు గెలిపిస్తే చేసింది



ఏమి లేదని కేవలం రోడ్లు భవనాలు తప్ప గజ్వేల్ పట్టణంలో అభివృద్ధి శూన్యం అని తెలిపారు. రోడ్డు విస్తరణలో భాగంగా పోయిన పేదలకు ఇల్లు ఇస్తామని అప్పటి ప్రభుత్వం వాగ్దానాలు చేసిన ఇప్పటివరకు ఏ ఒక్కరికి కూడా ఇల్లు ఇవ్వడం జరగలేదని రోడ్డు విస్తరణలో ఇల్లు కోల్పోయిన వారికి ఇంద్రమ్మ ఇల్లు కచ్చితంగా మంజూరు చేసి కట్టిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కౌన్సిలర్ షహనాజ్ సమీర్, వార్డు ప్రజలు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలకు నరేంద్ర మోడీ ఫోటో ఉండాల్సిందే



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 25(తెలంగాణ పత్రిక)కేంద్ర ప్రభుత్వం ఇచ్చే ఇళ్లకు ఇందిరమ్మ పేరు పెడితే డబ్బులు ఇవ్వము, ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పేరు పెడితేనే కేంద్రం డబ్బులు ఇస్తుంది అని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు, అలాగే కేంద్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం ఆహార భద్రత కింద బియ్యం ఇచ్చేది కేంద్రమే, రేషన్ కార్డులపై కాంగ్రెస్ ఫోటోలు ముద్రిస్తే ఒప్పుకునేది లేదు, లివాటిపై కూడా నరేంద్ర మోడీ ఫోటో ఉండాల్సిందే, అని కేంద్ర మంత్రి బండి సంజయ్ స్పష్టం చేశారు

## జిల్లా కాంగ్రెస్ కమిటి ఆధ్వర్యంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు..

నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 25తేదీ :- 26-01-2025 ఆదివారం రోజున గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కార్యలయములో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి కరకమలములచే పతాక ఆవిష్కరణ జరుపబడును.కావున ఈ కార్యక్రమములో మాజీ పార్లమెంట్ సభ్యులు, శాసన సభ సభ్యులు, మాజీ శాసన సభ సభ్యులు, విధాన మండలి సభ్యులు, వివిధ కార్పొరేషన్ చైర్మన్‌లు, మాజీ డిసిసి అధ్యక్షులు, వివిధ విభాగాల అధ్యక్షులు, సీనియర్ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయగలరని మా యొక్క మనవి.కార్యక్రమ వివరలు :ఉ- 7:00 గంటలకు - గాంధీ చౌక్ఉ: 7:30 నిమిషాలకు - కాంగ్రెస్ భవన్.

## ఓటర్ అవగాహన కార్యక్రమం



నూతనకల్,జనవరి25,(తెలంగాణ పత్రిక), మండలం కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా కార్యక్రమము నిర్వహించి ఓటరు ప్రతిజ్ఞ చేసి అందరికీ ఓటు యొక్క ప్రాముఖ్యతను వివరించారు.అనంతరం విద్యార్థులకు రంగోలి మరియు వ్యాసరచన పోటీలు నిర్వహించి వారికి బహుమతులను అందిచడం జరిగింది. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్ రావు ఎంపీడీవో సునీత,ఎంఈఓ రాములు నాయక్,పోలీసు శాఖ సిబ్బంది, మరియు బిఎల్ఓస్ లు పాల్గొన్నారు

## జెడ్.పి.హెచ్.ఎస్ కు వాటర్ ప్యూరిఫైయర్



(తెలంగాణ పత్రిక)ఇనుగుర్తి జనవరి 25: మండలంలోని చిన్న ముప్పారం జడ్పీహెచ్ఎస్ కు వైటెక్ సిస్టమ్స్ ఏసియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ వారు సిఎస్ఆర్ ప్రోగ్రాం లో భాగంగా వాటర్ ప్యూరిఫైయర్ శనివారం అందజేశారు. రూ.1,40,000ల విలువచేసే సంబంధిత యంత్రాన్ని కంపెనీ ఉచితంగా బహుకరించిందని కంపెనీ బాధ్యులు తెలిపారు. కార్యక్రమంలో కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ గుండా వెంకన్న, విజయ్ దామచర్ల, మనీష్ గౌరిశెట్టి, చైతన్య బీచ్చే,డా.వెంకటేష్ యాదవ్, స్పందన యాదవ్,బి.ఎల్లయ్య ఉపసర్పంచ్, ఆది చందు, రాయిలి శేఖర్, పాఠశాల ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు, విజయ్, హరీష్, సతీష్ పాల్గొన్నారు.

## సైరన్ తాళంతో దొంగతనాలను అరికట్టవచ్చు

### గంభీరావుపేట ఎస్సై ఎల్ శ్రీకాంత్



గంభీరావుపేట తెలంగాణ పత్రిక జనవరి 25 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని కేసీఆర్ కాలనీలో శనివారం రోజున ఎస్ఐ లావుడ్య శ్రీకాంత్ సైరన్ తాళంతో దొంగతనాలకు వచ్చినవారిని సులువుగా గుర్తించ వచ్చని కాలనీ వాసులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు కాలనీవాసులకు దొంగతనాలు జరిగినప్పుడు ఏం చేయాలో అవగాహన కల్పించారు మీరు మీ మీ బంధువుల ఇళ్లకు గానీ లేదా వేరే ఇతర ప్రాంతాలకు వెళ్లేటప్పుడు సైరంతో కూడిన తాళం వేసినట్లయితే దొంగతనానికి వచ్చిన వ్యక్తులు ఆ తాళాన్ని తాకినచో భారీ శబ్దం వస్తుందని ఆ శబ్దానికి చుట్టుపక్కల వారు అప్రమత్తమై దొంగల్ని సులువుగా పట్టుకోవచ్చని తెలిపారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది కాలనీవాసులు ఉన్నారు

## కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంబించిన బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి

నిర్మల్ జిల్లా ప్రతినిధి–తెలంగాణ పత్రిక–జనవరి 25:– సారంగాపూర్ మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో కందుల కొనుగోలు కేంద్రాన్ని బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి ప్రారంబించారు.రైతులు ఈ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాంనాథ్, సత్యనారాయణ గౌడ్, మెడిసెమ్మే రాజు, రాంశంకర్ రెడ్డి, వడ్డీ రాజేందర్ రెడ్డి, నాయకులు విలాస్,మహేష్ రెడ్డి, తిరుమల చారి, నరేష్, పోతన్న, భోజన్న, మార్కెట్ కమిటీ చైర్మన్, జిల్లా మండల బీజేపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా జాతీయ ఓటరు దినోత్సవం



నిర్మల్ జిల్లా ప్రతినిధి–తెలంగాణ పత్రిక–జనవరి 25:– జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని సోన్ మండలం, సిద్దుల కుంట గ్రామ ఉన్నత పాఠశాలలో ఘనంగా జాతీయ ఓటరు దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు ఊరేగింపుతో వెళ్లి గ్రామ పంచాయతీ ఆవరణలో ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యా యులు హరీష్ రెడ్డి, ఉపాధ్యాయులు కడారి దశరథ్, చంద్రశేఖర్ రావు, టి నరెందర్ బి నరేందర్, భూమా రెడ్డి, ముర్తూజాఖాన్ విద్యార్థులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఇనుగుర్తిలో ఓటరు దినోత్సవ ర్యాలి..



(తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి జనవరి 25: జాతీయ ఓటర్ దినోత్సవం పురస్కరించుకొని మండల కేంద్రం ఇనుగుర్తిలో శనివారం ఉద్యోగులు, విద్యార్థులు ప్లకార్డులు ప్రదర్శిస్తూ ఓటు విలువపై స్లొగన్స్ చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దారు ఆకుల రాజు మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యానికి ఓటు వజ్రాయుధం లాంటిది అన్నారు.
అవినీతి రహిత అభివృద్ధి ప్రభుత్వాల ఎంపికలో ఓటు కీలకమైనదని చెప్పారు. 18 సంవత్సరాలు నిండిన వారందరూ ఓటర్లుగా నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంఈఓ జంగా రూపా రాణి, ఉపాధ్యాయులు అమ్మ యాకయ్య, పిడి ప్రణయ్, రెవెన్యూ ఉద్యోగి ఐలేష్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో అర్హులందరికి సంక్షేమ పథకాలు

### - కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధికారప్రతినిధి వరికుప్పల సుధాకర్

### - ప్రజల శ్రేయస్సే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుంది



రంగారెడ్డి జనవరి 25 (తెలంగాణ పత్రిక):–కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో అర్హులందరికి సంక్షేమ పథకాలు అందుతాయని కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధికారప్రతినిధి వరికుప్పల సుధాకర్ అన్నారు. ఈ సందర్భంగా వరికుప్పల సుధాకర్ మాట్లాడుతు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జనవరి 26 నేటి నుండి రాష్ట్ర ప్రజల శ్రేయస్సే లక్ష్యంగా ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు లాంటి గొప్ప సంక్షేమ పథకాలను తెలంగాణ రాష్ట్రము లో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సారధ్యం లో, ఇబ్రహీంపట్నం నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత కాబోయే మంత్రి వర్యులు ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి నేతృత్వంలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గములో, రంగారెడ్డి జిల్లాలో ప్రతి పేద వాడికి అర్హులైన ప్రతి ఒక్కరికి ఈ యొక్క సంక్షేమ పథకాలు అందుతాయి అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారములోకి రాగానే ఇప్పటికే రాష్ట్ర మహిళల కొరకు ఆర్టీసీ ఉచిత బస్ ప్రయాణము, పేద మహిళల కొరకు 500 రూపాయలకే వంట గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల లోపు ఉచిత కరెంట్ ఇస్తుందన్నారు.
అదేవిధంగా చరిత్రలో నిలిచిపోయేవి ధముగా రైతులకు 2 లక్షల వరకు రుణమాఫీని కూడా చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వనీదని, రైతులకు సన్న వడ్లకు 500రూ బోనస్ ఇస్తుందని రాజీవ్ ఆరోగ్య శ్రీ కింద ప్రతి పేదవాడికి 10 లక్షల రూ. వరకుకార్పొరేట్ వైద్యము ప్రభుత్వం అం ధిస్తుందని, ఉద్యోగులకుదాదాపు 60 వేల ఉద్యోగాల బర్తీ చేసింది అన్నారు. ఇందిరమ్మ ఇండ్లను ప్రతి నియోజకవర్గానికి మొదటి విడతలో 3500 ఇండ్లు చొప్పున కేటాయించగా ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఇంకో 500 ఇండ్లు ముఖ్యమంత్రితో మాట్లాడి ఇబ్రహీం పట్నం నియోజక వర్గానికి తీసుకురా వడానికి ప్రయతి స్థానని హామీ ఇవ్వడము జరిగింది అన్నారు. అర్హులందరి కీ రేషన్ కార్డులు వస్తాయ ని, అర్హులైన ప్రతీ రైతుకు రైతు భరోసా వస్తుందనీ, రైతు కూలీలకు ఇంది రమ్మ ఆత్మీయ భరోసా కింద సంవ త్సరానికి 12000 రూ. ఆ ర్ధిక సాయము చేయబో తున్నదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమము దృష్ట్య ఇంత గొప్ప పథకా లను అందిస్తున్న తరుణంలో కావాలనే ప్రతిపక్ష పార్టీలు ప్రజలను పక్కదారి పట్టించడానికి గందరగో ళాన్ని సృష్టిస్తున్నా యన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు విషయములో ఆందోళన చెందవద్దనీ, ప్రతిపక్ష పార్టీల కల్లబొల్లి మాటలు నమ్మవద్దనీ, ఇది కాంగ్రెస్ ప్రజా ఇందిరమ్మ ప్రభుత్వం పేదల పక్షాన నిలబడే ప్రభుత్వ మనీ, మాట ఇస్తే నిలబెట్టుకునే ప్రభుత్వం అని, నిన్న మొన్న గ్రామసభలలో సంక్షేమ పథకాల లిస్ట్ లలో పేర్లు రాని అర్హులైన ప్రతి ఒక్కరు మళ్లీ అధికారుల సహకారంతో గ్రామా పంచాయి తీలో లేదా ఎంపిడిఓ ఆఫీస్‌లో దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ప్రతి సంక్షేమ పథకం ప్రతి పేదవాడికి అందిచడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఈ సందర్భంగా వరికుప్పల సుధాకర్ అన్నారు.

# గణతంత్ర దినోత్సవం (నేటి నుంచి) నుంచి నాలుగు నూతన పథకాలను ప్రారంభిస్తున్నాం

### -ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి



నిర్మల్ జిల్లా ప్రతినిధి–తెలంగాణ పత్రిక–జనవరి 25: శనివారం హైదరాబాదులోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్ని జిల్లాల కలెక్టర్లతో నూతన పథకాల అమలుపై వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి శాంతికుమారి మాట్లాడుతూ, రేపటి నుంచి ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను ప్రతిష్టాత్మకంగా అమలు చేయాలన్నారు. మండలానికి ఒక గ్రామంలో ఈ పథకాలను లాంఛనంగా అమలు చేయాలన్నారు. మండల ప్రత్యేక అధికారులను ఇన్చార్జిలుగా నియమించాలన్నారు. పథకాల లబ్ధిదారుల ఎంపికై చేపట్టిన గ్రామ వార్డు సభలను విజయవంతంగా నిర్వహించినందుకు అధికారులు అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. పథకాల అమలు కార్యక్రమంలో మొదటగా ముఖ్యమంత్రి సందేశాన్ని ప్రజలు వీక్షించే విధంగా ఏర్పాటు చేయాలన్నారు. అర్హులుగా గుర్తించిన వారికి మంజూరు పత్రాలను అందివ్వాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో భాగంగా కలెక్టరేట్లోని సమావేశ మందిరం నుంచి జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, రేపటి నుంచి నూతన పథకాలను అమలు చేసేందుకై ఇప్పటికే అన్ని ఏర్పాట్లను పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. సంబంధిత అధికారులు అంతా నాలుగు నూతన పథకాల అమలు కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. అర్హులైనప్పటికీ జాబితాలో పేర్లు లేని వారి నుంచి దరఖాస్తులను స్వీకరించడం జరిగిందని, ఈ స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించి అర్హులైన వారికి కచ్చితంగా పథకాలను అమలు చేస్తామని తెలిపారు. పథకాల అమలు, దరఖాస్తుల స్వీకరణ నిరంతరంగా కొనసాగుతుందన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్ లు, ఆర్డీఓ రత్నకళ్యాణి, డిఆర్డిఓ విజయలక్ష్మి, డిఎస్ఓ కిరణ్ కుమార్, డిఎఓ అంజి ప్రసాద్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సర వార్త పత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ



కొడిమ్యాల, జనవరి 25. తెలంగాణ పత్రిక. కొడిమ్యాల మండల కేంద్రంలోని మండల పరిషత్, తహసీల్దార్ కార్యాలయాలలో ఎంపీడీఓ స్వరూప, తహసీల్దార్ రమేష్ లు వార్త తెలుగు జాతీయ దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ను శనివారం రోజున ఆవిష్కరించారు. వార్త దినపత్రిక ప్రజా సమస్యల పై ప్రత్యేక కథనాలను ప్రచురిస్తూ ప్రజలకు అవగాహన కల్పించడంలో ప్రత్యేక పాత్ర పోషిస్తుందని
తహసీల్దార్ రమేష్ అన్నారు. ఎంపీడీఓ స్వరూప మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలు ప్రజలకు చేకూరేలా అవగాహన కల్పించడంలో వార్త దినపత్రిక ముందుంటుదని అన్నారు.
ఈ కార్యక్ర మంలో ఆయా కార్యాలయాల సిబ్బంది, పాత్రికేయులు గంగమల్లయ్య, కట్టెకోల రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

### కడ్తాల్ గ్రామ సమీపంలోని జాతీయ రహదారి

# 'వై' జంక్షన్ సమస్యను పరిష్కరిస్తాము

### -కలెక్టర్ అభిలాష అభినవ్. కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి.





నిర్మల్ జిల్లా ప్రతినిధి–తెలంగాణ పత్రిక–జనవరి 25: జాతీయ రహదారి విస్తరణలో భాగంగా సోన్ మండలం కడ్తాల్ గ్రామ ప్రజలకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయని గత కొన్ని రోజులుగా గ్రామస్తులు ఆందోళన చెందుతున్న నేపథ్యంలో, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ శనివారం సాయంత్రం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో శాసనసభ్యులు ఏలేటి మహేశ్వర్ రెడ్డితో కలిసి కడ్తాల్ గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామస్తులు ఆందోళన చెందుతున్న నేపథ్యంలో, వారి సమస్యను పరిష్కరించేందుకై అధికారులందరితో ఇప్పటికే సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. ఆర్డీఓ అధ్యక్షతన సంబంధిత అధికారులందరితో కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.
ఈ కమిటీ ఆ ప్రాంతానికి వెళ్లి సమస్య పరిష్కారానికై మార్గాలను అన్వేషిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా శాసనసభ్యులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, రహదారి విస్తరణ వల్ల ఏర్పడిన సమస్యను ఖచ్చితంగా పరిష్కరిస్తామని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. సమస్య పరిష్కారం కోసం కేంద్ర మంత్రి తో మాట్లాడి నెల రోజుల్లో గ్రామస్తుల సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ విషయంపై గ్రామస్తులు ఎటువంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్, శాసనసభ్యులు గ్రామస్తుల నుంచి సమస్యల పరిష్కారానికి సూచనలను తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, కడ్తాల్ గ్రామస్తులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎమ్మెల్యే మందుల సామేల పై అనుచిత వ్యాఖ్యలు చేసిన పత్రిక ముసుకు లో ఉన్న విలేఖరి తుంగతుర్తి నియోజకవర్గ ప్రతినిధి షేక్ జానీ



తెలంగాణ పత్రిక : జనవరి 25 తుంగతుర్తి మండల కేంద్రంలో నిన్న జరిగినటువంటి గ్రామసభ కు విచ్చేసిన గౌరవ శ్రీ . శాసన సభ్యులు మందుల సామేలు ఉద్దేశం లబ్ధిదారుల నుండి ఇంకెవరైనా అప్లై చేసుకోని వారి నుండి కూడా అప్లై చేసుకోవాలన్న ఆలోచన విధానం తోటి రాష్ట్ర ప్రభుత్వము ఆరు పథకాలను అమలు చేయడంలో భాగంగా తుంగతుర్తి మండల కేంద్రంలో రైతు భరోసా, ఆత్మీయ భరోసా ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, సంబంధించినటువంటి ప్రజాపాలన కార్యక్రమం తుంగతుర్తి లో నిర్వహిస్తున్న క్రమంలో గత ప్రభుత్వంలో ఉన్నటువంటి కొంతమంది దళిత బంధువు దళారీలు ఎవరి ప్రయోజన కోసమో జరుగుతున్నటువంటి కార్యక్రమంలో వారు లీస్టు ప్రకటించమనడం లబ్ధిదారులు అప్లై చేసుకుంటున్నారు కాబట్టి 26 తర్వాత లబ్ధిదారుల లీస్ట్ ప్రకటిస్తాం. దానిని కారణంగా చూపెట్టి స్థానిక ఎమ్మెల్యే మందుల సామేలును పై అనుచిత వ్యాఖ్యలు చేయడం జరిగింది. ఒక పత్రిక ముసుకు లో ఉన్నటువంటి పత్రిక విలేఖరి తను గతంలో దేవదాయ శాఖ భూములను కబ్జా చేసి అడ్డగోలుగా అమ్ముకొన్నారు రాష్ట్ర ప్రభుత్వం 2 టర్ముల రైతు రుణమాఫీ చేయడం జరిగింది. మొన్న కూడా మూడవ విడత రుణమాఫీ చేయడం జరుగుతుంది. చిన్న చిన్న పొరపాట్లు ఉంటే చూసి వాటిని కూడా మనం సరిచేసి రుణమాఫీ ఇస్తామంటున్న క్రమంలో విలేకరు ముసుకు లొ వచ్చి జరుగుతున్న సభను అడ్డుకోవడం జరిగిందన్న తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ వయస్సు చైర్మన్ చింతకుంట్ల వెంకన్న ఈ కార్యక్రమంలో తుంగతుర్తి మండల పార్టీ అధ్యక్షులు దొంగరి గోవర్ధన్, తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న (బి ఎన్ ), మహిళా నాయకురాలు ఝాన్సీ రెడ్డి, రాష్ట్ర సోషల్ మీడియా కోఆర్డినేటర్ కొండరాజు, తుంగతుర్తి ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు తప్పెట్ల శంకర్, ఎస్సీ సెల్ మండల ఉపాధ్యక్షులు మాచర్ల అనిల్ కాస్ట్రో, తుంగతుర్తి టౌన్ అధ్యక్షులు ఉప్పల రాంబాబు, అన్నారం గ్రామ శాఖ అధ్యక్షులు ప్రవీణ్ రెడ్డి, కేశవపురం గ్రామ శాఖ అధ్యక్షులు మిర్యాల నాగయ్య, కర్వీరాల గ్రామ శాఖ అధ్యక్షులు బిక్షం, మండల ఎస్సీ సెల్ నాయకులు కలకోట్ల మల్లేష్, మంగళపల్లి నాగరాజు, మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బొంకూరి రంజిత్, మండల యూత్ కాంగ్రెస్ కార్యదర్శి కొండగడుపుల నవీన్, తుంగతుర్తి టౌన్ ఎస్సీ సెల్ అధ్యక్షులు బొంకూరి రమేష్, నాయకులు బొంకూరి నాగన్న, మల్లెపాక నాగరాజు, తూము లింగన్న, శ్రీశైలం, అక్కినపల్లి నరేష్ తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లకు ప్రణవ్ సన్మానం..



హుజురాబాద్ జనవరి 25 (తెలంగాణ పత్రిక) జమ్మికుంట మున్సిపల్ కార్పొరేటర్ల పదవీ విరమణ సందర్భంగా శనివారం వినాయక గార్డెన్లో కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గం ఇన్చార్జి ప్రణవ్ వారిని ఘనంగా సన్మానించారు. అందులో భాగంగా వైస్ చైర్మన్ దేశిని స్వప్న కోటినీ మరియు ఐదేళ్లపాటు ప్రజా శ్రేయస్సు కోసం పనిచేసిన కార్పొరేటర్లు వైస్ చైర్మన్ ను ప్రణవ్ అభినందించారు.

# బీఎస్పీ కోహెడ సెక్టార్ అధ్యక్షులుగా శీలం అంగద్ కుమార్ నియామకం



తుర్కయంజాల్ మున్సిపాలిటీ జనవరి 25 (తెలంగాణ పత్రిక):– తుర్కయంజాల్‌మున్సిపాలిటీ బహుజన్ సమాజ్ పార్టీ అధ్యక్షులు పట్నం రమేష్ కురుమ కోహెడ గ్రామానికి చెందిన శీలం అంగద్ కుమార్ నికోహెడ సెక్టార్‌అధ్యక్షులుగా ప్రకటించి శనివారం నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పట్నం రమేష్ మాట్లాడుతూ బహుజన రాజ్యాధికార సాధనలో రాబోయే మున్సిపల్ ఎన్నికలలో 24వార్డు లలో నీలి జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం మున్సిపాలిటీలో త్వరలో బూత్ కమిటీలను పూర్తి చేస్తామని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో ఉపాధ్యక్షులు లపంగి రాజు, సీనియర్ నాయకులు బూతం రమణ, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

### పదవులకే విరమణ

# ప్రజాసేవకు కాదు

### శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి




తెలంగాణ పత్రిక, మిర్యాలగూడ జనవరి 25: మిర్యాలగూడ మున్సిపల్ కౌన్సిల్ పదవీకాలం నేటితో ముగియనుండతో ఏర్పాటు చేసిన మిర్యాలగూడ కౌన్సిల్ సాధారణ సమావేశంలో పాల్గొన్న మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ కౌన్సిలర్స్ అందరికీ సన్మానం చేసి వీడ్కోలు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల తమ పదవి కాలంలో మిర్యాలగూడ పట్టణ అభివృద్ధి కోసం కృషి చేసిన మిర్యాలగూడ మున్సిపల్ కౌన్సిలర్స్ అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.
తమ పదవుల్లో మరొకరు కౌన్సిల్ బాధ్యతలు స్వీకరించేవరకు మీకు దక్కాల్సిన గౌరవం మీకు ఉంటుంది అని అన్నారు పదవులు ఉన్నా లేకున్నా పట్టణ అభివృద్ధి విషయంలో తమ సలహాలు సూచనలు ఎల్లపుడూ ఇవ్వగలరని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, కమిషనర్, కౌన్సిలర్స్ మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవం నుంచి 4 నూతన పథకాల ప్రారంభం: రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి

## ప్రతి మండలంలో ఒక గ్రామంలో 4 పథకాల ప్రారంభ కార్యక్రమం నిర్వహించాలి
## ప్రారంభించు గ్రామాలలో ముందస్తుగా సీఎం సందేశం ప్రదర్శించాలి
## నూతన పథకాల ప్రారంభ ఏర్పాట్ల పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సిఎస్






యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) జనవరి 25: జనవరి 26 గణతంత్ర దినోత్సవ నుంచి 4 నూతన పథకాల అమలు ప్రారంభం చేయడం జరుగుతుందని రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. శనివారం రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి నూతన పథకాల ప్రారంభ ఏర్పాట్ల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారాసమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన పథకాల ప్రారంభ ఏర్పాట్ల పై మాట్లాడుతూ.. గ్రామ, వార్డు సభలను సమర్థవంతంగా నిర్వహించినందుకు అధికారులకు ముందుగా అభినందనలు తెలిపారు. గణతంత్ర దినోత్సవం నుంచి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా,ఇందిరమ్మ ఇండ్ల, నూతన రేషన్ కార్డుల జారీ పథకాలను లాంఛనంగా ప్రతి మండలంలో ఒక గ్రామంలో ప్రారంభించేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు. ప్రతి మండలంలో 250 నుంచి 400 వరకు ఇండ్లు ఉన్న గ్రామాలను స్థానిక ప్రజా ప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ ఈ గ్రామాలను ఎంపిక చేయాలని అన్నారు. ప్రజా పాలన ప్రారంభించే గ్రామాల జాబితా, గ్రామాలలో 4 పథకాల లబ్ధిదారుల వివరాలను నిర్ణీత నమునాలలో పంపాలని కలెక్టర్లకు సిఎస్ తెలిపారు. జనవరి 26న ఎంపిక చేసిన గ్రామాలలో మధ్యాహ్నం ఒంటి గంటకు 4 పథకాలను అధికారికంగా ప్రారంభించాలని అన్నారు. మండల ప్రత్యేక అధికారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరగాలని, 4 పథకాలకు సంబంధించి సదురు గ్రామాల్లో అర్హులైన వారందరికీ లబ్ధి చేకూరేలా చూడాలని అన్నారు.

4 నూతన పథకాల లాంచింగ్ లో అర్హులు మాత్రమే జాబితాలో ఉండేలా అప్రమత్తంగా ఉండాలని, గ్రామ సభలలో స్వీకరించిన నూతన దరఖాస్తులను సైతం పరిశీలించి అర్హులు ఉంటే రేపటి జాబితాలో యాడ్ చేయాలని అన్నారు. నూతన రేషన్ కార్డుల జారీ ను తహసిల్దార్ బృందం,ఇందిరమ్మ ఇండ్ల జాబితాను ఎంపీడీవో బృందం, రైతు భరోసా జాబితా ను మండల వ్యవసాయ అధికారి బృందం, ఇందిరమ్మ రైతు భరోసా జాబితా ను ఏపిఓ %ఽ% నరేగా బృందం పరిశీలించి, ఆ జాబితాలో అర్హులు మాత్రమే ఉండేలా పథకాలు పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు. నూతన పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమం పండుగ వాతావరణం లో జరగాలని, 4 పథకాలకు సంబంధించి లబ్దిదారులు ప్రారంభ కార్యక్రమానికి వచ్చేలా చూడాలని, లబ్ధిదారుల వివరాలను గ్రామాలలో ప్రదర్శించాలని తెలిపారు.

ప్రారంభ కార్యక్రమానికి ప్రతి గ్రామంలో మంచి ఆడియో వీడియో ఏర్పాట్లు చేయాలని, ముందస్తుగా ముఖ్యమంత్రి గారి సందేశాన్ని ప్రతి గ్రామంలో ప్రదర్శించాలని సీఎస్ అన్నారు. 4 పథకాలకు సంబంధించిన మార్గదర్శకాలను ప్రజలకు మరో సారి వివరించాలని, ఎంపిక కాబడిన లబ్ధిదారులకు మంజూరు పత్రాలు జారీ చేయాలని,అనంతరం ప్రజా ప్రతినిధులు తమ సందేశాలు అందించాలని,లాంచ్ కార్యక్రమానికి స్థానిక ప్రజాప్రతినిధులను, ప్రభుత్వ అడ్వైజర్లు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్ లను ఆహ్వానించాలని సీఎస్ పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ హనుమంత రావు రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి, రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణారెడ్డి,మండల ప్రత్యేక అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# టి జి -ఏటిఎఫ్ 2025 కాలమానిని ఆవిష్కరణ....



వెంకటాపురం( తెలంగాణ పత్రిక)జనవరి 25: ములుగు జిల్లా నూగూర్ వెంకటాపురం మండల కేంద్రంలోనిఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ఆవరణలో భద్రాచలం నియోజకవర్గం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు చేతుల మీదుగా టిజి -ఏటిఎఫ్ 2025 కాలమానిని ఆవిష్కరరించారు. అనంతరం ఉపాధ్యాయులు సమస్యలతో కూడిన వినతిపత్రాన్నిఎమ్మెల్యేకి అందించారు

**వినతి పత్రంలో కింద తెలుపబడిన ప్రధాన అంశాలను వారి దృష్టికి తీసుకుని వెళ్లడం జరిగింది.**

1) ఏజన్సీ ప్రాంతంలోని పాఠశాలలో ఉపాధ్యాయ పోస్టులను స్థానిక ఆదివాసీ గిరిజన అభ్యర్థులతో మాత్రమే భర్తీ చేసేలా జీ ఓ నెంబర్:3 స్థానంలో మరొక జీ ఓ నీ అమలు చేసి దానికి చట్టబద్ధత కల్పించాలి.
2) ఏజన్సీ ప్రాంతంలోని ఉపాధ్యాయులు, ఉద్యోగులకు 2020 పి ఆర్ సి కమీషన్ ఏజన్సీ ప్రాంత ఏ హెచ్ ఆర్ ఏ, అలవెన్సు 2000,3 000 రూపాయలకు పెంచుతూ సిఫారసు చేసిన ఏజన్సీ అలవెన్సుకు సంభందించిన జీ ఓ ని ఏర్పాటు చేయాలని అన్నారు.
3) పెండింగ్ డిఏ లను విడుదల చేసేలా ప్రభుత్వ దృష్టికి తీసుకుని వెళ్లాలని తెలిపారు.
4) పిఆర్ సి ని వెంటనే అమలు చేసేలా చర్యలు చేపట్టాలని అన్నారు.

పై అంశాలను పరిశీలించి వారు ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ శ్రీ పీర్ల కృష్ణ బాబు,కార్యవర్గ సభ్యులు కారం సంతోష్ కుమార్, జజ్జరి నాగేశ్వరరావు,ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి బొగ్గుల లక్ష్మయ్య , జిల్లా కార్యదర్శి కట్టం రామ్మూర్తి , తెల్లం పుష్పలత , వెంకటాపురం వాజేడు మండలాల సంయుక్త అధ్యక్షులు పూనెం రమేష్ , ప్రధాన కార్యదర్శి అట్టం దామోదర్ , మండల ఉపాధ్యక్షులు ఇందిరా దేవి , మండల కోశాధికారి కారం రాంబాబు, సభ్యులు జగిడి సుజాత, బొగ్గుల శిల్ప పూనెం స్వరూప ,తుమ్మ విజయలక్ష్మి, పాయం చెల్లెమ్మ , చీమల శైలజ, తాటి వెంకటరమణ,పాయం సరిత , గొడ్డె స్వర్ణలత, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# ఉద్యోగాల పేరిట ఘరానా మోసం



**- నకిలీ ఆర్డర్ కాపీలు తయారీ ఇద్దరు నిందితులు అరెస్ట్**
**- 1,50,000 నగదు, రెండు సెల్ ఫోన్లు స్వాధీనం**
**- వివరాలు వెల్లడించిన డీఎస్పీ కే.రాజశేఖర్ రాజు**

తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ జనవరి 25: మిర్యాలగూడ టౌన్ చుట్టుపక్కల నిరుద్యోగయువత యొక్క నిస్సహాయతను ఆసరాగా చేసుకొని, నింధితులు వాళ్ళకు జాబ్స్ ఇప్పిస్తామని మోసపు మాటలు చెప్పి, వాళ్ళ మాటలు నమ్మిన భాదితుల నుండి డబ్బులు వసూలు చేసి, వాళ్ళకు జాబ్ వచ్చిందని, ఫలానా తేదిరోజున జాబ్ లో జాయిన్ కమ్మని ఫేక్ ఆర్డర్ కాపీస్ అపాయింట్ మెంట్ లెటర్స్ ఇచ్చి జాబ్స్ ఇప్పించకుండ మోసం చేసి, భాదితులు తిరిగి డబ్బులు ఇవ్వమని అడిగితే చంపుతామని బెదిరింపులు. శనివారం రోజున ఉదయం 09.30 గంటల సమయములో ఈ కేసులోని నిందితులైన నిందితులు రాసపుత్ర రాఘవేందర్ ,రియల్ ఎస్టేట్ వ్యాపారం బైర్మాన్స్ స్ట్రీట్,నంద్యాల టౌన్ ఆంధ్రప్రదేశ్ రాళ్లపల్లి శ్రీధర్ గ్రామీణ ఉద్యోగ సేవా కేంద్రం,వాసవినగర్, మిర్యాలగూడ పట్టణం విధ్యానగర్ లోని ఎస్.కె ఇంతియాజ్ రాసపుత్ర రాఘవేందర్ రాళ్లపల్లి శ్రీధర్ లు కేసు అయిన విషయం తెల్సుకొని,ఇట్టి నేరానికి సంబంధించిన ఆధారాలు డాక్యుమెంట్స్ తీసుకెళ్లడానికి శనివారం ఉదయం సుమారు పది గంటల సమయానికి మిర్యాలగూడ టౌన్, విధ్యానగర్ లోని ఇంతియాజ్ యొక్కఇంటిలోని షెట్టర్ లో 'గ్రామీణ ఉద్యోగ సేవాకేంద్రం' ఆఫీసు కు రాగా, నమ్మదగిన సమాచారం మేరకు మిర్యాలగూడ ఒకటవ టౌన్ ఎస్సై .సైదిరెడ్డి వారి సిబ్బందితో నేర స్థలమునకు వెళ్ళి వారిద్దరిని అరెస్ట్ చేశారు. రాళ్లపల్లి శ్రీధర్ నుండి రెడ్మీ స్మార్ట్ ఫోన్, ఒక లక్ష నగదు, రాసపుత్ర రాఘవేందర్ నుండి మోడల్ బ్లూ కలర్ స్మార్ట్ ఫోన్, యాభై వేలు కొన్ని రెస్యూమ్స్ లను స్వాధీన చేసుకున్నారు. ఈ కేసులో చాకచక్యంగా వ్యవహరించిన ఒకటవ టౌన్ ఇన్చార్జి ఇన్ స్పెక్టర్ నాగార్జున ఎస్సై . సైదిరెడ్డి, సిబ్బంది ని ప్రత్యేకంగా డీఎస్పీ కే.రాజశేఖర్ రాజు అభినందించారు.

# ప్రజల్లో రక్త సంబంధాలు కరవై మనీ సంబంధాలు పెరుగుతున్నాయి

## మోహర్బా ఫౌండేషన్ వ్యవస్థాపకులు మౌలానా గయసుద్దీన్ రఫీ



తెలంగాణ పత్రిక హుజూర్ నగర్ నియోజక ఇన్చార్జి జనవరి 25: ఉస్మానియా మస్జిద్లో జల్సాయే ఆమ్ (ముస్లింల సమావేశం) శనివారం హుజూర్ నగర్ లోజరిగింది ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు మెంబర్, మెహర్బా ఫౌండేషన్ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు మౌలానా గయాసుద్దీన్ రష్ది విచ్చేసి ప్రసంగిస్తూ ప్రపంచంలోని మానవులలో క్రమశిక్షణ ప్రేమ దయాగుణం పరోపకారం తల్లిదండ్రుల కుటుంబ సభ్యుల పట్ల ప్రేమ ఆప్యాయత అనురాగం కనుమరుగవుతుందని కుటుంబ వ్యవస్థ చిన్నాభిన్నమై పోయిందని దీనివలన రాబోయే తరాలకు మానవ విలువలు రక్తసంబంధాలు తెలియకుండా కేవలం మనీ సంబంధాలు మాత్రమే కలిగి ఉండి సుఖశాంతులకు ఆత్మీయులకు స్నేహితులకు కుటుంబ సభ్యులకు దూరం అవుతున్నారని అన్నారు. ఇస్లాం లో ఇలాంటి వాటికి స్థానం లేదని దైవ ప్రవక్త చివరి ప్రవక్త మొహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లం మానవ జీవితం గురించి సమాజంలో ఎలా జీవించాలో తల్లిదండ్రులతో బంధుమిత్రులతో భార్యా పిల్లలతో కుటుంబంతో ఎలా మసలుకోని గౌరవించాలో దీనులకు అభాగ్యులకు వితంతువులకు అనాధలతో ప్రేమగా ఆప్యాయంగా ఏ విధంగా ప్రవర్తించాలో ఏ విధంగా తమ చేతనైన సహాయం చేసి వారిని సంతోష పరచాలో అట్టి మంచి కోరేవారిని చేసేవారిని అల్లాహ్ తాలా ప్రతిఫలంగా ఇహ పర సౌఖ్యాలు ప్రసాదించి ఉన్నత స్థాయి లో ఉంచుతారని అన్నారు. ముఖ్యంగా చాలామంది ముస్లింలకు యువకులకు మహిళలకు ఇస్లాం మరియు ఖురాన్ బోధనల జీవిత సారాంశం గురించి పూర్తిగా తెలియకపోవటం అవగాహన లేకపోవడం వలన వారు సన్మార్గంలో పోలేకపోతున్నారని. మొబైల్ ఫోన్లు అతి వాడకం అనేక అనర్ధాలకు దారితీస్తుందని బంధుత్వాలను విడదీస్తుందని అన్నారు. ప్రతి ఒక్కరు ఇస్లాం మతం లోని అల్లాహ్ తాల గ్రంథం ఖురాన్ సూక్తులను మరియు అల్లాహ్ ప్రవక్త మహమ్మద్ సల్లల్లాహు సల్లం హదీసుల ద్వారా మానవుని పుట్టుక నుంచి చనిపోయేంతవరకు ఎలా జీవించాలో సమాజంలో ఎలా నడుచుకోవాలో వివరంగా క్షుణ్ణంగా వివరించటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మౌలానా సయ్యద్ రిజ్వాన్ మౌలానా అబ్దుల్ రహీం మౌలానా మక్ సూద్ మౌలానా అబ్దుల్ రహమాన్ ఉస్మానియా మజీద్ కమిటీ మాజీ అధ్యక్షులు షేక్ మన్సూర్ అలీ షేక్ బిక్కన్ జిల్లా వక్ఫ్ బోర్డ్ మాజీ డైరెక్టర్ షేక్ సైదా ఖాదర్ సాబ్ జాన్ సైదా ఖయ్యాం అబ్బాస్ అలీ సిరాజ్ జావిద్ అబ్దుల్ రహీం షేక్ షఫీ ఎండి బాబా సలావుద్దీన్ భాష షారుఖ్ ఆయాజ్ నాగుల్ మీరా ఖాజా జానీమియా హుజూర్ నగర్ మండలంలోని ఉలమాలు హాఫిజ్ లు ఇమామ్ లు మజీద్ కమిటీల బాధ్యులు పాల్గొన్నారు. ప్రపంచ శాంతి కొరకు ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

# ఐదేండ్ల ప్రజా సేవ సంతృప్తి నిచ్చింది

## ఆత్మీయ వీడ్కోలు సమావేశంలోచైర్మన్ గెల్లి అర్చన రవి





తెలంగాణ పత్రిక హుజూర్ నగర్ నియోజక ఇన్చార్జి జనవరి 25: ఐదేళ్ల ప్రజాసేవ నాకు సంతృప్తిని ఇచ్చిందని హుజూర్నగర్ మున్సిపల్ చైర్మన్ గెల్లీ అర్చన రవి అన్నారు. హుజూర్ నగర్ మున్సిపల్ కౌన్సిలర్లుగా ఎన్నుకోబడి ఐదేళ్లు దిగ్విజయంగా పూర్తి చేసుకుని 25 01 2025'న చివరి రోజుగా శనివారం వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో చైర్మన్ అర్చన రవి మాట్లాడుతూ ఇన్నేళ్ల అనుభవాల్నిఅనుభూతుల్ని పంచుకుంటూ ఆప్యాయతగా ఒకరికొకరు ఒక కుటుంబంగా వుంటూ,ప్రజలతో మమేకమై ప్రజలు ఇచ్చిన బాధ్యతల్ని నెరవేర్చిన గర్వంతో గడిపిన క్షణాల్ని కౌన్సిలర్లు గుర్తు చేసుకుంటూ ఆత్మీయ వీడ్కోలు సమావేశాన్ని నిర్వహించుకున్నారు.

హుజూర్ నగర్ ఛైర్మెన్, వైస్ చైర్మన్లు మరియు 28 వార్డ్'ల కౌన్సిలర్లు. ముఖ్య అతిథిగా పాల్గొన్న మున్సిపల్ కమీషనర్ విచ్చేశారు. ఇట్టి కార్యక్రమంలో కౌన్సిలర్ సభ్యులు కొమ్ము శ్రీను,జక్కుల శంబయ్యకోతి సంపత్ రెడ్డి. ఓరుగంటి నాగేశ్వర్ రావు దొంగరి మంగమ్మ ముల్కలపల్లి రాం గోపి. వేముల వరలక్ష్మి నాగరాజు. చిలక బత్తిని సౌజన్య బొలెద్దు ధనమ్మ. గుండా ఫణి రెడ్డికస్తాల శ్రావణ్ కుమార్. వెలిదండ సరితా రెడ్డి తేజావాత్ రాజా నాయక్. వడ్డానపు త్రివేణి.

కోట లక్ష్మీ నరసింహారావు. కారింగుల విజయ గౌడ్. జక్కుల నాగేశ్వర్ రావ్. కుంట ఉపేంద్ర. అట్లూరి మంజుల చౌదరి దొంతగాని పద్మ గౌడ్ వీర్లపాటి గాయత్రి. అమరబోయిన సతీష్ జక్కుల వీరయ్య గుంజ భవాని. మహమ్మద్ అస్మా నసీర్ గెల్లి అర్చన రవి. యారగని గురవయ్య. అమరబోయిన గంగరాజు మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం హుజూర్ నగర పట్టణ ప్రజానీకం తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఘనంగా ఓటరు దినోత్సవం నిర్వహణ.




గుండాల, తెలంగాణ పత్రిక: మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు, రెవెన్యూ సిబ్బంది మండల కేంద్రంలో జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించి గ్రామ ప్రజలు, విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు ఈ సందర్భంగా తహా శీల్దార్ ఎన్.జల కుమారి మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు చాలా విలువైందని ఓటు వినియోగించడంలో కులమతాలకు, ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా తమ ఓటు హక్కు స్వేచ్ఛగా వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నయబ్ తహాశీల్దార్ ఎన్.నీలిమ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గంధం చంద్రకళ,ఆర్ఐ ఎ.అనసూర్య అనిల్,రాణి, కృష్ణ, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# 15వ జాతీయ ఓటర్ల దినోత్సవానికి హాజరైన మండల తాసిల్దార్ లక్ష్మీరాజయ్య




వెంకటాపురం (తెలంగాణ పత్రిక )జనవరి 25. 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకుని ఏజిహెచ్ఎస్ చిరుతపల్లి 2 నందు బర్లగూడెం పంచాయతీలోని చిరుతపల్లి గ్రామ పోలింగ్ స్టేషన్ 28,29పరిధిలో పంచాయతీ సెక్రెటరీ మౌనిక మరియు బిఎల్ఓ లు శ్రీమతి కొర్స సమ్మక్క , కొర్స రమాదేవి మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆధ్వర్యంలో ఓటర్ల దినోత్సవ ర్యాలీ,మానవహారం , ఓటర్ల దినోత్సవ ప్రతిజ్ఞ మరియు రంగవల్లుల పోటీలు నిర్వహించడం జరిగింది. జాతీయ ఓటర్ల దినోత్సవం వెంకటాపురం తహసిల్దార్ లక్ష్మీ రాజయ్య మరియు డిప్యూటీ తాసిల్దార్ మహేందర్ హాజరైనారు . ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఎం.ఆర్.ఓ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి వ్యక్తి ఓటు హక్కు కలిగి ఉండాలని, ఓటును ఎలాంటి ప్రలోభాలకు తలొగ్గకుండా ఓటును వినియోగించుకోవాలని, ఓటు దేశ భవిష్యత్తును నిర్మిస్తుందని ,జాతీయ ఓటర్ల దినోత్సవం , ప్రతి సంవత్సరం జనవరి 25 న జరుపుకుంటారు , ఇది భారత ఎన్నికల సంఘం యొక్క పునాదిని గౌరవిస్తుంది మరియు ప్రజాస్వామ్యంలో ఓటు యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పడం లక్ష్యంగా పెట్టుకుంది. 2011 లో స్థాపించబడిన పౌరులను, ముఖ్యంగా యువతను ఎన్నికల ప్రక్రియలో పాల్గొనేలా ప్రోత్సహిస్తుంది. ప్రజాస్వామ్య పాలనకు మూలస్తంభమైన భారతీయ పౌరుల ఓటు హక్కును కూడా ఈ సందర్భంగా జరుపుకుంటారు .ఓటు వేయడం అనేది ప్రతి దేశం యొక్క పౌరుల యొక్క అత్యంత ముఖ్యమైన హక్కు, ఎందుకంటే ఓటింగ్ ద్వారా వారిని ఎన్నుకోవడం ద్వారా తమకు కావలసిన ప్రభుత్వాన్ని ఎన్నుకునే హక్కు పౌరులకు లభిస్తుంది. భారత రాజ్యాంగంలో పేర్కొన్న విధంగా ఓటు హక్కు భారతదేశంలో రాజ్యాంగ హక్కు అని చక్కని సందేశం ఇవ్వడం జరిగింది. అనంతరం ముగ్గుల పోటీలలో పాల్గొన్నవారికి బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. మొదటి బహుమతి వినోద ఏ సునీత గార్లు,రెండవ బహుమతి ప్రియదర్శిని టీం, మూడవ బహుమతి శ్రీవల్లి టీం పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ బహుమతులు ప్రదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సునీత,వినోద, శైలజ, సుజన్, రామదాసు,వీరన్న, అంగన్వాడీ టీచర్స్,పాఠశాల విద్యార్థులు పి యస్ పరిదిలో గల యువత,గ్రామపెద్దలు పాల్గొన్నారు

# చైనాయే బడా దోస్త్.. భారత్‌కు అత్యధిక దిగుమతులు ఆ దేశం నుంచే



ఈ ఆర్థిక సంవత్సరం (2024-25) ప్రథమార్థం (ఏప్రిల్-సెప్టెంబర్)లో చైనా నుంచి భారత్‌కు జరిగిన దిగుమతుల విలువ ఏకంగా 56.29 బిలియన్ డాలర్లు. గత ఆర్థిక సంవత్సరం (2023-24) ఇదే వ్యవధితో పోల్చితే 11.5 శాతం అధికం. నాడు 50.48 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. ఈ మేరకు విడుదలైన కేంద్ర వాణిజ్య మంత్రిత్వ శాఖ గణాంకాలు తేటతెల్లం చేస్తున్నాయి. చైనా తర్వాతి స్థానంలో రష్యా ఉన్నది. కాగా, 2013-14 నుంచి 2017-18 వరకు భారత్‌కు వాణిజ్య భాగస్వామిగా చైనానే అగ్రస్థానంలో ఉన్నది. 2020-21లోనూ ఇంతే. అంతకుముందు యూఏఈ టాప్‌లో ఉండేది. అయితే 2021-22 నుంచి 2023-24 వరకు అమెరికా ఉన్నది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మాత్రం మళ్లీ డ్రాగన్ దూసుకుపోతున్నది. గత నెల సెప్టెంబర్‌లో భారతీయ ఎగుమతులు స్వల్పంగా పెరిగాయి. నిరుడుతో పోల్చితే 0.5 శాతం పెరిగి 34.58 బిలియన్ డాలర్లుగా నమోదయ్యాయి. ఇక దిగుమతులు 1.6 శాతం ఎగిసి 55.36 బిలియన్ డాలర్లకు చేరాయి. దీంతో వాణిజ్య లోటు 20.78 బిలియన్ డాలర్లుగా ఉన్నది. గత ఏడాది సెప్టెంబర్‌లో 54.49 బిలియన్ డాలర్ల దిగుమతులు జరిగాయి. ఏప్రిల్-జూన్‌లో వాణిజ్య లోటు 137.44 బిలియన్ డాలర్లు. ఈ ఏడాది ఏప్రిల్-సెప్టెంబర్‌లో భారత్ నుంచి ఎగుమతులు అత్యధికంగా జరిగిన టాప్-10 దేశాల్లో అమెరికా, యూఏఈ, నెదర్లాండ్స్, బ్రిటన్, చైనా, సింగపూర్, సౌదీ అరేబియా, బంగ్లాదేశ్, జర్మనీ, దక్షిణాఫ్రికా ఉన్నాయి. ఈ ఏప్రిల్-సెప్టెంబర్‌లో భారత్‌కు దిగుమతులు అత్యధికంగా చేసిన టాప్-10 దేశాల్లో చైనా, రష్యా, యూఏఈ, అమెరికా, ఇరాక్, సౌదీ అరేబియా, ఇండోనేషియా, దక్షిణ కొరియా, స్విట్జర్లాండ్, సింగపూర్ ఉన్నాయి.

బంగారం దిగుమతులు ఈ సెప్టెంబర్‌లో 4.39 బిలియన్ డాలర్లకు పెరిగాయి. నిరుడు ఇదే నెల 4.11 బిలియన్ డాలర్లు. ఏప్రిల్-సెప్టెంబర్ మొత్తంగా 6.9 శాతం ఎగబాకి 27 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. గత నెల చమురు దిగుమతులు 10.44 శాతం పడిపోయి 12.53 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. ఏప్రిల్-సెప్టెంబర్‌లో 88.91 బిలియన్ డాలర్లు. సెప్టెంబర్‌లో దేశంలోకి వెండి దిగుమతులు 325.66 మిలియన్ డాలర్లు. కానీ ఏప్రిల్-సెప్టెంబర్‌లో చూసినైట్టైతే 2.29 బిలియన్ డాలర్లకు పెరిగాయి.

# ఆదిభట్ల మున్సిపాలిటీలో విస్తృతంగా పర్యటించిన మర్రి నిరంజన్ రెడ్డి

ఆదిభట్ల మున్సిపాలిటీ జనవరి 25 (తెలంగాణ పత్రిక)బీ-ఆదిభట్ల మున్సిపాలిటీలోని అన్ని వార్డులలో 5 కోట్ల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు అదేవిధంగా పనులు పూర్తయిన వాటికి స్థానిక కౌన్సిలర్లతో కలిసి ఆదిభట్ల మున్సిపాలిటీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి ప్రారంభోత్సవాలు చేసారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి అధ్యక్షతన సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా 15 కోట్ల రూపాయల నిధులతో వివిధ అభివృద్ధి పనులకు ఏకగ్రీవంగా తీర్మానం చేసి ఆమోదించారు. దశలవారీగా ఈ యొక్క పనులు చేపట్టాలని మున్సిపల్ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి సూచించారు. అనంతరం చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ బాలకృష్ణ,మున్సిపాలిటీ చైర్మన్,వైస్ చైర్మన్,కో ఆప్షన్ సభ్యుడు



కౌన్సిలర్ల అందరికీ శాలువాతో ఘనంగా సత్కరించి మెమొంటోలను అందజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో ఆదిభట్ల మున్సిపాలిటీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి,వైస్ చైర్మన్ కామన్ల యాదగిరి,కౌన్సిలర్లు,కోఆప్షన్ మెంబర్,వివిధ శాఖల అధికారులు,కార్యాలయ సిబ్బంది,మున్సిపాలిటీ సిబ్బంది,పారిశుద్ధ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా శ్రీమంతాలు



తెలంగాణ పత్రిక హుజూర్ నగర్ నియోజక ఇన్చార్జి జనవరి 25: మఠంపల్లి మండలంలోని బక్కమంతులగూడెం సెక్టార్ పరిధిలోని కాల్వపల్లి తండా అంగన్వాడి టీచర్ రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు శ్రీ మంతం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బక్కమంతుల గూడెం సెక్టార్ సూపర్వైజర్ నిర్మల ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ అంగన్వాడి కేంద్రాల్లో అన్న ప్రసన్నం, అక్షరభ్యాసం, శ్రీమంతం, పుట్టిన రోజు వేడుకలు లాంటి కార్యక్రమాలను అంగన్వాడి సెంటర్లో నిర్వహించుకోవాలని, గ్రామ ప్రజలందరూ ఇలాంటి కార్యక్రమాల కు సహకరించాలని, గర్భిణీ స్త్రీలు, బాలింతలు మంచి పౌష్టికాహారం తీసుకోవాలి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎఎన్ఎమ్ లు సరితా, రాధిక,ఆశా వర్కర్లు లక్ష్మీ, ఝాన్సీ, సుజాత అంగన్వాడీ ఆయాలు, మహిళలు గర్భిణీ స్త్రీలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## కారులో ఎక్కువగా ప్రయాణిస్తున్నారా..

# క్యాన్సర్ ముప్పు పొంచి ఉందట జాగ్రత్త..!



తరచూ కారు ప్రయాణాలతో క్యాన్సర్ ముప్పు పొంచి ఉందని తాజా అధ్యయనంలో వెల్లడైంది. ఈ రోజుల్లో చాలామంది కారు ప్రయాణాలే చేస్తున్నారు. ఎక్కువ మంది కార్లలో వెళ్లేందుకే ఇష్టపడుతున్నారు. విందులు, వినోదాలు, టూర్లకు వెళ్లాలంటే తప్పకుండా కార్లనే వినియోగిస్తున్నారు. అయితే, కార్లలో ఎక్కువసేపు జర్నీ చేయడం, అదీ కారు అద్దాలు వేసుకుని వెళ్లడం మంచిది కాదని నిపుణులు చెబుతున్నారు. కారు క్యాబిన్లు క్యాన్సర్ కారక విష వాయువులతో నిండి ఉంటాయని తాజాగా అధ్యయనాలు చెబుతున్నాయి. అమెరికాలో ఇటీవల నిర్వహించిన పీర్ రివ్యూడ్ రిసెర్చ్ సంచలన విషయాలను వెల్లడించింది. క్యాబిన్‌లోని గాలిలో అత్యంత ప్రమాదకరమైన రసాయనాలు ఉంటున్నట్లు తేల్చింది. ఈ వాయువులను పీల్చడంవల్ల కారులో ప్రయాణిస్తున్న వాళ్లు తీవ్రమైన అనారోగ్యం బారిన పడే ప్రమాదం ఉంది. కారు క్యాబిన్‌లో క్యాన్సర్‌కు కారణమయ్యే కెమికల్స్ ఉత్పత్తి అవుతున్నాయని వివరించింది. అమెరికాలోని సుమారు 30 రాష్ట్రాల్లో నిర్వహించిన పరిశోధనలో ఈ విషయం వెల్లడైంది. ముఖ్యంగా 2015 నుంచి 2022 వరకు మార్కెట్లోకి వచ్చిన కార్లపై ఈ అధ్యయనం నిర్వహించారు. కార్లు అగ్ని ప్రమాదానికి గురైనప్పుడు క్యాబిన్లో మంటలు వ్యాపించకుండా ఫ్లేమ్ రిటార్డెంట్ కెమికల్స్ ఉపయోగిస్తారు. సీట్లు, ఇంటీరియర్ తయారీలోనూ దీనిని వినియోగిస్తారు. రక్షణ కోసం వాడే ఈ కెమికల్స్ కారణంగానే ఇప్పుడు క్యాన్సర్ ముప్పు తలెత్తుతున్నదని నిపుణులు చెబుతున్నారు. అమెరికాలో నడిచే 99 శాతం కార్లలో %ుజ౫ూ% అనే ఫ్లేమ్ రిటార్డెంట్ రసాయనాన్ని వాడుతున్నారు. దాంతోపాటు %ుణజ౫ూ, ౹జజుూ% అనే మరో రెండు ఫ్లేమ్ రిటార్డెంట్లను కూడా ఉపయోగిస్తున్నారు. ఈ రసాయనాలు క్యాన్సర్‌కు కారణమవుతున్నాయి. సగటున రోజుకు ఒక గంట కారు జర్నీ చేసినా ఆరోగ్యానికి ప్రమాదమేనని నిపుణులు చెబుతున్నారు. ఎక్కువ ప్రయాణాలు చేసే వ్యక్తులు, పిల్లలపై ఈ ప్రభావం తీవ్రంగా పడుతుందంటున్నారు. ముఖ్యంగా శ్వాస సంబంధ సమస్యలు ఏర్పడుతాయని చెబుతున్నారు. పిల్లల్లో తక్కువ పెరుగుదల, ఉబ్బసం, నరాల బలహీనత, ఊబకాయం సహా పలు ఇబ్బందులు తలెత్తుతాయంటున్నారు. ఫ్లేమ్ రిటార్డెంట్ల వినియోగంవల్ల పిల్లల్లో శక్తి గణనీయంగా తగ్గుతున్నట్లు పరిశోధకులు వెల్లడించారు. నిజానికి పెద్దల కంటే పిల్లలు ఎక్కువగా శ్వాస తీసుకుంటారు. దీంతో వారి మీద ఫ్లేమ్ రిటార్డెంట్ కెమికల్స్ ప్రభావం అధికంగా ఉంటుంది. వేసవిలో పరిస్థితి మరింత తీవ్రంగా ఉంటుందని పరిశోధకులు తెలిపారు. విపరీతమైన వేడి కారణంగా కారు క్యాబిన్‌లో విష రసాయనాలను విడుదల చేసే వాయువులు పెరుగుతాయని వెల్లడించారు. వేసవిలో మరిన్ని శ్వాస సమస్యలు ఏర్పడే అవకాశం ఉందంటున్నారు. పరిస్థితి మరింత తీవ్రమైతే క్యాన్సర్ సోకే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. కారు క్యాబిన్‌లో విడుదలయ్యే విష రసాయనాల నుంచి కొన్ని చిట్కాలు పాటించడం ద్వారా కాపాడుకోవచ్చు. వీలైనంత వరకు షెడ్లు, గ్యారేజీలలో కార్లు పార్కింగ్ చేసే సమయంలో విండోలు ఓపెన్ చేసి పెట్టాలి. టాక్సిక్ ఫ్లేమ్ రిటార్డెంట్ వాడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. జర్నీకి కొద్దిసేపటి ముందు కారు అద్దాలు ఓపెన్ చేయాలి

# నేడే కోటగిరిలో ఎమ్మార్పీఎస్ కార్యాలయం ప్రారంభం. మండల అధ్యక్షుడు గోపు సాయిలు.



కోటగిరి (తెలంగాణ పత్రిక) జనవరి 25. కోటగిరి ఉమ్మడి మండలాల నుండి ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ఎమ్మార్పీఎస్ కార్యాలయ ప్రారంభానికి విజయవంతం చేయాలని మండల అధ్యక్షుడు (మాజీ సర్పంచ్) గోపు సాయిలు పిలుపునిచ్చారు. కోటగిరి మండల కేంద్రం నుండి ఎత్తోండా గ్రామం మీదుగా సోంపూర్, టాక్లి, దోమలేడీగి వయా సుంకిని కారేగాం హంగార్గ, పోతంగల్ లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమానికి విజయవంతం చేయడానికి నిజామాబాద్ జిల్లా నుండి మచ్చ దేవేందర్ కళాబృందం ఆటపాటలతో మాదిగ జాతి ప్రజలను ఆనందపర్చానున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గోపు సాయిలు. దేగాం సాయిలు నాగేష్ లింగాపూర్ మాజీ సర్పంచ్ హన్మంతూ ధావులయ్య గాయక్వాడ్ రాము దినేష్ శ్రీకాంత్. శ్రీనివాస్ విజయ్ ఉమ్మడి మండలాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# హమాస్ చీఫ్ సిన్వార్ స్థానాన్ని చేపట్టేదెవరు..? రేసులో పలువురి పేర్లు



ఇజ్రాయెల్‌తో పోరులో హమాస్‌కు గట్టి ఎదురుదెబ్బ తగిలిన విషయం తెలిసిందే. గతేడాది అక్టోబర్ 7న ఇజ్రాయెల్‌పై హమాస్ జరిపిన దాడిలో ప్రధాన వ్యూహకర్తగా వ్యవహరించిన ఆ మిలిటెంట్ గ్రూప్ అధినేత యహ్యా సిన్వార్ ను ఐడీఎఫ్ మట్టుబెట్టింది. ఈ విషయాన్ని ఇజ్రాయెల్ ధ్రువీకరించింది. గాజాలోని రఫా పట్టణంపై ఐడీఎఫ్ ఈ నెల 7న చేసిన దాడిలో సిన్వార్ హతమైనట్టు ఇజ్రాయెల్ విదేశాంగ శాఖ మంత్రి కట్జ్ నిర్ధారించారు. యహ్యా సిన్వార్.. హమాస్ మిలిటరీ విభాగంలో కీలక వ్యక్తిగా ఎదిగారు. ఐడీఎఫ్ దాడుల్లో సిన్వార్ మృతి చెందడం ఆ గ్రూప్‌కు గట్టి ఎదురుదెబ్బ తగిలినట్లైంది. ఇప్పుడు ఆ మిలిటెంట్ గ్రూప్‌ను ముందుండి నడిపించేది వెరన్నదానిపై విస్తృతంగా చర్చ నడుస్తోం ది రేసులో పలువురు ఉన్నత స్థాయి నేతల పేర్లు కూడా వినిపిస్తున్నాయి. ఇందులో హమాస్ వ్యవస్థాపకుల్లో ఒకరైన మహమ్మద్ అల్ జహర్ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. ఆయన హమాస్ గ్రూప్‌ను ముందుండి నడిపిస్తాడని వార్తలు వస్తున్నాయి. అదే సమయంలో సిన్వార్ సోదరుడు మహమ్మద్ సిన్వార్ పేరు సైతం ప్రచారంలో ఉంది. హమాస్ పొలిటికల్ బ్యూరో సీనియర్ సభ్యుడు మౌసా అబు మార్జౌక్, హమాస్ మిలిటరీ వింగ్ కమాండర్ మొహమ్మద్ దీఫ్, హమాస్ పొలిటికల్ బ్యూరో ఖలీల్ అల్ హయ్యా, ఖలేద్ మషాల్ సహా పలువురి పేర్లు ప్రచారంలో ఉన్నాయి. 1962లో జన్మించిన సిన్వార్ గాజాలోని ఇస్లామిక్ యూనివర్సిటీ ఆందోళనల్లో పాల్గొనడంతో ఇజ్రాయెల్ 1980లో అరెస్ట్ చేసింది. గ్రాడ్యుయేషన్ పూర్తయిన తర్వాత ఇజ్రాయెల్‌పై పోరాటానికి ఆయుధాల ప్రయోగంలో శిక్షణ పొందిన వారిని నియమించి ఒక సంస్థను స్థాపించాడు. కాసమ్‌బ్రిగేడ్స్‌గా పేరొందిన ఆ గ్రూప్ తర్వాత హమాస్ మిలటరీ వింగ్‌గా మారింది. అనంతరం అతడిని అరెస్ట్ చేసిన ఇజ్రాయెల్ 426 ఏండ్ల జైలు శిక్ష విధించింది. 23 ఏండ్లు అతను ఇజ్రాయెల్ జైలులో గడిపాడు. 2011లో ఖైదీల ఒప్పందంతో విడుదలయ్యాడు. 2014లో హమాస్‌లో ప్రధాన నేతగా ఎదిగాడు. గత ఏడాది దాడిలో ప్రధాన పాత్ర పోషించాడు.

గత ఏడాది అక్టోబర్ 7న ఇజ్రాయెల్‌పై హమాస్ జరిపిన దాడిలో సిన్వార్ ప్రధాన వ్యూహకర్తగా వ్యవహరించారు. అప్పటి నుంచి ఇజ్రాయెల్ వాంటెడ్ లిస్టులో ఉన్న సిన్వార్ జాడను కనిపె ట్టడం ఇజ్రాయెల్‌కు కష్టతరంగా మారింది. గాజాలో నిర్మించిన సొరంగాల్లో ఆయన ఎక్కువగా ఉండేవారు. ఇదే క్రమంలో అప్పటివరకు హమాస్ చీఫ్‌గా ఉన్న ఇస్మాయిల్ హనియా ఇరాన్‌లోని టెహ్రాన్‌లో ఉండగా, ఆగస్టులో ఇజ్రాయెల్ మట్టుబెట్టడంతో ఆయన స్థానాన్ని సిన్వార్ స్వీకరించారు.

# అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి...




వెంకటాపురం( తెలంగాణ పత్రిక )జనవరి 25. ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని బెస్త గూడెం గ్రామంలో విషాద ఛాయలు చోటు చేసుకొన్నాయి. బెస్త గూడెం గ్రామానికి చెందిన గుండారపు వెంకటేశ్వర్లు (50) అనే వ్యక్తి అటవీ ప్రాంతంలో అనుమానస్పద స్థితిలో మృతి చెందినట్లు బెస్త గూడెం స్థానికులు తెలిపారు. కుటుంబ సభ్యులు గుండారపు వెంకటేశ్వర్లు మూడు రోజుల నుండి కనిపించడం లేదని తెలిపారు. విషయం తెలుసుకున్న స్థానిక పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# 3కె రన్ లో ప్రతిభ చూపిన డిగ్రీ కళాశాల విద్యార్థినులు.

ఏటూరునాగారం జనవరి25 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:తెలంగాణ గిరిజన సంక్షేమ డిగ్రీ కళాశాల ములుగు జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా ములుగు జిల్లా పోలీసు వారి ఆధ్వర్యంలోనిర్వహించినటువంటి 3కె పరుగు పందెం నందు మా కళాశాల విద్యార్థులు అత్యధిక ప్రతిభను చూపించారు. ఈ పరుగు పందెం నందు రెండవ బహుమతి నవ్య బి ఏ మూడో సంవత్సరం మరియు మూడవ బహుమతి కే భవ్య బిఏ మూడో సంవత్సరం చదువుతున్నటువంటి విద్యార్థులుగెలుపొందారు . అంతేకాకుండా నాలుగవ ప్లేస్ సిహెచ్ నవ్యశ్రీ బిజెపి ఫస్ట్ ఇయర్ ఐదవ ప్లేస్ ఈ రశ్మిత బీకాం థర్డ్ ఇయర్ పదవ ప్లేస్ బి నవ్య బి జెడ్ సి థర్డ్ ఇయర్ గెలుపొందారు . ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థినులకు గౌరవ మంత్రి దానసరి సీతక్క చే నగదు బహుమతి ఇవ్వడం జరిగింది. అంతేకాకుండా ఈరోజు జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా మా కాలేజీ యందు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ప్రమీల మేడం మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ విధిగా ఓటు హక్కు కి అప్లై చేయాలి అని ఓటు యొక్క ప్రాముఖ్యతను విద్యా ర్థులకు వివరించడం జరిగింది. కళాశాల సిబ్బంది మరియు విద్యార్థులు మాట్లాడుతూ ప్రజాస్వామ్యం నందు ఓటు హక్కును విలువను మరియు దాని యొక్క ప్రాముఖ్యతను వివరించారు . ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది మరియు విద్యార్థునులు అందరూ పాల్గొన్నారు.

# కొరియా ద్వీపకల్పంలో యుద్ధమేఘాలు..



కొరియా ద్వీపకల్పంలో యుద్ధమేఘాలు అలుముకుంటున్నాయి. ఉత్తర కొరియా, దక్షిణ కొరియా మధ్య మరోసారి ఉద్రిక్తతలు తీవ్రమయ్యాయి. దక్షిణ కొరియాపై పూర్తి స్థాయి యుద్ధానికి దిగేందుకు ఉత్తర కొరియా సిద్ధమవుతున్నదనే వార్తలు వస్తున్నాయి. గత కొన్ని రోజులుగా జరుగుతున్న పరిణామాలు ఈ వార్తలకు బలాన్ని చేకూరుస్తున్నాయి. దక్షిణ కొరియా సైతం ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు సిద్ధమవుతున్నదని తెలుస్తున్నది. ఇప్పటికే ఒకవైపు రష్యా-ఉక్రెయిన్ యుద్ధం, మరోవైపు మధ్యప్రాచ్యంలో ఇజ్రాయెల్-లెబనాన్,ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. ఇప్పుడు కొరియాలోనూ యుద్ధం ముంచుకొచ్చే పరిస్థితులు కనిపిస్తుండటం ఆందోళనకరంగా మారింది. ముఖ్యంగా ఉత్తర కొరియాకు చైనా, రష్యాతో సంబంధాలు ఉండటం, దక్షిణ కొరియాకు అమెరికా మద్దతు ఉండటంతో ఇరు కొరియా దేశాల మధ్య యుద్ధం తలెత్తితే పర్యవసానాలు తీవ్రంగా ఉండే ప్రమాదం ఉంది. ఉత్తర కొరియాను ఆ దేశాధ్యక్షుడు కిమ్ జోంగ్ ఉన్ యుద్ధానికి సిద్ధం చేస్తున్నట్టు కనిపిస్తున్నది. గత వారం రోజుల్లో 14 లక్షల మంది యువత తమ ఆర్మీలో చేరారని ఆ దేశం ప్రకటించింది. రెండు రోజుల్లోనే 10 లక్షల మంది స్వచ్ఛందంగానే సైన్యంలో చేరారని చెప్పింది.

# ఘనంగా జాతీయ ఓటరు దినోత్సవం-పట్టణంలో భారీ ర్యాలీ



నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-జనవరి 25:- జనవరి 25 జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని స్థానిక ఆర్డీవో కార్యాలయం నుంచి ధర్మసాగర్ (మినీ ట్యాంక్ బండ్) సమీపంలో గల అంబేద్కర్ విగ్రహం వరకు ఓటరు అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అర్హులైన ప్రతి ఒక్కరూ విధిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అనేది వజ్రాయుధం లాంటిదని తెలిపారు. విద్యార్థులందరూ తమకు ఓటు హక్కు వయసు రాగానే పేర్లను నమోదు చేసుకొని తప్పకుండా ఓటు వేయాలన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో ఓటింగ్ శాతం మరింత పెరగాలన్నారు. విద్యార్థులందరూ తమ తల్లిదండ్రులకు ఓటు హక్కు ప్రాముఖ్యతను వివరించి వారందరూ ఓటు వేసేలా చూడాలన్నారు.

అధికారులు ఓటు హక్కు వినియోగంపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించి అన్ని ఎన్నికల్లో ఓటింగ్ శాతం పెంచేలా కృషి చేయాలన్నారు. ఓటు హక్కు ప్రాముఖ్యతపై నినాదాలు చేస్తూ విద్యార్థుల ర్యాలీ కొనసాగింది. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, డీఆర్డీవో విజయలక్ష్మి, డీఈవో పి.రామారావు, తాహసిల్దార్లు రాజు, సంతోష్, విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రజలు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.